శ్రీ సి హెచ్. వెంగయ్య :—బి డి.వో. పోస్టుల విషయంలో గవర్నమెంటు నాన్ గవర్నమెంటు పోస్టులనే తేడా ఎట్లా వచ్చింది ? రివెన్యూ నుంచి వచ్చిన బి డి వోలు డెమి గాడ్స మాదిరి తయారైనారు. పై నుంచి దిగివచ్చినట్లు ఉంటున్నారు. ఈ విధమైన ఉత్తర్వులవల్ల నాన్ రివెన్యూ వారు బాధపడుతున్నారు. ఇటువంటి విషయాలు ఆలోచిస్తారా?

శ్రీ టి రామస్వామి —ఇటువంటివి లేకుండా చేయడానికే చూస్తున్నాము. కలెక్టరు చేసినది కాదు, ఎ జి అబ్జక్టు చేసాడు. వారిని గవర్నమెంటు పోస్టుల క్రింద క్రియేట్ చేయడానికి ఆలోచిస్తున్నాము. దీనికి అస్టిమెంటు కావాలి అన్నారు. దానిని కూడా ఎగ్జామిన్ చేస్తున్నాము.

శ్రీ కె మునుస్వామి :— అధ్యక్షా, రివిన్యూయేతర డిపార్టుమెంటుల నుంచి వచ్చిన బి. డి. ఓ ల పోస్టులు కన్ఫర్మేషను గాని యింక్రిమెంటు గాని యివ్వడం లేదని ప్రభుత్వానికి తెలుసునా ? దాదాపు 12 మంది ఉన్నారు. వారిని గురించి ఏమి చర్య తీసుకున్నారు ?

శ్రీ టి. రామస్వామి : —అదివరకు నాన్ గవర్నమెంటు పోస్టుగా శాంక్షను చేయబడినవి. ఇప్పుడు వాటిని గవర్నమెంటు పోస్టుసుగా క్రియేటు చేసి స్పెషల్ రూల్సు యిస్యూ చేస్తున్నాం. They are under consideration, Sir They will be issued.

శ్రీ ఎ. మాధవ రావు :—అధ్యక్షా, బి డి ఓ. తహసీల్దారు కేడరు నుంచి వస్తారు వేసిన తరువాత వారికి ప్రొమోషన్సుగాని లీను గాని లేవు. మొత్తం గవర్నమెంటులో ఉన్నటువంటి వారికి గవర్నమెంటు ఆఫీసరు కాకుండా పోయే పరిస్థితి ఎందుకు వచ్చింది ? వారికి ఏ రూలు అప్లయి చేస్తారు ?

శ్రీ టి. రామస్వామి :—ఇదివరకే మనవి చేశాను. దే ఆర్ గవర్నమెంట్ ఆఫీసర్సు. ఈ పోస్టుసు నాన్ గవర్నమెంటు పోస్టుగా శాంక్షను అయినవి.

శ్రీ ప్రగడ కోటయ్య .— తహసీల్దారును బి. డి. ఓ. పోస్టులో వేసినప్పుడు అది గవర్నమెంటు పోస్టుగా ఎలా ట్రీటు చేస్తారు ? వెటర్నరీ డిపార్టుమెంటు నుంచి గాని, ఎడ్యుకేషను నుంచి గాని అగ్రికల్చరు డిపార్టుమెంటు నుంచి గాని బి డి ఓ. అయినప్పుడు గవర్నమెంటు పోస్టుగా ఎందుకు ట్రీటు కాలేదు ? పోస్టుల ఫెసిలిటీస్‌లో గాని ప్రివిలేజెస్‌లో గాని ఆ ఆఫీసరుకు ఈ ఆఫీసరుకు ఎ. జి. అబ్జెక్షను దృష్ట్యా తేడా ఏమిటి ? Kindly explain these things.

శ్రీ టి. రామస్వామి — తేడా ఏమీ లేదు. వారూ గవర్నమెంటు ఆఫీసర్సే, వీరూ గవర్నమెంటు ఆఫీసర్సే. కాని జిల్లా పరిషత్ అండ్ పంచాయతీ సమితీస్ ఆక్టులో వీరిని డిస్ట్రిక్ట్ కేడర్ స్టాఫ్ నాన్ గవర్నమెంటు సర్వీసు క్రింద ట్రీట్ చేయడమైనది We are taking steps to convert them into Government officers and remove the anomoly.

శ్రీ ఆర్. మహానంద .— పేరెంటు డిపార్టుమెంటులో హయ్యరు ప్రమోషను వస్తే ఆ విధముగా బి. డి. ఓ. లు గా వచ్చిన వారికి యిస్తారా ? వారి కేసు కన్సిడరు చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి —కన్సిడరు చేస్తారు. వారికి పేరెంటు డిపార్టుమెంటులో అవకాశం వచ్చినప్పుడు ప్రొమోటు చేస్తున్నారు కూడా.

VILLAGES WITHOUT EVEN A DRINKING WELL

684—

* 1215 Q—Sri Agarala Easwara Reddy :—Will the Hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) whether the Andhra Pradesh Government has surveyed the villages which do not have even a drinking well as was done by the Mysore Government,

(b) if not, why should not the Government survey now?

Sri T. Ramaswamy :—(a) Yes Sir, survey of the villages covered with drinking water supply, and the villages yet to be provided with Drinking Water facilities was conducted in 1964.

(b) Does not arise.

13223 Yet to be supplied.

289 Spill over works·

శ్రీ ఎ ఈశ్వరరెడ్డి :— అధ్యక్షా, బంజరు భూములను పంచడంలో కాంగ్రెసు ప్రభుత్వం విఫలమైనది. ఇదయినా మంచి పని చేయడానికి ప్రభుత్వం పూనుకుంది. దీనికి ఏదయినా ఒక స్పెషల్ సెల్ వేసి స్పిల్ ఓవర్ వర్క్సు ఎక్కడయినా నీళ్ళు ఉండే బావులు త్రవ్వించడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :— స్పెషల్ సెల్ ఏమీ అక్కర లేదు. మేము గవర్నమెంటులోనే దీని విషయంలో చాలా శ్రద్ధ తీసుకుంటున్నాము. త్వరలోనే మంచి నీరు లేని గ్రామాలకు మంచి నీరు యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ ఎస్. వేమయ్య :— అధ్యక్షా, ఇప్పుడు సర్వే చేసిన దానిని బట్టి చూస్తే మన రాష్ట్రంలో ఎన్ని గ్రామాలకు మంచి నీటి సదుపాయము కావలసి ఉన్నది. ఏదయినా ఫేజ్డు ప్రోగ్రాం ఉన్నదా? ఇంతకాలంలో డ్రింకింగ్ వాటర్ వెల్స్ అన్ని గ్రామాలకు యివ్వగలం అనే పథకం ఉందా? వివరాలు చెబుతారా?

శ్రీ టి. రామస్వామి :— అధ్యక్షా, సర్వే చేసినప్పుడు మంచి నీరు అసలు లేదని కాదు. పబ్లిక్ వెల్ లేనటువంటి గ్రామాలు 31,878 గ్రామాలున్నాయి. అందులో 12,000 గ్రామాలకు మూడవ ప్లానులో మంచి నీటి బావులు యివ్వడం జరిగింది. తక్కిన మూడు సంవత్సరాలలో అనగా 66-67, 67-68, 68-69 సంవత్సరాలలో 6,650 గ్రామాలకు మంచి నీటి సదుపాయం కలిగించబడింది. మంచి నీటి సదుపాయం కలిగించవలసిన 18,223 గ్రామాలలో 5,950 స్పిల్ ఓవర్ గ్రామాలున్నాయి. మిగిలినవి టేకప్ చేయాల్సి ఉంది.

శ్రీ కె. అంజనరెడ్డి :— కమ్యూనిటీ డెవలప్మెంటు స్కీము క్రింద డ్రింకింగ్ వాటర్ వెల్స్ త్రవ్విన సందర్భంలో వర్షం పడక ఎండిపోతున్నాయి. డీపెన్ చేయడానికి అవకాశం లేకుండా పోతున్నది. బోర్ వెల్సు చాలా విజయవంతంగా ఉన్నాయి. అందుచేత అదనంగా రిగ్స్ సంపాదించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ టి. రామస్వామి :— గౌరవసభ్యులు అనంతపురం జిల్లా గురించి చెపుతున్నారు. యూనిసెఫ్ వారు 4 రిగ్స్ యిచ్చారు. 651 బోర్స్ తీసినాము. ఇంకా 650 బోర్సు వేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. చాలా చౌకగా డిపెండబుల్‌గా వెల్ కంటె బోర్ చాలా డిపెండబుల్‌గా ఉంటుందని అనంతపురం అనుభవం వల్ల వచ్చింది. ఇంకా 4 రిగ్సు యిస్తామని యూనిసెఫ్ వారు ప్రామిస్ చేశారు. అవే కాకుండా అగ్రో యిండస్ట్రీస్ కార్పొరేషను రిగ్సు తెచ్చి, ప్రయివేటు పార్టీలనుంచి అద్దెకు తీసుకుని పని చేస్తాము.

శ్రీ ఎం. వెంకటనారాయణ :— ప్రతి గ్రామంలోను ట్యూబు వెల్సు ఎక్కువ ఉపయోగంగా ఉన్నాయి. అందుచేత వాటి గురించి శ్రద్ధ తీసుకుంటారా?

శ్రీ టి. రామస్వామి :— అది కూడా చేస్తున్నాం. కాని ప్రాబ్లెం ఎక్కువగా ఉంది. వెల్స్ త్రవ్విస్తున్నాం. అన్ని విధాలు ప్రయత్నం చేసి మంచి నీటి సప్లయి చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

శ్రీ పి. సుబ్బయ్య :— ఇటీవల ముఖ్యమంత్రిగారు 1972 సంవత్సరం నాటికి మంచి నీటి బావి లేని గ్రామం ఉండకూడదని చెప్పారు. కాని బడ్జెటు అలాట్మెంటులు మంత్రిగారు చెప్పిన జవాబు చూస్తే దానికి దోహదకారిగా లేదు. 1972 నాటికి వారు చెప్పిన ప్రకారం ప్రతి గ్రామానికి మంచి నీటి బావిని యివ్వడానికి ఏ పథకం చేపడతారు. ఏ విధముగా డబ్బు కేటాయించి అమలుపరుస్తున్నారు?

శ్రీ టి. రామస్వామి :— 1972 నాటికి ఏ విధముగానైనా మంచి నీరు లేని గ్రామం లేకుండా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—గ్రామం లేకుండా చేయడానికి ప్రయత్నం చేస్తామంటున్నారు మంత్రిగారు...

శ్రీ టి. రామస్వామి :—నా ఉద్దేశ్యం ఏమిటంటే ప్రతి గ్రామానికి మంచి నీరు సప్లయిచేయాలని. అందుకు గ్రామ బావులు త్రవ్వించడం. అవసరం అయితే రిగ్సు హైరుకు తీసుకుంటామని చెప్పాను అన్ని విధములా ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి. సన్యాసిరావు :—మన ప్రభుత్వంలో అన్నం లేకపోతే పోయింది. కనీసం మంచినీరయినా 1972 సంవత్సరానికి యిస్తామన్నారు. అనగా రెండు సంవత్సరాలు ఆగాలి. కొన్ని గ్రామాలలో బోర్సు కొట్టాలని పంచాయతులకు డబ్బు లేక ఆపేశారు. అలాంటి చోట వెంటనే పంచాయత్ రాజ్ నుంచి ఫండ్సు యిచ్చి మంచి నీటి సప్లలు యిచ్చేటట్లు చేస్తారా ?

శ్రీ టి రామస్వామి :—తప్పకుండా చేస్తాము ; నా దృష్టికి తీసుకువస్తే

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— ఇన్ని సంవత్సరాలనుంచి ప్రయత్నం చేసినా యింకా 20 వేల గ్రామాలున్నాయి. అవి పూర్తి చేయడానికి ఎంత కాలం పడుతుంది 1972 నాటికి అన్ని గ్రామాలకు నీటి సప్లయి యివ్వాలంటే ఏ పద్ధతి పైన చేయగలుగుతారు ?

శ్రీ టి. రామస్వామి : 20 వేల గ్రామాలు కాదు. వివరాలు యిదివరకే మనవి చేశాను. 1969 నాటికి 13,223 ఉన్నాయి. ఇంకా స్పిల్ ఓవర్ వర్క్సు క్రింద 5,259 గ్రామాలున్నాయి అవన్నీ త్వరలోనే పూర్తి చేస్తాము.

### Bores for Drinking water in Kuppam Taluk

685—

*1157 Q.—Sri D. Venkatesam :—Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) the names of the villages where Bores were put for drinking water purposes in Kuppam taluk, Chittoor district during the year 1969;

(b) how many are functioning at present;

(c) what is the expenditure incurred in this regard ; and

(d) what are the alternative proposals under consideration of Government to provide drinking water to the villages where the Bores have failed ?

The Minister for Panachayat Raj (Sri T. Ramaswamy) :—(a) 8 Bores were put for drinking water purposes in the following villages of Kuppam taluk :

1. Kuppam.
2. Kanugundi.
3. Agaram.
4. Kodiganipalle.

5. Burugulapalle.
6. Kodathanapalle.
7. Peddaparthikunta.
8. Jelliganipalle.

In addition to the above four bores were also drilled in the existing draw wells in the following village.

1. Kuppam Oldpet·
2. Kuppam near market.
3. Kanugundi.
4. In between Chinnapathikunta and Boyanapalle·

(b) Out of the 12 bores drilled 10 were successful. of which 7 are functioning now. The handpumps of the remaining three bores need minor repairs·

(c) Rs. 14,741.63·

(d) The bore well and the bore put in the draw well in Kanugandi village are unsuccessful. The possibility of providing drinking water supply to this village by means of a piped water supply scheme with a source from a long distance, will have to be examined.

శ్రీ డి. వెంకటేశం :— అధ్యక్షా, ఈ బోర్స్ ఫెయిల్ అయిన గ్రామాలలో పైప్ వాటరు స్కీము ప్రవేశపెడతామని అన్నారు. ఇప్పుడు వేసిన బోర్సు కొన్ని పార్ట్స్ పోయినందువల్ల పనిచేయుటము లేదు. వీటి రిపేరింగ్ ఏ ఏజన్సీకి అప్పగించారు? పైప్ వాటరు స్కీము ఏ స్కీమ్ క్రింద ఈ గ్రామాలకు ప్రొవైడ్ చేస్తారు?

శ్రీ టి. రామస్వామి :— ఇంజనీరింగు డిపార్టుమెంటువారే రిపేర్ చేస్తారు. ఈ స్కీము ఎగ్జామిన్ చేస్తామని మనవిచేశాను. కొంచెము దగ్గర నుంచి తీసుకొనిరావాలేమో ఎగ్జామిన్ చేయాలి.

శ్రీ ఆర్. మహానంద :— అధ్యక్షా, చేస్తామంటున్నారు. ఈక్వలైజేషన్ గ్రాంటు అని, యల్. డి. గ్రాంటు అని వున్నవి. UNICEF వారు డ్రింకింగ్ వాటర్ సప్లైస్ కోసము కొంత గ్రాంటు యిస్తున్నారు. ఈ 3 గ్రాంట్సు పూల్ చేసి వెనుకపడిన ఏరియాస్‌కి ప్రాముఖ్యము యిచ్చే విషయమాలోచిస్తారా? ఫ్లోరిన్ ఎఫెక్టెడ్ విలేజెస్‌కి UNICEF గ్రాంట్సు యిచ్చి ఈ స్కీము టేక్ అప్ చేస్తారా?

శ్రీ టి. రామస్వామి :— గౌరవసభ్యులు చెప్పే గ్రాంట్సులో చాల భాగము రూరల్ వాటరుసప్లయికోసము ఉపయోగిస్తున్నాము సుమారు కోటి రూపాయలు ఖర్చు పెడుతున్నాము. త్వరలోనే చేద్దామని అనుకొంటున్నాము.

శ్రీ కె అంజనరెడ్డి :— అధ్యక్షా, బోర్స్ వేసిన తరువాత పంపులు బిగించారు. పైపులమధ్య రాడ్స్‌కి వాడిన సట్స్ చాల సాఫ్ట్ మెటల్. ఇవి ఏ కంపెనీనుంచి తెప్పించారు? ఒక్కొక్క పంచాయతీకి బోర్‌కి అయిన ఖర్చు

కంటె రిపేర్‌కి ఎక్కువ ఖర్చు అవుతున్నది. ఆ కంపెనీ ఏది? దానిని మార్చి వార్డ్ మటల్ ఉపయోగించడానికి ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చారా?

శ్రీ టి. రామస్వామి :—ఆ కంపెనీ ఏదో నాకు తెలియదు. ఏదైనా గౌరవసభ్యులు చెప్పినట్లు వున్నట్లయితే ఆ కంపెనీని మార్చాలని ఇన్‌స్ట్రక్షన్స్ యిస్తాము

శ్రీ యన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా. 8 బోర్స్‌కి 11 వేల రూపాయల చిల్లర అయినట్లు చెప్పారు. అంటే ఒక్కొక్క బోర్‌కి 1100, 1200 రూ. లు పడుతున్నది. 4. 5 వేలు ఖర్చుపెట్టి చేదబావి త్రవ్వించేదానికన్న ఈ పద్ధతే సులభముగా వున్నటు వుంది అందువల్ల ఎక్కువభాగము ఈ పద్ధతిలో త్రవ్వించడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ టి. రామస్వామి :—కాదు. ఇందులో 12 బోర్స్ జియొలాజికల్ సర్వేవారు చేశారు. దానిని డీపెన్ చేయడానికి ఆగ్రో ఇండస్ట్రీస్ డ్రిల్ ఉపయోగించి కొంత ఖర్చు పెట్టాము వారు ఏమీ ఛార్జి చేయలేదు. ఒక్కొక్క బోర్‌కి 3 వేల రూపాయల చిల్లర అవుతుంది.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, ఈ బోర్స్‌యొక్క ఖర్చు కేంద్రానిది అన్నారు. 11,742 రూపాయలు స్టేటు గవర్నమెంటు ఫండ్స్‌నుంచి ఖర్చుపెట్టామన్నారు. మొత్తము ఎంత ఖర్చు అయినది? What is the expenditure that is incurred by the Centre towards those Bores? అంజనరెడ్డిగారు చెప్పినట్లు అన్ని బోర్స్‌లోని రాడ్స్ విరిగిపోతున్నవి రిపేరు చేయాలంటే ఇంజనీర్స్ సర్టిఫికెట్ యిచ్చిన తరువాతనే పంచాయతీ బోర్డువారు డబ్బును డ్రా చేస్తారు వేసిన బోర్స్ పని చేయడములేదు ప్రత్యేకముగా ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషనుకు ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చి నెలకు ఒకసారి అయినా చూసే ప్రతిపాదన ఏమైన వున్నదా?

శ్రీ టి. రామస్వామి :—కేంద్ర ప్రభుత్వానికి ఏమి ఖర్చు అయినదో తెలియదు. మన దగ్గర ఏమీ ఛార్జి చేయలేదు. ఫ్రీగానే చేశారు. ఆగ్రో ఇండస్ట్రీస్‌కి అప్పగించడము సాధ్యమయ్యే విషయము కాదు. అనంతపురం జిల్లాలో ఒక పద్ధతి అవలంభిస్తున్నాము. అది సక్సెస్‌ఫుల్‌గా వుంటే అన్నిచోట్ల చేస్తాము 20, 25 బోర్స్‌కి ఒక మెకానిక్‌నిపెట్టి రిపోర్టు రాగానే రిపేర్ చేసే ఏర్పాటు చేస్తున్నాము.

## COMPLITION OF SRIHARIKOTA ROAD

686 –

* 1204 Q—Sri S. Vemayya :—Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) whether the Sriharikota Road, in Nellore district has been completed ; and

(b) if not, the reasons for the delay?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy) :—(a) No Sir. The road was completed up to M. 10/6 i.e., 3 furlongs beyond

Buckingham Canal. The remaining work measuring one mile four furlongs is in progress.

(b) The entire stretch of the road was formed across the lake. In most par of the year the season was not favourable for completing the formation of the road as the lake was always flooded. As such, the work had to be restricted to the working season which is only two to three months in a year. Besides, this is an area where labour is scarce, and that too used for agricultural and fishing operations. In addition to these disadvantages the cyclone and the continuous rains which occupied in 1969 damaged the road already formed up to M. 10/2 retarding the progress of further work.

శ్రీ యస్. వేమయ్య :—అధ్యక్షా, ఎప్పటిలోగా ఇది పూర్తి చేయాలని అనుకొన్నారు ? ఈ మొత్తమంతా స్టేటు గవర్నమెంటే భరిస్తున్నదా ? కేంద్రము భరిస్తున్నదా ? కేంద్రము ఎంత యిచ్చారు ? మన స్టేటుగవర్నమెంటు యెంత యిచ్చారు ? మొత్తము ఎంత ఖర్చు అయినది ? ఇంకా ఎంత ఖర్చు పెట్టదలను కొన్నారు ?

శ్రీ టి. రామస్వామి :—ఫైనల్‌గా ఇదంతా సెంట్రల్ గవర్నమెంటు యివ్వకోవాలి. ఇప్పటివరకు 14,67,313 రూపాయలు అయినది. 47 వేలు చిల్లర మా దగ్గర వుంది. వున్నదికూడ త్వరగా పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను. రాకెట్ స్టేషనుకూడ వచ్చినది కాబట్టి గవర్నమెంటు ఆఫ్ ఇండియా తొందరపడతోంది. మనముకూడ తొందరగా పూర్తిచేయాలనే అనుకొంటున్నాము.

శ్రీ వై. వెంకటరావు :—అధ్యక్షా, దీనిని ఎప్పుడు ప్రారంభించారు ?

శ్రీ టి. రామస్వామి :—5, 6 సం. లు అయి వుంటుంది. తొందరలో పూర్తి చేస్తున్నాము.

శ్రీ వై. వెంకటరావు :—సైక్లోన్ 69 మే నెలలో వచ్చినది. అంతకు ముందు ఎందుకు ఆలస్యము అయినది ?

శ్రీ టి. రామస్వామి :— ఈ రోడ్ లేక్‌లో చేయవలసి వస్తున్నది. ఎప్పుడూ నీరు వుంటుంది. 2, 3 నెలలే సీజను. అందువల్ల ఆలస్యమైనది. ఇంతవరకు కొంత నిదానముగా చేస్తున్నారు. ఇప్పుడు అక్కడ రాకెట్ స్టేషను పెడుతున్నారు కాబట్టి గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు తొందర పడుతున్నారు. మనముకూడ తొందరగా చేయాలని అనుకొంటున్నాము. 4 లక్షలు శాంక్షను అవాలి. రివైజ్డ్ ఎస్టిమేట్స్ శాంక్షను చేశారు. అది ఖర్చు చేయబడుతుంది.

శ్రీ కె. మునుస్వామి :—అధ్యక్షా, ఈ రోడ్ బకింగ్‌హామ్ కెనాల్ వరకు వెళ్ళినది. బకింగ్‌హామ్ కెనాలుపైన బ్రిడ్జి వేశారు. కాని ఈ రోడ్ వేయడములో అవసరమైనచోట్ల కల్‌వర్ట్స్ కట్టలేదు. ఈ చెరువునుంచి వచ్చే వాటర్ సప్లయికి చాల ఆటంకము కలుగుతున్నది. రైతులు గ్రీవెన్స్ చేస్తున్నారు. సర్వే చేసి అవసరమైనచోట్ల కల్‌వర్ట్స్ కట్టినట్లయితే యిబ్బందులు తొలగుతాయి కదా.

శ్రీ టి. రామస్వామి :—కల్‌వర్ట్సుకూడ కడుతున్నారు. అదికూడ పూర్తి చేస్తారు.

PUBLIC SCHOOLS IN ALL DISTRICTS

687—

* 1437 Q —Sri B. Niranjanarao . —Will hon. Minister for the Education be pleased to state:

(a) whether it is a fact that the Government is going to start public schools in all the districts ;

(b) if so, whether the public schools will be opened during the school year, 1970-71 ,

(c) what is the amount that the Government proposed to spent on each school, and ;

(d) what is the medium of education in these schools ?

The Minister for Education (Sri P. V. Narasimha Rao) :— (a) No, Sir.

(b). (c) & (d) :-Do not arise.

శ్రీ బి నిరంజనరావు .—అధ్యక్షా, మంత్రిగారు లేదని చెప్పారు కాని పబ్లిక్ స్కూల్స్ అవసరం ఎంతైనా వుందని ఇవి పెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి లోగడనుంచి వున్నమాట నిజము. పునరాలోచన చేసి పబ్లిక్ స్కూల్స పెట్టే ప్రయత్నము చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఆలోచన ఇప్పటికీ వుంది కాని ప్రొపోజలు ఏమీ రాలేదు ఇంతవరకు ప్రొపోజల్స ఫార్ములేట్ కాలేదు. వచ్చే సంవత్సరము వీలుంటుందేమో ఆలోచిస్తాము.

శ్రీ జి. వెంకటరెడ్డి :-అధ్యక్షా, కొత్తగా పెట్టే స్కూల్స లేవంటున్నారు. అలాంటి స్కూల్స ఇప్పుడేమైనా ప్రభుత్వ ఆధ్వర్యముక్రింద వున్నవా ? అవి పనిచేసే తీరు ఏవిధంగా వుంది ?

Sri P. V. Narasimha Rao ;—Public Schools are not run by the Government. హైదరాబాదులోని బేగంపేట స్కూలుకు ఆల్ ఇండియా పేటరన్‌లో ఒక కమిటీ వుంది. Public Schools as such are not run by the Government.

శ్రీ టి. యస్. మూర్తి :—అధ్యక్షా, ఈ పబ్లిక్ స్కూల్స్‌లో జమీందారుల, మర్చెంట్స పిల్లలు చదువుకొంటూ వుంటారు పబ్లిక్ స్కూల్ అంటే ఏమిటో అర్థము కావడములేదు ఇది చాల ఖర్చుతో కూడిన విషయముగా వుంది. హార్సిలీ హిల్స్‌లో పబ్లిక్ స్కూలును రన్ చేస్తున్నారట. కమిటీ రన్ చేస్తున్నట్లు లేదు 40 లక్షలు నాన్ రికరింగ్, సంవత్సరానికి 4 లక్షలు రికరింగ్ గ్రాంటు గవర్నమెంటు ఇస్తున్నదని తెలుస్తున్నది ఇంత కష్టపెట్టి

రన్ చేయడములో అర్థము ఏమిటి? దీనివల్ల వచ్చే లాభాలు ఏమిటి? పబ్లిక్ స్కూలుకు ఎగనెస్ట్ ఒపీనియన్ వుంది. అసలు ఈ సిస్టమ్ ఏమిటో చెపుతారా?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఈ పబ్లిక్ స్కూల్స్ చాలా కాలమునుంచి వస్తున్నవి. The model has been taken from England. ప్రతి స్టేటులో 1, 2, 3 ఈ విధంగా వున్నవి అనుకోండి. కాని పబ్లిక్ స్కూలు యొక్క స్వరూపమును మార్చవలసిన అవసరము వుందని గుర్తిస్తున్నాము. ముఖ్యముగా మీడియమ్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షను గురించి పరిశీలన చేయుచున్నాము. ఇప్పుడున్న పబ్లిక్ స్కూల్సులో పెద్ద పెద్దవారి పిల్లలు అనేది కాకుండా పేదవారికి కూడ అవకాశము లేకపోలేదు. కొంతమందికి స్కాలర్‌షిప్సు ఇస్తున్నారు. అనేక విషయాలలో పబ్లిక్ స్కూలుయొక్క స్వరూపము, స్వభావము మార్చవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జి శివయ్య :— రాష్ట్రంలో ఎన్ని పబ్లిక్ స్కూల్స్ వున్నాయి, ఎక్కడెక్కడ వున్నాయి, వాటికి ప్రభుత్వానికి వున్న సంబంధమేమిటి, ప్రభుత్వం వాటికి ఎయిడ్ ఇస్తున్నదా?

శ్రీ పి వి. నరసింహారావు :— ప్రైవేటు సంస్థలు టి. టి. డి. వారు నడుపుతున్నారు. హైదరాబాదులో ఒకటి, గుంటూరులో ఒకటి వున్నది. ప్రభుత్వం ఎయిడ్ ఇస్తున్నది. We are giving aid, but I do not know the exact figures of aid. But we are giving.

శ్రీ జి. శివయ్య :— పేదవారికి ఎలిమెంటరీ స్కూల్స్ తప్ప వేరే గతి లేదు పేదవారికికూడ ఈ స్కూల్స్‌లో అవకాశం లేకపోలేదని మంత్రిగారు చెప్పారు. పబ్లిక్ స్కూల్స్‌లో చదువుకొనేవారితో ఈ పేదపిల్లలు కాంపిటీషన్సులో ఎలా నిలబడగలుగుతారు?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఇప్పుడున్న పబ్లిక్ స్కూల్స్‌లో స్కాలర్‌షిప్స్ సిస్టమ్, ఫ్రీ స్టూడెంటుషిప్ సిస్టమ్ వుంది. అందరూ పెద్దవారే అని అనటానికి వీలులేదు. అయినా పేదవారికి పెద్దవాంతో సమానమైన అవకాశాలు లేని స్థితి వున్నమాట వాస్తవమే. అది పరిశీలించవలసివుంటుంది.

శ్రీ సి. వి. కె రావు :— పబ్లిక్ స్కూల్స్ అనేవి ఏనాడో బ్రిటిష్ సాంప్రదాయానికి ముందు వచ్చినవి. ఇంగ్లండులో పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నవారు మంత్రులవుతూ వుండటం సాంప్రదాయం. అయితే మన మంత్రులకు ఆ అదృష్టం పట్టలేదు పబ్లిక్ స్కూల్‌లో చదివి ఇక్కడకు రాలేదు. కనీసం ఇక్కడకు వచ్చిన తరువాత అయినా వారిని చదివించటానికి పబ్లిక్ స్కూల్‌లో చేర్పించకూడదా?

శ్రీ పి. వి. నరసింహారావు :— మన పబ్లిక్‌స్కూలు ఇదేనండి. తమరు వన్ ఆఫ్ ది అధ్యాపకులు.

శ్రీ ఎ. మాధవరావు :— మెకాలే బ్రిటిష్ పార్లమెంటులో ఈ దేశాన్ని మొత్తం స్లేవరీగా వుంచాలంటే జాతీయ జీవనాన్ని బ్రద్దలుకొట్టాలని చెప్పిన

ధోరణిలో ఈ పబ్లిక్ స్కూల్స్ నడుస్తున్నవి. ఈ పబ్లిక్ స్కూల్స్‌కు సంబంధించి సెంటర్ ఇన్‌స్ట్రక్షన్స్, పాట్రన్ ఏమైనా చెప్పిందా? చెబితే అవి ఏమిటి?

శ్రీ పి. వి. నరశింహారావు.—మనం ఒక విషయం మాట్లాడుతున్నప్పుడు ఎక్స్‌ట్రీమ్‌కు పోవలసిన అవసరంలేదు. 20 సంవత్సరాలక్రితం వున్నప్పటి పబ్లిక్ స్కూల్స్ మాదిరిగానే ఇప్పటికీ వున్నాయని, వాటిలో మార్పు రాలేదని, అక్కడ పనిచేసేవారికి నేషనలిజం లేదని అనుకోవడం కరెక్టు కాదని మనవి చేస్తున్నాను. అయినా వాటి స్వరూపంలో కొంత మార్పు రావలసివుందని చెప్పాను.

శ్రీ ఎ. భాస్కరరావు.—పబ్లిక్ స్కూల్స్‌లో మీడియమ్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ ఏది? జూనియర్ కాలేజెస్‌లో మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్‌ను తెలుగు చేశారు. అదే పబ్లిక్ స్కూల్స్‌కు కూడా వర్తిస్తుందా? లేకపోతే వర్తింపచేస్తారా?

శ్రీ పి. వి. నరశింహారావు:—పబ్లిక్ స్కూల్స్‌పై ఎకడమిక్‌గా కాని, ఎడ్మినిస్ట్రేటివ్‌గా కాని మనకు కంట్రోలు లేదు దానికి ఆలిండియా ఎసోసియేషన్ వుంది. ప్రస్తుతం వారు మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ ఇంగ్లీషులో నడుపుతున్నారు. దానిని వారిచేత పరిశీలింపచేయవలసి వుంటుంది. దాని స్వరూపంలో మార్పు రావాలనే నేను అంగీకరిస్తున్నాను. మొదటి పబ్లిక్ స్కూల్స్‌కు ఎంతో మార్పు వచ్చిందని నాకు తెలుసు, నేను స్వయంగా చూసి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. వేమయ్య:—పబ్లిక్ స్కూల్ ప్రైవేటు వారు నడుపుతున్నారని దానికి ఎయిడ్ యిస్తున్నారని మంత్రిగారు చెప్పారు. గత రెండు సంవత్సరాలలో ఎంత ఇచ్చారో చెప్పగలరా? పేదవారికి అవకాశం లేకపోలేదన్నారు. ఇప్పటివరకు ఏ ఏ కేటగిరిస్‌కు ఇచ్చారో చెప్పగలరా?

శ్రీ పి. వి. నరశింహారావు:—ఆ వివరాలు ఇప్పుడు లేవు. ఏ కేటగిరీస్‌కు, ఏ గ్రూప్‌లో ఎంత మంది వున్నారో వివరాలు తెప్పించి ఇస్తాను. I can get the figures of the scholarship holders.

శ్రీ యం. వి. నారాయణ:—పబ్లిక్ స్కూల్ రూపకల్పనలో మార్పు రావాలన్నారు. దానితో పాటు దేశ రక్షణకు పనికి వచ్చేటట్లుగా అక్కడ కత్తి యుద్ధం, కర్ర యుద్ధం, గుఱ్ఱపుస్వారీ మొదలైన విద్యలు నేర్పుతున్నారా లేకపోతే నేర్పే ఏర్పాట్లు చేశారా?

శ్రీ పి. వి. నరశింహారావు:—గుఱ్ఱపుస్వారీ అన్నిచోట్లా వుందని చెప్పలేను కాని కొన్ని ఇన్‌స్టిట్యూషన్స్‌లో వుంది. గోలుకొండ సైనిక స్కూలులో గుఱ్ఱపుస్వారి వుంది. వ్యాయామ క్రీడలు మొదలైనవి సైంటిఫిక్‌గా నేర్పుతున్నారు.

శ్రీ డి. వెంకటేశం:—సెంట్రల్ స్కూల్స్ మన స్టేటులో ఎన్నిఉన్నాయి? సెంట్రల్ స్కూల్స్ పెట్టడం వల్ల మన ప్రభుత్వానికి నష్టం లేదు కనుక వాటిని ఎంకరేజ్ చేస్తుందా?

Sri P. V. Narasimha Rao:—This question does not pertain to central schools. It is only about public schools. సెంట్రల్ స్కూల్స్‌కు సంబంధించి వేరే అడగండి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఇక్కడ వున్న స్కూలులో ఎంత మంది హరిజన పిల్లలు వున్నారు. ఎంతమందికి స్కాలర్‌షిప్స్ ఇస్తున్నారు ?

శ్రీ పి. నరసింహారావు :— ఆ ఫిగర్స్ లేవు. పంపించి ఇస్తాను.

### AID FOR DEVELOPMENT OF TELUGU OUTSIDE ANDHRA PRADESH

688—

* 507 (1968) Q.— Sarvasri G. Sivaiah, Amara'a Easwara Reddy and Dhanenkula Narasimham Will the hon. Minister for Education be pleased to state :

(a) what steps would be taken by the Government of Andhra Pradesh to give aid to the Educational Institutions run by Andhra Associations for the development of Telugu in various places like Calcutta, Jamshedpur, Roorkela Bombay, Delhi, Madras Bangalore and other places,

(b) whether the Government is aware that about 50 lakhs of Andhra out o 290 lakhs of people in Madras State are forge ting their mothertongue as there is no encouragement from the Government of Madhras for Telugu Development;

(c) when such being the case whether the Government will consider to give grants to enco r ge to start Telugu Schools in Madras State and particularly in the border districts; if so, when; and

(d) the yearly grants given to Telugu Schools out side Andhra State in 1967-68 and 1968-69 ?

Sri P. V. Narasimha Rao :—(a) Grants are being given to the Educational Institutions run by the Telugu sepaking people outside the State so as to enable Telugu people outside the State to develop their mother tongue Grants have also been sanctioned for the creation of a post of Prof. in Telugu in Madurai University and to continue a post of Lecturer in Telugu in the University of Kerala.

(b) The Government of Tamil Nadu is encouraging development of Telugu languag by opening Telugu medium schools and by giving grants to private aided schools.

(c) It would not be advisable for this State Government to start Telugu medium schools in Tamil Nadu. However, requests for sanction of grants by the Telugu Associations in Tamil Nadu could be considered sympathtically having regard to our own resources.

1967-68

Rs. 6,500 towards the creation of post of Lecturer in Kerala University.

1968 69

Rs. 15,000 towards the creation of post of Prof. in Telugu in Madhurai University;

Rs. 10.000 to the Andhra Association, Calcutta, for the construction of school building.

Rs. 0 000 to Andhra Dramatic and Literary Society Jamshedpur towards the construction of Science block to its High School.

Rs 10,000 to Sri M. V N Rao Memorial School, Bhilai for the construction of School building

మన రాష్ట్రం వెలుపల ఇతర రాష్ట్రాలలో తెలుగు మాట్లాడేవారు నడుపుతున్న విద్యా సంస్థలకు కొంత గ్రాంటు ఇవ్వడం జరుగుతూ వున్నది మధురై యూనివర్సిటీలో ఒక తెలుగు ప్రొఫెసరు పోస్టుకు శాంక్షను ఇవ్వడం జరిగింది. కేరళ యూనివర్సిటీలో లెక్చరర్ పోస్టును కూడా ఇవ్వడం జరిగింది.

బి :—తమిళనాడు ప్రభుత్వంవారు తెలుగు మాట్లాడేవారి స్కూలుకు కాని, తెలుగు బోధనా భాషగావున్న స్కూల్సుకు కాని గ్రాంట్సు ఇస్తున్నారు.

సి :—ఈ ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలోకి వెళ్ళి మన పాఠశాలలు నడపడం సాధ్యమైన పని కాదు. అది చేయకూడదు. ఆ రాష్ట్ర ప్రభుత్వాలకే అది వదిలి వేయవలసి వుంటుంది తమిళనాడులో కాని, ఇతర రాష్ట్రాలలో కాని తెలుగు సంఘాలవారు మనలను అభ్యర్థించినప్పుడు మనం వారికి ఎడ్ హాక్ బేసిస్ మీద అప్పుడప్పుడు కొంత సహాయం చేయడం జరుగుతున్నది.

డి :—1967-68 లో కేరళలో తెలుగు లెక్చరర్ పోస్టు ఏర్పాటు చేయటానికి 6,500 రూపాయలు ఇచ్చాము. 1968-69 లో మధురై యూనివర్శిటీలో తెలుగు ప్రొఫెసరు పోస్టు ఏర్పాటు చేయటానికి 15,000 రూపాయలు ఇచ్చాము. కలకత్తా ఆంధ్ర ఎసోసియేషన్‌కు స్కూలు బిల్డింగు కట్టుకోటానికి 15 వేలు ఇచ్చాము. ఆంధ్ర డ్రెమిటిక్ అండ్ లిటరరి సొసైటి జంషడ్‌పూర్ వారికి వారి హైస్కూల్ లో సైన్సు బ్లాకు కట్టుకోటానికి 10 వేల రూపాయలు ఇచ్చాము. యం. వి, ఎన్. రావు మెమోరియల్ స్కూల్ భిలాయ్‌కి స్కూల్ బిల్డింగ్ కట్టుకోటానికి 10 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.

శ్రీ జి. శివయ్య :—ఇతర రాష్ట్రాలలో ఆ రాష్ట్ర ప్రభుత్వాలే చేయాలి కాని మనం చేయవలసిన అవసరం లేదని చెప్పారు. మద్రాసు స్టేటులో 50 లక్షల మంది తెలుగువారు వున్నారు బోర్డర్ డిస్ట్రిక్ట్సువారు చాలా కష్టపడుతున్నారు. మన తెలుగు ప్రామినెన్స్ పోతున్నది. They are forgetting the language. Peshaps the hon. Minister may not be aware of these things Lakhs of Telugu people in Tamil Nadu are suffering like that. Why should we not think of starving certain schools in Tamil Nadu? For example, how did you allow the T. T. D. to start a college at Delhi? What is the Policy? When you allowed that, why should you not allow this?

Sri P. V. Narasimha Rao ; -Delhi is no body's property. Delhi is the National Headquarters.

Sri G Siviah : When you have laid down a policy, how did you allow the T. T. D. to start a college in Delhi?

Sri P. V. Narasimha Rao :—Should I go and start a college in Madhurai?

Sri G. Siviah :—Why not?

Sri P. V. Narasimha Rao:—It cannot be done, nor will I appreciate it if the Maharashtra Government starts a Marathi college here. My answer is 'No'.

Sri G. Siviah :—Why should the policy of the Government be like this? There are many institutions who are asking for funds.

Sri P. V Narasimha Rao :—My answer is 'No'. I am trying to explain. They don't listen. There is no patience. I am trying to explain the policy of the State Government with the other State Governments. What we are evolving is reciprocal basis. If there have been any complaints, always we can take them up with the other Governments. I cannot allow or permit, if the Government of West Bengal starts 50 Bengali schools in Hyderabad.

Sri G. Siviah :—Why did you allow in Delhi ?

Sri P. V. Narasimha Rao :—I did not allow.

Sri G. Siviah :—Perhaps, our hon. Minister may not be aware of these things. The T. T. D. has started a college at Delhi .. ..

శ్రీ పి. వి. నరసింహారావు :—దానికి దీనికి సంబంధం ఏమిటండీ ?

Sri G. Siviah :—How did your Government allow a college to be started at Delhi ?

Sri P. V. Narasimha Rao : -If you want to go and start a college at Madhurai you don't require my permission. If any body wants to start a school any where outside the State, I have no objection, but as Government, I will not start any schools in other States.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—మద్రాసులో ముత్యాలపేట హైస్కూలు కేశరి హైస్కూలు అని తెలుగు విద్యార్థులుండె స్కూల్సు ఉన్నాయి. వాటిలో 17 మంది టీచర్సును రిట్రెంచు చేస్తామని నోటీసిచ్చారు. మన ప్రభుత్వానికి వారు కూడా మహజరులు పంపించారు. అవి వచ్చాయా ? అటువంటి లింగ్విస్టిక్ మైనారిటీసుకు రక్షణ ఇస్తారా ?

శ్రీ పి వి. నరసింహారావు :—అదే నేను మనవి చేసేది. There is a Comissioner for Linguistic Minorites for the whole of India. Wherever such matters are brought to our notice we bring them to his notice to see that the other State Governments concerned are properly advised to take certain steps. We also submit to the jurisdiction of the Commissioner for Linguistic Minorities. I have got here a list of schools in Tamil Nadu. If there is any case in which there is some difficulty about any teachers being removed or linguistic minorities being discriminated against, in any State, that matter can always be brought to the notice of the Commissioner for Linguistic Minorities. Through him we take action in these matters. We just don't start school right and left in other States to embarass those Governments because our Government also will be equally embarassed if other Governments start schools in our State. This is is a matter in which preservation of cultural heritage of linguistic minorities should be accepted on all hands, That is why there is Commissioner. If there is

any such matter, we can certainly bring it to his notice and see that things are set right.

శ్రీ టి సి రాజన్ :—మంత్రిగారు తెలిపిస్తూ లింగ్విస్టిక్ మైనారిటివారికి అవసరం అయితే గవర్నమెంటు చర్య తీసుకుంటామంటున్నారు. యీమధ్య హోసూరు తాలూకాలో ఉన్న ఆంధ్రులను రెండుగా చీల్చడానికి ప్రయత్నించి రెండుగా చేశారు అందువలన ఆంధ్రుల సంఖ్య తగ్గిపోయింది. దానిని గురించి హోసూరు ఆంధ్ర సంఘంవారు మన ప్రభుత్వానికి విజ్ఞప్తి పంపించారు దాని విషయంలో లింగ్విస్టిక్ మైనారిటీ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు చేశారా?

శ్రీ పి వి నరసింహారావు :—ఇది స్కూలుకు సంబంధించినది సంస్థలకు గ్రాంటు ఇస్తున్నారా అని మొదలుపెట్టి హోసూరు రెండుగా చేస్తున్నారువరకు పోతే ఎక్కడ ప్రారంభించి ఎక్కడకు పోతామో తెలియదు. We had a discussion also in this very House. I shhll pass on your suplementary to the hon Chief Minister. If there is any information, you will get it. నేను ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తాను హోసూరు గురించి చర్చ జరిగింది. దానిని గురించి ఏమి జరిగిందో తమకు ఇన్‌ఫర్మేషను పంపిస్తాను.

శ్రీ రాఘవరావు :—ఆంధ్రప్రదేశ్‌లో గల తిరుపతి దేవస్థానం డబ్బు ఢిల్లీలో ఖర్చు చేసి విద్యాసంస్థ ద్వారా ఉపయోగిస్తున్నాం అన్నారు. 50 లక్షల ఆంధ్రులు మద్రాసు రాష్ట్రంలో తెనుగుభాష అభ్యసించటానికి గవర్నమెంటు ఖర్చు చేయడానికి వీలులేనట్లుగా మాట్లాడటంలో న్యాయం ఏముంటుంది. తిరుపతి దేవస్థానం డబ్బు ఢిల్లీలో ఖర్చు చేస్తూ మద్రాసు రాష్ట్రంలో వున్న 30 లక్షల మందికి ఖర్చు చేయకపోవడం ఏమి న్యాయం ?

శ్రీ పి. వి నరసింహారావు :—ఢిల్లీలో ఎవరు పెడుతున్నారు ? That is not a government college. If any other temple or if any other institution or if any othsr philantnropic body is prepared to start schools in Tamilnadu, Maharashtra or Kerala I have no objection.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—ఢిల్లీలో మన దేవస్థానం కాలేజీ పెట్టారు. తమిలునాడులో వేలూరులో స్కూలు నడుపుతున్నారు. యీ విధంగా దేవస్థానం వారు ఇతర రాష్ట్రాలలో నడిపేటప్పుడు మనకి రాష్ట్రప్రభుత్వాలకు హక్కు లేదని అంటారు. ప్రభుత్వానికి హక్కు ఉందని తెలుసు. దేవస్థానం డబ్బు దండిగా ఉంది. ప్రక్క రాష్ట్రమయిన తమిళ రాష్ట్రంలో విరివిగా స్కూల్సు పెట్టి ఎందుకు ప్రయత్నించరు ?

Sri P. V. Narasimha Rao :—It is for the Devasthanam. We have certain powers over the T. T. D. Those powers are regulated by the Act If within those powers, the I. T. D. has any proposals to open schools, Government will consider it on merit.

Sri Rajagopal Reddy :—If necessary, we can amend the Act If the Act does not permit opening of schools, we can amerd it.

Sri P. V. Narasimha Rao :—Let the T. T. D. come up to us with proposals.

Sri Rajagopal Reddy :—It is not necessary that they should come up to you.

Sri P. V. Narsimha Rao :—In fact, the new Act prohibits the T. T. D. from diverting any funds to general education. These schools and colleges have been running before the Act was passed. I do not khing that according to the present Act, it will be possible either for the T. T. D. or any other Devasthanams to divert their funds.

శ్రీ ఎ. భాస్కరరావు :—అధ్యక్షా, ఇతర రాష్ట్రాలలో తెలుగువారు విద్యా సంస్థను నడిపే సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గ్రాంటు ఇవ్వడం సంతోషం. ఇతర దేశాలలో మలేశియా మొదలయిన దేశాలలో పెట్టినంతే గ్రాంట్సు ఇచ్చే ప్రతిపాదనలున్నాయా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—మలేశియావారు అడిగారు. ఇతర రాష్ట్రాలలో తెలుగువారు ఒక సంస్థ నడుపుతున్నారంటే మనం రెగ్యులర్ మీటుంగు గ్రాంట్సు ఇవ్వడం భావ్యం కాదు. వారికి ఆడ్ హాక్ గ్రాంట్సు ఇవ్వాలి. ఏమయినా సయిన్స బ్లాక్ కట్టుకుంటామంటె అవసరం అయితే గ్రాంటు ఇవ్వాలి. మన రాష్ట్రంలో తమిల్ నాడు వారు మహారాష్ట్ర వారు టీచింగు గ్రాంట్సు ఇస్తున్నారు. అలాగే ఆయా రాష్ట్రాలలో టీచింగు గ్రాంట్సు దొరుకుతాయి. ఏమయినా అవసరాలుంటె సహాయం చేయవచ్చు. కాని We should not participate in the regular grant-in-aid as a State Government. It is not correct Sir. As the requests from other countries we are looking into them మొన్ననే మలేశియ నుంచి అభ్యర్థన వచ్చింది. మలేశియాలో తెలుగువారికి గ్రంథాలున్నాయి. పది పదిహేను వేల రూపాయలు ఖరీదు చేసే కొత్త పుస్తకాలు పంపించాలనే నిర్ణయం జరిగింది అవసరాలు గమనించి సహాయం చేస్తున్నాము.

శ్రీ జి. లచ్చన్న :—ఇప్పుడు లింగ్విస్టిక్ మైనారిటీ యొక్క ప్రొటెక్షన్ గురించి సెంట్రల్ గవర్నమెంటులో ఒక కమీషన్ ఉన్నది. ఆ కమీషన్ వారు ఒరిస్సా ప్రభుత్వము అభ్యర్థనపైన మన ఆంధ్రప్రాంతములో ఎక్కడెక్కడ ఒరియా ప్రజలు ఉన్నచోటగాని, టమిల్ ప్రజలు ఉన్నచోటగాని, కేరళ ప్రజలు ఉన్నచోటగాని, మహారాష్ట్ర ప్రజలు ఉన్నచోటగాని, మన రాష్ట్రములో ఉన్నటువంటి వారికి వారి మాతృభాషలో సరియైన విద్యావిధానము వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కల్పిస్తున్నదా లేదా అని ఒక విచారణ మన రాష్ట్రములో కేంద్ర ప్రభుత్వము ఉద్యోగులచేత జరిపించినారు. అదే విధంగా ఇతర రాష్ట్రాలలో కన్సిడరబుల్ సంఖ్యలో ఆంధ్రులు ఉన్నటువంటి ప్రాంతాలలో వారికి ఆంధ్ర భాషలో విద్యా విధానము కలిగించేవారికి ఆ యా ప్రభుత్వాలు తగిన చర్య తీసుకుంటున్నాయా లేదా అని మన ప్రభుత్వము ఏదయినా కేంద్ర ప్రభుత్వము యొక్క మైనారిటిస్ కమీషన్ వారి దృష్టికి తెచ్చారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఎప్పటికప్పుడు వాళ్ళదృష్టికి తెస్తున్నామండి. కాని, ఒక జనరల్ రోవింగ్ ఎన్క్వయిరీ అనేది ప్రతి స్టేట్‌లో పెట్టమని అడిగినట్లు లేదు, అటువంటి అవసరం ఏదైనా ఉన్నట్లయితే, we shall certainly consider.

శ్రీ జి. లచ్చన్న : ఇప్పుడు ప్రయిమ్ మినిస్టరు గారికి అనేక రెప్రజెంటేషన్స్ వచ్చినాయి వాటిమీద కేంద్ర కమీషన్ ద్వారా ఆ యా రాష్ట్రలలో ఉన్నటువంటి ఆంధ్రులకు న్యాయం జరిగేటట్లు ఏయే రాష్ట్ర ప్రభుత్వాలకు చెప్పారో సెలవిస్తారా ?

Sri P. V. Narasimha Rao :—It requires seperate question. But we have been corresponding and we have been writing to the Commissioner for Linguistic Minorities particularly about the Andhras in Tamilnadu and other places. దానికి వేరే ప్రశ్న వేస్తే నేను తప్పకుండా చెప్పుతాను. కాని ఫలానా రాష్ట్రాలలో ఎక్కడెక్కడ ఉన్నారో మీరు ఒక జనరల్ ఎన్క్వయిరి చేయమని ఒక రోవింగ్ ఎన్క్వయిరీ అడిగినట్లు లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—50 లక్షలు జనాభా ఉన్నప్పుడు, కనీసం వారికి కావలసిన విజ్ఞానంకొరకు స్కూల్స్ ఓపన్ చేయడానికి కేంద్ర ప్రభుత్వము ద్వారా మనము రెకమెండ్ చేయవచ్చు, మేము దానికి గ్రాంట్సు ఇస్తాము, సహాయము చేస్తాము అని చెప్పి ఉండవచ్చుకదా ?

శ్రీ పి. వి. నరసింహారావు: - అసలు వాళ్ళు ఇచ్చినటువంటి ఇన్ఫర్మేషను మనముందు ఉన్నది అదిచూస్తే, ఇంకేమైనా అవసరం ఉంటే చేసుకోవచ్చు. The members of primary schools under Government or Local Bodies with Telugu as medium of instruction for the children of people whose mother tongue is Telugu is—121.

The number of Primary schools under Government or Local Bodieds with Telugu parallel classes for the children of people whose mother tongue is Telugu .. 70

The number of Secondary Schools under Government or Local Bodies with Telugu as medium of instruction for the children of people whose mother tongue is Telugu .. 30

The number of Secondary Schools under Government or Local Bodies with Telugu parallel classes for the children of people whose mother tongue is Telugu .. 25

The Number of Private Primary Schools with Telugu as medium of instruction for the children of people whose mother tongue is Telugu

The number of Private Primary Schools with Telugu Parallel classes for the children of people whose mother tongue is Telugu .. 2

The number of Private Secondary Schools with Telugu as medium of instruction for the children of people whose mother tongue is Telugu. .. 10

The Number of Private Secondary Schools with Telugu parallel classes for the children of people whose mother tongue is Telugu .. 2-

ఈవిధంగా తమిళ్ నాడ్ లో ఉన్నటువంటి ఇన్ఫర్మేషన్, అది వాళ్ళు మనకు పంపించారు. ఇది చాలదు అని మనము అనుకొన్నట్లయితే, ఇక్కడ

గౌరవసభ్యులు చెప్పినట్లు, ఏదో హోసూరులో చాలడంలేదు. ఇంకొకచోట చాలడంలేదు అనేవిషయము మనకు వచ్చినట్లయితే మనను తమిళునాడు ప్రభుత్వానికి తెలుపడమే కాకుండా అసలు ఈ లింగ్విస్టిక్ మైనారిటీసు కమీషనకు తెలుపడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఏది ఎట్లా ఉన్నప్పటికి, ఈ లింగ్విస్టిక్ మైనారిటీసుగురించి వాళ్ళయొక్క లింగ్విస్టిక్ సేఫ్‌గార్డ్సు, వాళ్ళ రక్షణలనుగురించి ఈ లింగ్విస్టిక్ కమీషను ద్వారానే మనము వ్యవహరించడం సరిగా ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి వి కె. రావు: — ఇప్పుడు మధురా యూనివర్శిటీలో ఒక తెలుగులెక్చరరుకు గ్రాంటుఇస్తున్నాము, తెలుగు నేర్పడానికి అన్నారు. అదేరీతిగా కేరళలో ఒక తెలుగు లెక్చరరుకు గ్రాంటుఇస్తున్నాము. వీరు తెలుగు నేర్పడానికి దా గ్రాంటుఇస్తున్నారు. మరి వాళ్ళ మాతృ భాష తమిళమా లేక మలయాళమా ?

శ్రీ పి. వి. నరసింహారావు: — వాళ్ళు తెలుగువాళ్ళనండి. మనమే అసలు వాళ్ళను సెలెక్టుచేసి పంపించవలసింది.

శ్రీ సి. వి. కె. రావు: — ఎంతమంది విద్యార్థులకు నేర్పుతున్నారు.

శ్రీ పి వి. నరసింహారావు: — విద్యార్థులు ఎంతమందో తెలియదుగాని, అక్కడ ప్రొఫెసరు కావాలని ఆ యూనివర్శిటీవారే కోరినారు. ఇక్కడ మన ఉస్మానియా యూనివర్శిటీలో తమిళ్ చెయిర్ ఉన్నట్లే అక్కడ తెలుగు చెయిరుకూడా ఉన్నది. కేరళలో లెక్చరర్ చాలు అన్నారు. మదురా యూనివర్శిటీలో ప్రొఫెసరు కావాలని అన్నారు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు: — ఇదివరకు మంత్రిగారుఇచ్చిన ఇన్‌ఫర్మేషనుబట్టి ఒక తమిళునాడులోను, కేరళలోను తప్పితే మిగతా రాష్ట్రాలలో ఉన్నటువంటి ఆంధ్రులకు తెలుగులోనే విద్యాబోధన చేయడానికి ఏటువంటి సౌకర్యాలు ఉన్నాయో వాళ్ళదగ్గర భోగట్టాలేనట్లు తెలుస్తున్నది, ముఖ్యమంత్రిగారు మొన్న బొంబేకు కలకత్తాకు వెళ్ళినప్పుడు, లేకపోతే అఫిషియలుగా గాని అక్కడ ఉండేటటువంటి ముఖ్యమంత్రిగారికివ్రాసి మీస్టేటులో ఉన్నటువంటి లింగ్విస్టిక్ మైనారటి తెలుగువారు వారికి ఏవిధమైన సౌకర్యాలు చేసినారు అని తమిళునాడునుంచి తెప్పించినట్లుగానే ఇతర రాష్ట్రాలనుంచి తెప్పించుకుని అందులో లోపాలు ఉన్నట్లయితే ఆపి లింగ్విస్టిక్ మైనారటీసు కమీషనకు రిపరుచేస్తే బాగుంటుందికదా. దాన్నిగురించి ఆవిధమైనచర్య తీసుకుంటారా ?

శ్రీ పి. వి. నరసింహారావు : — అసలు లింగ్విస్టిక్ మైనారటీసు కమీషనకద్ద ప్రతిరాష్ట్రానికి సంబంధించినదిఉన్నది మనముకూడా మహారాష్ట్రకు సంబంధించినది తెప్పించుకోవచ్చు నాకుతెలుసును పర్సనలుగా, అక్కడ తెలుగు మీడియంస్కూల్సు ఉన్నాయి బొంబేలో కరీంనగర్, వరంగల్ జిల్లాలనుంచి అక్కడికి వెళ్ళినటువంటివారు వేలసంఖ్యలో ఉన్నారు. వాళ్ళకోసం స్కూల్సు

నడపడం జరుగుతున్నది బొంబేమునిసిపల్ కార్పొరేషనువారు అనేకస్కూల్సు తెలుగుమీడియంలో నడుపుతున్నారు, నాకుతెలుసు. ఇంకా ఏమైన లోపాలు ఉంటే ఉత్తరోత్తరా మనము వాటిని సవరించుకోవచ్చును

శ్రీ డి. నరసింహాం. —మంత్రిగారు జనాభాసంఖ్యనుగురించి ఏమీ ఉదహరించలేదు. బహుశా మద్రాసురాష్ట్రంవారు ఇచ్చినటువంటి మెటీరియల్ మాత్రము పంపినారు. ఒకప్రొఫెసర్, ఒకలెక్చరరును మాత్రమేనియామకము చేసినట్లు ఏదోకొన్నిస్కూల్సు నడుపుతున్నట్లుగా చెప్పుతున్నారు. దేశభాషలందు తెలుగులెస్స అనేటటువంటిది మంత్రిగారు పదే పదే చెప్పుతూఉంటారు ఇప్పుడు మంత్రిగారు చెప్పేదానినిబట్టి, ఇతరరాష్ట్రప్రభుత్వాలు ఏమైనా కోపగించుకుంటాయి, అసూయపడతాయేమోగనుక మనము వాటివిషయములో కలిగించుకోడానికి వీలులేదుఅన్నట్లుగా చెప్పుతున్నారు ఇది న్యాయముకాదు. అటువంటప్పుడు, ఈ తెలుగువారందరిని జాడ్యం చేసేటటువంటి ఆలోచన ఏమైనా ఉన్నదేమో సెలవిస్తారా ?

Sri P. V. Narsimha Rao: —I am not able to understand that satire, Sir., నేనుచెప్పింది ఏమిటంటె, ఒకరాష్ట్రప్రభుత్వము ఇంకొక రాష్ట్రములోవాళ్ళకు స్కూల్సునడపడం అనేదిబాగుండదు అక్కడివాళ్ళు ఏమైన నడుపుకొనేటట్లయితే వాళ్ళకు గ్రాంట్సుఇవ్వవచ్చు, సహాయము చేయవచ్చు. అది చేస్తున్నాముఅని చెప్పాను.

Mr. Deputy Speaker —The answers to other questions will be placed on the Table of the House Now we will take up the short-notice question.

Shore- Not ce question and Answers.

REGISTERING THE EXPANSION UNIT OF ANDHRA PRADESH PAPER MILLS AS A SEPERATE NEW UNIT

680-C—

* 1447-V Q Sri C. Prabhakara howdry .— Will the hon. Minister for Labour be pleased to state:

(a) whether it is a fact that in 1967 the Chief Inspector of Factories refused to register the expansion unit of the Andhra Pradesh Paper Mills as a separate new units on the ground that both Units are located in the same compound, have a common boiler for steam supply a common pulp mill, a common time office, security department transport department etc , and decided to treat both units as two departments of one paper mill,

(b) whether the Government passed orders to register the same as a separate unit in 1968·

(c) whether the Government is aware that the Central Government is of the opinion that there is a prima facie case for treatment of the expansion unit as part and parcel of the old unit;

(d) whether the Government is aware that there is common income tax assessment of the two units;

(e) whether the Government is aware that the workers and staff of both units are on the same service rolls and token numbers are given accordingly and that they work in both units combinedly: and

(f) whether the Government is aware that registration of the expansion unit as a separate mill will hit at the bonus and provident fund rights of the workers and staff?

The Minister for Labour (Sri G Sanjeeva Reddy) (a) and (b) Under Sec. 4 of the Factories Act, 1948, Government issued orders in G. O. Ms No. 124, Home dated 5 2 1968 that the new unit II of Andhra Pradesh Paper Mills, Rajahmundry be treated as a separate factory for all purposes of the Factories Act, after taking into consideration the need for declaring that unit as a separate factory.

(c) There is no information with the State Government.

(d) Yes, Sir.

(e) Separate master rolls are maintained for the old and new units and the token numbers for the old and new units are in different serial order.

(f) Yes, Sir.

శ్రీ సి. ప్రభాకర చౌదరి :— చీఫ్ ఇన్స్పెక్టర్ ఒకసారి రిజక్టు చేశారా అని అడిగాను.

శ్రీ జి. సంజీవ రెడ్డి :— రిజక్టు చేయలేదు ; వారు రికమండు చేశారు.

Sri C. Prabhakara Chowdari :— I have information with me that the Chief Inspector of Factories has rejected the petition by the PaperMill management by register it as a separate unit. యీ ఇన్ఫర్మేషన్ మీకు ఇస్తున్నాను అందులో చీఫ్ ఇన్స్పెక్టర్ సపరేట్ గా ఫ్యాక్టరీ ఉండటానికి వీలులేదని దానిని రిజక్టు చేశారు దానికి కారణం ఏమిటంటే —మీది ఒకే ప్రమిసెస్— in D 4 EG/URF/67 dated 8-9-1967 run by the same managment and raw materials supplied to both units is from one source. అని చెప్పి, వారు కారణాలు తెలియపరచి నేను సెపరేట్ గా చేయుటానికి వీలులేదు ; I treated as a single factory having two branches, 2 యూనిట్స్. 2 బ్రాంచెస్ క్రింద యీ పేపర్ మిల్లును నేను ట్రీట్ చేస్తున్నాను అని యీ ఉత్తరములో చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వ్రాశారు. ఇది 67 వ సం. లో వ్రాశారు. 68 వ సం. లో మీరు చెప్పినటువంటి జి. ఒ. లో ఇలా చేశారు.

శ్రీ జి సంజీవ రెడ్డి .— నాకు ఉన్న ఇన్ఫర్మేషన్ బట్టి చూస్తే —చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ముందు మేనేజ్మెంట్ ఇచ్చిన రీజన్స్ తో ఏకీభవిస్తూ పర్సనల్ గా 3-11-67 నాడు స్వయంగా వారు రాజమండ్రి వెళ్లి పేపర్ మిల్లు ఇన్స్పెక్ట్ చేసి—ఆరు రీజన్స్ వల్ల యీ ఫ్యాక్టరీని వేరేగా ట్రీట్ చేయాలని చెప్పారు. దానిమీదనే గవర్నమెంట్ కూడ సెపరేట్ యూనిట్ అని నిర్ణయంచేసింది. అయితే ఈ నిర్ణయం చేయటంవల్ల మేనేజ్మెంట్ కు కొంతలాభం చేకూరిందని వర్కర్స్ కు కొంత నష్టం కలిగించిన ప్రావిడెంట్ ఫండ్ ఇవ్వటంలేదని బోనస్ యివ్వటంలేదని ప్రభుత్వం గుర్తించి మళ్ళీ దానిని గురించి రివ్యూ చేస్తుందని మనవిచేస్తున్నాను.

ఇన్‌కమ్‌టాక్స్ వారు యీ రెండు యూనిట్స్ సెపరేట్ కాదు ఒకటే అని చూస్తున్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని యీ మధ్యనే మన రాష్ట్ర ప్రభుత్వం దీని పైన పరిశీలించి, దానిని ఒకటిగా మనం ఎందుకు గుర్తించకూడదు అని చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారిని, మేనేజ్‌మెంట్‌ను అడగటం జరిగింది

శ్రీ ఎన్. రాఘవరెడ్డి — అధ్యక్షా, ఒక గౌ. సభ్యులు చీఫ్ ఇన్‌స్పెక్టర్ రిజక్ట్ చేసినారని లెటర్ కూడ చదివి వినిపించిన తర్వాత—తమ ఇన్‌ఫర్మేషన్ ప్రకారం రిజక్ట్ చేయలేదని మంత్రిగారు అంటే ఎట్లా? డిపార్ట్‌మెంట్ వారు, హౌస్‌ను మిస్‌లీడ్ చేసే పద్ధతిలో జవాబు వ్రాసి పంపిస్తున్నారు కనీసం దానిని విచారణ అయినా చేస్తారా?

శ్రీ జి సంజీవరెడ్డి :—. ఇందులో మిస్‌లీడ్ చేసేది ఏమీ లేదు చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ స్వయంగా 3-11-67 న రాజమండ్రివెళ్ళి ఫ్యాక్టరీ చూసి, విషయాలు అర్థం చేసుకొని 6 గ్రౌండ్స్ పైన దానిని ఒకటే యూనిట్‌గా కాకుండా రెండు యూనిట్స్‌గా ఇవ్వవలసిందని గవర్నమెంట్‌కు వ్రాశారు. దాంట్లో మిస్‌లీడ్ చేసే ఇన్‌ఫర్మేషన్ లేదు. అయితే సెపరేట్‌గా చేయుటంవల్ల మేనేజ్‌మెంట్ కార్మికులకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని, లాభాలు పొందటం జరుగుతున్నదని, కార్మికులకు బోనసు ప్రావిడెంట్ ఫండ్ ఇవ్వటంలేదని ప్రభుత్వం గ్రహించి అది మళ్ళీ పరిశీలించవలసిన అవసరం ఉన్నదని గుర్తించి అది మళ్ళీ పరిశీలన చేస్తున్నది.

శ్రీ సి ప్రభాకరచౌదరి.— ప్రభుత్వం మళ్ళీ పునరాలోచన చేస్తున్నామన్నారు సంతోషము. అందులో మేనేజ్‌మెంట్ వారు మంత్రిగారికి ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ కరెక్ట్ కాదండి టోకెన్ నెంబరు సెపరేట్‌గా ఉన్నవి అన్నారు. పాతమిల్లులో ఎవరైతే నెంబరు ఉన్నారో—అక్కడనుండి బిగిన్ చేసి, తర్వాత రిక్రూట్ చేసుకొన్నవారిని అదే నెంబరుమీద ఇప్పటికి రెండు వేలకు ఉన్నటువంటి నెంబర్లు ఉన్నవి అందుచేత సెపరేట్ నెంబరు లిస్టు లేదు టోకెన్ నెంబరు సింగిల్ నెంబరు. అన్ని విధాల ఒకటే ఫ్యాక్టరీ అది. రెండు ఫ్యాక్టరీలు కాదు. కార్మికులకు అన్యాయం చేయుటానికి వారు అట్లా వ్రాసుకొన్నారు.

శ్రీ జి సంజీవరెడ్డి :— టోకెన్ నెంబరు వేరే ఉన్నంతమాత్రమున రెండవ ఫ్యాక్టరీగా గుర్తించే అవసరం లేదు. రెండవ ఫ్యాక్టరీగా గుర్తించాలంటే—దానికి వారు వేరే రీజన్స్ చూపించారు. టోకెన్ నెంబరు—టెక్నికల్ పాయింట్ వారు వేరే నెంబరు వేసుకొన్నంత మాత్రాన అపేవారులేరుకదా.

శ్రీ సి. ప్రభాకర చౌదరి :— ప్రావిడెంట్ ఫండువారు అంగీకరించలేదు సెంట్రల్ గవర్నమెంట్ కూడ అంగీకరించలేదు. ప్రయిమాఫేసి కేసు; రెండు ఫ్యాక్టరీలు ఉండటానికి వీలులేదని చెప్పారు. ఆ దృష్టిలో మీరు ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ జి. సంజీవరెడ్డి :— గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కంపెనీ లా క్రింద —ఇన్‌కమ్‌టాక్స్ లోపల—వారు యీ విషయాన్ని ఒప్పుకోలేదు రాష్ట్ర

ప్రభుత్వం వారు చెప్పిన ప్రకారంగా—[illegible] అని ప్రెసిడెంట్ ఫండు వారు కూడ పరిశీలిస్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ ఒకసారి దీనిపైన పునరాలోచన చేస్తుందని మనవి చేస్తున్నాను

### INTERSTATE SMUGGLING OF RICE ETC.

680 D.

* 1456-D Q. -Sarvasri V. B. Raju and Kona Prabhakara Rao ;—Will the hon. Minister for Civil Supplies be pleased to state:

(a) whether it is a fact that the interstate smuggling of rice and other essential commodities has increased in the recent days;

(b) is it not a fact that it is due to the persistent rumours that the Vigilance Cell will be woundup,

(c) whether there is a proposal to abolish the vigilance cell;

(d) is it a fact that the work of the Vigilance Cell will be entrusted to the flying squads working under the Dist. Collectors;

(e) is it a fact that the hon Minister had publicly stated that the working of the flying squads working under the Dist. Collectors is not satisfactory; and

(f) if the answer to (d) and (e) is in the affirmative how does the Government justify the winding up of the vigilance cell which is wroking well and entrusting the work to the Revenue Flying Squads which have not functioned well?

The Minister for Civil Supplies (Sri A Sanjiva Reddy) :(a) No.

(b) Does not arise.

(c) No.

(d) No.

(e) Yes.

(f) Does not arise.

### APPOINTMENT OF PROFESSOR IN MATHEMATICS IN OSMANIA UNIVERSITY

700 A.

* 1454-Y Q – Sarvasri A. Madhava Rao, V. Rama Rao & D. Venkatesam ; Will the hon. Minister for Education be pleased to state:

(a) whether the Government is aware that Professor in Mathematics in Osmaina University is not appointed since 10 years; and

(b) if the answer to clause (a) is in affirmative, the reasons for not appointing the professor?

Sri P. V. Narasimha Rao :—(a) Yes Sir.

(b) One post was advertised by the University in the years 1959, 1960, 1962, 1963, 1964. 1966 and 1969. The reasons given by the University for not appointing the Professor are as follows:—

(1) The candidates interviewed in 1959, 1960. and 1963 were not found suitable.

(2) The candidate selected in 1962 did not have the teaching experience prescribed in the advertisement.

(3) The candidates selected in 1964 and 1966 wanted higher start of pay and they did not given as the univerrity did not accept their conditions.

The post is readvertised in 1969 and the Registrar has reported hat interviews are going to be held soon.

శ్రీ ఎ. మాధవరావు :— పది సంవత్సరాల నుండి ఒక యూనివర్శిటీలో మేథమేటిక్స్ ప్రొఫెసర్ దొరకలేదంటున్నారు. ఆ మేథమేటిక్స్ ప్రొఫెసర్‌కు వుండవలసిన స్పెషల్ డిగ్రీలు ఏమిటి ? అవి ఉన్నవారు దొరకకపోవటం ఏమిటి ? అందులో ఏమైన రాజకీయాలకు సంబంధించి యీ పోస్టు ఫిలప్ చేయకుండా పోతున్నారా ? వారికి కావలసిన కేండిడేట్స్ రానందువల్ల ఫిలప్ చేయలేదా ?

శ్రీ పి. వి నరసింహారావు :—వారు-అంటే ఏమిటో అర్థం కావటంలేదు.

It is for the University to make their own selection. వారు చెప్పారు-ఒక ఇంటర్‌వ్యూలో వచ్చినవారు మాకు స్యూటబుల్‌గా కనుపించలేదు కాబట్టి తీసుకోలేదు-అన్నారు. ఇంకోక ఇంటరువ్యూలో వచ్చినవారు 1500 టు 1800 జీతం అడిగితే మేము ఇవ్వటానికి వీలులేదు కాబట్టి వారు రాలేదు అన్నారు. ఇపుడు మళ్లీ ఆడ్వర్‌టైజ్‌మెంట్ చేశాము ; ఇంటర్‌వ్యూస్ జరుగుతాయి అని వారు చెప్పినారు.

శ్రీ ఎ. మాధవరావు :—ఉస్మానియా యూనివర్శిటీ వారు మాకు ఆ మనుష్యులు పనికిరారు కాబట్టి మేము పెట్టుకోదలచలేదు అంటే యీ ప్రభుత్వం ఊరుకోవటమేనా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఎన్నోసార్లు ఎడ్వర్‌టైజ్‌మెంట్ జరిగినది. 59 నుండి ఏడు సార్లు అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చినప్పటికీ... ...వారు పేర్లతో సహా చెప్పినారు......

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, తమరు రూలింగ్ యిచ్చే ముందు ఒక టి విషయము మనవిచేస్తాను. వారు కేశవసింగ్ కేస్ చెప్పారు. దాని విషయములో హైకోర్టు నుంచి సుప్రీమ్ కోర్టుకు పోయినప్పుడు సుప్రీము కోర్టువారు పోవచ్చునని యిచ్చారు అన్నారు అది అబిటర్. అంటే దానికి లీగల్ వేలిడిటీ లేదు,

Mr. Deputy Speaker : - I said I will give the ruling later on. I have given my ruling. It does not arise now.

శ్రీ పి. సుబ్బయ్య :— ఇక్కడ ఏ డిబేట్స్ జరిగినప్పటికి ఏ స్పీచెస్ చేసినప్పటికి వాటిని ఎక్కడా క్వశ్చన్ చేయడానికి వీలులేదు క్వశ్చను చేసినట్లయితే It is violation of the rules. It forms a breach of privilege. 'Obiter' has no legal force.

Sri M. Manick Rao :—Sir, I have given notice of a privilege motion and the Speaker has assured the House.

Mr. Deputy Speaker :—The Speaker will give the ruling. I think he has reserved his ruling.

Sri M. Manick Rao .—I am raising it now because you are in the Chair now. The Speaker has assured the House on the 27th and today is 31st.

Mr. Deputy Speaker : - I will bring it to the notice of the Speaker.

## BUSINESS OF THE HOUSE

శ్రీ సి. వి. కె. రావు :— యన్. జి. ఓ. స్, మునిసిపల్ ఎంప్లాయీస్ స్ట్రయిక్‌కి సంబంధించిన అడ్జర్నమెంటు మోషనుకు కన్సెంట్ యివ్వలేదు. నేను మిమ్ములను డిస్ప్యూట్ చేయను కాని The provision to Rule 67 is as follows : "Provided that where the Speaker has refused his content under rule 63 or *is of opinion that the matter proposed to be dis*

*cused is not in order* he may, if he thinks it necessary read the notice of motion and state the reasons for refusing consent or holding the motion as not being in order." So, you please read the notice

Mr. Deputy Speaker :—I cannot do anything when once the Speaker has disallowed it ; he will communicate the reasons to you.

Sri C. V K. Rao :—There is a rule that you can read the notice.

Mr. Deputy Speaker :—When it is not in order, how can I read it ?

Sri C. V. K. Rao .—That is the rule , that is your discretion ·

"67. Provided that where the Speaker has refused his consent under rule 63 or is of opinion that the matter proposed to be discussed is not in order, he may, if he thinks it necessary, read the notice of motion and state the reasons for refusing consent or holding the motion as not being in order."

Mr. Deputy Speaker :- I do not think it is necessary to read

Sri C.V.K. Rao:-Sir, the municipal workers' strike is a matter of grave concern to the entire country.

Mr. Deputy Speaker:—You can raise it during the next three days. The Member has got the opportunity to discuss.

Sri C. V. K. Rao :—It is not the discretion of the Chair to say that I can discuss it or not.

Mr. Deputy Speaker.—I have not allowed it and I will not read it.

Sri C. V. K. Rao :—The same thing I was promised and I was not permitted to discuss.

Mr. Deputy Speaker ;—I told you a number of times that the Speaker has disallowed it I do not think it is necessary to read it.

Sri C. V. K. Rao .—I have got to vehemently protest. Sir, the N. G. Os. and the municipal workers' strike is an issue of major importance on which we have been struggling. We cannot permit the Government to function at this rate. Therefore, I have got to vehemently protest. You don't even read this, Sir, What is the alternative left to us ? I protest and walk out, Sir

(So saying, the hon. Member Sri C. V. K. Rao staged a walk-out)

Sri B. Ratnasabhapathi :—You can disallow the adjournment motion. But, at least it must be read out. That is the procedure Now, every day a new situation is arising· We are not questioning your ruling of disallowing it. But, every day new situation is arising because of the strikes and the attitude of the Government. So it has to be discussed· The urgency of the situation is such that it should be dicussed. Anyway, you have given the ruling and we accept it. తమరు ఆ ఎడ్జర్న్ మెంట్ మోషన్ చదవండి. Then say that it is being disallowed. That is more important. You may allow the particular

Member to read out his motion and just say a few words. Either reserve the ruling for the next day or disallow it the same day. But, you must allow the Member to make a statement because the urgency of the situation has to be emphasized.

Mr Deputy Speaker : -That subject is already over.

శ్రీ ప్రగడ కోటయ్య :— ఒక సభ్యుడు ఎడ్జర్నుమెంటు మోషను ఇచ్చినప్పుడు అది ముందు మీరు చదివి తరువాత తమరు నిరాకరించవచ్చును. The House should know what we have given notice for and under what circumstances you have disallowed it. You kindly read the motion If you are not going to permit us to speak, at least please read it out and then disallow it.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— అధ్యక్షా, మీ దృష్టికి ఒక ముఖ్య విషయం తీసుకురావలసివుంది. రాయలసీమ ప్రాంతంలో కడప, కర్నూలు ప్రాంతాలలో మంచి నీరు లేక ప్రజలు నానా అవస్థ పడుతున్నారు. పొలాలు కూడా ఎండిపోతున్నాయి . ... This is a very important issue, Sir. ప్రతి పక్షాల వారు ఎంత సేపు, ఎన్ని విషయాలు చెబుతున్నా మేము శ్రద్ధగా ఓపికతో వింటున్నాము. మేము చెప్పేదాని కూడా మీరు ప్రాముఖ్యత ఇవ్వాలి. అక్కడ నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. నాల్గు రోజుల క్రితం ఎడ్జరన్ మెంట్ మోషన్ కూడా ఇచ్చాము. మంత్రిగారు వచ్చి 60 వేల ఎకరాలను మేము రక్షిస్తామని చెప్పారు. కాని అవి ఈ నాడు ఎండిపోయే స్థితిలో వున్నాయి. రాయలసీమ ప్రాంతం క్షామ ప్రాంతమని అందరకూ తెలుసు.

Mr. Deputy Speaker :—The concerned Minister is not available.

Sri R. Rajagopala Reddy :-The Minister must be called for and he must be made to answer. All other matters we have discussed are not as important as this The Chair should call for the concerned Minister and make him answer. This matter cannot be easily brushed aside.

శ్రీ పి. సుబ్బయ్య :— మంత్రిగారు ఇప్పుడే సభలోనికి వచ్చారు. ఇది చాలా తీవ్రమైన సమస్య, ఎడ్జరన్ మెంట్ మోషన్ ఇవ్వవలసి వచ్చింది. అక్కడ నుంచి టెలిగ్రాములు వచ్చాయి. వేలాది ఎకరాలకు నీరు లేక ఎండిపోతున్నవి. కనుక మంత్రిగారు దీనిపై ఒక స్టేటుమెంటు ఇవ్వాలి.

(At this stage, the Deputy Speaker rose to speak from the Chair)

Dr. T. V. S. Chalapathi Rao : --I rise on a point of order.

Mr. Deputy Speaker:-I am on my legs. Please resume your seat

In this way we cannot continue. I know the Hon'ble Speaker, the Members and myself too, are feeling very difficult to maintain the prestige of this House. The hon. Member Sri C. V. K. Rao wanted that I should read the adjournment motion. I said, it is irregular and cannot be read. (Interruption) please bear with me. He protested and walked out of the House. Then by protesting and walking out of the House the matter has been closed. Now, other members say

that I should read it, and that I should not form a new convention. The hon. Member who has given notice and who has insisted on reading it has walked out of the House and now it is taken up by the other Members.

Sri Pragada Kotaiah :—I have also given notice of a similar motion and it is there.

Mr. Deputy Speaker :—They say that the motion should be read. That matter is closed by protest and walk-out I cannot on any account reopen it. If he wants he can give notice of another adjournment motion and as a matter of fact any other Member can give such notice, and it will be taken up tomorrow.

Sri Pragada Kotaiah :—My adjournment motion is there.

Mr. Deputy Speaker .—I will find out.

శ్రీ జి. లచ్చన్న :—ఒక గౌరవ సభ్యుడు ఒక సమస్యను హౌస్‌లో రెయిజ్ చేసి ఆయన విరమించుకొంటె రెండోవారు ఆ సమస్యను ఎత్తకూడదనేది న్యాయమైన అబ్జర్వేషన్ కాదని నా మనవి. ఒకసారి హౌస్‌లోనికి వచ్చిన తరువాత అది హౌస్ ప్రాపర్టి అవుతుంది. కనుక చదవవలసిందని అడిగే హక్కు అందరకూ వుంది.

Mr. Deputy Speaker :—There is one adjournment motion given notice of by Sri Satyanarayana Raju and others yesterday. I will read the motion.

డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు .—అధ్యక్షా, ఒకటి తమరు చదవకుండా డిస్ ఎలౌ చేశారు. ఇప్పుడు ఇది చదువుతున్నారు అది డిస్క్రిమినేషన్ అవుతుంది కనుక రెండూ చదవండి. This involves rules. The House is interested to see that the rules are not violated, not only by the Members but also by the Chair. The Chair must also see that the rules are not violated.

Mr. Deputy Speaker :—The adjournment motion given notice of by Sri C. V. K. Rao was disallowed and the reasons will be communicated to the Member; his notice was not in order and therefore it was not read out.

Dr. T. V. S. Chalapathi Rao :—Has it been communicated to him?

Mr. Deputy Speaker :—That will be communicated to him. What Mr. C. V. K. Rao raised is today's motion; it is irregular; how can it be on the agenda?

Sri C. V. K. Rao :—I also gave notice yesterday. I wanted to read out yesterday's notice.

Mr. Deputy Speaker ;—Today's notice not being regular, it will not be read out

Sri C. V. K. Rao :—If you want to read yesterday's notice, I have no objection.

Mr. Deputy Speaker :—You never insisted on that.

Sri C. V. K. Rao :—For whatever reason the notice may not be in order, if a member makes a request, you can read out and then—

Mr. Deputy Speaker : –You say 'if necessary'

Sri C. V. K. Rao : For whatever reason it may be ....

Mr. Deputy Speaker :–Sri P. Kotiah wanted and I am reading out The adjournment motion given notice of by members may kindly be perused. The notices relate to the N G Os. strike since 25th March on the issue of G O No 92 Finance Accounts Dept. dated 27-3-70 stopping the payment of salaries to the staff on strike for the month of March 70. Now the Speaker says that the subject matter of adjournment by members was discussed on the 27th. This was informally raised and discussed more than once on the floor of the House. Also members have an opportunity of referring to this during discussion for 3 days from 31st on the Vote of No-Confidence Motion. Hence disallowed.

శ్రీ ప్రగడ కోటయ్య :—ఇది స్ట్రయికులో భాగంకాదు. మనం 31 లో ఉన్నాము. 27వ తేదిన ప్రభుత్వం జి. వో. ఇస్యు చేశారు. ఇది శాలరీ పేమెంటుకు సంబంధించింది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—నేను చదివాను—How will it help you? You are not going to question. Why should time be allowed?

శ్రీ ప్రగడ కోటయ్య :—వారికి జీతాలు ఇవ్వకపోతే ఎలా బ్రతకాలి. హ్యూమన్ ఆస్పెక్టుతో తీసుకోవాలి కాని కొట్టేస్తే ఎలాగ ?

Sri C. V. K. Rao :-Please Permit me to express one thing, Sir. You have to read the notice and then rule out. You have not read my notice given yesterday. Shall I read it?

Mr. Deputy Speaker :—I will read it. Under Rule 64 notice is given. After nearly a week of state-wide strike situation of the employees, the Government instead of resolving the dispute with its employees, teachers and municipal workers by amicable negotiated settlement has been aggravating the situation by its further vindictive measures by its order to stop the payment of salaries to the employees and adopting unreasonably adamant attitude which is leading to the prolongation of the state-wide strike and hence it has become an urgent matter of public importance." Mr. Rao, the same ruling which was just read out in the case of Sri P. Kotiah, is applicable to you also.

## POINT OF INFORMATION

### *re* : Additional Water Supply to K. C. Canal

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—అధ్యక్షా, రాయలసీమలో కడప కర్నూలు జిల్లాలకు నీటిపారుదల సౌకర్యం కలిగించేది కె. సి. కెనాలు ఒకటే. ఈ సంవత్సరం 50 వేల ఎకరాలలో రెండవ పంటగా పండింది ఈ నెల మార్చి 10 వ తేదీన అక్కడ నీటి పారుదల లేక పంటలు ఎండిపోయినాయి ఆ విషయం మంత్రిగారి

దృష్టికి తెచ్చాము. అక్కడ పరిస్థితి మెరుగు చేస్తాం తుంగభద్ర రిజర్వాయరు నుంచి నీరు తెప్పిస్తాం పంటలు రక్షిస్తాం అన్నారు. అక్కడ నీరు లేక పంటలు దెబ్బ తిన్నాయి. రాయలసీమ క్షామానికి గురైన ప్రాంతం కె. సి. కెనాలు ఒకటె పంటలను రక్షించేది. ప్రభుత్వం తక్షణం కె. సి కెనాలుకు నీరు తెప్పించి పంటలు రక్షించాలి మిడ్ పెన్నారులోవున్న నీరుకూడా పంపిస్తే మిగిలిన పంటలు రక్షించడానికి వీలవుతుంది ప్రభుత్వం తక్షణం గంటలలోపల నీటి సప్లయి చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. నరసింహారెడ్డి —అధ్యక్షా, ఒక్కొక్కరూ ఇలా చెప్పుకుంటూ పోతుంటె నో కాన్ఫిడెన్సుకు కేటాయించిన టైము తమరు తీసుకుంటున్నారా అని అడుగుతున్నాను. అసలు నోకాన్ఫిడెన్సు మోషను చర్చించడానికి టైము ఉంటుందా అని అడుగుతున్నాను.

శ్రీ కె సి. రంగయ్య శెట్టి —అర్జంట్ మాటర్సు జీరో అవరులో అడగ వచ్చు.

శ్రీ యస్ సిద్దారెడ్డి :—రెండు మూడు రోజుల క్రితం......

శ్రీ బి. నరసింహారెడ్డి —మీరు మళ్లీ అదే పద్ధతి చేస్తున్నారు అధ్యక్షా, నో కాన్ఫిడెన్సు మోషనుకు టైము అయిపోయింది. నోటీసులేని వాటికికూడ అలా చేస్తే ఎలాగ ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—Zero hour అని ఏ రూల్సులో లేదు. Zero hour ను ఒక convention గా పాటిస్తూ Speaker గారు allow చేస్తూ వచ్చారు.

శ్రీ బి. నరసింహారెడ్డి :—అంటె దానికి time లేదా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—దానికి time లేదు, ఏమీలేదు అంత డిసార్డరే. అది ఇప్పటివరకు order లోకి పోవడంలేదు. మరి no confidence motion వచ్చిన తరువాత, దానికి ఎక్కువ అవకాశం ఇవ్వాలని గౌరవ సభ్యులు కూడా గుర్తుపెట్టుకొని, ఏదైనా urgent గా ఉంటె అడగవచ్చు. The members should co-operate.

శ్రీ బి. నరసింహారెడ్డి :—కాని no-confidence motion మీద time సంగతి ఏమిటి అని అడుగుతున్నాను. దానికి time ఉండకూడదని మీ ఉద్దేశమా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి (నీటిపారుదల శాఖామంత్రి) :—2. 3 రోజుల క్రితం నాకు notice ఇస్తే చెప్పాను, అప్పుడే మనవిచేశాను. ఈ సంవత్సరం, గత సంవత్సరంకంటె కొంచెం తక్కువ నీరు వస్తుంది. కారణం మనకు తెలుసు, తుంగభద్ర బోర్డు వారి యాజమాన్యంలో ఉన్నది అది. వాళ్లు నీళ్లు ఇస్తే గాని మనకు రాదు, ఎప్పుడైతే నీళ్లు తక్కువ వచ్చాయో, అప్పుడు వెంటనే Superintending Engineer గారికి Telegram ఇవ్వడం, వెంటనే ఒక ఉత్తరం వ్రాయడం కూడా జరిగింది. అయినప్పటికి మెరుగుగా లేదు. అందువల్ల నాకు,

ఎప్పుడైతే notice ఇచ్చారో, వెంటనే C E గారితో, Secretary గారితో, చెప్పి Tungabhadra Board తో correspondence చేయడం జరిగింది Telegram కూడా ఇవ్వడం జరిగింది అయినప్పటికి, మెరుగు లేదు అని తిమ్మారెడ్డిగారు నాకు చెప్పితే, వెంటనే Chief Engineer గారు special గా ఒక Superintending Engineer, ఒక Executive Engineer తుంగభద్ర బోర్డు దగ్గరకు పోయి ఎక్కువ నీళ్లు వచ్చేటట్లు చేశామండి. దానికి ముఖ్యమైన కారణం, రాజగోపాలరెడ్డిగారు చెప్పినట్లుగా, మనకు అక్కడ ఆయకట్టుబట్టి ఉంటుంది ప్రతి సంవత్సరం కొంత ఇబ్బందిగానే ఉంటుంది. మనం additionalగా కొంత ఇవ్వడం, నీరు తక్కువగా ఇవ్వడం జరుగుతూనే ఉన్నది. మరి రాజగోపాల రెడ్డిగారు ఏదో నాగార్జున సాగర్‌కు వచ్చే నీళ్లు అన్నారు. అప్పుడు సుంకేశుల ఆనకట్టనుంచి నాగార్జునసాగర్‌కు నీళ్లు రావలసిన పనిలేదు కావలసిన నీరు నాగార్జునసాగర్‌లో ఉన్నది... ... ఆనకట్టనుంచి పోతూ ఉంటె దానిని అరికట్ట వచ్చును, అనుకొంటాను. Leakage ఏదైనా ఉంటె, వెంటనే orders చేస్తాను, దానికేమిగాని, ఇంకొకటి ఏమిటంటె, Mid-Pennar విషయం కూడా చెప్పారు. అది కూడా ఆలోచిస్తున్నామని మనవిచేస్తున్నాను. (interruption by an hon. member) కాదండి, ఏమి చేయమంటారునన్ను. Telegram ఇచ్చాము, వ్రాశాము, C. E ని పంపించాము. ఇంకా ఏమి చేయమంటారు... అధ్యక్షా, ఈ additional crop ఇచ్చేటప్పుడు, M. L. A. లంతగోల. అయ్యా నీళ్లు లేవు, నీళ్లు లేవని Engineers, Collectors అంతా చెప్పుతూవుంటె, కూడా ఒకటేగోల అయ్యా ప్రతి సంవత్సరం ఇబ్బంది పడుతున్నాము అంటె అప్పుడు మాత్రం M. L. A. లు ఊరుకోరండీ. మాకు కావాలి మాకు కావాలి అంటారు నిరుడు కూడా ఎక్కువ ఇచ్చుకోవడం జరిగింది.

శ్రీ జి లచ్చన్న :— అధ్యక్షా, నీరు చాలనప్పుడు, crop కావాలంటె M. L. A. ల మాటను గౌరవించి crop ఇచ్చరు ఇప్పుడు నీరు చాలకపోయి నప్పుడు నీరు కావాలంటె M. L. A. లమాటకు గౌరవించి ఇప్పుడు కూడా నీరు ఇవ్వాలి.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి : - నిన్ననే C. E. గారిని పిలిపించాను. వెంటనే special గా S. E. ని Executive Engineer ను తుంగభద్ర Board కు పంపమని అన్నాను. ఇదివరకే Telegram ఇవ్వడం జరిగింది, ఉత్తరాలు వ్రాయడం జరిగింది. ఇంక నన్ను ఏమి చేయమంటారో చెప్పండి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—Letters తో, Telegrams తో ఉపయోగం లేదండి water can't come there by telegram. The Chief Engineer must be rushed to the spot.

Sri S. Sidda Reddy : —Not only a telegram was given, not only letters were written, I have instructed the Chief Engineer yesterday to send Superintending Engineer to the Dam to contact the Secretary to get more water.

శ్రీ ఆర్. మహానంద :— అధ్యక్షా, దర్శి తాలూకాలో తూర్పు తోటపాలెం అనే గ్రామంలో హరిజనులవి, క్రిష్టియనులవి దాదాపు 70 ఇళ్లు ఉంటె, వాళ్లు రేపు రాబోయేటటువంటి పంచాయితి Elections దృష్ట్యా, వారికి social boycott పెట్టి అన్ని విధాలా నిర్బంధాలు పెట్టేటటువంటి పరిస్థితి ఉంటె, నేను call attention motion ఇచ్చాను, వారము రోజులు క్రిందట, దానిని disallow చేశారు, నేను అక్కడ తాశిల్దారుతోను, పోలీసు వారితోను చెప్పివచ్చాను, మళ్లీ రాత్రి 11 గంటలకు Telegram వచ్చింది. ఈ విధంగా —

"Regarding Thurpu Thotapallem social boycott affair, situation aggrevated, surpanch took custody of cattle of christians, security of Harijans doubtful, petitions given to Tahsildar and police. Please take immediate action. otherwise great loss to the poor sections." అని ఈ విధంగా Telegram వచ్చింది. అందుకోసం ఇలాంటి grave situation ఉంటేనే, అక్కడ చెప్పడం, మళ్లీ ఇక్కడ ఏమో call attention motion ఇస్తే, దానిని disallow చేశారు. మళ్లీ Telegram మీద Telegram వస్తూ ఉంటె, వాళ్లకు ఇంక రక్షణ ఎక్కడ? ఆ క్రిశ్చన్ పాలెంలో వాళ్లను నిర్బంధంపెట్టి, ఆ ఊరిలో cattle farm లేకపోయినా వాళ్ల పశువులన్నీ నిర్బంధంలో ఉంచి పెట్టుకొని ఎందుకంటె వాళ్లకు లోబడి ఉండాలని, రేపు ప్రొద్దున ఏదైనా additional పంచాయితీ వస్తుందనే ఉద్దేశంతోటి. వాళ్లను ఈవిధంగా తీవ్రమైనటువంటి boycott ను గురిచేస్తూ, నిర్బంధిస్తూ మంచినీళ్లకు గాని ఎక్కడికీ గానీ పోనియ్యకుండా చేస్తున్నారు. దీని విషయంలో ఏమి చేయమంటారు, ఎవరికి చెప్పుకోమ్మంటారు అని నేను మనవిచేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :— Concerned Minister ఉన్నప్పుడు చెప్పుకోమ్మంటే, ఇప్పుడే చెప్పుతున్నారు.

శ్రీ ఆర్. మహానంద :— ఏమి చేయమంటారు, Rule 74 రూపేణా ఇస్తే కూడా ఏమీ జరగలేదు, ఏ రూపేణా ఏమిచేయమంటారు. తిరుపతి వెంకటేశ్వర్లు కూడా మా మాట వినేటటువంటి స్థితి లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— నేను చెప్పానా, వాళ్లు వచ్చినప్పుడు దీనిని చెప్పండని, తమరు అప్పుడే అవకాశము తీసుకొని చెప్పేశారు.

శ్రీ ఆర్. మహానంద :— ఎప్పుడు చెప్పుకోమ్మంటారు. లోపల పోయి అడిగితే ఏమో, time లేదు కాబట్టి disallow చేశామంటారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మీరే అవకాశం తీసుకొని ఈ మూడు రోజులలో మాట్లాడవచ్చుకదా యీ విషయాన్నిగురించి.

శ్రీ ఆర్. మహానంద :— ఈ మూడు రోజులలో నేను ఎప్పుడో అవకాశం తీసుకొని మాట్లాడి లాభము ఏమి ఉన్నది? ఇప్పుడు immediate గా ఏదైనా చర్య తీసుకోకపోతే ఎట్లా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— వారు వచ్చినప్పుడు చెప్పివుండవచ్చు. అది చేయకుండా, ఇప్పుడే చెప్పేశారు. So, I will send this to him.

శ్రీ జి. తిమ్మారెడ్డి :— అధ్యక్షా, కె. సి. కెనాల్‌తో నీరు రావటంలేదు. అక్కడి ప్రజలకు కన్నీరు మాత్రమే వస్తున్నది. దయచేసి మంత్రిగారు వెంటనే అక్కడ నీరు వచ్చేటట్లు చేయాలి. 10 రోజులనుండి అక్కడ నీరు ప్రవహించటం లేదు. పైరులు ఎండిపోతున్నవి. రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్ తెచ్చినపుడు ఇంజనీర్‌ను పంపిస్తామని మంత్రిగారు అన్నారు. ఇంతవరకు పంపించలేదు. ఈ సమస్యను ఏవిధంగా పరిష్కరిస్తారు?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి : — గౌరవ సభ్యులకు రైతులయెడల ఎంత సానుభూతి ఉన్నదో, మాకు అంతకన్నా తక్కువలేదు. దానికి ఏమి యాక్షన్ తీసుకొన్నది మనవిచేశాను. సూపరింటెండింగ్ ఇంజనీర్‌ను వెళ్ళమని చెప్పాను. మొన్న ఎడ్జర్న్‌మెంట్ మోషన్ వచ్చినప్పుడు—ఆ సూపరింటెండింగ్ ఇంజనీర్ గారు వెంటనే ఆ బోర్డుకు వ్రాయటం జరిగింది. అది బోర్డు కంట్రోలులో ఉంది. మన చేతిలో లేదు. గౌరవ సభ్యులు చెప్పగానే–నేను వెంటనే చీఫ్ ఇంజనీర్‌కు ఫోన్‌చేసి అక్కడి చీఫ్ ఇంజనీర్‌ను కాంటాక్టు చేసుకుంటున్నాను. బోర్డు సెక్రటరీని కాంటాక్టు చేయమన్నాను. స్వయంగా లెటర్ వ్రాయుచున్నాను. మన సెక్రటరీని లెటర్ వ్రాయమన్నాను. నిన్న తిమ్మారెడ్డిగారు కొంతమందిరైతులు వచ్చారని నాకు ఫోన్ చేస్తే—అప్పుడు నా దగ్గర చీఫ్ ఇంజనీర్‌గారుకూర్చుంటే–వారు నాదగ్గరకు వస్తామంటే రమ్మన్నాను. గంటసేపు చీఫ్ ఇంజనీర్‌గారిని నాదగ్గర కూర్చోపెట్టాను. కాని వారు రాలేదు. నేను చీఫ్ ఇంజనీర్‌కు— వెంటనే మీరు సూపరింటెండింగ్ ఇంజనీర్‌నో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌నో తుంగభద్ర బోర్డుకు పంపించండి—అని చెప్పాను. దానివల్లకూడ ఫలితం రాకపోతే చీఫ్ ఇంజనీర్‌ను పొమ్మంటాను. సూపరింటెండింగ్ ఇంజనీర్ పోయాడో లేదో కనుక్కొంటాను. పోయివచ్చాక, జరిగిన వ్యవహారం ఏమిటో మీకు చెబుతాను.

శ్రీ జి. తిమ్మారెడ్డి :— నేను వస్తానని ఫోన్ చేశాను. మంత్రిగారు ఆఫీసులో ఉన్నారు; చీఫ్ ఇంజనీర్‌గారితో మీటింగులో కూర్చున్నారన్నారు. నేను మంత్రిగారితో మాట్లాడాను. ఏమి పని చెప్పమని అన్నారు. పని చెప్పాను. వారు అభిప్రాయం వేరేవిధంగా మాట్లాడారు. నీరు రావటానికి మాత్రం గోల చేస్తారు; మమ్మల్ని బ్రతకనివ్వరు, ఇపుడు మమ్మల్ని ఏమి చేయమంటారు అనే ధోరణిలో మాట్లాడారు. అట్లా అన్నప్పుడు మేము రావటం మీకు ఇష్టమా అని అడిగాను. ఈ సంవత్సరం పైరులు ఎండిపోయాయి. నీరు కావలసివచ్చినపుడుమాత్రం మా వెంట పడుతున్నారు—అని చెబుతున్నారు. వారివెంట పడము అని చెబుతున్నాము. 10 సంవత్సరాలనుండి మా ప్రాబ్లం సాల్వ్ చేయమని చెబుతున్నాము. ప్రాబ్లం సాల్వ్ చేయటానికి ప్రభుత్వానికి చేతగాక, చేతులు ముడుచుకొని ఊరికే కూర్చుని మమ్మల్ని అంటే ఉపయోగం ఏమి ఉంది? సెకండ్ క్రాప్‌కు ఇంత వాటర్ వస్తుందని—ముందే నిర్ణయించి

చెప్పండి అని మేము ప్రతి సంవత్సరం చెబుతున్నాము. మేము ప్రతి సంవత్సరం మీ దయాదాక్షిణ్యంమీద బ్రతకవలసిఉన్నదా ? ఈ శాసనసభలో మేము సభ్యులగా ఉండాలా, లేదా అన్నదికూడ తేల్చుకోవలసిన సమస్య వచ్చింది. ఇది మీరు సీరియస్ మేటర్ గా తీసుకొని కడప కర్నూలు జిల్లాల శాసనసభ్యులు, రాయలసీమ శాసనసభ్యులు శాసనసభలో ఉండాలా, లేదా అన్నది చెప్పాలని కోరుతున్నాను.

Presentation of the Fourth Report of the Public Accounts Committee on Appropriation Accounts 196.-67, and Aud.t Report of 1968.

Sri G. Latchanna :-- "I beg to present the Fourth Report of andthe Public Accounts Committee, on Appropriation Accounts 1966 67, Audit Report of 1968 of the Government of Andhra Pradesh.

Mr. Deputy Speaker :- Report presented

GOVERNMENT BILLS

The Andhra Pradesh Factories and Establishments (National, Festival and other Holidays) Bill, 1970.

The Minister for Labour (Sri G. Sanjeeva Reddy) :—Sir, I beg to move; "that leave be granted to introduce the Andhra Pradesh Factories and Establishments (National, Festival and other Holidays) Bill, 1970"

(Pause)

Mr. Deputy Speaker :— Motion moved.

Mr. Deputy Speaker ;—The question is ;

"That leave be granted to introduce the Andhra Pradesh Factories and Establishments (Natianel, Festival and other Holidays) Bill, 1970".

The motion was adopted.

MOTION

re :- No- Confidence in the Council of Ministers.

(శ్రీ) క. గోవిందరావు : — అధ్యక్షా. ఈ విశ్వాసరాహిత్య తీర్మానం ఏ పరిస్థితిలో వచ్చిందన్నది నేను మొట్టమొదట మనవిచేయవ సిన అవసరం ఉన్నది. మన రాష్ట్రంలో గత 23 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలన తర్వాత ఈనాడు సామాన్య ప్రజలు అనేకమైన కారణాలతో అసంతృప్తి చెందటమేకాకుండా, ప్రతి రోజు ఏదో ఒక పట్టణంలో, ఏదో ఒక మూల సత్యాగ్రహాలు, పోరాటాలు సమ్మెలు ప్రజ్వరిల్లుతున్నటువంటి పరిస్థితి మనకు తెలుసు. మన పరిపాలనా యంత్రాంగంలో అన్ని స్థాయిలలో అవినీతి పెచ్చుపెరిగిపోతున్న ఘటనలు రోజు రోజు మనందరి దృష్టికి వస్తున్నవి. అత్యున్నతమైన స్థానంలో, ఎగ్జిక్యూటివ్ లో ఉన్నటువంటి మంత్రులు, ఇతర అధికారులపైన తీవ్రమైన ఆరోపణలు రావటమే కాకుండా హైకోర్టు స్ట్రిక్చర్స్ పాస్ చేసిన పరిస్థితికి దిగ

జారిన సంగతి మనకు తెలుసు. రోజరోజుకు పరిస్థితులు అధ్వాన్నమవుతున్న యీ సందర్భంలో ప్రజలకు అనేక రూపాలలో వస్తున్న అసంతృప్తికి ఒక చిహ్నంగా యీ నో-కాన్ఫిడెన్స్ మోషన్ అన్నది తీసుకురావటం జరిగింది. ప్రజలలో రోజురోజుకు పెరిగిపోతున్న అసంతృప్తికి కారణం ఏమిటి, దీనికి మూలమైనటువంటి ఆర్థిక రాజకీయ కారణాలు ఏమిటి– అన్నది శ్రద్ధగా పరిశీలించి, సవ్యంగా పరిష్కారం చేయటానికి పూనుకొని ప్రజలయొక్క అభిమానం పొందటానికి ప్రయత్నించటం బాధ్యత కలిగిన ఏ ప్రభుత్వానికైనా అది కనీస ధర్మం కాని ఇటీవల జరుగుతున్నటువంటి యీ పోరాటాలు. సమ్మెలు, సత్యాగ్రహాల సందర్భంలో ప్రభుత్వం ఏవిధంగా అవలంబిస్తున్న నీతి ఏమిటి, ఏ రకమైన వైఖరి అవలంబిస్తున్నది– అన్నది మనం చూడవలసి ఉంది. ప్రభుత్వ యంత్రాంగంలో పునాదిగా– అతి ముఖ్యమైన భాగంగా ఉన్న ఎన్‌జిఓలు విధిలేక మొన్న 25 వ తేదీ నుండి సమ్మె చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. వారికి ఉన్నటువంటి సమస్యలు ఎనామలీస్– వారు సమ్మెచేయటానికి పూర్వమే– ప్రభుత్వం వారితో సంప్రదించి వాటిని పరిష్కరించటానికి బదులుగా– వారు విధిలేక సమ్మెచేయవలసిన పరిస్థితులు కల్పించి— యీనాడు వారి సమ్మెను ఏ విధంగా భగ్నం చేయాలి, వారిలో ఏమైనా చీలికలు పెట్టటానికి అవకాశం ఉన్నదా, జీతాలు ఇవ్వకుండా చూడిస్తే వారు లొంగుతారా— అనే ఆలోచనతో హృదయవిదారకరమైన పరిస్థితులు, విషమ పరిస్థితులు కలుగజేస్తున్నారని చెప్పక తప్పదు. ఏ ప్రభుత్వం అయినా ప్రజలయొక్క సానుభూతిని గౌరవాన్ని, ఆదరాన్ని కాకుండా ప్రభుత్వంలో పనిచేస్తున్న ముఖ్యమైన యంత్రాంగం అతిముఖ్యమైన భాగం విషయంలో ఈ రకమైన వైఖరిని అవలంబిస్తే వచ్చే చెడుఫలితాల గురించి నేను చెప్ప వలసిన పనిలేదు జీతాలు కోసివేస్తే వారికి ఆ 4 రోజులపాటు వారికి కొంత బాధ కలిగిస్తే అంతమాత్రాన యిది తగ్గిపోతుందని యిది చేస్తున్నట్లా లేకపోతే ఏ కారణాలవల్ల యిది చేస్తున్నట్లు? ఈ రకమైన పద్ధతుల ద్వారా దీనిని పరిష్కారం చేయడంకోసం ప్రయత్నం చేస్తే మరికొంత విద్వేషం, మరికొంత bitterness, మరికొంత అసంతృప్తి చెలరేగడానికి ఈ రకంగా మనం దోహదంచేయడం అవుతుంది తప్ప ఈ సమస్యను న్యాయంగా పరిష్కారం చేస్తున్నాము అనే అభిప్రాయాన్ని ఈ యంత్రాంగంలో కలిగిస్తున్నటువంటి వాళ్ళం కాము అని మనవి చేస్తున్నాను. మొన్నటివరకు teachers సమ్మె జరిగింది. ఈ రోజునుండి వారు పనిలోకి వెడుతున్నారు అన్నారు. సంతోషమే కాని ఎంత కాలం నుంచి, కొన్ని నెలల తరబడి ఈ కొఠారి కమీషన్ అని గోలపెడుతూ ఉండగా ఆలోచన చేసి, చేసి చివరికి యిదిగో చెపుతున్నాము, అదిగో చెపుతున్నాము అని ఆఖరికి scales announce చేశారు. ఈ scales సరైనవి కావు న్యాయమైనటువంటివి కావు. కొఠారి కమీషన్ ఏ విధంగా సిఫార్సు చేసినదో ఆ పద్ధతిలో మాకు యివ్వండి అని వారు చేస్తున్న గోల అంతా ప్రక్కకు పెట్టి దానిని కొంచెం తగ్గించి అది అయిపోయిన తరువాత ఎలాగో అలా మొత్తంపైన agreement జరిగింది. శ్రేయోదాయక రాజ్యం

అనో, సోషలిజం తెస్తామనో చెపుతున్నటువంటి ప్రభుత్వం తీసుకోవలసిన వైఖరి ఏమిటి? గ్రామీణ ప్రజలు, మధ్యతరగతి ప్రజలు, యిటువంటి సమస్యలు వచ్చినప్పుడు వాటిని సానుభూతితో తగినటువంటి చర్యలు తీసుకొని, ఆలోచనచేసి పరిష్కారం చేయడానికి బదులు తాత్సారం ఎందుకు? రాష్ట్రం మొత్తంపైన ఉన్నటువంటి teachers అందరిలో యింత ఉద్విగ్నత కలిగించడం ఎందుకు? పోరాటం అనే స్థితికి వారు వస్తే తప్ప యింక మాకు మార్గం లేదనేటట్లు ఎందుకు కల్పిస్తున్నది ఈ ప్రభుత్వం అని అడుగుతున్నాను. అదే కాదు బంజరులు ఎప్పటినుంచి జరుగుతున్నవి. ఇది మేము మద్రాసులో ఉన్నప్పటినుంచి ఈ బంజరుల చరిత్ర ప్రారంభం అయింది తుదకు అనేక పర్వాలు దాటుకొని, ఎన్ని సంవత్సరాలు చెప్పినప్పటికి యిదిగో యిస్తున్నాము అదిగో యిస్తున్నాము. చివరకు crash programme వచ్చినది కొంతమంది బయలుదేరి occupy చేస్తాము అని ఎక్కడైతే unoccupied ఉన్నాయో అక్కడికి బైలుదేరి ఆక్రమణ చేసిన తరువాత move అయితే యిది ప్రజలయొక్క feelings కు ప్రజల యొక్క pulse ను ఆలోచన చేసి దానికి అనుగుణ్యమైన పద్ధతిలో ప్రభుత్వం నడిపించే విధానం యిదేనా అని అడుగుతున్నాను. ఎంతసేపు కావాలి. బంజరులు 22 లక్షల ఎకరాలు ఉంటే యిప్పటికి రెండు లక్షల ఎకరాలు పంపకం చేశాము అంటున్నారు. Crash programme తరువాత ఏప్రిల్‌కల్లా పూర్తి చేద్దాము అనుకొన్నాము. ఏమి అయింది? ఇంకా 20 లక్షలో 22 లక్షలో ఎకరాలు పంపకం చేయవలసిన అవసరం ఉన్నది భూస్వాములు ఆక్రమించిన బంజరులు ఉన్నాయి. మా జిల్లావరకు నాకు తెలుసు. భూస్వాములు ఆక్రమించినటువంటి, illegible శివాయిజమాదార్ ఆక్రమించిన భూములను 10 రోజులు, 15 రోజులు టైమ్ పెట్టి eviction notice లు యిచ్చి వాటిని స్వాధీనం చేసుకొని పేదవారికి యివ్వడానికి ఎంత time కావాలి కాని ఈ రోజు మనం చేస్తున్న వైఖరివలన ఎంత అసంతృప్తి గూడుకట్టుకొని పోతున్నదనే విషయాన్ని మన ప్రభుత్వం ఆలోచించడం లేదు. దీనివలన జరిగేది ఏమిటి? ఇట్లాగే పోరాటాలు. అనేకమైన అసంతృప్తులు పెరిగిగూడుకట్టుకొని ఏదోరూపంలో ప్రజ్వరిల్లుతుంది అనేమాట మాత్రం వాస్తవం. దానిని ఎవరూ ఆపలేరు అని మనవి చేస్తున్నాను. అంతేకాదు. N.G.O.s విషయం యిున్నది. State Bank employees ఉన్నారు. ఇతర గ్రామిక ప్రజలు ఉన్నారు. వారు జీతం ఎక్కువ కావాలి అనడంతోనే ఒక stock argument ప్రభుత్వము చెపుతున్నది, నిజమే. యివ్వవలసిందే. న్యాయమేగాని మాకు డబ్బు ఎక్కడ ఉన్నది అని. ఇంతకాలంనుంచి మనం అవలంభించిన ఆర్థికవిధానాల ఫలితంగా ధరలు రోజు రోజుకు పెరిగిపోతూ ఉంటే దానికి real wage రోజురోజుకు పడిపోతుంటే దానికి అనుగుణ్యమైన పద్ధతిలో వారి జీతం పెంచకపోతే ఏ విధంగా వారు జీవించాలి. అనే ప్రాథమిక సూత్రానికి సరైన సమాధానం లేదు వీరి పోరాటాలు ఎట్లా భగ్నం చేయాలనే దృష్టితో ఆలోచన చేస్తున్నారుగాని దీనికి సవ్యమైన పరిష్కార మార్గం ఆలోచించడంలేదు. మన రాష్ట్రంలో మన ప్రభుత్వం యిచ్చిన లెక్కల

ప్రకారం rate of growth in percapita income is 2% అదే సందర్భంలో cost of living index లో ఎంత ఎక్కువ అయిందంటే సుమారుగా 48% పెరిగింది. Average న నేను చెప్తున్నాను. ఈ రెండింటికి ఉన్న gap సంగతి ఏమిటి? ఎవరు దీనిని పరిష్కారం చేయడం? వారు ఎలా ప్రకటించడం, ఏ item ను వాడు తీసి పారేయడం? ఇవ్వాళ ప్రజలయొక్క మనస్తత్వాలు మారిపోయినాయి. ప్రజలయొక్క wants మారిపోయినాయి. మన పెద్దలందరు కూడ చెప్తున్నారు. ప్రజలయొక్క పరిస్థితులు మారిపోతున్నాయి. వారి మనస్తత్వం మారిపోతున్నది. 20 ఏళ్లపాటు ఆగినారు [illegible] తెచ్చి కూర్చోగలిగిన శక్తి లేదు. వెంటనే మనకు కావలసిన సమస్యలను పరిష్కారం చేయలేపోతేమాత్రం మేము సహించలేము అనే పరిస్థితిలో ప్రజలు వస్తున్నారు కాబట్టి పూర్వ పద్ధతిలో నెమ్మదిగా మనం చేద్దాము అనే పరిస్థితిలో సాచివేత కార్యక్రమంలో వెడితేమాత్రం మనం ఈ రాగాన్ని ఉంచుకో లేము అనేటటువంటిది 67 ఎలక్షన్ అయిన తరువాత కేంద్రప్రభుత్వం కొంత వరకు అయినా గుర్తించింది. దానిలోనుంచి గుణపాఠాలు నేర్చుకొన్నారు. ఆ గుణపాఠాలు నేర్చుకొని వారు కొద్దిగా కాకపోతే కొద్దిగా అయినా అమలు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు గాని మనరాష్ట్రానికి వచ్చేసరికి ఆ lessons ఎంతవరకు తీసుకుంటున్నామో, వారు చెప్పినమాటలకు ఎంతవరకు విలువ ఇస్తున్నారో ఏమి అర్థం కావడంలేదు. అని చెప్పడానికి విచారిస్తున్నాను. మన ఆంధ్రరాష్ట్రంలో డబ్బుకావాలంటే డబ్బులేదా అని నేను అడుగుతున్నాను Agriculture incom. tax వేయాలని కేంద్రం ప్రతిపాదన పెడితే వీలులేదని చెప్పారు. దానికి కొన్ని technical యిబ్బందులు ఉన్నాయి అని అన్నారు. మనది వ్యవసాయక రాష్ట్రం అయినప్పుడు, వ్యవసాయంలో సంపద కొన్ని వర్గాలలో ఉన్నప్పుడు, రోజురోజుకు పెరుగుతున్న sections ఎక్కువ మంది బీదవారు అయిపోతున్నారు అని చెపుతున్న రోజులలో agriculture sector touch చేయకుండా, agric..lture sector లో ఉన్న surplus touch చేయకుండా మీకు డబ్బుకావాలంటే ఎక్కడనుంచి వస్తుంది, ఆ డబ్బు తీసుకు [illegible] ఇష్టంలేక ఇటువైపునుంచి, యింతకాలంనుంచి చేసిన మహాపాపాలకు ఆ భారం అంతా సామాన్య ప్రజలపైన, కార్మికులపైన వ్యవసాయకూలీలపైన, ప్రజలపైన ఈ భారాన్నిఅంతా రుద్దుతాము. అని అంటే అది సాధ్యమా అని నేను అడుగుతున్నాను. Land revenue s rcharge వేయండి. ఇది అందరు అంగీకరిస్తున్నటువంటిది. Economists ఒప్పుకున్నటువంటిది. కష్టం లేనటు వంటిది, మీరు యిది చేయడానికి. ఈ రాష్ట్రంలో ఉన్న ఆదాయాన్ని, సంపదను సేకరించడానికి నిరాకరస్తున్నారని అంటే దీనిని ఏమి అనాలి. ఇంతవరకు ఆ మాట అయినా budget లో గాని ఏ సందర్భంలోగాని అనేక మార్లు చెప్పినప్పటికీ ఎక్కడా కూడ ప్రభుత్వం ఆ మాట ఎత్తుకోవడం లేదు. Resources కావాలంటే ఎక్కడ నుంచి వస్తాయి? డబ్బు లేక పోతే ఏమి చేయమంటారని ముఖ్యమంత్రిగారు రెండు మూడు సార్లు చాలగట్టిగా చెప్పారు. ఆవేదనతో

చెప్పారు. కాని ఏమి లాభం ? Resources ఉన్నచోట tax చేయడానికి సిద్ధపడక పోతే మనకు ఎక్కడ నుంచి వస్తుంది డబ్బు ? ప్రజలపట్ల బాధ్యత వహించవలసిన ప్రభుత్వం ఎవరైనా సరే ప్రజలతో మనగలగాలి అంటే మనం చేసిన పొరపాట్లను అన్నిటినీ పేదప్రజల పైన నెట్టివేసే పద్ధతి కాకుండా వారికి అవసరమైన జీవితావసరాలను గ్యారంటి చేయడానికి అవసరమైన మార్గాలను మనం ఆలోచించాలి Resources మనం తీసుకరావాలి అలా చేయకపోతే కొంత కాలం పోయిన తరువాత ప్రజలను ఎవరూ ఆపలేరని మనవిచేస్తున్నాను. గిరిజనుల సమస్యచూస్తే దానికి పరిష్కారం చేయడానికి మనం అవలంబించిన పద్ధతులు ఏమిటి ? గిరిజనులకు కష్టాలు ఉన్నాయి, బాధలు ఉన్నాయి వాళ్ళ భూములన్నీ పోయినాయి అని, వారు ఋణగ్రస్తులై పోతున్నారనే విషయాన్ని మనం ఎప్పుడు గ్రహించాము ? మన ప్రభుత్వం ఎప్పుడు గ్రహించింది ? నక్సలైట్స్ ఆ అసంతృప్తిని వినియోగించుకొని కొంత కార్యక్రమం సాగించిన తరువాత, గిరిజనులు వారి యొక్క న్యాయమైన కోరికలకు పోరాటం చేస్తూ కొంతవరకు అభిమానాన్ని సంపాదించి కొన్ని కార్యక్రమాలు జరిగిన తరువాత అప్పుడు గిరిజనులకు పెద్ద సమస్యలు ఉన్నవనేది జ్ఞాపకం వచ్చినది జ్ఞాపకం వచ్చి కలెక్టరులను వేశారు సిబ్బందిని వేశారు. చూస్తే ఏమి అయింది ? 5 వేల ఎకరాలు మంచి, సుక్షేత్రమైన భూమిని అక్కడ ఉన్నటువంటి భూమిని, గిరిజనులకు సంబంధించిన భూములను land lords, planes నుంచి వచ్చినవారు లాక్కున్నారు అప్పుల పేరుతో వడ్డీల పేరుతో, గిద్దెడుగింజలు యిచ్చి ఏదో ఒక రూపంలో మొత్తం భూమిని లాక్కున్నారు లాక్కుంటే యింతవరకు మనం చేసినది ఏమిటి అని అడుగుతున్నాను. నాకు తెలిసినంతవరకు ఈ 5 వేల ఎకరాలలో మనం తిరిగి గిరిజనులకు ఇచ్చినది చాల స్వల్పం. అతి స్వల్పం అని మనవి చేస్తున్నాను. కాబట్టి, దీనిగను ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతులేమిటని నేను అడుగుతున్నాను సరే-నక్సలైట్స్ ఒక పొరపాటు కార్యక్రమాన్ని ప్రారంభించారు-అది సరయైనది కాదని అందరం అంగీకరిస్తున్నాం-కాని, ఆ సమస్యలను పరిష్కరించడానికి ప్రజలలో చైతన్యం తీసుకొచ్చి-యిది సరైయైన మార్గం కాదని ప్రజలందరూ గ్రహించేట్లు చేసే బదులు, న్యాయమైన పద్ధతుల ద్వారా ప్రజలందరిలో చైతన్యం కలిగించడానికి బదులు ప్రభుత్వం చేసిన కార్యక్రమం ఏమిటి ? విపరీతమైన పోలీసు క్యాంపులు పెట్టి-నాకు తెలిసినంత వరకు 10 వేల మందిని తీసుకువచ్చారు-కేంద్రీకరించినట్లుగా తెలుస్తున్నది ; ఇవాళ పోలీసు పార్టీలపై ఖర్చు క్రమంగా పెరిగిపోతున్నది, 13 కోట్ల రూపాయల వరకూ వచ్చింది. ఒక వైపున ఉద్యమమంతా అణిగిపోయింది, ఏమిలేదు అంటున్నారు ; చాలా తగ్గుముఖం పట్టిందని చెబుతున్నారు మరొకవైపున 16 వేల మంది సైన్యాన్ని అక్కడ పెట్టి-ఆ గ్రామాలలో వదిలివేసి, వారిని ఏమి చేయమంటున్నారు ? అనేకమైన అరాచకాలు జరుగుతున్నాయి అందులో, ముఖ్యంగా పంచాయతీబోర్డు ఎలక్షన్లు వస్తున్నాయి. ఈ ఎలక్షన్లలో తమకు ఇష్టంలేని వారిని నక్సలైట్స్ అని యిరికిస్తారు ; యిటువంటి సమస్యలు అనేకం వస్తున్నాయి. నేననేదేమంటే — కేవలం ప్రభుత్వం కూడా యీ రకమైన దండనీతి వలన యీ సాంఘిక,

ఆర్థిక సమస్యలను పరిష్కారం చేద్దామనుకోవడం సరికాదని, అది సాధ్యం కాదని మనవిచేస్తున్నాను

P. D. Act విషయం వచ్చింది. కేంద్రంలో ఈ P. D. Act తీసుకురావలసిన అవసరం లేదని-ప్రజల యొక్క కోరికవల్లనైతేనేమి ప్రతిపక్షం యొక్క వత్తిడివల్లనైతేనేమి దేశం మొత్తం మీద యీ రకమైన 'వ్యక్తి స్వేచ్ఛ' ను హరించే P. D. Act వుండవలసిన అవసరంలేదని గ్రహించి వారు వుపసంహరిస్తున్నారు. అయితే, దీనిని మన రాష్ట్రంలో పెట్టారు. పెడుతున్నప్పుడు కూడా యిక్కడవున్న ప్రతిపక్షంలో వున్న సోదరులు అనేకమంది, పెద్దలనేకమంది చెప్పారు '—'అయ్యా మీకు శిక్షాస్మృతి వున్నది, మీకు న్యాయ శాస్త్రం వున్నది, క్రిమినల్ కోడ్, సివిల్ కోడ్‌లు వున్నాయి; యీ శిక్షాస్మృతి ప్రకారంగా పనిచేసే శిక్షలు వేయడానికి అవకాశం వున్నది అటువంటప్పుడు ప్రత్యేకంగా యీ P. D. Act ను తీసుకురావలసిన అవసరమేమిటి?' అని వారు చెప్పారు. అయినా, ప్రభుత్వం చెవిని పెట్టలేదు. దీనివలన జరిగినది ఏమిటి? అనేకమంది యువకులు - misguide అయినారనుకోండి—అటువంటి వారిని కావాలంటే సక్రమంగా కోర్టు ముందు పెట్టి శిక్ష వేసినా బాగుంటుంది. కాని దీనితో ఏమి సంబంధం లేని వారిని అనేకమందిని తీసుకొచ్చి, పోలీసు కస్టడీలో పెట్టి, వారిని చిత్రహింసలు పెట్టి, చంపివేసి, వారు encounter లో చనిపోయినారని పత్రికలలో వ్రాస్తున్నారు యిది నాగరికత విధానమేనా? ఒకరు కాదు యిద్దరు కాదు. వెంగళరావు గారు అనవచ్చు, 'పెద్ద పోరాటం జరిగింది, అందులో వారు చనిపోయారు అనవచ్చు.' కాని, నేను యీ రోజున అడుగుతున్నాను —ఒక జుడిషియల్ ఎంక్వయిరీ పెట్టండి; ఏ ఒక్క కేసులో కూడా జుడిషియల్ ఎంక్వయిరీ పెడితే రైటో 'తప్పో' ప్రభుత్వం అక్కడ ఏ విధంగా చేస్తున్నదో సంపూర్ణంగా తెలుస్తుంది. కాబట్టి, నేను మనవి చేసేదేమిటంటే—ఈ P. D. Act ను ప్రతి పౌరుడి యొక్క హక్కును, స్వేచ్ఛను సంపూర్ణంగా కుదిరించి, స్వేచ్ఛగానూ నోరు మెదపడానికి వీలులేకుండా, ఒక భయాన్ని కలుగచేసి, పరిపాలించడానికి చేసి, ఏ తప్పు చేయకపోయినా తీసికెళ్ళి, తమ యిష్టం వచ్చినట్లుగా ప్రవర్తించడానికి తీసుకొచ్చారు. ఎక్కడనో ఒక జిల్లాలో, ఒకటి రెండు తాలూకాలలో, ఒకటి రెండు గ్రామాలలో లేదు. రెండు మూడు తాలూకాలలో —సమస్య వున్నది అంటున్నారు. అటువంటప్పుడు రాష్ట్రం మొత్తం మీద యీ చట్టం పెట్టడమెందుకు? వారిని పట్టుకోవడానికి యింత రిజర్వ్ పోలీసు ఎందుకు? ఇంత ఖర్చు పెట్టడమెందుకు? మిలటరీ పోలీసు వాళ్ళని ఇక్కడ దింపవలసిన అవసరమేమిటి? దీనిపై ఎంత ఖర్చుపెడుతున్నారో మనకు తెలియదు, లెక్కచెప్పడం కష్టం. రోజుకు ఎన్ని వేల, రూపాయలు ఖర్చు పెడుతున్నారో మనకు తెలియదు. అందుచేత యిటువంటి సమస్యలు వచ్చినప్పుడు—యీ సాంఘిక, ఆర్థిక సమస్యలను సానుభూతితో ఆలోచించి పరిష్కారం చేయడానికి ప్రయత్నించాలి. ప్రజలలో అసంతృప్తి ఎందుకు వచ్చిందో ఆలోచించాలి. 30 ఏళ్ళగా యీ ప్రభుత్వం అవలంబించిన విధానాలే దీనికి కారణం. సరియైన

పథకాల ద్వారా, సవ్యమైన పద్ధతిలో, ప్రజలలో వున్న అసంతృప్తిని వైదొలగించడానికి ప్రభుత్వమేమైనా ప్రయత్నం చేసిందా? అధ్యక్షా, అనేకమైన సమస్యలు వున్నాయి. ప్రతి దానిలోను కూడా—ప్రభుత్వం ఆయాపరిస్థితులకు అనుగుణమైన విధానాలను అవలంబించిందా? అంటే—లేదు, లేదు అని చెప్పవలసి వస్తుంది.

Land reforms తీసుకోండి. అధ్యక్షా, Land reforms గురించి, బొంబాయి కాంగ్రెస్ జరగడానికి ముందు, కాంగ్రెస్‌లో చీలికలు రావడానికి ముందునుంచీ కూడా land reforms అనేవి అమలు జరుపకపోతే—రోజురోజుకూ చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది; గ్రామాలలో కొద్ది మంది పెద్ద వారు అట్టడుగున ఉన్నవారిని ఎంతో బాధపెడుతున్నారు' అని యిది మేము చెప్పడమే కాదు—అధ్యక్షా, Home Minister ఒక note పంపించింది—దానిలో—"Tensions in the rural area resulting from the widening gap between the relatively affluent farmers and the large body of landless workers may increase in the coming months and a bad agricultural season could lead to an explosive situation" అని ఉంది. మరి, దీనియొక్క ప్రభావం మన ప్రభుత్వంపై ఏమైనా ఉందా? ఉంటే, అందుకు అవసరమైన చర్యలు ఏమైనా తీసుకున్నారా? Land reforms తీసుకురాకపోతే వ్యవసాయోత్పత్తులు పెరగవు; గ్రామసీమలలో ఉన్న సామాన్య, బీద, వ్యవసాయ కూలీలలో, పేద రైతులలో ఉత్సాహాన్ని కల్పించకపోతే, అదనపు భూమిని పంచకపోతే వ్యవసాయోత్పత్తులలో మార్పురాదని, కాబట్టి వారిలో ఉత్సాహం కలుగజేయమని, సరియైన పద్ధతిలో land reforms అమలు జరపమని centre నుండి పదేపదే అనేక circulars వస్తున్నాయి అయితే మన ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరి ఏమిటి? అదనపు భూమి ఎక్కడ వున్నది? అనే ధోరణిలో ఇక్కడ మన మంత్రులు మాట్లాడుతున్నారు. అసలు land reforms అమలు జరిపే విషయంలో ఈ ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నదా? అని నేను అడుగుతున్నాను. ఇవాళ మన ప్రభుత్వం తలపెడుతున్న చట్ట మొకటి—రేపు ఎప్పుడో మనకు వస్తుంది—కౌలుదారీ చట్టం. 'బంజరు భూములు పంచేస్తున్నాం, సీలింగు పెట్టేశాం, యిక చేయవలసిందల్లా కౌలు రేటుకు సంబంధించి చట్టం తీసుకువస్తే సరిపోతుంది; ఆంధ్ర దేశంలో యింత కంటె చేయవలసిందేమివుంది? అని అంటున్నారు. ఇంతకంటే విప్లవాత్మకమైన చట్టం మరేమీ వారికి కనిపించ లేదు.

శ్రీ జి. వెంకటరెడ్డి:—రెవిన్యూ కన్‌సల్‌టేటివ్ కమిటీలో ఎక్కువ మంది కమ్యూనిస్టు వారిని......

శ్రీ కె. గోవిందరావు:—మేము చెప్పినవన్నీ సహృదయంతో, అంగీకరించి చేస్తే చాలా సంతోషం. అయితే, భూసంస్కరణల గురించి ఎంత కాలం నుండి చెబుతున్నారు? అని నేను అడుగుతున్నాను. ఎంత కాలం నుండో

కమ్యూనిస్టు పార్టీ భూసంస్కరణలు చేయమని చెబుతున్నప్పటికి, యింతవరకూ వారిపై పోరల్లోకి కూడా ఎక్కలేదని మా బాధ. Land reforms విషయం మేము చెప్పినప్పుడు వినపోయినా వారి నాయకులే చెప్పడం, కేంద్ర ప్రభుత్వం నుంచి సర్క్యులర్సు రావడం జరిగింది. ముఖ్యమంత్రుల సమావేశాలు కూడా పెట్టి ఎన్ని చేసినప్పటికి కూడా ఆంధ్రదేశంలో యింక చేయవలసిందేముంది అంటున్నారు. ప్రజలను ఎందుకు మిస్‌లీడ్ చేయాలి? అసలు భూమి తేడానికి అవకాశమున్నది సీలింగులిమిటు తగ్గించడానికి అవకాశమున్నది కాని మా వెనుకనున్నవారు అంగీకరించరు కాబట్టి మేము చేయలేమని ప్రజలకు ఓపెన్‌గా చెబితే అది ఒక విధంగా ఉంటుంది. అట్లా కాకుండా సీలింగుయాక్టు గురించి యిక్కడ చేయవలసిందేమీ లేదనడం—ఇది నిజమా? మనం చేసిన సీలింగు యాక్టు వల్ల ఒక జాయింటు కుటుంబానికి ఎంత భూమి విడిచిపెట్టామో ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను. 5 మంది ఉన్న కుటుంబానికి 61 లో మనం చేసిన చట్టం ప్రకారం 180 ఎకరాల నుంచి 360 ఎకరాల వరకూ ఉన్న భూమిని విడిచిపెట్టాము. మెట్ట అయితే 108 ఎకరాల నుంచి 2160 ఎకరాల వరకూ కూడా ఒక కుటుంబానికి విడిచిపెట్టడం జరిగింది. ఇది ఏ రూపంలో అయితేనేమి యిట్లా ఉంది. కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్క మనిషి ఒక కుటుంబమని నిర్వచనం చేశాము. ఎగ్జంప్షన్సు యిచ్చాము. వేలకొలదీ ఎకరాల భూమిని కుక్కల పేర, నక్కల పేర, పుట్టబోయేవారి పేర ఎట్లా మార్పులు జరిగాయో మనకు తెలుసు. ఇన్ని జరిగిన తరువాత, యిన్ని ఎగ్జంప్షన్సు యిచ్చిన తరువాత యింకా 83 వేల ఎకరాలు మిగిలిపోయింది. ఒక్క ఎకరమైనా ఎవరికైనా యిచ్చారా అంటే యిద్దామనుకొన్నాము కానీ డబ్బులేదు, కాంపెన్సేషను యివ్వాలి. ఏమీ చేయలేక పోయాము అంటున్నారు. ఇందులో గవర్నమెంటు సీరియస్‌నెస్ ఏమిటి?

శ్రీ టి. వి. రాఘవులు :—వారు సీలింగ్సు గురించి చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లాలో పల్లం ఎంత ఉండవచ్చో, మెట్ట ఎంత ఉండవచ్చో చెప్పమనండి. ఏతరమో కూడా చెబితే మాకు కూడా తెలుస్తుంది.

శ్రీ బి. నరసింహారెడ్డి :—సీలింగ్సుకు మించిన భూమిని పంచడానికి ఉద్దేశం కలిగివున్నారా అనేది తేలకనుడకు యీ తరాలు తేవడం ఎందుకు?

శ్రీ కె. గోవిందరావు :—నేను చెప్పిన ఫిగర్సు మాగ్జిమం. ఒక కుటుంబానికి 180 ఎకరాల నుంచి 360 ఎకరాల వరకూ మాగ్జిము లిమిట్ అని చెబుతున్నాను. ఏ ప్రాంతమనేది నేను చెప్పలేదు.

శ్రీ టి. వి. రాఘవులు :—పశ్చిమ గోదావరి జిల్లాలో 18-19 ఎకరాలున్న దానిని 160, వేలు అంటే ఎట్లా? 12, 15, 20 ఆ తరం నుంచి చెబుతున్నారు వారు.

శ్రీ కె. గోవిందరావు :—ఎంత ఎక్కువ చేరిపోయిందో చెప్పడానికి నేను చెబుతున్నాను.

మన రాష్ట్రంలో సరైన పద్ధతిలో సీలింగ్సు పెట్టేటట్లయితే మిగులుతుందా లేదా అనే ప్రశ్నకు వద్దాము. గవర్నమెంటు యిచ్చిన లెక్కల ప్రకారమే యింటు కుటుంబాన్ని ఒక కుటుంబంగా లెక్కవేసి పది స్టాండర్డు ఎకర్సు సీలింగు పెట్టేటట్లయితే 14.89 లక్షల ఎకరాలు ఆంధ్ర ఏరియాలో మిగులుతుంది. 15 స్టాండర్డు ఎకరాలు పెట్టేటట్లయితే 11.5 లక్షల ఎకరాలు మిగలడానికి అవకాశముంది. ఇది మరీ తక్కువ అనుకుంటే 20 స్టాండర్డు ఎకర్సు పెట్టితే 7.84 లక్షలు ఎకరాలు ఆంధ్ర ఏరియాలో మిగులుతుంది. తెలంగాణాకు సంబంధించినంతవరకూ 30 ఎకరాలు లిమిట్ పెట్టుకుంటే మెట్టభూమి సుమారు 50 లక్షల ఎకరాలు మిగలడానికి అవకాశమున్నది. ఇవి గవర్నమెంటు లెక్కలు పొరపాటువుంటే వారు చెప్పవచ్చు. ఈ విధంగా మన రాష్ట్రంలో నాలుగైదు మంది వున్న కుటుంబానికి 30 ఎకరాలు విడిచి పెట్టినా సరే. పదిహేను లక్షల ఎకరాలు అదనంగా ఉన్నది. పర్లేదు అయితే పేద ప్రజలకు 10 లక్షల కుటుంబాలకు వృత్తి కల్పించడానికి అవకాశం వుంటుంది. సుమారు 20 లక్షల జనాభా దీనివల్ల లాభం పొందడానికి అవకాశముంటుంది. ఇట్లాగే బంజరు భూములున్నాయి. ఆంధ్ర దేశంలో సర్‌ప్లస్ లాండు లేదని చెప్పినంతమాత్రాన నమ్మడానికి ఎవ్వరూ సిద్ధంగా లేరు. ఆంధ్ర దేశంలో వేల కొలది ఎకరాలు ఏ రీతి విధంగా ఎంతెంత పెట్టుకున్నారో ప్రతి ప్రాంతములోనూ ప్రజలకు తెలుసు. రికార్డ్ ఆఫ్ రైట్స్ ప్రిపేర్ చేసి ఒక్కొక్క ఆసామికి గ్రామాలలో ఎంత వున్నదో లెక్కవేసి, స్టాండర్డు ఎకర్సు అనే లిమిట్ పెట్టినట్లయితే తప్పని సరిగా సర్‌ప్లస్ భూమి వుంటుంది. పేదలకు యివ్వడానికి అవకాశం ఉంటుంది; గ్రామాలలో వున్న ప్రొడక్టివ్ ఫోర్సెస్‌కు ఉత్సాహమివ్వడానికి అవకాశముంటుందని మనవి చేస్తున్నాను.

ఆంధ్ర దేశంలో టెనెన్సీ యాక్టు తెచ్చి, రెంటు నాలుగవ వంతుకు తగ్గిస్తామంటున్నారు. ఇది జరిగేదా, ఉపయోగపడేదా? దీనివల్ల కౌలుదారీ రక్షణ కలుగుతుందా? లేక లోగడ వున్నవారిని కూడా పంపించడానికా యిది? ఏ ఉద్దేశంలో చేస్తున్నారో వారు స్పష్టంగా చెప్పవలసి వుంటుంది. వారికి ప్రోగ్రెసివ్ లెజిస్లేషను తెచ్చామని చెప్పడానికి పనికి వస్తుంది తప్ప యిది సామాన్య ప్రజలకు ఉపయోగపడేది కాదని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వంలో యీ వేళ లాండు రిఫారమ్సు గురించి ఆలోచనైనా వచ్చాయి కాని మన రాష్ట్రానికి సంబంధించినంతవరకూ యిక్కడ వున్న ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చెప్పిన మేరకైనా రాడికల్ లాండు రిఫారమ్సు చేయడానికి సిద్ధంగా లేదు. యిందులో ఘోరంగా ఫెయిలయిందనేది స్పష్టంగా రుజువవుతోంది.

ఈ నాడు గ్రామసీమలలోనూ, పట్టణాలలోనూ ఆంధ్ర దేశంలో ఊపి వేస్తున్న పెద్ద సమస్య నిరుద్యోగ సమస్య. 8, 10 మిలియనుల వరకూ మన దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందనేది ప్రభుత్వం యిస్తున్న లెక్కల ప్రకారమే కనుపిస్తోంది. మన శాసన సభనుంచి యిళ్ళకు వెళ్ళిన తరువాత ఎంతమందో గుమ్మాల దగ్గర కూర్చుంటున్న సంగతి నేను నేరుగా చెప్పనక్కర లేదు.

చదువుకున్నవారు గాని, చదువుకోనివారు గాని - ప్రభుత్వం ఇటువంటి ముఖ్యమైన సమస్యలలో వేస్తున్న పథకాలు ఏమిటి? ఇట్లాగే పదేండ్లు పోతే ఏమవుతుంది? ఆల్టర్నేటివ్ పథకాలకూ, ఎంప్లాయిమెంటు అపర్చూనిటీలకు వున్న గాప్ ఎంత; గ్రావిటీ ఆఫ్ ది ప్రాబ్లం పెరుగుతున్నదా, తగ్గుతున్నదా అనేది ప్రభుత్వం గమనించవలసిన అవసరం ఉన్నదా, లేదా? కాలేజీలు నడుస్తున్నాయి. కుర్రవాళ్ళు గ్రాడ్యుయేట్స్ అవుతున్నారు, ఐ టి ఐ లు పాసవుతున్నారు. చివరకు ఎప్రెంటిస్ పని దొరకడం కూడ కష్టమౌతున్నది. ఎప్రెంటిస్ షిప్కి పోటీయంటికి రమ్మంటే ఐ టి ఐ పాసయిన కుర్రవాడు పొలము కుదువ పెట్టుకొని హైదరాబాదు వచ్చి, యిక్కడ దొరకక యింటికిపోయి ఎందుకు వచ్చిన బాధ అని ఏడుస్తున్నాడు. చదువుకున్నవారు - ఇంజనీరింగు గ్రాడ్యుయేట్సు, డాక్టరులు కూడా నక్సలైట్స అయిపోయేటంత ప్రాధాన్యత, అంత విషరూపం దాల్చింది ఈ సమస్య. అనేక మంది ఇతరులు నక్సలైట్లు ఐపోతున్నారు అట్లా కాకపోతే మరొక విధంగా ఫ్రస్టరేట్ ఐపోతున్నారు. అక్కడ నక్సలైట్ల మూవ్ మెంట్ ఐతే ఇక్కడ బస్సులపై రాళ్లు వేస్తున్నారు. మన టెక్నీషియన్సు ఇతర దేశాలు పోవడానికి పాస్ పోర్టు దొరికితే చాలును, మరల ఇక్కడకు రాము అనుకుంటున్నారు. మనం చేసుకుంటున్న కార్యక్రమాలు ఏమిటి ఎంతవరకు సవ్యంగా నడుపుకుంటున్నాము? పది సంవత్సరాలు పోతే మన తరువాత వచ్చే తరాలవారు-- పాసయ్యే కుర్రవాళ్లు, పెద్దవాళ్ళు-- నిలబెట్టి అడుగుతారు-- మమ్మల్ని స్కూల్సుకు పంపి ఎందుకు చదివించారు, ఎందుకు మమ్మల్ని ఈ స్థితిలో విడిచిపెడుతున్నారు అని అడుగుతున్నారు. ఆ విధంగా అడిగే రోజు దూరంగాలేదు. ఈ మధ్యనే సోవియట్ యూనియనుకు వెళ్ళి ఒక ప్రొఫెసరు మా ఊరు వచ్చారు. ఆయన మీటింగు పెడితే సోవియటు యూనియనులో వ్యక్తి స్వేచ్ఛ ఉందా అని ప్రశ్న వేశారు. ఆయన ఏమి అన్నాడంటే-- వ్యక్తి స్వేచ్ఛ ఉందో లేదో సరిగా నేను చెప్పలేను కాని రాజకీయ విషయాలలో కొంత రిస్ట్రిక్షన్సు ఉన్న మాట వాస్తవమే కాని పుట్టిన దగ్గర నుంచి చనిపోయేవరకు సెక్యూరిటీ ఆఫ్ లైఫ్ గ్యారంటీ చేశారు, చదువు చెప్పించడం, ఉద్యోగాలు ఇవ్వడం, వృద్ధాప్యం వచ్చిన తరువాత పెన్షను ఇచ్చే పూచీ ప్రభుత్వం తీసుకున్నది. మన దేశంలో అన్ని స్వేచ్ఛలు ఉన్నాయికాని మనకు తినడానికి తిండి లేదు, చదువుకుంటే ఉద్యోగం లేదు. దీనిని ఎట్లా అర్థం చేసుకుంటారో చేసుకోండి అని చెప్పాడు. ఎవరు అధికారంలో ఉన్నా ఈ సమస్యను పరిష్కారం చేయక తప్పదు. మనం చేస్తున్నది ఏ మాత్రం సరిపోవడం లేదు. మన ప్రభుత్వం విఫలం అవుతోందనే ప్రజలందరు భావిస్తున్నారు. మన పిల్లల ఎడ్యుకేషను విషయంలో అనేక రకాలైన ఎక్స్ పెరిమెంటు చేస్తున్నారు. మన విద్యామంత్రిగారు విద్యావేత్తలు కాబట్టి చెబుతాను ఇక్కడ ఐ. టి. ఐ. లలో కూడా ఎందులోను ప్రావీణ్యత రాకుండా బ్రతకడానికి అవకాశంలేకుండా ఉండే విద్యను ఇస్తున్నాము. బ్రతకడానికి అవకాశం ఉండేట్లా ఎందులోనైనా ప్రావీణ్యత ఉండే విద్య ఐ టి ఐ. లలో మనం ఇప్పిస్తే ఏదో చిన్న పనిచేసుకుని

బ్రతుకుతారు-- ఏ రేడియో మెకానికుగానో ఫౌండ్రీ పెట్టుకునో వర్క్‌షాపు పెట్టుకునో బ్రతుకుతారు. అటువంటిది ఏదైనా చూపించకపోతే ఇంతకంటె అధ్వాన్నమైన పరిస్థితులు ఉండబోవు ఈ విషయాలన్నీ చూస్తే ముఖ్యమైన సమస్యల పట్ల మన ప్రభుత్వానికి నిస్సహాయతో తెలియదు. ఉదాసీన నైఖరియో తెలియదు, ముఖ్యమైనది కాదనుకుంటున్నారో తెలియదు కాని రిజల్టు మాత్రం ఒకటే. అతి తీవ్రమైన సమస్యగా ఆంధ్రదేశంలోను భారతదేశం మొత్తం మీద ఇది పెరిగిపోతోంది. పది సంవత్సరాలు పోతే ఏమి అవుతుందో చెప్పలేము. ఇంకా చెప్పవలసిన విషయాలు అనేకం ఉన్నప్పటికి రీజినియల్ ఇంబాలెన్సుల విషయం చెబుతాను. మనం అవలంబించిన అనేక విధానాల వల్ల ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి అనేక రకాలైన ద్వేషాలు పెరిగిపోవడం చూస్తున్నాము. మనం అందరం కోరుకుని విశాలాంధ్రను ఏర్పాటుచేసుకున్నాము. ఐతే ఇప్పుడు ఆంధ్రలో ఉన్నవారికి తెలంగాణావారికి మధ్య, ఆంధ్రలో ఉన్నవారిలోనే సర్కారువారికి రాయలసీమవారికి, ఇంకా కొంతమంది ఉత్తరాంధ్రఅని పేరుతో కొందరు రకరకాలైన ఉద్యమాలు తయారుఅవుతున్నాయంటే కారణం ఏమిటి అనేది ఆలోచించకతప్పదు. భార్గవా కమిటీ వచ్చి తెలంగాణా సర్‌ప్లసులు 28 కోట్లు అంటే అంతకంటె తక్కువగానే ఇవ్వాలి న్యాయంగా ఐతే అని కొంత మంది చెబితే మరికొంతమంది 100 కోట్లు వుండాలంటే ఇది అంతా ఏమి అనుకోవాలి? ఇదంతా చూసి రాయలసీమలోని మిత్రులు తెలంగాణావారు ఏ రీతిగా అభివృద్ధి కావాలని కోరుతున్నారో అదే విధంగా రాయలసీమకు కూడా ప్రత్యేకంగా 100 కోట్లు ఉంటేనే కాని చాలదని అంటుంటే మరొకవైపు నుంచి విశాఖ శ్రీకాకుళం జిల్లాలే కాకుండా అన్ని జిల్లాలలోని వెనుకబడినప్రాంతాలు మాకు డబ్బు కావాలనే పరిస్థితి వస్తే ఇదంతా ఎక్కడకు వెడుతుందనేది జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయం. ప్రధానమైనది గత 22 సంవత్సరాలుగాను మన రాష్ట్రంలో జరిగిన అన్‌ఈవెన్ ఎకనమిక్ డెవలప్‌మెంటు అని చెప్పాలి. కొన్ని ప్రాంతాలను బాగుచేయడం, కొన్ని ప్రాంతాలు వెనుకబడే ఉండడం వల్ల వచ్చిన దుష్పరిణామాలు ఇవన్నీ. వెనుకబడిన ప్రాంతాలను ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేయకపోతే చాలా ప్రమాదం ఉంది ఇప్పటికే కాళ్లు చేతులు వేరైనాయి. తల మాత్రం మిగిలిఉంది, అదిమాత్రం ఎందుకు కలిసి ఉండాలని అనుకునేవారున్నారు. ప్రపంచంలో ఎక్కడా జరగని ఘటనలు ప్రజల మధ్య ఎందుకు వచ్చాయంటే అన్‌ఈవెన్ ఎకనమిక్ డెవలప్‌మెంటు కారణం. తెలంగాణాలోని సమస్యకాని రాయలసీమలోని సమస్యకాని ప్రధానంగా దీని నుంచే ఉత్పన్నం అవుతున్నాయి. దీనిని సర్దుబాటు చేయవలసిన చర్యలు సత్వరంగా చేయవలసి ఉంది. లేకపోతే ఈ సమస్య పరిష్కారం చేయడం సాధ్యం కాదు. ఇక కరప్షను విషయం ప్రతినిత్యం శాసనసభలో ఉన్నటువంటి ప్రశ్నోత్తరాల సమయంలో హైకోర్టులో వస్తున్న కేసుల సందర్భంలో పి.ఎ.సి.లో వచ్చే వివరాల విషయంలో ప్రతిచోట కరప్షను అనేది పెచ్చు పెరిగిపోతున్నదనేది అందరికి స్పష్టంగా కనిపిస్తున్నదే. ఈ విధంగా పెరిగిపోతుంటే ప్రభుత్వం అవలంబించవలసిన పద్ధతి ఏమిటి, తీసుకోవలసిన చర్యలు ఏమిటి. ఒక పద్ధతి

ప్రకారం తీసుకుంటున్నారా అనేది యోచించవలసిన అవసరం ఉంది. ఎక్కడైనా ఏదైనా కంప్లయింటు వస్తే దానిపై తక్షణ చర్య తీసుకుంటున్నారా? వెంటనే తగిన శిక్ష వేస్తారని నమ్మకం ప్రజలకు ప్రభుత్వంలో విశ్వాసం కలుగుతుంది. పిటిషన్సు పెట్టిన తరువాత ఎంత కాలమైనా అట్లాగే ఉండిపోతే విశ్వాసం ఎట్లా కలుగుతుంది? ఉన్నతమైన స్థానాలలో ఉన్నవారు, ఉద్యోగులైనా నాన్ అఫీషియల్సు ఐనా వారిలో ఇటువంటి వారున్నప్పుడు మరింత డామేజి కలుగుతుంది. ఏ స్థాయిలో కంప్లయింటు వచ్చినా తక్షణమే చర్య తీసుకోడమే కాకుండా తగిన స్ట్రింజెంటు యాక్షను తీసుకోవలసిన అవసరం ఉంది. మన ప్రభుత్వం ఇటువంటి విషయాలలో ఏ వైఖరి అవలంబిస్తున్నదని అడుగుతున్నాను. ఒక విషయంలో హైకోర్టు నుంచి స్ట్రిక్చరు వచ్చింది. ఆ స్ట్రిక్చరు వేసినప్పుడు మోటివ్స్ గురించి ఎట్రిబ్యూట్ చేసినా చేయకపోయినా ముఖ్యం ఒక మంత్రిగారు చేయడం, తరువాత ఇద్దరు మంత్రులు సంతకాలు పెట్టడం సవ్యంగా లేదనేది ముఖ్యం. హైకోర్టు సీరియస్ స్ట్రిక్చర్సు పాస్ చేసినది. ఒక ప్రభుత్వ శాఖను ఒక మంత్రిగారు తన స్వంత ప్రాపర్టీ మాదిరి ప్రవర్తిస్తున్నారనే మాట అందులో వచ్చింది. అది ఒక విధముగా చూస్తే న్యాయమేమో ననిపిస్తున్నది. అడవులు ఒకరికి అప్పచెప్పడం ఇర్రెగ్యులరుగా రూలుకు విరుద్ధముగా ఎప్పుడో జాగీర్దారు కేసు క్లోజు అయితే రీఓపెను చేయించి ఆర్డరు చేయించి ఈ పద్ధతిలో సాగితే వారు బహుశా అన్యాయకులుగా చేసినటువంటి మంత్రి అని అట్లా చెప్పనవసరంలేదు. ఎన్నికల ముందు ఒక అమాయకులైన మంత్రిగారు 10 సంవత్సరాల క్రితం అయిపోయిన సమస్యను రీఓపెను చేసి హ్యూమనిటేరియన్ గ్రౌండ్స్, మానవతా వాదం పైన ఒక ఆర్డరు వేశారు. అది తప్పు అని గవర్నమెంటు గుర్తించింది. కౌన్సిల్ చేసినటువంటి ఆర్డరును అదే ఎన్నికల కాలంలో యింకో మంత్రి న్యాయ శాస్త్రంలో నిష్ణాతులైనవారు లా మినిస్టరుగారు దానిపైన మరల అదే హ్యూమనిటేరియన్ కన్సిడరేషనుతో సంతకం పెట్టారు. అది అయిపోయిన తరువాత ఫైనాన్సు మినిష్టరుగారు మరల అదే సమయంలో సంతకం పెట్టారు. మోటివ్స్ గురించి కామెంట్ చేయలేదంటే చేయవలసిన అవసరంలేదు. గవర్నమెంటు ఈ విధముగా చేస్తే మోటివ్స్ గురించి ప్రజలను నమ్మించగలమా? ఇటువంటి సందర్భాలు వచ్చినప్పుడు ప్రజల ముందర చెప్పితే వీటిని ఏ రకంగా స్వీకరిస్తారు అని మనం కొంచెం యోచన చేయాలి. మోటివ్స్ ఆట్రిబ్యూట్ చేయడం, వీరు చేశారని చెప్పడం సాధ్యం కాదు. కాని యిర్రెగ్యులారిటీ జరిగిందంటే ఎందుకు జరిగింది. యిర్రెగ్యులారిటీ జరగడానికి మంత్రి చేయవలసిన పని కాదని స్పష్టంగా చెప్పి రిజైను చేసి ఉంటే కొంతకాకపోతే కొంతవరకైనా గవర్నమెంటు ప్రెస్టీజి నిలబడి ఉండేది. కాని, అధ్యక్షా, మన ప్రభుత్వం తీసుకున్న వైఖరి తీసుకుంటే దాని గురించి ఎలా డిఫెండు చేయాలనే పద్ధతిలో మోటివ్ లేదు కాబట్టి హ్యూమనిటేరియన్ కన్సిడరేషన్స్‌తో చేశారనడంలో సబబు ఉందా అని అడుగుతున్నాను. ఒక పూర్తిగా తప్పు అయిన కేసు విషయంలో యిర్రెగ్యులారిటీని

రీ ఓపెన్ చేసి ఆర్డరు వేసినది చాలదా అని అడుగుతున్నాను వేరే మోటివ్స్ కావలసిన అవసరం లేదు. ఇంక అదే విధముగా ఎరువుల విషయం, ఒక ఎరువులు అప్పచెబితే సొంత ప్రాపర్టీ క్రింద వారికి యిష్టం వచ్చిన వారికి ఆర్డర్సు వేయడం మొదలు పెడితే నేను పబ్లికు అకౌంట్స్ కమిటీలో ఉన్నాను యిప్పుడు పబ్లికు అయినది కాబట్టి చెబుతున్నాను రెండు శస్త్రాలు పర్మిట్లున్నాయి. వారు యిచ్చిన పర్మిట్లు. ప్రపంచంలో ఏ ప్రభుత్వం కూడా ఈవిధంగా జరగ లేదు ఇది అవసవ్యం అని మన ప్రభుత్వానికి తోచకపోతే యింతకంటె పెద్ద క్రియము ప్రపంచంలో ఎక్కడ ఉంటుందో నాకు తెలియదు ఇటువంటి పరిస్థితులలో బాధ్యులయినవారిచేత రిజైను చేయించడం చేయకుండా పీల్డు చేస్తున్నారు. ఒక విషయం చూడండి అధ్యక్షా, హౌసింగ్ బోర్డు విషయం చూడండి. హౌసింగ్ బోర్డు దానిలో కూడా జడ్జిమెంటు కాపీ నేను కూడా చూసాను. జడ్జిమెంటు కాపీలో డిసెంటు నోటుఆపీసర్సు వ్రాసిందిఉంది, దాని ప్రాధాన్యంయిచ్చి అప్ హోల్డ్ చేసి వారుయిచ్చిన యిరెగ్యులర్ పి రద్దుచేశారు. విచిత్రమైన మాట ఒకటి ఉంది.

"The Andhra Pradesh Housing Board is not a private employer but a public institution," this is the dissent note which the officers have written-' This is a duly constituted authority vested with adequate public funds and powers to acquire lands for providing housing facilities.."

అదేవిధముగా తరువాత పేజిలో, అవ్వాళ చైర్మనుగారు లేకపోతే నాన్ ఆఫీషియల్స్ కూర్చుని కాస్టింగ్ వోటు ఉన్నందున మెజారిటీ ఉందని నిర్ణయం చేసినప్పుడు యిచ్చిన డిసెంటింగ్ నోటులో

' Finding that their favourites have not secured sufficient number of marks to get selected, majority of the members have come forward to the stage that each member should have a discretionary quota. If this is accepted it would amount to acceptance of spoil system instead of the objective marks system which has been accepted by the Board as a matter of policy. The Board by a majority has now made the allotments giving the go-by to an objective method and introducing a system based on extraneous considerations ."
అని ఉంది.

శ్రీ జి. వెంకటరెడ్డి :— ఇప్పుడు మార్క్సు సిస్టం, స్పాయిల్స్ సిస్టం అన్నారు. కాని బోర్డు రికమెండేషను చేసిన దానిని గవర్నమెంటు రికగ్నయిజ్ చేయాలని ఆక్టులో ఉంది.

It was not approved by the Government so far; that system was followed regarding selection; so I would like to clarify the position.

శ్రీ కె. గోవిందరావు :— ఇట్ డజ్ నాట్ మేటర్. ప్రధానంగా ఉన్న విషయం సెలక్షన్ చేయండని బోర్డుకు యిస్తే తలా ఒకరు నా కోటా 4-8 యిచ్చేయండి అంటే వాట్ ఈజ్ దిస్ మెథడ్ ? దీనికి మోటివ్స్ ఉన్నా లేకపోయినా అదివేరే సంగతి.

డా॥ టి. వి. యస్. చలపతిరావు :— వెంకటరెడ్డిగారు చెప్పినదే కరెక్టు అయితే హైకోర్టు రిట్ ఎందుకు అడ్మిట్ చేశారు ? In the absence of the Government approving the decisions of the Board how does the question of taking the matter to the Court arise ?

శ్రీ కె. గోవిందరావు :— దీని పైన అప్పీలు చేస్తూ "As pointed out earlier, I have on a consideration of the entire material on record, hold that the majority decision of the Board is discriminatory and violative of the principles of natural justice and the same has been based on extraneous considerations, not germane for the allotment ." అని కోర్టువారు చెప్పినారు. ఇంతకంటె ఏమి చెప్పాలి ? అనులో నాన్ అఫీషియల్సు కొంతమంది రాజీనామా చేశారు. But another member got promotion into the Cabinet. దీనిని ఏమనాలి ? ఏమి జరిగిందో తెలియదు. జడ్జిమెంట్ యిప్పుడు వచ్చినప్పటికీ తప్పు తప్పే. హైయస్టు స్థానంలో ఎవరున్నప్పటికి యిలాంటి సందర్భాలలో గవర్నమెంటు తీసుకోవలసిన చర్య ఏమిటంటే ఏ మాత్రం డీసెన్సీ ఉన్న గవర్నమెంటు అయినప్పటికి నిజాయితీ ఉన్న గవర్నమెంటు అయినప్పటికి ప్రజల ఆదరాభిమానాలను పొందాలనుకున్న ఏ గవర్నమెంటు అయినప్పటికి తప్పనిసరిగా రాజీనామా చేయించాలి ఎవరూ చెప్పనక్కర లేకుండానే వారంతట వారే చేస్తే మర్యాదగా ఉండేది. అలా కాకుండా దులిపేసుకుంటాము, ఏమన్నప్పటికి మనుష్యులను అనలేము. కోర్టు ఏమి చెప్పినప్పటికి మోటివ్ అట్రిబ్యూటు చేయలేదు అంటే రుజువు చేయాలంటే అది సాధ్యం కాదు. బెండపూడి హత్య కేసులో రుజువు లేక పోయింది. అన్ని లెవల్సులో కరప్షనుతో కరోడు అయినది. ఈ సందర్భంలో తగిన చర్యలు తీసుకోక పోతే రాష్ట్రపరిపాలనా వ్యవస్థ ఛిన్నాభిన్నం అవుతుంది. రాజ్య సభ ఎన్నికలు వచ్చేసరికి అన్ని లెవెల్సులో ప్రారంభమైనది. అనుభవంలో కనిపిస్తున్నాయి. అఫీషియల్సులో నాన్ అఫీషియల్సులో ఉన్న కరప్షనును పోగొట్టలేకపోతే అటువంటి గవర్నమెంటు యిక్కడ కూర్చోవలసిన అర్హత లేదని మనవిచేస్తున్నాను ప్రభుత్వం ప్రజలయొక్క క్షేమంకోసం ప్రజలయొక్క ఆశయాలను ప్రతిబింబించే దృష్టిలో పెట్టుకొని పని చేయడానికి బదులుగా ఈ విధముగా ప్రవర్తించడం, అఫీషియల్సులో మంచివారుండవచ్చు, నాన్ అఫీషియల్సులో కొంతమంది మంచివారు ఉండవచ్చు, అందరూ చెడ్డవారు అనడం లేదు. ఇటువంటివి వచ్చినప్పుడు చర్యలు తీసుకోకపోతే అటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు అభిశంసించక తప్పదు. వారు రాజీనామా యివ్వకపోతే ఏదో ఒకరోజున ప్రజలు వారిని తొలగించే పరిస్థితి వస్తుందని మనవిచేస్తున్నాను. ప్రజల జీవన పరిస్థితులను కాపాడడానికి సిద్ధముగా లేని ప్రభుత్వం. ప్రజల ఆశయాలకు అనుగుణంగా నడవలేని ప్రభుత్వం ప్రజలకు వస్తున్న సమస్యలను తీర్చలేని ప్రభుత్వం కరప్షనును ఎదుర్కొనలేని ప్రభుత్వం. అటువంటి ప్రభుత్వానికి ఉండడానికి అర్హత లేదు అని చెబుతూ దీనిని బలపరచాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. బి. రాజు :— అధ్యక్షా, ఈ ప్రభుత్వము పైన ఈ సమయములో ప్రవేశపెట్టబడిన అవిశ్వాస తీర్మానమునకు చాలా ప్రాముఖ్యత వున్నదని మనవి

చేస్తున్నాను. ఈ విశ్వాసరాహిత్య తీర్మానమును ఈ సభ ఆమోదిస్తుందా తిరస్కరిస్తుందా అనేదానికి అంత ప్రాధాన్యత లేదు అపోజిషన్ పార్టీస్ నాయకులందరూ వాస్తవిక విషయాన్ని గుర్తించే అక్కడ ఘోటకముగా, ఫిజికల్‌గా మెజారిటీ వుందని గుర్తించేదానిని బ్రూట్ మెజారిటీ అంటారు. బ్రూట్ అనే శబ్దాన్ని అపార్థము చేసుకొనవద్దని మనవి చేస్తున్నాను. సగము వచ్చిరానీ ఇంగ్లీష్ తెలిసిన వారు ఏదో తప్పు పట్టవచ్చును. చేతులు ఎత్తే దానికి ఫిజికల్ మెజారిటీ, సంఖ్య వుందని తెలుసుకొనే ఏదైనా ఈ తీర్మానము ద్వారా ....... ...

Sri S. Jaipal Reddy :—It is very unfair on the part of the hon Member to equate the majority on this side with what he calls brute majority and I would request the Speaker to call upon the member to withdraw that term.

శ్రీ వి. బి. రాజు :—అసలు సూత్రము చెప్పకుండానే ముందు వ్యాఖ్యానము చెప్పాను ఇటువంటిది వస్తుందనే సంగతి తెలిసి ముందు వ్యాఖ్యానము చెప్పాను అపార్థము చేసుకోవద్దని ముందే మనవి చేశాను.

Dr. T. V. S. Chalapathi Rao ;—Is the present majority elected by the people.

Sri S. Jaipal Reddy :—It is a reflection that members on this side are blindly following.

Sri V. B. Raju :—Sri Jaipal Reddy has been elected by a majority of the people from Kalvakurthy constituency.

Sri S. Jaipal Reddy : - In a similar capacity Mr. Raju also.

శ్రీ వి. బి. రాజు :—అదేమిటో అర్థము కావడము లేదు. శరీరాన్ని వదలి తోకను పట్టుకొంటారేమిటి? దానిలో ఏమి వుంది? Are we addressing a stone or Government?

Sri V. Palavelli : -What Mr. Raju has said amounts to saying that democracy is brutal. I request the hon. member to withdraw the word 'brute'

(Voices of "Expunge from the records")

Sri V. B. Raju :—No expunging. I know parliamentary practice. I think I am perfectly correct when I say that Sri Jaipal Reddy does not know. If it comes to that, I am a fighter and I do not yield.

మీరుకూడ కాంగ్రెసు పార్టీకి చెందినవారు కనుక మీకు మనవిచేస్తున్నాను. 1967 ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ పేరన ఎన్నికయినవారు 163, 164 సరిగా జ్ఞాపకము లేదు. సబ్జెక్ట్ టు కరెక్షన్. ఆ దగ్గరలో వుంటుందనుకోండి. ఇవాళ వున్న సంఖ్య 174. దానిలో అప్పుడు ఎన్నికయి వున్నవారు 139 మంది. అంటే కాంగ్రెసుపార్టీ పేరన ఎన్నికయి వున్నవారు 139 మంది అన్నమాట. అంటే అది మెజారిటీ గవర్నమెంటు కాదు. 35 మంది ఇటునుంచి అటు పోయారు. ఈ 35

మంది సహాయము వల్ల ఆ గవర్నమెంటు నడుస్తున్నది. ఆ 35 మంది మరల యిది బాగాలేదని యిటు తిరిగితే తరువాత ఏమి అవుతుందో......

(Interruptions from Sri Jaipal Reddy and Sri Ram Reddy)

It is the etiquette of the House that unless the member yields the other member shall not interrupt. There is no question of clarification when I am not prepared to yield; he has no right. I want the protection of the Chair. When a member is speaking unless he obliges to sit and yields the other member cannot interfere. (Referring to Sri Jaipal Reddy) He should know discipline; he is a Secretary of the party. Madam, we are witnessing what the Ruling Congress is. డెమొక్రసీలో మెజార్టీ పార్టీ ఏదైతే వుంటుందో అది పరిపాలిస్తుంది. అది చేసిన పనులను మేము సహించాలి. ఇష్టము లేకపోతే దానిని వ్యతిరేకించాలి. ఆ మెజారిటీని మైనారిటీగా చేసో, మైనారిటీని మెజారిటీగా చేసో ఈ నాటకము జరుపుతూ వుండాలి. ఇది ప్రజాస్వామ్యములో జరుగుతున్న పద్ధతి. Democratic politics, Madam, is a non-violent war.

Sri V. Palavelli :—What is 'Natakam'

Sri V. B Raju :-If I am throwing bricks, he can throw stones. Why should he lose patience? I assure him I won't intervene. In democracy the first pre-requisite is tolerance for the opponent's point. If that element is missing there is no democracy. Madam, I charge that this is not a majority Government. This is a minority Government. మన దేశములో డెమొక్రసీ అంటే ఫిజికల్ నంబరు చేతులు ఎత్తడానికి మెజారిటీని మైనారిటీగా మార్చుకొనడమేనా? It is formal democracy that we want to preserve in this country? డెమొక్రసీ అంటే ప్రజలు ప్రజల అభిప్రాయాలు, ప్రజల కోరికలు, ఆందోళనలు ఇవి వున్నవా లేదా అనే విచక్షణ చేసే సమయము వచ్చినది. అన్ని పార్టీల నాయకులుకూడ ఎన్నికలు అయిన తరువాత 5 సంవత్సరాలవరకు మనము ప్రజల ముందుకు పోవలసిన పని. అవసరం లేదు, ఏమైనా జరగనివ్వండి, దేశంలో ఏమైనా కేకలు పెట్టనివ్వండి ఏ మార్గాన్ని అనుసరించి అయినాకాని దేవునికి కొబ్బరికాయలు కొట్టికాని, భయపెట్టికాని ఏమైనా చేసికాని మానవుడు చేయవలసినవన్నీ చేసి మెజారిటీని కాపాడుకొని ఎట్లాగో నడుపుకొని 5 సంవత్సరాల పిరియడ్ పూర్తి అయ్యేసరికి కొత్త ఓటర్స్ వచ్చారుకదా, వారిని ఎన్నికొన్నవారు మరచిపోయారుకదా, వీరిని ఏ విధంగా మభ్యపెట్టి మరల ఎన్నికలలో రావచ్చునా అనే ఆలోచన తప్ప మరొకటి కన్పించడము లేదు. ఇదేనా డెమొక్రసీ, లేక డెమొక్రసీ అంటే ఏమైనా వుందా?

శ్రీ బి. విజయకుమారరాజు :—వి. బి. రాజుగారు రాజ్యసభకు ఎన్నిక కావడానికి కొబ్బరికాయలు కొట్టారా?

శ్రీ వి. బి. రాజు :- ఫార్మల్ డెమొక్రసీ కాదు. 22 సంవత్సరాల తరువాత ఈ రోజున పరీక్షా సమయము వచ్చినది. ప్రజాస్వామ్యము ఎట్లా నడవాలి, ఈ యంత్రాన్ని ఎట్లా ఉపయోగించుకోవాలనేది తెలుసుకోవాలి. ఈనాడు బ్రహ్మానందరెడ్డిగారి గవర్నమెంటుకు నాలుగు బాధ్యతలు వున్నవి.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి :— రాజుగారు రెవెన్యూ మంత్రిగా వున్నప్పుడు ఈ భావనకు ఏమి తాత్పర్యము చెబుతారో శలవిస్తారా?

శ్రీ వి. బి. రాజు :— ఈ ప్రశ్న వారే వేస్తున్నారా? ఎవరైనా వేయమన్నారా?

శ్రీ మాతె వెంకటనారాయణ :— మేమే సర్వజ్ఞులమనే అతిశయోక్తిగా పోతున్నది వారిలాంటి వారికి తగదు అధ్యక్షా.

శ్రీ వి. బి. రాజు :— నేను మాట్లాడుతున్నప్పుడు ఇట్లా ఇంటర్ ఫియర్ అయితే ఆ ఆయుధము మాదగ్గర కూడ వుంది అని మనవిచేస్తున్నాను ఒక్కరిని కూడ మాట్లాడనివ్వము.

శ్రీ మాతె వెంకటనారాయణ :— వారిదగ్గర నేర్చుకొన్నదే. అధ్యక్షా.

శ్రీ వి. బి. రాజు :— నాలుగు బాధ్యతలు వున్నవి. దీనిలో వున్న ముఖ్య విషయాలు ఏమిటి? (1) Politics of the Gove nment · (2) Administration of the Government; (3) De elopment of the area; ultimately the welfare of the people. ఈ నాలుగూ మనకు కొలతబద్దలు. ఇవాళ అవిశ్వాసం ప్రకటిస్తున్నాం అంటే ఈ నాలుగు విషయాలలో కూడా ఈ ప్రభుత్వం విఫలం అయినది, ఈ ప్రభుత్వం కనుక ఇక ముందు ఇట్లా నడిస్తే దేశానికి, రాష్ట్రానికి, ప్రజలకు ప్రమాదం వుందని హెచ్చరిస్తున్నాను. అదే ప్రజలకు తెలుపుతున్నాను అదే ప్రభుత్వానికి తెలుపుతున్నాను, ఇక్కడ సభలో 285 మంది సభ్యులకుకూడా తెలుపుతున్నాను మొట్టమొదట ఎ స్టేట్ ఈజ్ ఎ పొలిటికల్ ఇన్‌స్టిట్యూషన్. ఈ పొలిటిక్స్ ఈ ప్రభుత్వం ఎట్లా నడుపుతున్నది? డెమోక్రసిలో వాచ్ డాగ్ లాగా ఎప్పుడూ కాపలాకాస్తూ ప్రజల అవసరములను గురించి ప్రభుత్వానికి సలహా ఇస్తూ వుండే అపోజిషన్‌ను బలహీనం చేయడం అనేది ధర్మసూత్రంగా పెట్టుకొన్నదీ ప్రభుత్వం. ఏ ఏ విధంగా ఏ పార్టీనుండి అసంతృప్తి పడ్డవాడో, ఏదో కొంచెం మైమరచి వున్నవాడో అతను త్రోవలో పోతుంటే పట్టుకొని, నెత్తిమీద గుడ్డవేసి నెత్తిమీద రెండు మొట్టికాయలు మొట్టి అతని గౌరవం తీసేద్దాం, సంఘం దృష్టిలో, రాష్ట్రం దృష్టిలో, ప్రజల దృష్టిలో అతని గౌరవం తీసేద్దాం అనే ఆలోచన ఏది వున్నదో, వితౌట్ కన్సిడరేషన్ టు ది పొలిటికల్ రెస్పెక్ట్ టు ది ఇండివిడ్యువల్......ఏ సభ్యులనూ నేను అనడంలేదు. అధ్యక్షా, ఫ్రంట్ అనే పేరు పెట్టకముందే అప్పుడే ఉత్తరం వచ్చింది నేను ఈ ఫ్రంటులో వుండటంలేదు అని. నిజంగా ఆ గౌరవసభ్యుడు ఎంత బాధపడ్డాడో, ఎంత వత్తిడి వచ్చిందో, అతనికి ఎటువంటి ప్రమాదం వచ్చిందో— ఆ సభ్యుడు ఇక్కడ చెబితే నా దగ్గర బలవంతంగా సంతకం తీసుకొన్నారు అని చెబితే— అది తప్పే, అతను వాలంటరీగా సహృదయంతో చేసిన సంతకాన్ని నేను ఈ పార్టీలో వుండటంలేదు......ఇంకా ఈ ఫ్రంట్ ఫారమ్ కాకముందే ఆ సభ్యుడు ఎంత బాధపడి, ఎంత కష్టపడి, ఎంత

ఇబ్బందిపడి, ఎంత హృదయావేదనతో ఆ పని చేశాడు? నా హృదయ సానుభూతి తెలుపుతున్నాను. I have deep felt sympathies actually for them I am expressing from the bottom of my heart—ఎందుకు ఆ సభ్యులకు ఇబ్బంది కల్గింది? యు. ఎఫ్. పాలసీలలో వారికి వేగం వచ్చిందా? దీని వల్ల ఏమైనా ఇబ్బంది వచ్చిందా? ఇది తీసుకొన్న కార్యక్రమాలు వారికి నచ్చినవి కావా? వారి కాన్‌స్టిట్యుయన్సీలోని ప్రజలు మీరు ఫ్రంట్ వదలండి అని వత్తిడి చేశారా? —వారికి స్వేచ్ఛ వుంది. ఆ పరిస్థితులు కూడా మనం అర్థం చేసుకోవాలి. స్వేచ్ఛగా తన కోర్కెను తెలియపర్చుకోటానికి, వ్యక్తపరచటానికి ... అటువంటి స్వేచ్ఛను కాపాడాలంటే Democracy is actually a reflection of the inherent urges within which come to the surface on one's own volition through good conventions, good traditions, good behaviour of particularly those who are in office and those who wield power దానివల్ల డెమోక్రసిని కాపాడాలికాని ఇతర పద్ధతులమీద డెమోక్రసిని కాపాడలేము. నా కోర్కె ఇది కాదు, బ్రహ్మానంద రెడ్డిగారితో ఈ డెమోక్రసి అంతం అవాలని నేను కోరదలచుకోలేదు. బ్రహ్మానంద రెడ్డిగారు ఇంకా ఎక్కువగా వుండాలి, ఎక్కువ సేవచేయాలి, డెమోక్రసి బ్రతికివుండాలి. I was physically present when Laik Ali was ruling. ఆనాడు లియాకత్ గవర్నమెంటుకూడ ఇటువంటి వత్తిడి వచ్చింది. Laik Ali was a decent gentleman. I had personal acquaintance with him. He was also an Engineer, but he could not survive ఆ రోజు స్లోగన్ మీకు గుర్తువుండి వుంటుంది అధ్యక్షా. After me the deluge—విధితో ఏమి అన్నాడు? నా తరువాత ప్రపంచం నాశనం అయిపోనీ, నేనేం చేస్తాను, కుక్కలు చింపిన విస్తరి అయిపోనీ— On one side Razakars,—the Nizam and other forces were working at that time—అటువంటి చిక్కుల్లో పడ్డాడు. I am reminded of the same situation; Sri Brahmananda Reddy's plight is the same. బ్రహ్మానంద రెడ్డి నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. ఏమి చేయాలో వారికి తెలియడంలేదు. ఏమి చేస్తే ఎవరికి కోపం వస్తుందో? రాజ్యసభ ఎలక్షన్స్ ఏమిటి అధ్యక్షా! ఈ ఫార్స్ ఏమిటి? ఇంత బతుకూ బతికి ఇంటివెనకాల చచ్చినట్లుగా 174 మంది కాంగ్రెసు సభ్యులను పెట్టుకొని ఒక్క కాంగ్రెసు సభ్యుడుకూడా ఫస్ట్ కౌంటింగ్‌లో రాలేదంటే అది అన్యాయమైన విషయం. ఇంగువకట్టిన గుడ్డకు ఆ వాసన వుంటుంది. అట్లాగే మేమూ కొంతకాలం వున్నాము కనుక మాకుకూడా ఆ బాధ వున్నది. ఆ అగౌరవం బ్రహ్మానంద రెడ్డిగారికే కాదు, కాంగ్రెసు పార్టీకి కాదు, భారతదేశంలో డెమోక్రటిక్ ఫోర్సెస్‌కే ప్రమాదమైన విషయం. ఫస్ట్ కౌంట్‌లో వచ్చిన పెద్దమనుష్యులు. Are they political elements; are they party candidates?

శ్రీ కాకాని వెంకటరత్నం:—మీకంటె ఎక్కువ పని చేసిన ఆయన స్వాతంత్ర్య సంగ్రామంలో సైమన్ కమీషన్ బహిష్కరణకు నల్లజెండా చూపినవారు.

శ్రీ వి. బి. రాజు :—ఆయన చాలా పెద్దమనిషి. ఆయనపై మీకంటె ఎక్కువ గౌరవం నాకు వుంది. నేనే చెప్పే పాయింటు అదికాదు. 1952 లో ఎన్నికలు జరిగినప్పుడు 170 శాసన సభ్యులుగా తిరిగి వచ్చినవారు ఎవరు అని అడుగుతున్నాను. వెంగళరావుగారు వున్నారు 1952 ఎన్నికల్లో కామన్ పీపుల్, పార్టీ ఎలిమెంట్ పార్టీ ప్రచారం పార్టీ సిద్ధాంతంమీద వారు వచ్చారు. బి రామకృష్ణరావుగారి ప్రభుత్వం 5 గరి మెజారిటీతో పని చేసింది. నేను దుఃఖ పడుతున్నాను. దుఃఖపడుతున్నది వ్యక్తుల విషయంకాదు. ఇవాళ పొలిటికల్ డిస్ ఇంటిగ్రేషన్. పార్టీ డిస్ ఇంటిగ్రేషన్ వచ్చి డెమోక్రసిని రక్షించే బాధ్యత ఇండివిడ్యువల్స్‌మీద పడుతున్నది. ఇవాళ పార్టీ కాండిడేటు రాలేదంటే నా దుఃఖం అది. ప్రసాద్‌గారు, శ్రీనివాసరావుగారు పెద్ద మనుష్యులు. నేను చెప్పేది వ్యక్తుల విషయంకాదు. ఇవాళ వారి స్వంత కృషిమీద రావలసి వస్తున్నది కాని పార్టీ సిద్ధాంతంమీద, ప్రచారంమీద ఎన్నికయి రావడంలేదు. మన పార్టీలకు ఇది పరీక్షా సమయం. ఇది పార్టీ డెమోక్రసి కాని ఇండివిడ్యువల్ డెమోక్రసికాదు. I want to remind you this is not an oligarchy. In the name of democracy there should not be oligarchy.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :—వారు ఏ పార్టీ ?

శ్రీ వి. బి. రాజు :—ఇంత చదువుకున్నవాడు, విజ్ఞానవంతుడు జైపాల్ రెడ్డి ఈ విషయంకూడా అర్థం కాలేదంటే ఏమి చెప్పాలి ? కాంగ్రెసు పార్టీ పతనం అవుతున్నదని నేను ఏడుస్తుంటే—దానిని నాశనంకాని, నువ్వు గోల చేస్తుంటే ఎలా ?—ఇవాళ పార్టీల మీద గౌరవం పోతున్నది. పార్టీ డిసిప్లెన్ పోతున్నది పార్టీలయొక్క స్ట్రక్చర్ నాశనం అవుతున్నది. గాంధిమహాత్ముడు ఏదైతే పార్టీ సృష్టించాడో అది 22 సంవత్సరాలు పనిచేయగలిగి ఇవాళ డిస్ ఇంటిగ్రేట్ అయిపోతున్నది. కమ్యూనిస్టు పార్టీ ఇదివరకే డిస్ ఇంటిగ్రేట్ అయింది, సోషలిస్టు పార్టీ అంతకుముందే అయింది.

శ్రీ బి. నరసింహారెడ్డి :—మీ సంగతి చెప్పండి

శ్రీ వి. బి. రాజు :—నేను విమర్శకోసం చెప్పడంలేదు. హిస్టారికల్ ఫాక్ట్స్. మనకు రైటిస్ట్స్ వున్నారు, జనసంఘ్‌వారున్నారు, స్వతంత్ర పార్టీ వారున్నారు. ఇవి ఈ గాలిదుమారానికి ఆగుతాయా ఆగవా అనే ప్రమాదం వుంది. నేను చెబుతున్నదేమిటంటే ఇది పార్టీ డెమోక్రసి. ఈ పార్టీ డెమోక్రసిలో పార్టీయందు గౌరవం వుండాలి. బ్రహ్మానందరెడ్డిగారు చూడవలసింది ఏమిటంటే అపోజిషన్ పార్టీలమీద చేయి వేయకుండా వుండాలి.

ఎందుకంటె అపోజిషను పార్టీ కనుక డిసిప్లెనుడుగా ఉంటె తన పార్టీకి లాభం. ఇది గుర్తు పెట్టకోండి. మనం ఒక ఇంటిపయిన రాళ్లు వేసి మన ఇంటిపయిన రాళ్లుపడకుండా ఉండడం తెలియాలి యూ టువె ట్రాఫిక్ గుర్తించాలి. ఎవరు చేసినా కూడ వారు అభిప్రాయం ప్రకారం వారు పార్టీ మార్చుకోవాలి. కాని ఎట్లా మారుతాడు అనేది తెలుసుకోవాలి. ఈ స్టేటు

పాలటిక్సు యీ విధంగా ఉన్నాయి. యీ రకంగా అయితే డెమొక్రసీ ఉండదు. బొంబాయి సెషనులో పెద్దగా విషయాలు చర్చించారు. ఏదయినా యీ కాంగ్రెసు పార్టీ వ్యవహరిస్తుందంటే భవిష్యత్తులో యీ స్టేటులో ఏమి చేయబోతోంది, ఏవయిపుకు యీ సమాజం పోతోంది. అనేది చూడాలి. ఇవాళ పెద్దలు చదువుకున్నవారు, గ్రాడ్యుయేట్లు, డబుల్ గ్రాడ్యుయేట్ జయపాల్ రెడ్డి యువకులు యీ పెద్దలంతా యీ రామిరెడ్డిగారు చీఫ్ విప్ వీరందరకూ ఆలోచించడానికి అవకాశం దొరికించా లేదు. వారికి బ్రహ్మానంద రెడ్డిగారు యీ సంగతులు చెప్పరు. అమాగో ఎవరో జారిపోతున్నాడు పట్టుకుని రండి అని చెబుతారు.

శ్రీ జె. వెంగళరావు :— మొన్నటివరకు ఆయన బ్రహ్మానంద రెడ్డిగారి వెనకాల ఉన్నారు. అపోజిషను పార్టీ ఉండరాదు లీడరు ఒకడే ఉండాలని చెప్పిన వారే ఆయన.

శ్రీ జి లచ్చన్న :— ఈయన దిద్దుకున్నారు. మీరు కూడ దిద్దుకుంటారా.

శ్రీ వి బి. రాజు :— నేను మొన్ననే చెప్పాను. వెంగళరావుగారు లేరు అక్కడ ఉంటేనే అధికారం. శివాలయానికి పోతే విభూతి పెట్టుకుంటారు విష్ణాలయానికి పోతే పంగనామాలు పెట్టుకుంటారు. రూలింగు పార్టీలో ఉంటే బ్రహ్మానంద రెడ్డి జిందాబాద్ అంటారు.

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి :— వారు చెప్పింది మంచిదే. కాని ఎప్పుడూ విభూతిగాని ఎప్పుడూ పంగనామాలుగాని పెట్టుకుంటే మంచిది. కొంత భాగం పంగనామాలు కొంతభాగం అయితే భరించడం కష్టం.

శ్రీ వి. బి రాజు :— 1956 లో స్టేట్ కాంగ్రెసులో స్వామిరామానంద తీర్థగారి అధ్యక్షత క్రింద మనం ముషీరాబాదులో సభ జరిపాము. అప్పుడు ఆంధ్ర నుంచి సహాయం అని జరుపలేదు. అలాగయితే అసలు కాలుపెట్టేవారే కాదు. అసలు నేషనల్ కాంగ్రెసువద్దు అన్నారు. స్టేటు కాంగ్రెసు పెట్టుకున్నాం. తరువాత నేషనల్ కాంగ్రెసు పెట్టుకున్నాం. ఇవాళ కాంగ్రెసును వదలిపెట్టామంటె పదవును వదలిపెట్టడం కాని పదవి వదలిపెట్టడం గాని త్యాగం కాదు. ప్రజల ముఖ్య సమస్యలకోసం వదలిపెట్టవలసి వచ్చింది. ప్రజల దగ్గరకుపోవడానికి వదలిపెట్టవలసివచ్చింది. చాలమంది పెద్దలు కాంగ్రెసునుంచి పోతున్నారంటె యీ సంస్థ ప్రజలనుంచి దూరమవుతున్నందు వలననే. ఇంగ్లండునుంచి మన దేశం షిప్స్ వచ్చేవి. ఇప్పుడూ వస్తున్నాయి. అప్పుడు కార్గో షిప్పులో కెప్టెను ఎలుక ఉందో లేదో అని చూచేవాడట. ఎలుక ఉంటె పోనివ్వమనేవాడుట ఎలుక లేక పోతే ఆపమనేవాడట. ఎలక ఎక్కడయినా లీకేజి ఉంటె గుర్తుపడుతుంది. The rat has a sense. అట్లాగే యీ కాంగ్రెసు అనే లీకేజి బోటునుంచి జాగ్రత్తపడ్డవారు సాయనా దిగండి అని బయటపడ్డారు తక్కినవారు తెలియక యీ లీకేజి బోటులో పడి మునిగి పోతున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—తమరు కాంగ్రెసునుంచి పోయినట్లైనా ?

శ్రీ జె. వెంగళరావు :—ఇంతవరకూ వి. బి. రాజుగారు రిజైను చేయలేదు. ఆయన రిజైను చేసినట్లు ఎక్కడుంది ?

శ్రీ వి. బి. రాజు :—పెద్దలు అడిగినదానికి సమాధానం చెప్పాలి కదా.

మిస్టర్ స్పీకర్ .—తమరు మిస్ అండర్‌స్టెండు చేసుకోనంటె ఒకటి చెబుతాను. లీకేజి బోటు అంటున్నారు. అసలు బోటంలెస్ బోటులు ఉన్నాయామో ఆలోచించండి.

శ్రీ జి. లచ్చన్న :—బోటంలెస్ బోటు బయటకు కనిపించదు. లోపల ఉంటుంది.

శ్రీ బి. నరసింహారెడ్డి —ఇది మునిగిపోతున్న బోటు అని అర్థమవుతోంది.

శ్రీ వి. బి. రాజు :— అది ఏ కాంగ్రెసు అని అడుగుతున్నాను. గౌతముడు పోయిన తరువాత తలోకరు మతం పేరు పెట్టుకున్నారు, శిష్యులు అందరూ తలోక మతం పేరు పెట్టుకున్నారు. యీ రకంగా ఏ కాంగ్రెసు అయినా అది (ఒ) గాని, (జడ్) గాని సిండికేటుగాని, ప్రొగ్రెసివ్ గాని ఏ పేరయినా ఇద్దరూ ప్రజలకు దూరమయిపోతున్నారు. ఇద్దరూ ప్రజలకు దూరం అయిపోతున్నప్పుడు ఎట్లాగ యీ గవర్నమెంటు ఉండాలి సమాజం ఎట్లా పోతున్నది అనేది ఆలోచించడంలేదు. ఇట్లాగ మొన్న చెప్పుతుంటె తిట్టారు. బ్రహ్మానందరెడ్డిగారు న్యూస్ పేపరులు చదవలేరు. వారికి టైము చాలదు. రాత్రులందు ఇంటర్‌వ్యూస్ జరుగుతుంటాయి చిన్న ట్రాన్సుఫరు కావాలంటే సీదా బ్రహ్మానందరెడ్డిగారి వద్దకుపోతారు. హోం మినిస్టరు బ్రహ్మానందరెడ్డిగారు అనుకుంటారు ఆయన చేతిలో ఉందని సర్దారు పటేలుగారు చెప్పారు కుమ్మరివాని చక్రం గిర్రున తిరుగుతుందట. దానిపయిన పురుగువాలిందట. అది నేనేతిప్పుతున్నాననుకుంటుందట.

శ్రీ జె. వెంగళరావు :—నాకంటె ఆయనకే బాగా తెలుసును. ఎందుకంటె చాల రోజులు బ్రహ్మానందరెడ్డిగారి వెనుక ఉన్నారు. స్వానుభవము.

శ్రీ వి. బి రాజు :—నేను చెప్పేదంతా స్వానుభవం కాక పుస్తకాలు చదివా. అధ్యక్షా మీరు కూడ మాకు రక్షణ ఇస్తుంటారు. ఏదయినా ప్రశ్న వస్తే జవాబు చెప్పే ముందు వెంగళరావుగారు ముఖ్యమంత్రిగారివయిపు చూస్తారు. Let us not assume too much of importance when there is no importance. He has no law and order. He always tells replies for Law and Order, as Mr. Thimma Reddy replies for Land Revenue. He has not got it. వారి వెనుక పోలీసు మోటారు కారు పోతుంది అంతే. ఎందుకు యీ బాధ్యత తీసుకుంటారు నేను స్టూడెంటుగా ఉన్నప్పుడు మహోపవాసులు కాలేజిలో స్ట్రయికు చేయించారు. పేరులు చెప్పాను. సైమను

కమిషను వచ్చినప్పుడు అందరిచేత సమ్మె చేయించి ఆ రోజుల్లో ప్రకాశంగారు మద్రాసులో ఎలా నిలబడ్డారో అలా నిలబడ్డారు. To-day it is one-man show in the State. It is Mr. Brahmananda Reddy. వారు స్ట్రైక్ చేయించారు. సైమన్ కమిషన్ వచ్చినప్పుడు ఆంధ్రులచేత సమ్మె చేయించారు. ఆ రోజులలో ప్రకాశంగారు మద్రాసులో గట్టిగా నిలబడ్డారు. ఆయనకు ఎప్పుడూ మునిసిపల్ పాలిటిక్స్‌లో ఇంటరెస్టు. ఒక రోజు కాళ్ళు పట్టుకొని చెప్పినాను; ఇంత గొప్పవారు మీరు, భారతదేశములో నెహ్రూ తరువాత ప్రధానమంత్రి కావలసినంతటివారు, కాని మీరు అక్కడ చిక్కుపడ్డారు అని. శంకరుడు ఏదైతే కామ శాస్త్రము చదువుకోడానికి చిక్కులో పడ్డాడో అట్లా చిక్కులో పడ్డాడు మునిసిపల్ పాలిటిక్స్‌లో. ఒకసారి ఆయనతో చెప్పాను, మీరు ఆ ఊరు వదలి పెట్టండి, ఆ పాలిటిక్స్ వదలిపెట్టండి, స్టేట్ లెవెల్‌లో రాండి, నేషనల్ లెవెల్‌లో రాండి, మీరు ఎంతో గొప్ప పని చేయగలుగుతారు, నేను నాకు ఉన్న విశ్వాసముతో చెప్పుతున్నాను అని The same thing I am addressing to Mr. Brahmananda Reddy. He will be a very great man the moment he leaves Andhra Pradesh. ఈ డెమాక్రసీలో ప్రజలను బాధించే ఈ పెత్తందారులేనని నేను వినయంగా చెప్పుతున్నాను. బ్రహ్మానందరెడ్డిగారికి ఇంకా తనివి తీరలేదా? 12 సంవత్సరాలు, సంజీవరెడ్డిగారు ఉన్నప్పటినుంచి కూడా ఏకఛత్రాధిపత్యము వహించారే సంజీవరెడ్డిగారి రోజులలో ఏమైనా అడిగితే, బ్రహ్మానందరెడ్డిగారి దగ్గరకు పొమ్మనమనే వాడు. ఏ కఠిన సమస్యనుకూడా ఆయన పరిష్కరించేవాడు, కాన్‌ఫ్లిక్టింగ్ ఇంటరెస్ట్సును రికన్‌సైల్ చేసేవారు. ఇంకా తనివి తీరలేదా? ఇంకా ఎక్కువ కాలము ఉంటే, ఇంకా దోషము ఎక్కువగా పెరిగిపోతుంది ఎప్పర్తే మనము, ఈ సమాజములో మార్పు రావడానికి ప్రయత్నం చేసిన వాళ్ళము, దేశభక్తితో త్యాగము చేసిన వాళ్ళము, కొద్దిగా వయస్సు వచ్చిన వాళ్ళము. అనుభవము వచ్చిన వాళ్ళము, చిన్న వాళ్ళకు అప్పజెప్పి మనము ప్రక్కన ఉండవలెను. అదే పాలిటిక్స్‌లో వనప్రస్తము. I do not want to prejudge it. This is my last speech and I am makingt it clear irrespective of how they r ceive and what actually others means about me. నేను చెప్పేది, ఇవన్నీ అనుభవములో తెలుస్తాయి. వంగళ రావుగారు — చిన్న పిల్లలకు కూడా వేలు నిప్పుమీద పెడితే కాలుతుందని తెలుస్తుంది. తెలివి ఉన్నవారు ఒకసారి చెయ్యి కాల్చుకొనిన తరువాత మళ్లీ నిప్పుమీద చెయ్యి పెట్టడు, అది కాలుతుందని ఒకసారి తెలిసిన తరువాత. కాని తెలివి తక్కువ వాడు రెండవసారి చెయ్యి పెడతాడు. ఒకసారి తలిసిన తరువాత తెలివిగల వాడు జాగ్రత్త పడతాడు కనుక బ్రహ్మానందరెడ్డిగారికి మనవి చేస్తున్నాను. వారితో నేను బయటికి వచ్చేటప్పుడు కూడా చెప్పాను. అంతకు ముందు కూడా మనవి చేశాను. నేను అబద్ధము ఆడదలచుకోలేదు, ఎందుకంటె అబద్ధము పర్పస్ కూడా లేదు. మనిద్దరము వదలి వెడదాము అధికారము గ్రామం గ్రామం పోదాము. ప్రజల కాళ్ళు పట్టుకొందాము. ఎందుకు

ప్రజలలో భేదాభిప్రాయము వచ్చింది? నాకు అధికారము కాదు ప్రధానము, ప్రజల ప్రేమ. కాని నామీద మిస్అండర్‌స్టేండింగ్ వచ్చింది, ఒక్కొక్కసారి క్లవుడ్స్ వస్తూవుంటాయి. క్లవుడ్స్ వచ్చినప్పుడు భయపడితే ఎట్లా? ఉర్దూలో ఒక సామెత ఉన్నది "బద్ హోనా బద్‌నాం నైహోనా" అని. దొంగతనం చెయ్యి కాని దొంగవాడు అనిపించుకోవద్దు అని దాని అర్థము. కాని నా దురదృష్టము ఏమిటంటే దొంగతనం లేదుగాని దొంగవాడు అని అనిపించుకొంటున్నాను అదీ వచ్చినటువంటి తగువు. అందువల్ల నేను చెప్పేది బ్రహ్మానందరెడ్డిగారు ఇప్పటికైనాకూడా వారు ఏ పిల్లవాళ్ళను తయారుచేశారు? సంజీవరెడ్డిగారి విషయమైనా నేను గుర్తించగలుగుతాను. సంజీవరెడ్డిగారు ఎవరిని తయారుచేశారంటే కనీసం బ్రహ్మానందరెడ్డిగారిని చేశాడు. కాని బ్రహ్మానందరెడ్డిగారు ఎవరిని తయారుచేశాడు?

కొంతమంది గౌరవసభ్యులు :—మిమ్ములను తయారుచేశాడు.

శ్రీ వి. బి. రాజు :—మిమ్ములను కాదు తయారుచేసింది. It is only one man actually brought up He is a very competent man, Janakiram.

Mr. Speaker :—I should say, better avoid these things.

శ్రీ వి. బి. రాజు :—క్షమించాలి, అధ్యక్షా, నా ఉద్దేశము అది కాదు. I respect the advice and I certainly not go into such things.

Mr. Speaker :—I am only saying that let us not deal with the personal things.

Sri V. B. Raju :—I do not go into such things. రెండవది, ఈ అడ్మినిస్ట్రేషన్ గురించి. ఏ గవర్నమెంటు అయినా, తనయొక్క ఎంప్లాయీస్‌తో నిత్యము పోరాడుకొంటూ చేస్తుందా? ఈ ఎన్. జి ఓస్. గాని, టీచర్సుగాని, వీళ్లు ఈ విధంగా జీతాలు పోగొట్టుకొని ఎందుకు సమ్మెచేస్తారు అని ఒకసారి ఆలోచించారా? సర్వీసస్‌లో ఈ విధంగా అసంతృప్తి ఉంచి ఏమి చేయబోతారు? ఏ గవర్నమెంటుమీద ప్రజలయొక్క అవిశ్వాసము, లేక సర్వీసస్‌యొక్క అసంతృప్తి ఉన్నదో ఆ గవర్నమెంటు ఏమి పనిచేయలేదు. ఒక రీసర్చి సెల్ పెట్టండి సర్వీసస్‌లో ఎందుకు అసంతృప్తి వస్తున్నదని. ప్రతివారికి ఒక అలవాటు, ఒక అభిప్రాయం ఏర్పడింది—ఈ గవర్నమెంటు చేతిలో మాకున్యాయము జరగదు, మాకు న్యాయము జరగాలంటే, న్యాయస్థానానికి పోవాలి అని. సర్వీసస్ అందరూకూడా కోర్టుకు పోతున్నారు, వకీళ్ళదగ్గరకు పోవలసిన అవసరంపడింది. అసలు ఈ సభలో ఎక్కువమంది వకీళ్లు ఉంటే బాగుంటుందేమో అనిపిస్తుంది. ఎందుకంటే ఈ ప్రభుత్వములో కోర్టుకు పోయేవిషయాలు ఎక్కువఅవుతున్నాయి. మాకు వకాల్తా తెలియదు, రెండువైపులా ఆర్గ్యూ చేసేటటువంటి శక్తి కూడా మాకు లేదు. కాబట్టి సత్యము ఏటువైపు ఉన్నదో చూచి తెలుసుకొనేవాళ్ళు ఎక్కువగా ఉండాలి. If this Government has to function properly these things must stop. ఈ సందర్భంలో ఒక మాట చెప్పుతున్నాను.

Mr. Speaker :—I am only saying, let us not deal with the personal things.

శ్రీ వి బి రాజు :— ఇప్పుడు గవర్నమెంటులో వ్యవహారము ఎట్లా జరుగుతున్నదంటే, ఇప్పుడు ఎడ్యుకేషన్ విషయము ఉన్నది. ఎడ్యుకేషన్ మినిస్టరు దానిని అంతా కూడా జాగ్రత్తగా పరిశీలించి క్రిందనుంచి సంఘ చేసి, ఫిల్టర్ చేసి ముఖ్యమంత్రిగారి దగ్గరకు తీసుకువెళ్ళి వారికి సలహా ఇవ్వాలి. అది కాదు ఇక్కడ జరిగేది. క్రింద నుంచి కూడా బ్రహ్మానందరెడ్డిగారే మాట్లాడాలి. మామూలుగా టీచరు రెప్రజెంటేటివ్స్ నుంచి పైన మాట్లాడాలి. అప్పుడు ఎడ్యుకేషన్ మినిస్టరు ఏమంటారు, ఏమి ఇది బాగున్నదా అంటే వండర్‌ఫుల్‌గా ఉన్నదని అంటారు, ఎందుకు? బ్రహ్మానందరెడ్డిగారిని ప్లీజ్ చేయాలి. తమ మనసులో ఉండినా, ఉండకపోయినా, వారిని ప్లీజ్ చేయాలి. ఈ రకంగా జరుగుతూ ఉంటే అసలు ఈ సర్వీసెస్ సమస్యలు ఎట్లా పరిష్కారము అవుతాయి. అసలు ఎజుకేషన్ డిపార్టుమెంటే ఈ కారణము. రాఘవులుగారు కూడా ఎజుకేషన్ మినిస్టరుగా ఉండినారు. వారికి తెలిసే ఉంటుంది ఇది ఈ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వచ్చినటువంటి బాధలంటికి కారణము ఈ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటే వారు తప్పకుండా ఒప్పుకొంటారు అనుకొంటాను. వారు ఒప్పుకుంటే, 1967లో ఈ ఉస్మానియా యూనివర్సిటీ అటానమీలో ఎందుకు ఇంటర్‌ఫియర్ కావాలి? అసలు డి. ఎస్. రెడ్డి ఎపిసోడ్ గనుక మనము చూసినట్లయితే, This Government has knitted the student faculty, Vice-Chancellor as one against the Government. నరసింహారావుగారిని అపాయింట్ చేస్తే, వారు యూనివర్సిటీలో పిల్లలను రానివ్వలేదు, ఆంధ్ర తెలంగాణా ఫీలింగ్స్‌తో రానివ్వలేదు. ఎన్నోసార్లు, రాఘవులు ఉన్నప్పుడు కూడా, అసలు డైరెక్టరు ఏమి ఆర్డర్సు ఇస్తూ ఉంటారో, ఎవరేమి చేస్తూఉంటారో గవర్నమెంటుకే తెలియదు. మొన్న కాకాని వెంకటరత్నం గారు అన్నారు. షుగర్ ఫ్యాక్టరీవాళ్లు గనుక రైతులకు డబ్బు ఇవ్వకపోయినట్లయితే మేము చర్య తీసుకొంటాము అని. అసలు మీకు ఆ అధికారము ఉన్నదో లేదో మీకు తెలియదు ముట్టమొదట, ఇంక చర్య తీసుకొనేది ఏమి ఉన్నది? అట్లాగు ఎజుకేషన్ డిపార్టుమెంటు చేసేటటువంటి కార్యక్రమము ఏదైతే ఉన్నదో అదే కారణము ఈ వేళ ఇంటలెక్చుయల్స్ అందరిని కూడా గవర్నమెంటుకు విరుద్ధంగా త్రిప్పడానికి అది సత్యమైన విషయమని మనవి చేస్తున్నాను. అసలు సర్వీసస్‌తో పంతుళ్లతో మనం తగాదా పెట్టుకొంటామా? మన పిల్లలకు చదువు చెప్పి నెక్స్ట్ జనరేషన్‌ను తయారుచేసేవాళ్లతో తగాదా పెట్టుకొంటామా? పోనీ ఎడ్యుకేషను మినిస్టరు బ్రహ్మాండమైన సెమినార్ పెట్టించారు. చర్చించారు. అనౌన్సు చేసేటప్పుడు కొన్ని సంవత్సరాలు అయిన తరువాత వాళ్లతో కన్సల్ట్ చేయవలసిన అవసరం లేదా? ముందు అనౌన్సు చేయడం ఎందుకు, మళ్లీ వాళ్లచేత స్ట్రైక్ చేయించడం ఎందుకు, మళ్లీ ఒప్పుకోవడం ఎందుకు, ప్రతి వారికి ఒక అభిప్రాయము ఏర్పడింది, ఈ రాష్ట్రములో సమ్మె చేయనిదే ఏదైతే దౌర్జన్యము చేయనిదే, కోర్టుకు పోవనిదే మనకు న్యాయము జరుగదు అనేటటువంటి అభిప్రాయము కలుగ చేస్తున్నారు.

అధ్యక్షా, హోం మినిస్టరు గారితో మనవి చేస్తున్నాను When he assumes responsibility for and order for the protection of the people, the innocent.. ఈ సమాజములో ఎవరికి రక్షణ కావాలి? ఎవరైతే ప్రభుత్వముయొక్క అధీనములో ఉంటారో, ప్రభుత్వము యొక్క కస్టడీలో ఉంటారో వారికి రక్షణ కావాలి. ఎందుకంటె వారు ఫ్రీ మెన్ కాదు. వీరిచేతికి సంకెళ్లు వేయబడితాయి. ప్రభుత్వ ఆధీనములో ఉన్న వారికి. ఇక మనకు డెమోక్రసీ ఎక్కడ ఉంది చూచుకోండి ఎవరినో పంతులను ఈ విధంగా చేశారు అంటే, జుడిషియల్ ఎన్క్వయిరి బ్రిటీష్ కాలములో జరిగిందా ఇట్లా, లేక నైజాము కాలములో జరిగిందా, అటువంటి దౌర్జన్య కాలములో కూడా జరగలేదె? ఈ వేళ ఎవరికి రక్షణ ఉన్నది ఇక్కడ? ఈ పి. డి యాక్టును మెజారిటీ ఉన్నదని పాస్ చేయించుకొంటూరు, ఏ రాష్ట్రములో జరగనటువంటిది, అంతకంటె రిట్రొగేషన్ ఇది. ఎవరికి పడితే వారిని హోల్డ్ చేయవచ్చు. ఈ రకంగా అడ్మినిస్ట్రేషన్ పాడుచేసి, అంతేగాక పోలీసు అధికారాన్ని ఉపయోగిస్తారు. ఏ ప్రజాప్రతినిధి ప్రభుత్వము కూడా అయుధ శక్తిని ఎక్కువగా ఉపయోగించకూడదు. ప్రజలకు వాయిలెన్సు అలవాటు అయిపోతుంది. కనుక పోలీసును ఈ విధంగా, ఇంత పెద్ద ఎత్తున ఉపయోగించడం ఇది సమాజానికి పెద్ద ప్రమాదము. అదీ గాక ప్రొహిబిటరీ ఆర్డర్సు ఇష్యూ చేస్తారు. ఎన్నాళ్లు ఈ ప్రొహిబిటరీ ఆర్డర్సు. ఒకవైపు శాంతి నెలకొల్పాలని అంటూ రెండవ వైపున అసెంబ్లీ మీటింగ్సు అప్పుడు ప్రొహిబిటరీ ఆర్డర్సు. మనము పోలీసు ప్రొటెక్షన్ క్రింద పని చేస్తున్నాము. ఎంత అవమానకరము. ఇందుకు వ్యతిరేకంగా ఇదివరలో 10 సంవత్సరాలు పోరాడాము. సభ పెట్టుకోవాలంటె పర్మిషన్ కావలసివచ్చేది. పది సంవత్సరాలు మాడపాటి హనుమంతరావుగారి నాయకత్వము క్రింద పోరాడాము I am advising the Ch ef Minister with all respect, do not overuse the police powers. They will boomerang. మేము స్వేచ్ఛకోసం పోరాడినవారము. ఇపుడు ఇక్కడ ఇన్ని నెలలనుండి 144 వ సెక్షన్ ఉన్నప్పుడు—మేము యీ సభలో ఎందుకు ఉండాలి? ఉండి ఏ లాభం? దేని కోసం? స్వేచ్ఛకోసమా? ఉన్నతి కోసమా? సంపద కోసమా? దేనికోసము? మేము యీ సభలో ఉండాలి? బ్రహ్మానంద రెడ్డిగారి ప్రభుత్వం సలక్షణంగా జరగనివ్వండి. ఆయన 28 మంత్రులు కాదు; 58 మంత్రులను పెట్టనివ్వండి. దానికి మేము ఏమీ అనలేము. మాకు అధికారం లేదు. అది వారి ప్రివిలేజ్. నీవు ఎంతమంది మంత్రులనైనా వేయి—ఏ ప్రభుత్వమైనా తీసుకురా—మా స్వేచ్ఛపోయిన తర్వాత, ప్రజలకు స్వేచ్ఛపోయిన తర్వాత యీ రాష్ట్రంలో ఎట్లా ఉండాలి? డెవలప్‌మెంట్ గురించి—రెండు పెద్ద ఐటమ్స్ ఉన్నవి. మనం డబ్బు అంతా ఆ రెండింటిపైన పెడుతున్నాము. ఒకటి—నాగార్జునసాగర్; రెండు—ఎలక్ట్రిసిటీ బోర్డు. వీటిమీద 300 కోట్లు పైగా మనం ఖర్చుపెట్టాము. వీటినుండి ఎంత రిటరన్స్ వస్తున్నదో, ఎంత డెవలప్‌మెంట్ జరిగినదో యీ హౌస్‌కు చెప్పారా? లేక, ఒక హౌస్ కమిటీ వేసి ఇవన్నీ చూసిరండి అని అన్నారా—లేదు. ఇప్పటికి స్కూలు బిల్డింగ్స్ కూడ లేవు. పంచాయితీరాజ్

మంత్రిగారు ఇంకా ఎన్నో వేల గ్రామాలకు మంచినీరు లేదు అంటున్నారు. సర్వీసెస్ విషయం తీసుకోండి—హాస్పిటల్స్ గతి ఎట్లా ఉన్నది? ఇది వెల్ ఫేర్ స్టేటు అని చెబుతున్నాము. ఏమి వెల్ ఫేర్? మేము ఇంటికి పోగానే—హాస్టల్ ఎడ్మిషన్స్ కోసం స్కూల్సులో ఎడ్మిషన్ హాస్టల్లో ఎడ్మిషన్ కోసం ఎంతోమంది పిల్లలు అక్కడ కూర్చుంటారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు పర్సనల్ సెక్రటరీ ఫోన్ చేస్తూవుంటే పనులు అవుతూవుండేవి. ఇప్పుడు పర్సనల్ సెక్రటరీ లేడు. మనమే ఫోన్ చేయాలి. ఎం. ఎల్. ఏం పని ఇదేనా? ఇప్పుడు నేను ఫోన్ చేస్తే—వి. బి రాజు అంటే ఎవరండి అంటారు. నేను ప్రజల దగ్గరకు వచ్చిన తర్వాత నాకు తెలిసిన విషయాలు నేను మనవి చేస్తున్నాను. ఇవాళ మన స్టేటును పోలీసు స్టేట్ గా మార్చి—వెల్ ఫేర్ స్టేట్ ను చేయలేము; మనం. డబ్బు అంతా వృథాగా పోతున్నది. వెనక రోజుల్లో కష్టం ఏమైనా అంటుంచేమోనని భయంగా ఉండేది. ఇండివిడ్యువల్స్ గురించి కాదు నేను చెబుతున్నది. I am against strictures against individuals. ' We shall always address as Government and it should be addressed as Opposition ఇండివిడ్యువల్స్ మీద చర్య తీసుకోవలసింది లీడర్ గారు. మాకు అధికారం లేదు. వారు గవర్నర్ గారికి సలహా ఇచ్చి వారిని మంత్రులుగా పెట్టినారు. గవర్నమెంటు యొక్క ప్రతిష్ట కాపాడటానికి ఎవరైనా త్యాగం చేయాలంటే—వారు ఆర్డర్స్ ఇవ్వాలి మీరు అపీల్ చేసి—ఆ స్ట్రిక్చర్స్ తీసివేయించండి. అది చేయకుండా అది ఉంచి—అది గౌరవించకపోతే డెమాక్రసీలో పెద్ద ప్రమాదం ఉంది. సభలో ఇండిడ్యువల్ కరప్షన్ విషయంచర్చించటంకూడ చాలాతప్పుఅనిమనవిచేస్తున్నాను కేరళ గవర్నమెంట్ పడిపోయింది—సిద్ధాంతాల మీద పడిపోతే నేను ఆనందించే వాడిని. ఇండివిడ్యువల్ కరప్షన్ విషయంలో, తగాదా పెట్టుకొన్నారు. బెంగాలులో గవర్నమెంట్ లా అండ్ ఆర్డర్ క్వశ్చన్ మీద పడిపోయింది. ఈ దేశంలో ఏ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పటికీ —మనం తర్వాత వారికి ఏదైనా ఇచ్చిపోవాలి. వీరికి పూర్వులైన కొండా వెంకటప్పయ్యగారు. గొల్లపూడి సీతారామ శాస్త్రి గారు—వారందరూ త్యాగం చేయబట్టే కదా—యీ స్వరాజ్యంవస్తే—బ్రహ్మానంద రెడ్డిగారు ముఖ్యమంత్రి కాగలిగారు. వీరు ఏమి త్యాగం చేశారనిచెప్పి—వీరి తర్వాతవచ్చే పిల్లలకు అవకాశం దొరుకుతుంది? మనం ఏమి ఇచ్చిపోతున్నాము? మంచి ఎడ్మినిస్ట్రేషన్ ఇవ్వటంలేదు. మంచి ఆర్గనైజేషన్ ఇవ్వటంలేదు. మంచి సాంప్రదాయం ఇవ్వటంలేదు. వీరికి ముఖ్యమంత్రిపదవి లేకపోతే వేరే ఉద్యోగం లేదా? నేను మంత్రిగా లేకపోతే చచ్చిపోలేదే. నాకు—మంత్రిగా లేక పోతే— పెద్ద భారం పోయింది. ఈ పని చేయమని, ఆ పని చేయమని, నన్ను వచ్చి అడిగినవాడు లేడు. తప్పులు చేయటానికి అవసరం లేకుండా పోతున్నది. బంధువులకు, స్నేహితులకు, కావలసినవారికి, తన పార్టీవారికి దొంగ ఆర్డర్ వేసే అవసరం నాకు లేకుండా పోయింది. అధికారం పోవటం అంటే—మనకు జబ్బు పోవటం అన్నమాట. అధికారం అన్నది ఒక బాధ. మనం తర్వాత వారికి ఏదో ఒక మార్గం చూపిద్దాము. నిన్నటివరకు గవర్నమెంట్ [illegible]

జరిగింది. వారికి డబ్బు కావాలి. ఇచ్చివేశాము. ఆ 473 కోట్లు తీసుకు పొండి. ఆ డబ్బు ఇంకేమైనా చేయండి. మళ్ళీ సంవత్సరందాకా దానిని గురించి మీరు చెప్పేది ఇక ఉండదు. ఈ నో కాన్‌ఫిడెన్స్ మోషన్‌మీద యీ రెండు మూడు రోజులు మేము చెప్పేది జాగ్రత్తగా గమనించాలని కోరుతున్నాను. మా దగ్గర ఉన్న ఆయుధం మాటలు. అయితే—మేము ఇక్కడ యీ మాటలు చెబుతుంటే—వీరు పిచ్చివారు; వీరు త్రాగుబోతులు, వీరు ఇట్లాగే అంటూ ఉంటారు, వీరు అధికారం తోకతెగిన నక్కలు, వీరు చెప్పేమాటలకు విలువ ఏమి ఉన్నది—అని తుడిచేసుకుపోతే ఇక యీ ప్రజాస్వామ్యం ఎక్కడ ? ఈ అపోజిషన్ ఎందుకు ? యీ డెమాక్రసీ ఎందుకు ? ఈ ప్రభుత్వంలో మీరు ఎన్నాళ్ళు ఉంటారో అన్నాళ్ళు గౌరవంగా ఉండండి. సంప్రతించండి. మా నుండి సహకారం కావాలంటే ఇస్తాము. అధ్యక్షా, పాత సమస్యలు అట్లాగే ఉంటే కొత్త సమస్యలు రావు కొత్త సమస్యలు రానంతవరకు మనకు ప్రగతి లేదు. బ్రహ్మానందరెడ్డిగారియొక్క చాకచక్యం దీంట్లో ఉంది అసలు పాత సమస్యను పరిష్కారం కానివ్వరు. పాతసమస్య పరిష్కారం కాకపోతే కొత్త సమస్య రాదు. పాతనీరు పోతేకదా కొత్తనీరు వచ్చేది. అందుకే మన రాష్ట్రి సమస్య పరిష్కారం కావటంలేదు. కోస్టల్ ఏరియాలో వచ్చే వరద నీరంతా అక్కడి నీరుకాదు పై నీరు వచ్చి—అక్కడకు పోయి వరద అవుతున్నది అట్లాగే వెనుక సంజీవరెడ్డి, సంజీవయ్య వరద అంతావచ్చి ఇపుడు ఈయనమీద పడింది. ఆ బాధ తప్పించుకోలేక యీయన ఇది ఆంధ్ర తెలంగాణా—సమస్య అన్నాడు. అక్కడే బేధం వచ్చింది. నేను ఇప్పటికీ చెబుతున్నాను. ఇది ఆంధ్ర తెలంగాణా సమస్యకాదు. ఇది ప్రభుత్వము రీజినల్ కమిటీ సమస్య. అసలు యీ దురభిప్రాయాలు కలగటానికి ఇటువంటి అనుమానాలు రావటానికి— అసలు యీ మూవ్‌మెంట్ మొదలు అయినది— ఇవాళ మీతో ఎవరైతే ఉన్నారో వారిద్వారానే యీ మూవ్‌మెంట్ మొదలు అయినది ఇది చరిత్రలో వచ్చిన విషయము. వెంగళరావుగారు చేసినటువంటి ఉపన్యాసాలు, సంజీవరెడ్డిగారి గ్రూపుగా ఎన్. రామచంద్రారెడ్డిగారిని, పిడతల రంగారెడ్డిగారిని వెంటపెట్టుకొని పర్యటనలలో చేసిన ఉపన్యాసాలు చూస్తే— హైకోర్టులో వీరు వేసిన ఎఫిడవిట్‌లో ఏదో ఆ పంచాయితీ పరిషత్—దీని విషయంలో బ్రహ్మానందరెడ్డిగారు వేసిన అభాండాలు—పెద్దలు నర్సారెడ్డిగారు ప్రెసిడెంట్ యీలు అంటారా....... ఆ కాలం తలచుకొంటే భయంకరమైన కాలం, నిజంగా కాలం ఇంత మారుతుందా అని; నిజంగా నవ్వు తిరుతూ ఉంటారుగాని.... నేను ఎందుకు బ్రహ్మానందరెడ్డిగారిని వైదొలగమన్నానంటే—వారు యీ సమస్య పరిష్కారం చేయలేరు. ఎందుకంటె వారు ఒక పార్టీ అయినారు. అందుచేత యీ సమస్యను మీరు హేండిల్ చేయవద్దు అని అన్నాను. అది మంచిగాని, చెడుగాని సెల్ఫ్ రెస్పెక్టుకోసం దానిని పట్టుకొని ఉన్నారు. బ్రహ్మానందరెడ్డి గారు భారతదేశానికి ఏమి చూపించదలిచారు ? నేను ఉన్నంతవరకు ఎవరిని నోరు ఎత్తనివ్వను; అని వెంగళరావుగారు అప్పుడప్పుడు అంటూ ఉంటారు.

హోమ్ మినిస్టర్ అంటే జ్ఞాపకం పెట్టుకోండి. సర్దార్ పటేల్ ఫస్ట్ హోమ్ మినిస్టర్, నేను సెకండ్ హోమ్ మినిస్టర్—అని అంటారు. అయినను సర్దార్ పటేల్ జ్ఞాపకం వచ్చినపుడు మనం కనబడం. తాను వెంకటరావు అను కొన్నప్పుడు—రాజుగారు బాగున్నారా ? అంటారు, వారిని ఆ వెంకటరావు స్థాయిలో ఉండమంటున్నాను. సర్దార్ పటేల్ స్థాయికి వద్దు. అధ్యక్షా, మీలాంటి పెద్దలు ఉన్నారు. మీరు ఎటువైపు ముగ్గేవారు కాదు. త్రాసు తూచే వారు. కూరగాయల త్రాసు కాదు; బంగారం త్రాసు తూచేవారు. పెద్దలు ఔన్నత్యం కలుగజేసుకోండి. ఎందుకు యీ అసంతృప్తి? మళ్ళీ అందరినీ పిలుద్దాము. In a democracy what is permanent? It is dialogue Sir. డెమాక్రసీలో అన్నీపోయి బ్రతికి ఉండేది ఒక్కటే. డైలాగ్. నీవు ఎంత విరోధి కాని Let us talk గాంధిమహాత్ముడు అంతే చేసేవాడు. గాంధి మహాత్ముడి శిష్యులలో అప్పటి కాలంలో బ్రహ్మానందరెడ్డి. ఒక్కటి అయినా గాంధి మహాత్ముణ్ణి అనుసరించమను We will be grateful in history to him, రెండు మాటలు చెప్పి ముగిస్తాను వారు ఉండదలచుకొన్నారా? ఇది పరిష్కారంచేసి పోవాలి. పరిష్కారం అంటే ప్రజల తృప్తి. ఈ లీడర్స్‌ను ప్రక్కన పెట్టండి. ఒకవేళ అవసరం ఉన్నట్లయితే ఒకసారి పిళ్ళందరిని జైలులో పెట్టి ఎ. క్లాస్ యిచ్చిబాగా పోషిద్దాము including myself. I am also prepared to go to jails if this is put forward. మేము అందరము దూరంగా ఉంటాము. నేను వారికి మాట యిస్తున్నాను. వారి ప్రభుత్వానికి యిస్తున్నాను. ఆంధ్ర సోదరులకుకూడ వాగ్దానం చేస్తున్నాను లీడర్సు ఎవరు యిందులో జోక్యం కలుగజేసుకోకుండా ప్రజలను తృప్తి పరచండి మీరు పర్యటన చేయండి. పరిష్కారం చేయండి. మీరు పరిష్కారం చేయలేరా వైదొలగండి. ఎవరో మల్లయ్యో, పుల్లయ్యో, ఎల్లయ్యో ఎవరినో పెట్టుకుంటాము. వాడివల్లకాదా, వాడితరువాత రామయ్య వస్తాడు In democracy nobody is indispensable. But the solution should be there. అందుచేత వారు ఒక చారిత్రకమైన నిర్ణయం తీసుకోవాలి. If he is capable of, let him take the initiative. If he feels diffident and hesitant because of his personal identification, let him step down. పెద్దవారు డిప్యూటి చీఫ్ మినిస్టర్ because it is a long term. డిప్యూటి చీఫ్ మినిస్టర్‌గారు తెలంగాణవారు. వారు ఆ స్థానాన్ని ఆక్రమించవచ్చు. మమ్మలనందరిని పిలవవచ్చు. పిల్లలలారా, మీరు పొరపాటు చేశారు. మీరందరూ రండి. I am going to get honey and everything. అక్కడనుండి మాటలు తేబోతున్నాను. మీరు రండి మీరు పొరపాటు చేస్తున్నారు. ప్రజలను మోసపెడుతున్నారు అంటే మేము అందరము వెళ్ళి శంకరాచార్యులవారికి సాష్టాంగనమస్కారం చేసినట్లుగా మేము తయారుగా ఉన్నాము. ఆ అదృష్టం ఈ చీఫ్ మినిస్టర్, డిప్యూటి చీఫ్ మినిస్టర్ వారి యిద్దరికేగదా! వాళ్ళ యిద్దరిలో ఎవరైనా బాధ్యత వహించాలి. మమ్ములను విడితే ఏమి లాభం. ఈ రామచంద్రారెడ్డిగారు, రాజు అంతాకూడ చీఫ్‌మినిస్టర్ కావాలని అనలేదు,

డిప్యూటీ చీఫ్ మినిస్టర్ కావాలని అనలేదు. నీ చీఫ్ మినిస్ట్రీ వద్దు, నీ మినిస్ట్రీ వద్దు నీ శాసన సభ్యత్వంకూడ వద్దు నేను ఈ రాష్ట్రంనుంచి వెళ్ళిపోతున్నాను ఈ ప్రజల సమస్య పరిష్కారంకోసం నీవు కాసుబ్రహ్మానంద రెడ్డి, రామచంద్రా రెడ్డి రిజైన్ చేస్తే పరిష్కారం చేయగలుగుతారా చేయిస్తాను మీకు ఏమికావాలి మా నుంచి మీకు ఏమి త్యాగం కావాలి ప్రజల తృప్తికొరకు ఊరికే వట్టి మాటలు మాట్లాడి ఏమి లాభం? ఇవ్వాళ మాట్లాడుతావు రేపు ఏమి మాట్లాడుతావు ప్రజాశక్తి ప్రమాదం అయింది. నన్ను నిన్ను అందరిని తుడిచిపెడుతుంది గుర్తు పెట్టుకో దేశంలోనే కాదు interruption, నీవు కాదు నన్ను వదలిపెట్టు You kill me. You put me in Jail. జి సంజీవరెడ్డి ఘనుడు సెపరేటు తెలంగాణకొరకు నిజంగా ప్రాణం అర్పిస్తాను అన్నవాడు చాల ఘనుడు వచ్చి పరిష్కారం చేయమను రమ్మనంది సెలవు తీసుకుంటున్నాను

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి — V. B. రాజుగారు యింత మాట్లాడిన తరువాత ఒకమాట చెప్పాలి వి. బి రాజుగారు అధికార వర్గంలో ఉన్నప్పుడు ఎలా మాట్లాడుతారో, ప్రతిపక్షంలో ఉండగా ఎలా మాట్లాడుతారో రెండు ఒకే కాలంలో వినడం, వారి కాలంలో MLA అయినందుకు నన్ను నేను అభినందించుకొంటున్నాను అని తమకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి లచ్చన్న.— ఈ అనుభవం స్వానుభవంగా సంపాదించవచ్చు. ఇక్కడికి వస్తే ఎలా మాట్లాడతారో వారికే తెలుస్తుంది అక్కడ నుంచి యిక్కడికి రండి.

శ్రీ వి. పాలవెల్లి: — అధ్యక్షా! ఈ రోజున ప్రభుత్వంపై విశ్వాస రాహిత్యాన్ని ప్రకటిస్తూ తీసుకువచ్చిన తీర్మానంపై గోవిందరావుగారు చాల ఉద్రేకంగా, ఆవేశంగా చాల విషయాలు చెప్పారు రాజుగారు మాట్లాడుతూ, ప్రతి నిముషం బ్రహ్మానంద రెడ్డిగారి ప్రభుత్వం పడ్డాలి. అది సురక్షితంగా ఉండాలి, బాగా పరిపాలన చేయాలి అనే ఆకాంక్ష వారు ప్రస్ఫుటంగా చెపుతూ వచ్చారు ఐతే వారు ఎందుకు signature చేశారో అర్థంకావడంలేదు. ఈరోజున దేశంలో పరిస్థితులు చూసినట్లయితే ప్రజలలో ఒకరకమైన ఆకాంక్ష జిజ్ఞాస రోజు రోజుకు పెరుగుతున్నది. ప్రతిఒక్కరిలోకూడ బాగుపడాలి, ముందుకురావాలి అభివృద్ధిచెందాలిఅనే గాఢమైనకోరికలు ప్రబలంగా సాగుతున్నరోజులుయివి. దేశంలో ఉద్రిక్తమైన పరిస్థితి కన్పిస్తున్నది. అందరు కలిసి ఒకే తీర్మానం తీసుకురావడానికి అవకాశం లేకపోయింది. విభిన్న దృక్పథాలతో, విభిన్న ఆలోచనలతో కూడుకున్న వ్యక్తులందరు కలిసి ఏదో ఒక దారికి రావడం తటస్థించింది. విశ్వాస రాహిత్య తీర్మానానికి 9 కారణాలు ఒకపార్టీవారు చెబితే TF నుంచి మాట్లాడిన రాజుగారు 4 విషయాలు తీసుకొనివచ్చారు ఈ ప్రభుత్వం ఏమి తప్పు చేసినది. ఈ ప్రభుత్వం చేసిన అన్యాయాలు ఏమిటి? అక్రమాలు ఏమిటి? ఎందుకు ఈ ప్రభుత్వం వైదొలగాలనే విషయం గురించి స్పష్టంగా చెప్పడానికి సరైన

ఆధారం ఏ ఒక్కరిలోను లేకపోవడం వల్లనే ఎవరికి తోచిన ఆలోచన వారు చెప్పడం జరుగుతున్నదని అనుకోవలసివస్తున్నది. ఈ పరిస్థితులు చూసినట్లయితే నాకు ఒకటే అర్థం అవుతున్నది. ఈ రోజున యావద్భారత దేశంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వం కంటె ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రభుత్వం చాల సురక్షితంగా, చాల పటిష్టంగా బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వం క్రింద చాల అభ్యున్నప్రాయంగా ప్రవర్ధమానం అవుతూ ఉంటే దీనికి ఏదో ఒక కళంకాన్ని ఆపాదించాలనే ఆలోచన తప్పించి యిందులో యధార్థం ఏమి ఉన్నదో నాకు బోధపడటం లేదు. ప్రభుత్వం చేస్తున్న serious mistakes ఏమిటి అంటే ఎవరూ సక్యంగా చెప్పలేక పోయారు. ఈఅన్యాయంచేసినది అక్రమంచేసినదిఅనేది ఈసభా వేదిక ముందురాలేదు. అది ఒక్కటే ప్రబల నిదర్శనం అని మనవి చేస్తున్నాను చాల విషయాలు చర్చకు వచ్చినాయి. 22 సంవత్సరాలలోను ఈ దేశంలోనే కనివిని ఎరుగనటువంటి బ్రహ్మాండమైన అభివృద్ధి మనకు కనిపిస్తున్నది. 10 సంవత్సరాల క్రితం విశాఖ పట్టణంలో విద్యార్థిగా కాలాన్ని జరిపించినవారు యిప్పుడు పోయి చూస్తే మరెక్కడికైనా వచ్చానా, ఆ నగరమేనా అనిపిస్తుంది. అనేక పరిశ్రమలు రోజు రోజుకు వస్తున్నాయి బ్రహ్మానందరెడ్డిగారి హయాములోనే, 1967 తరువాత Fertilizer Factory ప్రారంభోత్సవం జరగడం, ఎంతో అభివృద్ధిగా పని చేయడం మనకు తెలుసు. ఈ దేశంలో వ్యవసాయక రంగంలో, సాంకేతిక రంగంలో, పరిశ్రమల రంగంలో దిన దినం అభివృద్ధి చెందుతున్న విషయం ఎవరూ కాదనలేరు. ఏదో విమర్శ చేయాలి, విమర్శ చేయకపోయినట్లయితే ప్రయోజనం లేదనే అభిప్రాయంలో చెపితే నేను ఏమి అనలేను. ఒక విషయం నాకు గుర్తుకు వస్తున్నది. రవీంద్రనాథ్ టాగురు వారి కథలు, నేను చదువు కొనేటప్పుడు అందులో సర్వనిందా మహాశయుని కథ వ్రాసి యున్నది. సృష్టి ఎంతో చక్కగా ఉన్నప్పటికీ ఏదో రంధ్రాన్వేషణ చేయడం ఆ సర్వనిందా మహాశయునికి అలవాటుట. బ్రహ్మదేవుడు ఏ లోపము లేనటువంటి perfect అయిన మానవుని సృష్టించి అప్పజెప్పాడు. ఇప్పుడు చెప్పవయ్యా ఏమి దోషం ఉన్నదని అంటే— అట్టే చూశాడు. ఆలోచన చేశాడు, క్రింద పడేశాడు, మీద పడేశాడు, అన్ని రకాలుగా ఆలోచన చేసి లోపం లేకుండా ఉండడమే గొప్ప లోపం అన్నాడుట. అదే రకంగా నిరంతరం రంధ్రాన్వేషణ చేసే ఆలోచనతో అటువంటి పరిశీలనా మనస్తత్వం ఉండడంలోనే ఏదైనా లోపాలు జరగవచ్చు, తప్పులు జరగవచ్చు. జరిగిన తప్పుల గురించి సర్దుకోడానికి తప్పకుండా ప్రయత్నం జరగవలసిన అవసరం యున్నది— ఈ రోజులలో ప్రధానంగా మనలను బాధించే సమస్య రాజుగారు చాల చక్కగా చెప్పారు. ఏ రకంగా ఉండాలో చెప్పారు. ప్రభుత్వం పోవాలని వారుచెప్పలేదు. వారికి నేను ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఈ ప్రభుత్వం సురక్షితంగా ఉండాలని చెప్పారు. defects సర్దుకోవాలి అన్నారు. ఆ రకమైన ఆలోచన కావాలి, ఆ రకమైన విమర్శ కావాలని నేను అభిప్రాయ పడుతున్నాను. Employment గురించి చెప్పి ఉన్నారు. నిజంగా నిరుద్యోగ సమస్య చాల బాధ కలిగిస్తున్నది. స్వరాజ్యం రాకపూర్వం ఉన్న కళాశాలలు ఎన్ని, యూనివర్శిటీలు ఎన్ని? ఈ రోజున పెట్టుకొన్న కళాశాలలు ఎన్ని?

వాళ్లు తయారుచేస్తున్న విద్యార్థులు ఎంతమంది? సాంకేతిక సిబ్బందిని ఎంతమందిని తయారుచేస్తున్నాము. వారందరికి ఉద్యోగాలు కల్పించాలని చేసే ప్రయత్నంలో ఈ ప్రభుత్వం వెనకాడుతున్నదా, ఈ ప్రభుత్వం అలక్ష్యం చేస్తున్నదా? ఈ ప్రభుత్వం అశ్రద్ధ చూపిస్తున్నదా అనే అనుమానం ఎవరికైనా ఉంటే పొరపాటు అని మనవి చేస్తున్నాను. ఈ రోజున అనేక రకాలుగా employment గురించి ప్రయత్నం చేస్తున్నారు. లక్షలకొలది యువకులకు employment లభ్యం అవుతున్నది. అయితే అందరిని satisfy చేయడం కష్టం అని మనవి చేస్తున్నాను. గారడివాడు మామిడి మొక్కలను మొలిపించి కాయలు కాయించి మన చేతిలో పెట్టేపరిస్థితి కాదు. ఇది ఒక సమస్య. ఈ సమస్యను పరిష్కారం చేయాలంటే కాలం తీసుకుంటుంది. దానిని గురించి చిత్తశుద్ధితో మనం చేసే ప్రయత్నము ఏమిటి అని ఆలోచన చేస్తున్నాము. బ్రహ్మానంద రెడ్డిగారి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదీ, లేనిదీ ఒక విషయాన్ని దృష్టిలో పెట్టుకుని చూస్తే తెలుస్తుంది దానికి సమాధానం సులభంగా దొరుకుతుంది. బ్రహ్మానందరెడ్డిగారి నిరంతర ఆవేదన, తపన, సహృదయత, సౌజన్యత అడుగడుగునా మనకు కనబడుతాయి. నిజమే టీచర్స్ గురించి ఆందోళన చేశారు. ఆ సమస్య లేదు యీ రోజున ఆ సమస్య విషయంలో వారు ఆందోళన పడ్డారు; వారు ఆవేదనపడ్డారు. ఆ విషయమై మనకు చెప్పారు— యీ రోజున ఆ సమస్యను పరిష్కారం చేశారా; లేదా? అదేవిధంగా N.G.Os సమస్యకూడా వున్నది అదికూడా పరిష్కారమవుతుందని ఆశిస్తున్నాను. సమస్యలు వస్తాయి, సమస్యలు పోతాయి. సమస్యలు ఎప్పుడూ నిలిచిపోవు. 'ఏదయినా సమస్యను పెట్టి, మనం నిలుద్దాం' అనుకోవడం పొరపాటు అని మనవిజేస్తున్నాను. ఇటువంటి సమస్యల గూర్చి వారు చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాన్ని మనం అభినందించాలి, చేయూత నివ్వాలి అని మనవిజేస్తున్నాను.

ఈనాడు అనేక రంగాలలో అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు సాధించుకోవడం జరిగింది. వ్యవసాయరంగంలో నీటిపారుదల సౌకర్యాలేమి, యితరత్రా అనేకరంగాలలో అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది.

అలాగే, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో యీ ప్రభుత్వం పరిపూర్ణమైన విజయాన్ని సాధించిందని మనం సగర్వంగా చెప్పుకోవచ్చు. అయితే, యీ సందర్భంలో P.D.Act గురించి కొన్ని విసుర్లు విసిరారు. P.D.Act చేయక తప్పని పరిస్థితులు రాష్ట్రంలో వున్నాయా, లేవా అని అడుగుతున్నాను. శ్రీకాకుళం, ఖమ్మం మొదలైన జిల్లాలలో స్వేచ్ఛగా, విశృంఖలంగా విహారం చేస్తూ, మానవులు దానవులుగా మారి, మనుషులను నిలువునా రెండు ముక్కలు చేస్తూ వుంటే చూసి, ఏప్రభుత్వమైనా వూరుకుంటుందా? మొండెం వేరుచేసి, శిరస్సు వేరుచేసి, ఆ శిరస్సును తీసుకొచ్చి వారి యింటిముందు కొట్టుపాతి, ఆ కొట్టుకు వేలాడగట్టి, ఆ నెత్తురుతో తమ చేతులు ముంచి. గోడలపై వారు యిష్టమొచ్చిన వ్రాతలు వ్రాస్తూ వుంటే, అక్కడి ప్రజలు భయోత్పాతంతో,

క్షీణావహులై, ఆందోళనతో హడలిపోతుంటే— వారికి రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుందా, లేదా? అక్కడి ప్రజానీకం ఆందోళన చెందుతున్నారే? అలజడి చెందుతున్నారే? వారి గుండెలు అవిసిపోతున్నాయే? అమ్మో, అడుగో నక్సలైటులు— మరొకరి పేరట, మరొకరి పేరట— ఈ రకంగా ప్రజలలో ఒకవిధమైన భయాన్ని కల్పించి, ప్రజలను వశం చేసుకుందామని ఏ ఒక్కరైనా ప్రయత్నిస్తే, వారిని అణచివేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నదా, లేదా? 'State with in the State' అని. యింకా ఏవేవో విషయాలు రాజుగారు చెప్పారు. వ్యాఖ్యానాలు చేశారు, విమర్శ చేశారు. ఆ రకంగా చూస్తే, శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యత యీ ప్రభుత్వానిది అవునా, కాదా? దానికోరకు వారు అవసరమైన చర్యలు తీసుకోవడం తప్పా? అది నేరమా? అసలు జరిగేదేమిటి? నేరం చేసినవారినేగదా వారు పట్టుకుంటారు. నేరం చెయ్యనివారి వద్దకు వారు వెళ్లనే వెళ్లరు గదా? అందువల్ల, వారికి వచ్చిన నష్టమేమిటి? అసలు నేరంచెయ్యకుండా వుండడానికి ఎందుకు ప్రయత్నించకూడదు? ఆఆలోచన రావాలి. ఏ చట్టం చేసినా, ఏఅధికారం పెట్టుకున్నా, దానిని దుర్వినియోగంచెయ్యకుండా, సక్రమంగా చేస్తున్నారా, లేదా అనేది చూడాలిగాని, అసలు చట్టమే తప్పుఅనడం; ముఖంపై కోపంవచ్చి ముక్కును చెక్కుకున్నట్లే అవుతుందితప్ప అంతకంటే మరేమి లేదని మనవిచేస్తున్నాను. ఈ పరిస్థితులలో civil liberties ఎప్పుడు curtail కావు. అది చాలా అసందర్భమైన ఆలోచన అని మనవిచేస్తున్నాను.

సరే— యింక—అవినీతి అంటున్నారు, ఆరోపణలు అంటున్నారు. కోర్టువారు తీర్పులు యిచ్చారు అంటున్నారు అవి ఎంత వరకూ సమంజసంగా వున్నాయి. ఈ కోర్టు తీర్పుల గురించి సభ వారికి నేను చెప్పనక్కరలేదు. ఒక జడ్జి ఒక తీర్పునిస్తే, మరొక జడ్జి దానికి కాదనడం, దానిపై అప్పీలు, విమర్శలు, ప్రతివిమర్శలు—యివన్నీ సాధారణంగాజరుగుతున్నవే. గోవిందరావుగారు చాలా గట్టిగా చెప్పారు. Housing Board, Housing Board అని కాళ్ళు నేలకుతొక్కి, కల్లెరచేసి మరీ చెప్పారు Housing Board లో జరిగిన నేరం ఏమిటి. కృష్ణమూర్తినాయుడుగారిని రిజైన్ చేయమని వారు గొడగోల చేశారే గాని, ఎందుకు రిజైన్ చేయాలి? అనేది ఆలోచనచేశారా? ఆ రోజున ఆయన చైర్మన్‌గా వుండి చేసిన తప్పిదమేమిటి? మెజారిటీ మెంబర్సు Opinion record చేయడంతప్పా? ఆ నేరానికి బాధ్యుడా? అసలు అఫిషియల్సుకు, నానఫిషియల్సుకు తేడా ఏమిటి? ఆ విషయమేమైనా ఆలోచనచేశారు? అఫిషియల్సు ఇందు లోకం నుండి వచ్చినవారు తక్కువవారు కాదు అని యింకా ఏమేమో అనుకుంటే అది వేరే విషయం—అసలు యిక్కడ జరిగిన దేమిటో ఎవరైనా ఆలోచనచేశారా? తేడా ఎక్కడవచ్చింది. 417 ఇళ్ళు allo చేస్తుంటే—400 ఇళ్లవరకూ వారూ, వీరూ ఏకమయ్యారే? వారి లిస్టు, వీరి లిస్టు చూస్తేసరిపోయిందే? 17 ఇళ్ళ దగ్గర తేడా వచ్చింది, ఆ మాత్రం difference opinion రాదా? ఇద్దరు వుంటే మూడు opinions వస్తాయి అంటారే? వారికి కావలసిన వారికి రాలేదనే

కడుపుమంటతో యీ విమర్శ చేశారేమోనని నేననుకుంటున్నాను. మీకు తెలుసు—యీ వుద్యోగుల గురించి నేను ఏమీ చెప్పనక్కర్లేదు వారిగురించి విమర్శ చేయనక్కర్లేదు వారుకూడా ఆలోచించివుండవచ్చు, వారు ఏదో చేశారని వీరు—టకటకా నాలుగు చీటీలు తీసి, వారికి కావలసిన పేర్ల వద్ద టిక్కులు పెట్టారని—ఆరకం విమర్శచేయడం సబబా? బాధ్యతగల వుద్యోగులుచేసే పనేనా? Housing Board Member గా తను ఎప్పుడో రిజైన్ చేశాడు—there ends the matter. ఈరోజున కాబినెట్ మంత్రిగా ఆయనకు ప్రమోషన్ యిచ్చారా! అని అనడం ఏమి సబబు! చేసిన నేరానికి ప్రమోషన్ యిచ్చారా; చెయ్యని నేరానికి ప్రమోషన్ యిచ్చారా; యీ విధమైన ఆలోచన చాలా తప్పు అని మనవి జేస్తున్నాను. ఈ రకంగా యదార్థాన్ని మభ్యపెట్టి, అఫిషియల్స్‌ను, ప్రజలను, ప్రభుత్వాన్ని—mislead చెయ్యవద్దని నేను సవినయంగా వారికి మనవి జేస్తున్నాను. ఆ విధంగా ఆలోచించినప్పుడు — మన ప్రభుత్వం —చాలా సవ్యంగా, హుందాతనంతో, మన పరువు ప్రతిష్ఠలు కాపాడేవిధంగానే వున్నదని మనవి జేస్తున్నాను.

రాజుగారు ఒకమాట చెప్పారు—'tolerance వుండాలి' అన్నారు. నిజమే, సహనం వుండాలి. అయితే అది ఒకప్రక్కనుంచే వుండాలా; రెండవ ప్రక్కనుంచి అక్కరలేదా? ఉభయత్రా వుండాలిగదా? ఒకరినొకరు అర్థం చేసుకునే ప్రయత్నం చేయకపోతే అది అనేక అపార్థాలకు దారితీస్తుంది.

తరువాత, వారు యింకొకమాట చెప్పారు. 1967 ఎలక్షన్సులో కాంగ్రెసు పార్టీలో నెగ్గినవారు 160 అయితె ఈరోజున 174 కు పెరిగింది అన్నారు. ఇక్కడనుండి వెళ్ళడానికి ఎంత స్వాతంత్ర్యం వున్నదో, అక్కడ నుండి రావడానికి కూడా అంతే స్వాతంత్ర్యం వున్నదని మనవిజేస్తున్నాను. ఒకరకమైన తర్కాన్ని పెంచుకుంటే లాభంలేదు. ఈరోజున కొంతమంది యీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు—ప్రజలేమనుకుంటున్నారనేది ఆలోచించాలి ప్రజల నాడి ఏ విధంగా కొట్టుకుంటున్నదనేది ఆలోచించాలి. ఈనాడు ప్రజలకు బ్రహ్మానందరెడ్డిగారిలో సంపూర్ణమైన విశ్వాసం, నమ్మకం స్పష్టంగా, నిశ్చితంగా వున్నాయనే విషయం కనబడుతున్నది. ఈ రాష్ట్రానికి మేలు చేస్తే వారే చెయ్యాలి; అతను ప్రజారక్షణశీలి; ప్రజలకు అంత అందుబాటులోవుండే ముఖ్యమంత్రి మరొకరు లేరని నేను ప్రత్యేకంగా చెబుతున్నాను. నేను ఒక విషయం విన్నాను; నాకొక లెక్చరర్ సోదరుడు చెప్పాడు—ఉస్మానియా యూనివర్శిటీలో—మాక్ పార్లమెంటు చర్చల సందర్భంలో, అక్కడి ప్రొఫెసర్స్ పాస్ చేసిన రిమార్క్సు ఏమిటంటే—స్వరాజ్యం వచ్చిన తరువాత, ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన ముఖ్యమంత్రులలో నేటివరకూ కూడా బ్రహ్మానందరెడ్డివంటి కార్యదక్షులు, కార్యశూరులు, లభ్యం కాలేదని ప్రొఫెసర్స్ యునానిమస్‌గా అనుకున్న విషయాన్ని యీ సభముందు పెడుతున్నాను.

ఈ రకంగా వారు రాష్ట్ర శ్రేయస్సుకొరకు కృషి చేస్తున్నారు. దానికి అనుగుణమైన పరిస్థితులు కల్పించుకుంటూ వారు ముందుకు పోతున్నారు. ఈ పరిస్థితిలో, లేనిపోని అభాండాలు వేసి. ప్రజలను తప్పుదు్రోవ పట్టించడానికి—యిటువంటి తీర్మానాలు దోహదం చేస్తాయనుకోవడం పొరపాటని మనవి చేస్తూ, దీనిని withdraw చేసుకోవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజబలి :— అధ్యక్షా, ఈ తీర్మానం పైన అనేక మంది పెద్దలు మాట్లాడారు ముఖ్యంగా వామపక్షాలనుంచి, move చేసిన మేము గా, మొట్టమొదట కొన్ని విషయాలు చెప్పవలసిన అవసరం మాత్రం వున్నది. ఎందుకంటే—యీనాడు. యీ విమర్శలను. బ్రహ్మానందరెడ్డి గారి ప్రభుత్వం, బోనులో నిలబడి, దోషులు చార్జిషీటు విన్నట్లుగా వినకపోతే, దీనికి న్యాయం కలుగదు. ఎందుకంటే—'గెయ్యాల ముందు వేదాలు వల్లించినట్లుగా '.— ఏదో ఒకరకమైన పద్ధతిలో దీనిని పరిష్కారం చేసుకోవడమనేది కానేకాదు ఆ సమగ్రమైన దీని దివాళాకోరు విధానాలే —యీనాడు చార్జిషీటు పెట్టడానికి దారితీసింది

అధ్యక్షా ఒక్క బ్రహ్మానందరెడ్డి దీనికి బాధ్యుడు కాదు. భారతదేశంలో వున్నటువంటి కాంగ్రెసు ప్రభుత్వం, అది అనుసరిస్తున్న విధానాలే దీనికి మూలం. ఒక దాని తరువాత, మరొకటి, యీ విధంగా చూస్తే మొత్తం వైఫల్యాలే కానవస్తున్నవి తప్ప. వీరి యొక్క సిద్ధాంతాలవల్ల దేశం నానాటికీ సంక్షోభంలో పడుతున్నది తప్ప మరేమీ జరగడం లేదు. కోటీశ్వరులు మరీ కోటీశ్వరులవుతున్నారు పేదవాడు మరీ పేదవాడు అవుతున్నాడు. ఈ మునిగిపోయేదశలో ఢిల్లీనుంచి మన గ్రామం వరకూ యీ కాంగ్రెసు ప్రభుత్వం కొన్ని radical slogans తీసుకొన్నది. దీని వెనకాల ఒక పరస్పర విరుద్ధమైన పాత్ర ఒకటి యీనాడు ఆంధ్రదేశంలో కానవస్తున్నది. మేము పెట్టిన ఎనిమిది పాయింట్సు ఉన్నాయి. ఇందిరాగాంధి తీసుకున్న పద్ధతి లోనే అష్ట సూత్రాలను తీసుకొని, యీ అష్టావధానంపైన కొంత మాకు వున్న నాలెడ్జితో, ప్రభుత్వం కావిస్తున్న సమనకాండ, దివాళాకోరుతనం, ప్రజాస్వామ్యం పేరు చెప్పుకొని. తమకు బాజాలు వాయించేవారికి అధికార ప్రాబల్యాలు కట్టబెట్టే వైఖరి—యిదంతా చూస్తున్నాము. దీనినిబట్టి యిది బూటకమైన ప్రజాస్వామ్యంతప్ప నిజ ప్రజాస్వామ్యం లేదని తెలుస్తున్నది. ప్రజాస్వామ్యమంటే ఈ ప్రభుత్వానికి ముఖ్యంగా బ్రహ్మానందరెడ్డిగారి మంత్రివర్గానికి ఈనాడు దోపిగా యీ బోనులో వున్న మంత్రివర్గానికి ఒకే ఒక నిర్వచనం కానవస్తున్నది. చిన్న చిన్న కమిటీల మొదలు రాష్ట్ర స్థాయిలో నెలకొల్పే కమిటీలలో కూడా తమ బాజా భజంత్రీలను నింపుకోవడంతప్ప మరేమీ లేదు. బస్ రూట్స్ పర్మిట్స్ నుంచి విశేజి కమిటీలలో నియామకాలనుంచీ, భూముల పంపిణీ కార్యక్రమాలపైన రీసెంటుగా తీసుకున్న క్రాష్ ప్రోగ్రాంలో అనుసరించిన నియామకాలు, భూసంస్కరణల తీరు, 62 లో తాము పాస్ చేసిన సీలింగు యాక్టుకు పట్టించిన

దుర్గతిని చూచినా, తెలంగాణా ఆంధ్రలలో వున్న అసమానతలను పోగొట్టడానికి తీసుకున్న వైఖరులను చూచినా, రైతు వ్యవసాయ కార్మికులు తమ హక్కుల కోసం ఆందోళన సాగిస్తుంటే ఆ పేదప్రజానీకంపైన సాగిస్తున్న కిరాతక నిరంకుశ విధానం చూస్తున్నా—యివన్నీ యిట్లా వుంచి ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యం అంటున్నారు. ప్రజాస్వామ్యములో వుండవలసినది యిందులో నామమాత్రంగా కూడ కనిపించడంలేదు. నానాటికి నాగంభొట్లుగాదిగిజారిపోతున్న ప్రజాస్వామ్య యుగంలో ప్రయాణం చేస్తున్నది ఈ బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వం రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో భూస్వాముల దోపిడీ విధానానికి ప్రభుత్వ నిరంకుశవిధానానికీ అంతేలేదు. ప్రజలు వ్యవసాయరంగంలో అభివృద్ధిని సాధించడానికి పూనుకున్నారు. భూమిలేని నిరుపేదలు భూముల కోసం తహతహలాడుతున్నారు. హెచ్చుకూలీకోసం కూలీలంతా సమైక్యమై నిలబడి భూస్వాములను యీ నాడు నిగ్గదీసి అడుగుతున్నారు ఈలాంటివన్నీ అణచడానికి యీ నాడు ప్రభుత్వము తీవ్రమైన నిర్బంధ విధానం కొనసాగిస్తోంది. అనేక ప్రాంతాలలో భూస్వాములు వారి గుండాలతో కలిసిన యీ పోలీసు మెకానిజం, యీ బ్రహ్మానందరెడ్డిగారి మెకానిజం, ప్రత్యేకంగా యీ హోంమంత్రిగారి మెకానిజం వారితో మిలాకత్ అయి పేద రైతు కూలీలను నిర్దాక్షిణ్యంగా నాశనం చేయడమేకాదు, హత మారుస్తున్నారుకూడా. ఖమ్మం' నల్లగొండ, వరంగల్లు, తదితరజిల్లాలలో అనేక వేలమందిని క్రిమినల్ ప్రొసీజరుకోడుక్రింద తప్పుడు కేసులుపెట్టి చీటికిమాటికి వ్యయప్రయాసలకు గురిచేస్తున్నారు పోలీసులు. ఈ ప్రజాస్వామ్యములో ఇటువంటి కార్యక్రమాలన్నీ సాగిపోతున్నాయి. ఖమ్మంజిల్లాలోనూ, నల్లగొండజిల్లాలోను గత రెండుసంవత్సరాలలో—గత 8 సంవత్సరాల పరిపాలన నేను వీరికి ఆపాదించను. గ్రాడ్యువల్ గా వీరి అధికారం చాలా ఉన్నత స్థాయికి వెళ్ళింది. సంజీవరెడ్డిగారి హయాములో నాలుగేండ్లు ఒక రకం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో వున్నారు. ఈ రథచక్ర సారథిగా వున్న బ్రహ్మానందరెడ్డిగారు యీ ఎనిమిదేండ్ల కాలంలో—వీరి హయాములో హంతకులైనవారికి తప్ప యింకెవరికీ స్వేచ్ఛలేదు. హంతకులు స్వేచ్ఛగా తిరుగుతూ వుంటారు. వారి యిళ్ళచుట్టూ ప్రదక్షిణలు చేస్తూవుంటారు. హంతకులు పోలీసుల ముందు నిలబడి— యిప్పుడు దెయ్యాలముందు పేదలు మేము పలికినట్లుగా— వారు నిలబడుతుంటే వారికి ఏ మాత్రం నొప్పించే కార్యక్రమం కూడా యీ ప్రజాస్వామ్యంలో, యీ ప్రభుత్వంలో కానరావడం లేదు నర్సంపేట, ఇబ్రహీంపట్నం. హైదరాబాదుకు చాలా దగ్గరలోనే ఉన్నది. ములుగు, ఖమ్మం ప్రాంతాలలో ముఖ్యంగా బాణాపురం ప్రాంతములో జరుగుతున్నది ఏమిటి ? ఎన్ని కొంపలు నాశనం చేయడానికి, ఎంతమంది స్త్రీల మాన ప్రాణాలను నాశనం చేసే కార్యక్రమాలకు యీ ప్రజాస్వామ్యములో వచ్చారు. ఇది సరిచేసుకొనడానికి ప్రయత్నం చేస్తున్నారా ? మేము తంతులు పంపిస్తున్నాము, విజ్ఞప్తులు పంపిస్తున్నాము. శాసన సభ్యులుగా వెయిట్ వున్నదని ప్రజాస్వామ్యములో మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను. కాని దానిపైన వారు ఏమి చేస్తున్నారు ? అలక్ష్యంగా, చులకనగా యీ ప్రజాస్వామ్యమనే

మన్యంగులో విజ్ఞప్తులను కూడా ప్రక్కదారిని పట్టిస్తున్నారు. కోయ ప్రజలు తమపై సాగుతున్న దోపిడీదారులకు వ్యతిరేకంగా సాగించే ఉద్యమాన్ని అణచడానికి ప్రభుత్వము ఫాసిస్టు చర్యలను అవలంబించింది నక్సలైటులను అణచే పేరుతో శ్రీకాకుళం, విశాఖపట్టణం, ఖమ్మం, వరంగల్లు, కరీంనగరం ప్రాంతాలను కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించారు. ఈ నాడు యీ ప్రభుత్వం నంజప్ప ప్రభుత్వం చేసినట్లు చేస్తోంది. ఆ నాడు తెలంగాణా ప్రాంతములో మేమంతా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలుగా వున్నాము. కెప్టెన్ నంజప్ప ఏమి చేశాడు? కె. ఎస్. చందగారు రావడంతోనే 50 వేలమంది సశస్త్ర సైన్యాలను హైదరాబాదు జిల్లాలలో దింపి, ముఖ్యంగా నల్గొండ, ఖమ్మం, వరంగల్లు నాశనం చేయడానికి కెప్టెన్ నంజప్పకు అధికారాన్ని దఖలు పరచారు మేము ఆ రోజులలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా దళాలలో పనిచేశాము అలాంటి పనికి యీనాడు యీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం పూనుకొని, కల్లోలిత ప్రాంతాలలో యీనాడు సాగిస్తున్న దమనకాండవల్ల యీనాడు కోయ ప్రజలు తిండికి నోచుకోలేదు. వారు అంబలి త్రాగుతున్నారు. చిక్కుడు గింజలు తింటున్నారు. ఈ నాడు భూములు దున్నుకునే ఆసక్తి పెరిగింది. దానిని నిర్దాక్షిణ్యంగా అణచడానికి ప్రయత్నం చేస్తున్నది. వారి ఆశక్తికి అనుగుణంగా చట్టాలు చేసి వారికి భూముల పంపకం విధానం చేసి 2 ఎకరాల భూములను యిస్తున్నవి. భద్రాచలం ప్రాంతంలోనున్న ముఠాదారీ విధానాన్ని రద్దు గావించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి? ఇలాంటి చర్యలేమీ లేవు కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించి వారి ఆవేదనాగ్రహావేశాల నణచివేయడానికి పోలీసులను అక్కడ పెట్టి అణుస్తా మనుకుంటే పొరపాటు. నక్సలైట్లలో మాకు పునాది సిద్ధాంతాల పైన అభిప్రాయభేదాలున్నాయి. వారికి మాకూ రాజకీయ పొత్తు లేకపోయినా వారిమీద సాగిస్తున్న దమనకాండ యిప్పుడు పాలవెల్లిగారు చెప్పారు. గోరంతలు కొండంతలుగా చెప్పారు. కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించి సాయుధ రిజర్వు పోలీసు దళాలను అక్కడకుపంపించి ప్రజలపైన విలయవిహారం చేయిస్తున్నారు. అనేక మందిని అరెస్టు చేసి కాల్చేసి, నిలువునా ఎన్‌కౌంటరు యాక్షనులో చచ్చిపోయారని ఒక్కమాట చెప్పేస్తున్నారు. భారత దేశం వ్యాపితంగా జరుగుతున్న యీ నక్సలైటు కార్యక్రమం మీద వచ్చి కిరాతకంగా ఆనాడు నంజప్ప చూపిన వైఖరిగానే యీనాడు వెంగళరావుగారు, వారి గురువు బ్రహ్మానందరెడ్డిగారు చేస్తున్నారు. మొత్తంమీద ఆంధ్ర ప్రదేశలోనే ఆటువంటివారిని ఎక్కువమందిని కాల్చి చంపేశారని చెప్పక తప్పదు. ప్రభుత్వం యిలాంటి కార్యక్రమమంతా చేస్తుంటే యిది ప్రజాస్వామ్యం ఎట్లా అనిపించు కొంటుంది? పంచాద్రుల కృష్ణమూర్తి, బత్తుల వెంకటేశ్వరరావు అతని భార్యను యిదేవిధంగా కాల్చి చంపివేశారు. నాగిరెడ్డి, దేవులపల్లి, కొల్లా వెంకయ్య, సనకా బుచ్చికోటయ్యలను హైకోర్టు సహితం వారిని వదలివేసినా కూడా యీ అబద్ధాల ప్రజాస్వామ్యం పేరుతో మసలుతున్న ఈ ప్రభుత్వం వారిని తిరిగి అరెస్టు చేసింది. ఒకవైపు దున్నేవారికి భూమి యిస్తామంటూ రెండవ వైపు దారుణంగా హింసాకాండకు పూనుకోవడం, కోయప్రజలను నాశనంచేసి,

వారియిళ్లూ వాకిళ్లూ ఊడపెరికించడం—కన్సాలిడేటెడ విలేజస్ పేరుతో గ్రామాలను ఊడపీకించి కాన్‌సెంట్రేషన్ కాంపులలో ఫాసిస్టు కాంపులలో ముష్కరులను చేసిన పద్ధతిగా యీ ప్రభుత్వం చేస్తుంటే యింకా యీ హక్కుల రక్షణకోసం సాగే పోరాటాన్ని ఎట్లా రక్షించుకోవలసిన అవసరం వస్తుందో యీ ప్రజాస్వామ్యంలో అర్థం కావడంలేదు. బంజరు భూముల సమస్య చాలా పేర్కొని వున్నది చెరువు లోతట్లు, వాగులు, పోరంబోకులు పంపిణీనుంచి మినహాయించారు. భూస్వాములు ఆక్రమించుకొని వున్న భూములను ఊడగొట్టి పేద ప్రజాసామాన్యానికి యివ్వడములో వెనుకకు పోతున్నారు సాగుకు లాయకు అయిన భూములను రిజర్వు ఫారెస్టులో కలిపి సాగుదార్లకు అంతరాయం కలిగిస్తున్నారు. ఇటీవల జరిగిన బంజరుభూముల పంపిణీ కార్యక్రమంలో తన అనుయాయులను నింపుకున్నారు. విలేజి కమిటీలలో, తాలూకా స్థాయిలో, జిల్లా స్థాయిలలో వుండే కమిటీలలోకూడా తమ తాబేదారులనే నింపుకున్నారని నేను మొట్టమొదటనే మనవిచేశాను.

(The House then adjourned to meet at Four of the clock)

(The House reassembled at Four of the clock)

(Mr. Deputy Speaker in the Chair)

## GOVERNMENT BILL

### The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1969.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, ఈ సేల్సుటాక్సు అనేటటువంటిది మొదటిసారిగా అమలు పరిచినప్పుడు మదరాసు రాష్ట్రంలో అప్పుడు ప్రొహిబిషను పెట్టడం. ఆ సందర్భంలో ఆదాయం తగ్గుతుంది కాబట్టి మనం ఆదాయము తగ్గకుండా చేసుకోడానికి రాజగోపాలచారిగారు యిండైరెక్టు టాక్సేషనును ప్రవేశ పెట్టినారు. ఏ ముహూర్తాన వారు తెచ్చారోగాని ఆనాటి నుంచి నేటివరకు రోజు రోజుకు దీనియొక్క కబంధ హస్తాలను పెంచుకుంటూ వెళుతున్నాము కాని ఉన్న ఐటెమ్సును తగ్గించి సామాన్య బీద ప్రజలు నిత్యం కొనుక్కునే సరుకులయొక్క....

శ్రీ ఎ. మాధవరావు :—ఈ అమెండింగ్ బిల్లు హైకోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత వచ్చింది. హైకోర్టు జడ్జిమెంటు ఏ సందర్భంలో వచ్చిందో దాని పర్యవసానం తెలియకుండా చర్చ జరపాలంటే కష్టం నిన్నకూడా అడిగితే అమెండింగ్ బిల్లుయొక్క ఒరిజినలు లేదు. There is a precedent also when Sri Kaleswara Rao garu was the Speaker. I happened to see it ప్రిన్సిపలు ఆక్టు. హైకోర్టు జడ్జిమెంటు తెలియకుండా ఎట్లా ?

Sri K Govinda Rao :—I entirely agree with our friend Sri A Madhava Rao. That has got a lot of bearing on the present Bill. ఇంతకు ముందు మార్చి 1968 లో ఒక బిల్లు తీసుకువచ్చారు. అప్పుడు మేము అబ్జెక్షన్సు చెబితే అట్లా కాదని మార్చారు. దీని రూపు రేఖా విలాసాలు

చాలా మారినాయి. ఇది హైకోర్టుకు వెళ్ళింది హైకోర్టువారు కొట్టేశారు. అబ్జర్వేషన్సు చేశారు. అవన్నీ కూడా యిక్కడ బాగా న్యాయశాస్త్రము బాగా తెలిసిన పెద్దలు మాధవరావుగారు తదితరులు కొంచెం చూసి సక్రమమైన పద్ధతిలో ఉందో లేదో చూడడానికి వీలవుతుంది. [illegible] ఎందుకు. మళ్ళీ పోయిందనిపించుకోడం మంచిది కాదు. జడ్జిమెంటు కాపీ టేబులుమీద పెట్టాలి. It will be really helpful.

Sri A. Madhava Rao :—Here in the Bill it is said 'that Section 2 shall be deemed to have come into force on 1st August, 1963. జడ్జిమెంటు కాపీ అవసరం.

Sri K. Vijayabhaskara Reddy :—Whatever the Members wish to say, let them say, Sir.

Mr. Deputy Speaker ;—Hon. Members want a copy of the judgment.

Sri K. Vijayabhaskara Reddy :—As has been stated by Sri K. Govinda Rao, Sri Madhava Rao is a very senior advocate. He has his own library and he should have looked into it in his own Library.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, మన అసెంబ్లీ సాంప్రదాయంలో కూడా ఒక చట్టానికి సవరణ వచ్చినప్పుడు అది సబ్‌స్టాన్షియలు సవరణ అయినప్పుడు సభ్యులకు ప్రిన్సిపల్ ఆక్టు గురించి కాపీలు యివ్వడం, ఒరిజినలు ఆక్టును కూడా సవరించే అధికారాలు యివ్వడం అవసరమని యిదివరకు శాసన సభలో రూలింగు ఉంది. తమరు పరిశీలన చేసి నిర్ణయం చేయాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఆర్థిక మంత్రిగారు ఏమి చెబుతారు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—అటువంటి రూలింగ్సు లేవు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—[illegible] రూలింగు యిచ్చారు. అప్పుడు నేనూ, విజయభాస్కరరెడ్డిగారూ కూడా శాసనసభ్యులముగా ఉన్నాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇప్పుడు దానిని పరిశీలించాలంటే టైము పడుతుంది. దీనిమీద నిన్న ముగ్గురుచర్చలో పార్టిసిపేషను చేశారు.

Sri K. Vijayabhaskara Reddy : -Sir this Bill has been notified some months back and this is a very important Bill from our point of view. We have given sufficient time to the hon- Members.

Sri Ch. Rajeswara Rao :—Members must be supplied with all relevant papers concerning the amending Bill.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—మన హక్కులు, మన కార్యక్రమాలు గైడ్ చేయడము మన శాసనసభ బాధ్యత. అట్లా గైడ్ చేయనప్పుడు........

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—జడ్జిమెంటు కాపీ ఇక్కడ పెట్టాలని ఎక్కడా లేదు ఏదైనా పాయింట్ We have a library This Bill is notified some months back and all these things should have been looked into. This is a very important Bill from our point of view and we have given sufficient time to the Members.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—ఈ అమెండింగు బిల్లుకు సంబంధించిన జడ్జిమెంట్సు కాపీలు యివ్వాలి కదా. దాని సమ్మరీ అయినా యివ్వవచ్చును కదా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—యివ్వలేదు కనుక డిస్కషన్ అవసరము లేదని ఎక్కడ వుంది? నిన్న కూడ ఇదే వాదన చేశాము. ఆ కాగితాలు యిచ్చేవరకు వాయిదా పెట్టాలని అన్నారు

Sri K. Vijayabhaskara Reddy :—Every case goes to court and how may Judgments could be placed on the Table of the House?

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—డిస్కషన్ ఏమి చేయాలి మరి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అట్లా చూసుకొంటే ఆ జడ్జిమెంటు కాపీ, కరస్పాండింగ్ ప్రొసీడింగ్సు అవి వుంటాయి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అట్లా ఎక్స్‌టెన్షన్ అవసరము లేదు.

Mr. Deputy Speaker :—I think yesterday the Members have made some observations.

శ్రీ ఎ. మాధవరావు :—కాశేశ్వరరావుగారు యిచ్చిన రూలింగు వుంది అధ్యక్షా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—కాశేశ్వరరావుగారిచ్చిన రూలింగు ఎక్కడ వుంది?

శ్రీ ఎ. మాధవరావు :—రేపు ఉదయము యిస్తాము సర్.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—సబ్‌స్టాన్షియల్ అమెండుమెంటు అయితే కావాలి అని వుంది.

శ్రీ వై. వెంకటరావు :—అధ్యక్షా, కాశేశ్వరరావుగారి రూలింగ్‌తో పనిలేదు. దీనిలో హైకోర్టు జడ్జిమెంటును మెన్షన్ చేశారు. అమెండింగు బిల్లును తీసుకువచ్చేటప్పుడు జడ్జిమెంటు కాపీని యివ్వడము కనీస ధర్మము. ఇవ్వాలని నిన్ననే తమ దృష్టికి తీసుకువచ్చాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—నాకు సంబంధించినంతవరకు అది యివ్వకపోతే పోస్ట్‌పోన్ చేయాలని ఎక్కడ వుంది? జడ్జిమెంటు కాపీ ఇవ్వాలా అక్కరలేదా అనేది మినిష్టరు, మీ మధ్య విషయము. రూలింగ్ వుంటే చూపిస్తే ఒప్పుకొంటాను.

శ్రీ ఎ. మాధవరావు :—ఆఫీసుకు పుట్ అప్ చేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అటువంటి రూలింగ్ లేదని ఆఫీసువారు చెబుతున్నారు.

శ్రీ ఎ. మాధవరావు :— లేదని చెప్పమనండి. అప్పుడు మేము పిక్ అప్ చేస్తాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఎట్లా పిక్ అప్ చేస్తారు ? If you have got anything in hand, show it to me.

Sri T. V. Raghavulu :—Mr. Deputy Speaker, Sir, from the Bill supplied to the Members, I have gone through the Statement of Objects and Reasons and I am made to understand that this Bill is introduced to get over the difficulties pointed out by the judgmet of the High Court. It is just enough if the hon. Member seeking to introduce this Bill kindly enlightens the House on the relevant portion of Section 11 and the repercussions that have arisen on the judgment delivered by the High Court. It is not necessary to insist upon the judgement being placed on the Table of the House.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి:—అసెంబ్లీలో 2,3 అమెండుమెంట్సు వచ్చినవని గోవిందరావుగారు మొదట చెప్పారు. చెప్పమంటే చెబుతాను.

శ్రీ టి. వి. రాఘవులు :—ప్రిన్సిపాల్, ఏజంటు వారియొక్క రెస్పాన్సిబిలిటీస్ కో ఎక్స్టెన్సివ్ గా వున్నవని హైకోర్టువారు చెప్పినట్లు నాకు అర్థమైనది. అంటే ప్రిన్సిపాల్ కి 10 వేలు టరన్ ఓవర్ చెప్పాము అనుకోండి. దానిననుసరించి టరన్ ఓవర్ 10 వేలు లేనప్పుడు ప్రిన్సిపాల్ కి బాధ్యత లేకపోతే ఏజంటుకుకూడా లేదు కదా అనే గ్రౌండుమీద వారు జడ్జిమెంటు చెప్పారు. దానికి భిన్నముగా, ఆర్టికల్ 14కి భిన్నముగా మనము చేసే సవరణ వున్నదా అనేది క్లారిఫై చేయాలని కోరుచున్నాను.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—అధ్యక్షా, రెండు జడ్జిమెంట్సు వున్నవి. ఒకటి 68 లో వచ్చినది. తరువాత ఇంకొకటి వచ్చినది. ప్రిన్సిపాల్ కమీషన్ ఏజంటు ఇద్దరి టరన్ ఓవర్ చూసి వేయాలి ప్రిన్సిపాల్ ని సెపరేట్ చేయడానికి వీలులేదని ఒకటి, దానిమీద అమెండ్ చేశాము. కోర్టుకు పోయారు. దీనిలో డిస్క్రిమినేషను వుంది దీనిప్రకారము బిజినెస్ టరన్ ఓవర్ కి According to the earlier decision, "he is deemed to be as many dealers as there are principals and that therefore the total turnover of the petitioners in respect of other principals could not be computed for assessing them when in fact the turnover of each one of the principals was below the non-taxable limit of Rs. 10,000/- ప్రతి ఇండివిడ్యువల్ టరన్ ఓవర్ 10 వేల కంటే తక్కువ వున్నట్లయితే టాక్సు వేయకూడదు అన్నారు. టోటల్ గా తీసుకొనడము కాదు. ఇండివిడ్యువల్ గా తీసుకోవాలని మొదటి జడ్జిమెంటు.

శ్రీ కె. గోవిందరావు:—టరన్ ఓవర్‌తో సంబంధము లేకుండానే ట్యాక్సు వసూలు చేస్తాము అంటారా ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—ఇప్పుడు చేయబోయే అమెండుమెంటులోనా ? జాగరీ సంబంధించినంతవరకు చేయదలచుకొన్నది అదే సెకండ్ జడ్జిమెంటులో ఇలా ఉంది. "There are two points. The Legislature in amending section 11 has only sought to fix the liability of the agent who has the power to effect the sale on behalf of the principal and the Legislature has therefore acted within the amoit of the power conferred by item 54 of List II of Schedule VII of the Constitution of India.

(3) That the Legislature has power even while amending the procedure section to make a provision for variance of tax liability under the charging section and to the extent that the charging section and the procedure section must be read together. Hence, there is no conflict between Section 8 and section 11 of the Act.

(4) That an agent who sells goods on behalf of principal is a dealer just in the same manner as the principal is a dealer in respect of the same goods. Section 11 is seeking to apply the incidence of tax definitely between the same class of persons in that where the principal employee an agent the agent will be taxed irrespective of whether the principal is liable or not. But no tax liability attaches to the principal in respect of transactions entered into by him directly if the turnover is less than Rs. 10,000

This is ex facie hostile discrimination which is neither reasonable nor has it any nexus between the classification of the objects sought to be attached.

This is the difference, Sir.

ఇక్కడైనా ప్రిన్సిపాల్ స్వంతంగా అమ్మేదానికి, ఏజెంటుద్వారా అమ్మేదానికి డిస్క్రిమినేషను వుంది కాబట్టి అదికూడ చెల్లదని అన్నారు. ముందుచదివినదాని ప్రకారము గవర్నమెంటుకు అధికారము వుందని చెప్పారు రెండవజడ్జిమెంటు వచ్చినతరువాత the position is reverted back to 1963. ముఖ్యముగా గౌరవసభ్యులు దృష్టిలో వుంచుకోవలసినదని ఒకటి. ఇది రైతులనుంచి వసూలుచేసినడబ్బు ఆనాడువున్నచట్టముప్రకారము 1963 లో వసూలు చేశారు. ప్రభుత్వానికి కట్టవలసినదానిమీద కోర్టుతీర్పువచ్చి ప్రభుత్వానికి కట్టలేదు. రైతులనుంచి వసూలుచేసినడబ్బు వ్యాపారస్తులచేతులలో వుంది. అది ప్రభుత్వానికి రావలసినది, అనే ఉద్దేశ్యముతో చేస్తున్నాము. కోర్టుతీర్పు వచ్చినందువల్ల 1968 లో అమెండుచేశాము. ఇవాళ పొజిషనుప్రకారము 63 సంవత్సరానికి రివర్టు అయిపోయినదికాబట్టి అమెండుమెంటు చేయవలసిన అవసరమువచ్చినది. ఈనాడు అమెండు చేయకపోతే అక్కడ వసూలుఅయిన డబ్బు మనకురాకపోగా ప్రభుత్వమునుంచి దాదాపు 2 కోట్లు మనము వెనుకకు ఇవ్వవలసివస్తుంది.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి: - అది దృష్టిలో వుంచుకోవలసిందిగా కోరుతున్నాను.

Sri K. Govinda Rao :—Legislative body is the highest body The House is the supreme Legislative Body in our State. దీనిలో వుండే ఇంప్లికేషన్సు నల్గురికి తెలియపరచాలి. పొరపాట్లువుంటే దిద్దుకోవాలి. అదేదీలేకుండా హాస్టీగా తెస్తే చాలా ఇబ్బందులువస్తాయి

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి: — మీరు సలహాలుఇవ్వండి. తప్పకుండా ఆలోచనచేద్దాము.

శ్రీ కె. గోవిందరావు: —అవచ్చిన so called judgement మందగ్గర లేదు. మొట్టమొదట ఇదేఫార్ములా 69 మార్చిలో తీసుకువచ్చారు. దానిలో ప్రొవిజన్సు అన్ కాన్స్టిట్యూషనల్ గా వున్నాయని మనం పాస్ చేసినాకూడా ఇల్లీగల్ అవుతుందని, అల్ట్రావైరస్ అని కొట్టివేస్తారని, ఇది సరైనపద్ధతి కాదని మేము మొట్టమొదటచెప్పాము. అప్పుడు ఒకటి రెండురోజులు టైముతీసికొని డిస్కస్ చేశాము. అప్పుడూచెప్పాము, ఇప్పుడూ చెబుతున్నాము న్యాయంగా ఆలోచించి సరైనపద్ధతిలో లెజిస్లేషను తీసుకువస్తే మనకు గౌరవంగావుంటుంది. జడ్జిమెంటుకాపి లేకపోయినా మేమువిన్నది 69లో ఏ form లో తీసుకువచ్చారో ఇప్పుడుకూడా అదే form లో with minor amendments పెట్టటంజరిగింది. హైకోర్టువారి అబ్జెక్షన్సుమీద ఆధారపడి ప్రవేశపెడితే They were not at issue before the High Court. We do not want it to be questioned. We do not want all that. We want that the Finance Minister should certainly collect sales tax on jaggery Sir. We have absolutely no objection. మేము వద్దనటంలేదు. కాని ప్రాస్పెక్టివ్ గా పెట్టండి. 12 సంవత్సరాలనుండి మీరు లెక్కలుతీసుకురండి. ఏజంటుదగ్గరనుండి రైతుదగ్గరనుండి వసూలుచేస్తాం అంటున్నారు.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి: — మేము అనటంలేదు.

శ్రీ కె. గోవిందరావు: —సెక్షను 4 ప్రొవిజో చూడండి. provided that the tax or penalty assessed or levied on or due from the Agent may be recovered by the assessing authority from the principal instead of from the Agent 12 సంవత్సరాలక్రితం నువ్వుచెల్లించలేదు కాబట్టి నాపైన శిక్షవేయటానికి అవకాశంవుందిఅని సరైనపద్ధతిలో సరైన ఆలోచనలేకుండా last movement లో తీసుకువచ్చి pass చేద్దామనుకోవటం సరైనదికాదు. ఏజెంటు నుండి వసూలు చేస్తాం కాని రైతుల నుండి వసూలు చేయమన్నా రైతుల మీద లయబిలిటి వుంది. This is చిన్నవాడు కాని పెద్దవాడు కాని, మధ్యవాడు కాని ఏ ఎగ్రికల్చరిస్ట్ అయినా చేయవలసిందే. రికవర్ చేయటమే కాదు ఒకవేళ pay చేయకపోతే క్రిమినల్ ప్రాసిక్యూషన్ క్రింద శిక్ష వేయటానికి అవకాశం వుంది. For what ? he has not done 12 years back. Are we helping the Government in any way by some defective legis-

slation ? absolutely not. గవర్నమెంటుకు డబ్బు రాకూడదనే ఉద్దేశం ఎవరికీ లేదు. ఈ date నుండి పెట్టండి 2½ కోట్లు మీరు తిరిగి ఇవ్వవలసివుంది. 68 మార్చి లో ఇది ప్రారంభించాము. 68, 69, 70 we lost the tax. We are going to lose for another 2 1/2 years; I am going to tell you. మనం ఏది చేసినా సక్రమంగా చేయాలి.

Mr. Deputy Speaker:—Is he a licence holder ?

Sri K. Govind Rao;—No; no. He is not a licence holder. He is not a dealer at all. Now he is made a dealer according to this Bill.

Mr. Deputy Speaker:—Now he is made a dealer. As they are giving retrospective effect, he ought to have been a licence holder.

Sri K. Govind Rao:—I am coming to it. I will explain the position.

Mr. Deputy Speaker:—Originally it was referred to an Advisory Committee and they were discussed there.

Sri Vijaya Bhaskara Reddy:—It was discussed many times

Sri K. Govind Rao:—You are perfectly correct. నేను సేల్సుటాక్సు ఎడ్వైజరి బోర్డులో వున్నాను. But I was a helples member.

Mr. Deputy Speaker:—I wanted a clarification·

Sri K. Govind Rao :—Not that. I have also got a grievance. I want to express the grievance. You have very rightly pointed out. న్యాయంగా ఇటువంటివి కలిసి చర్చించి జాగ్రత్తగా ఆలోచించి చేయాలి. ఇప్పటి కైనా Select Committee వేయండి. అంతేకాని వేస్టిగా చేయటానికి మాత్రం మేము వ్యతిరేకం. కొందరపడి ఏమోచేసి అయిందంటే తిరిగి 1-2 సంవత్సరములలో తిరిగివస్తుంది. అది మంచిది కాదు. This whate is said here constitution లోని 20వఆర్టికల్‌లో No person shall be convicted on any offence except for a violation of law in force at the time of the commission of the act charged as offence nor be subjected to a penalty greater than which might have been inflicted under the law in force at the time of the commission of the offence. అని ఉంది. అంతె 1962 నాటి చట్టం ఉంది. అతను డైరెక్ట్ చేస్తే యాక్షను తీసుకోవచ్చు. కాని 12 ఏళ్లు అయిన తరువాత కూడ ఏమంటు చేయకపోతే పెనాలిటి లెవిచేయవచ్చు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—పెనాలిటి అనిలేదు.

శ్రీ కె. గోవిందరావు:—రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు అనిఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—పెనాలిటి చేయవద్దనిఉంది.

Sri K. Govinda Rao :—Supposing I have not collected. Supposing I have collected and not paid at that time. What will happen.

Mr. Deputy Speaker :—What I understand is, they are recovering it as arrears and not as penalty.

Sri K. Govinda Rao :—If supposing he does not pay what happens He is in a position to pay. What can you do according to this Bill ? అందుచేత ఆనాటికి యీ చట్టముంటె ఆచట్టం ప్రకారం చెల్లించకపోతే అతని మీద పెనాలిటీ వేయడంలేదని ఆనాటికి లేనిది 1952 లో పని అంశాలు తీసుకొని ఇప్పుడు యీ 12 ఏళ్లు చెల్లించలేదు కాబట్టి పెనాలిటీలెవి చేస్తారు. చెల్లించకపోతే జెయిలులో పెట్టడానికి అవకాశం ఉంది. దట్ అఫెంన్స ఆర్టికల్ 20.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి : —ఎమెండ్‌మెంటు యొక్క ఏయినా క్లాజుకు ఎఫెక్టు లేదా ?

శ్రీ కె. గోవిందరావు :—అనేకమయిన కమడిటీస్ అన్నింటికి లేనిది ఈ ఒక కమొడటికి టాక్సు వసూలుచేస్తాం అంటె అది సబబా ? Does that not amount to hostile discrimination again? Is it not liable to be questioned in a court of law?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. ఇదివరకు చూచాము. మళ్లీ చూచాము. ఇదిచాలా ఆశ్చర్యం. మంత్రిగారు చెప్పింది విన్నాం. ఇక్కడ ప్రత్యేక పరిస్థితి ఏమంటె 1968 తరువాత ప్రభుత్వానికి సేల్సు టాక్సు జాగరి అయిన కమిషను ఏజంట్సు కొంతమంది ప్రిన్సిపల్సు దగ్గర కలక్టుచేసి ప్రభుత్వానికి చెల్లించారు కొంతమంది కమీషను ఏజంట్సు ప్రిన్సిపల్సు నుంచి కలక్టు చేయకుండానే ప్రభుత్వానికి చెల్లించారు. కొంతమంది కమిషను ఏజంట్సు ప్రిన్సిపల్సు నుంచి కలక్టు చేయలేదు. ప్రభుత్వానికి చెల్లించలేదు. కమిషను ఏజంట్సు ఎవరయితే తమ ప్రిన్సిపల్సు నుంచి తీసుకొని చెల్లించారో అది అలా ఉండిపోతుంది. ఏ కమీషను ఏజంట్సు అయితే తమ ప్రింటర్సు దగ్గర లెక్క చూసుకోకుండా చెల్లించారో ఆ కమీషను ఏజంట్సు ప్రిన్సిపల్సు దగ్గర అడ్జస్టుచేసుకొనడానికి అధికారం ఉంటుంది యీ బిల్లులో, ఏ కమీషన్ ఏజంట్సు అయితే ప్రభుత్వానికి చెల్లించలేదో వారుతమ ప్రిన్సిపాల్సు దగ్గర వసూలు చేయలేదో - అలాంటి ప్రిన్సిపల్సు దగ్గర అడగనక్కరలేదు .........

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—సెక్షన్ 9 చదవండి.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—అందులో యీ కేసువస్తుంది. అది డిస్క్రిమినేషను క్రిందకువస్తుంది. For the purposes of sub section (1) the burden of proving that no tax was collected under the principal Act in respect of any sale refused to subsection (1) or in respect of portion of the turnover relating to such sale shall be on the dealer affecting such sale

కాబట్టి ఒకపద్ధతిలో టరన్ ఓవర్ చేస్తున్న ప్రొడ్యూసర్స్, వ్యాపారులు వారి మధ్యన పన్నులు వేసి వసూలు చేసే పద్ధతిలో ప్రభుత్వం విచక్షణ చూపిస్తున్నది. ఇదివరకు వసూలు చేసిన డబ్బు తిరిగి ఇవ్వరాదు అనే పద్ధతిలో చెల్లించవలె ప్రిన్సిపల్సు ఎవరైతే ఉన్నారో వారినుంచి తిరిగి వసూలుచేయడానికి కమిషను ఏజంట్సుకు అవకాశాలు ఇస్తూ అదేవిధంగా టర్నోవర్ చేస్తూ ప్రభుత్వానికి ఇవ్వవలె ప్రిన్సిపల్సు దగ్గర అడగడానికి నిరాకరిస్తున్నది. యీ అనామలిస్ ఒకే పద్ధతిలోనున్న సిటిజన్సుకు ఆర్టికల్ 14 కు భిన్నంగా విచక్షత చూపిస్తూ రాజ్యాంగబద్ధంలో ఉన్న పరిస్థితులు వదిలి వసూలు అయినా కూడ ఒక విధంగా ఇవ్వవలెవాడిని ఇంకొక విధంగా డిస్క్రిమినేషను చేస్తున్నారు. ఇది ప్రయిమాఫేసిగా ఉంది.

Sri K. Vijayabhaskara Reddy:—Where is the point of order? Hon. member can take up in the debate and give suggestion.

Sri Ch. Rajeswara Rao: -A Bill which transgresses the articale enshrined under the Constitution is a Bill which should be questioned under point of order.

Mr. Deputy Speaker:-Read that particular Article of the Constitution which you have quoted. He was quoting Article 20. You are quoting Article 14.

An Hon. Member:—He was referring to retrospective effect. You are referring to the three categories.

Sri. Ch. Rajeswara Rao:—Article 20 is a new point.

Mr. Deputy Speaker:—Either Article 20 or Article 14.

Sri Ch. Rajeswara Rao:—Both the Article read together.

Mr. Deputy Speaker :—Why not read Article 14 ?

Sri Ch. Rajeswara Rao —"The State shall not deny to any peson equality before the law or the equal protection of the laws within the territory of India." This piece of legislation....

Mr. Deputy Speaker:—So, the State shall not deny to any one equality before the laws.

Sri Ch. Rajeswara Rao :—That is one aspect. Or the equal Protection of laws.

Mr. Deputy Speaker:—Even then? Does it mean discrimination. Does it mean denying 'equality before the laws'

Sri Ch. Rajeswara Rao :— There are two laws. Two types of laws are being adopted. In the same enactment, two methods are adopted to discriminate the citizens of the same category, of the same production, of the same turnover.

Mr. Deputy Speaker: -By legal method?

Sri Ch. Rajeswara Rao :—Yes.

Mr. Deputy Speaker: —The law is being enacted today. That law will apply to every citizen.

Sri Ch. Rajeswara Rao:—This piece of legislation is discriminating principal having the same turnover and doing the same business.

Mr. Deputy Speaker:—Let us read the Article. It says, 'The State shall not deny to any person equality before the law'. When this piece of legislation is enacted, it will be the same for Rajeswara Rao; for Madhava Rao also, it will be the same.

Sri Ch. Rajeswara Rao:—But Madhava Rao is getting the benefit.

Mr. Deputy Speaker:-Denial is together, so far as I understand: I am not an Advocate myself.

Sri A. Madhava Rao:—It is not that way. What Mr. Rajeswar Rao is driving at is: suppose a particular agent collected the amount and that amount is paid over to the Government: in that event that agent has got the benefit of it· Suppose there are certain agents who have not collected anything from the principal those persons are not having anything at all. Therefore, we are having two types: one type is having or enjoying special discrimination whereas the other is not on having.

Mr. Speaker:—Whether it is good or bad is another points Under the constitution, whether it is permissible or not that is the point which he is raising.

Sri A. Madhava Rao:—Under the Constitution, what is required is there should not be discrimination between two types of persons as such. Now, the two types of persons are ...

Mr. Deputy Speaker:— One type is, who has paid, no refund.

Sri A. Madhava Rao:— One type is those persons who have collected the tax, paid it over to the Government: that amount can be recovered by the agent from the principal. Whereas in the other case, where the agent has not collected from the principal, there is no liability cast upon. అంటె ప్రభుత్వానికి డబ్బు pay చేసినవాడు దొంగ కాడు. మిగతావాడు, దొంగ అయినాడు, అది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—మీరు article 14 అన్నారు. మీరు చెప్పిన ఉదాహరణము. ఒక principal డబ్బు collect చేసి ఇచ్చినాము. Commission Agent ద్వారా పంపించినాము. ఇంకొక Commission Agent డబ్బు ఇచ్చినారు కాని Principal దగ్గర adjust చేసుకోలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—ఆయన ఇష్టం.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—ఆయన ఇష్టం కాదు. ఆయన అడుగుతాడు మళ్ళీ.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—ప్రభుత్వము ఆయన power అడగలేదు కదా!

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—ప్రభుత్వము ఆయనకు powers ఇస్తున్నది. "He can adjust, తగాదా చేసి తీసుకొని డబ్బు adjust చేసుకోవాలి."

Mr. Deputy Speaker :—They will ask for those who have not collected.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— లేదండి. Section చూడండి.

Mr. Deputy Speaker :—ఆయనకు కాదు, those that have not collected, they will be asked.

శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు :—Section 4 అదేనండి.

Mr. Deputy Speaker :—They are not empowering the agent to collect from the principals· Anyway it is for the Minister to look into the case.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు : .. అవునండి, ఉన్నదండి. తరువాత ఎవరైతె చెల్లించలేదో, వాళ్లను అడగడానికి అవకాశంలేదు. మరి వాళ్లు కూడా అదే business చేసేవారే. కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులలో కొంతమంది ఇచ్చారు, కొంతమంది ఇవ్వలేదు. కొంతమంది అడిగినారు, కొంతమంది అడగ లేదు, అలాంటప్పుడు మీరు legislation చేసేటప్పుడు, ఎరైనా uniform legislation తెచ్చి benefit అందరికి ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—Basis ఏమిటంటె, అందరితోను పైసలు వసూలు చేసుకోవాలి అని. ఎవరు ఇచ్చారో వాళ్ల దగ్గర అడగడంలేదు ఎవరు వసూలుచేశారో వాళ్లు ఇవ్వకుండా ఇవ్వలేదని ఇక్కడలెక్క చూపిస్తే, Government principle ఏమి, tax వసూలు కావాలని కదా!

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు : —అక్కడ నుంచి ప్రారంభించేది కాదు మరి రాజ్యాంగ చట్టము చూడాలి

శ్రీ ఎ. మాధవరావు :—డబ్బు ఇచ్చినవాడు మళ్ళీ criminal prosecution అదే.........

Mr. Deputy Speaker :—There is discrimination on the Point of order raised, he has enlightened us. He says there is discrimination under Art 14 of the Constitution·

శ్రీ ఎస్. రాములు :—Discrimination అంటె 1957 చట్టముప్రకారం 1968 కు రైతు 10 వేలు turn over చేయనివాడు నేరస్థుడు కాదు. ఈ నాడు ఈ బిల్లు ప్రకారంగా 1968 సంవత్సరంలో తాను చేసిన వ్యాపారము 10 వేలు turn over లేకపోయినా కూడా ఈ నాడు నేరస్థుడు, మరి discrimination అవునా కాదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—అంటే Constitution కు విరుద్ధమా, అది చెప్పండి.

శ్రీ ఎన్. రాములు :- అప్పుడు నేరస్థుడు కానివాడు, ఇప్పుడు దీని ప్రకారంగా నేరస్థుడు అవుతున్నాడు.

Mr. Deputy Speaker :—Constitution కు అది విరుద్ధం ఎట్లా అవుతుంది?

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి : —ఆ నాడు కూడా అట్లే వసూలు చేశారండి. చేసిన తరువాతనే కోర్టుకుపోతే అది కొట్టివేయడం, మళ్లీ amendment రావడం జరిగింది.

Sri A. Madhava Rao :—The point which Sri Rajeshwara Rao wants to place before the House is this : According to Mr. Rajeshwara Rao, the Constitution says that there should not be any discrimination. The question is is there discrimination at all? In one case, what is said, is that amount has been collected and paid over to the Government. That agent who collected is now entitled to recover that amount from the principal. The only point is this: Suppose an amont has been collected from the agent. Now the High Court has struck down the section in the Act. The result is Government has to pay the amount and the Government does not want to pay. Now the point is the agent who has paid that amount, he is entitled to collect it from the principal, and the principal, if he does not pay is liable to be prosecuted. All this trouble arose because the agent paid the amount to the Government. Suppose there are cases where the agent has not paid and the principal has not paid : those persons are scot-free. Therefore there are two types of persons between these two types, there is discrimination. That person who has not paid the amount to the Government, is escaping ; whereas the other person who has paid the amount, he is entitled to recover as from the principal. That is the discrimination which Mr. Rajeshwara Rao says. So the provision is hit by Articles 14 and 20 of the Constitution.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—ఏదైనా, తమరు రూలింగు ఇవ్వండి. Legal point ఏమీ లేదండి. I have only to repeat what I have said. Hon. Members can give their opinions and take part in the discussion I submit there is no discrimination.

Mr. Deputy Speaker : We will also have to be enlightened how there is discrimination under Article 14 of the Constitution.

శ్రీ ఎ. మాధవరావు:—ఇంకా Advocate General ను కూడ రమ్మనండి, అడుగుదాము.

శ్రీ కె. గోవిందరావు : —ఇంకా ఇతర Constitutions provisions కు violation ఉన్నదండి.

Mr. Deputy Speaker :—Constitutional కు violation కాదు.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—అంతా violation అనుకోవచ్చును. కాని అది కాదండి. ఒక దాంట్లో principals ను agents ను separate గా చూసి

మీరు tax వేయకూడదని, అన్ని కలిసి చేసుకోవాలని ఒక judgment ఉన్నది. principal ద్వారా జరిగేది ఒకటి, agent ద్వారా జరిగేది ఒకటి. discrimination ఉన్నదని చెప్పారు. అది లేకుండా, uniform గా principal గాని, agent గాని దీనికి ఏమీ difference అవసరం లేదు, jaggery కి సంబంధించినంతవరకు అని మేము చెప్తున్నది. After the two judgments the position is : it has gone back to 1963. వసూలు చేశారు మీరు దానిని కొంతడబ్బు గవర్నమెంటుకు కట్టారు, కొంత కట్టలేదు. కట్టినడబ్బు ఏమో దాదాపు చాలా కట్టవలసి యుంటుంది. Recover చేయడానికి, revalidation చేయడానికి ఈ వేళ మనకు powers ఉన్నాయి. constitution కు violation లేదు. ఏదైనా court వారు చెప్పితే, అది దృష్టిలో పెట్టుకొని మేము చేస్తున్నాము.

శ్రీ ఎ. మాధవరావు.—మంత్రి గారిని ఒక point అడుగుతున్నాను. principal, Agent, వీరిద్దరు గనుక డబ్బు pay చేయకపోతే, వాళ్లను ఏమి చేశారు. ఈ Act క్రింద pay చేసినవారి దగ్గర తీసుకోవడం pay చేయని వారిని ఏమి చేస్తారు.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—ఉన్నాయండి. మరి దీని ప్రకారం. 63 position కు పోతే మనకు అక్కడనుంచి revalidation చేస్తూ వసూలు చేయవలసి వస్తుంది. కాని దీని నుంచి ఎంతో అనాదిగా, చాలాకాలం నుంచి వచ్చినటువంటి hardships ఉన్నాయి కదా, దానికి ఏమిచేయాలి. ఆ hardships కలిగించకూడదు. మేము objection చెప్పాము. సెక్షన్ 9 కూడ ఉంది. దీనిలో కానిస్టిట్యూషన్‌లోని ఏ ఆర్టికల్‌కు వైలేషన్ లేదు ; ఏమీలేదు.

Sri G. Sivayya :—Many changes have taken place within a period of 1½ years. There is a dispute now. It is better to seek the advice of the Advocate-General, as we also know a little about law. It is better to seek his advice now. Suppose we pass this bill and when it goes to the High Court, the High Court strikes it down, then it reflects on us all very badly, and I do not want to be one among them to have that bad reflection. It is therefore better to hear the Advocate-General and have his advice.

Sri K. Vijaya Bhaskara Reddy :–Why should we take cognisance of all that. సేల్స్ టాక్స్, ఇన్‌కమ్ టాక్స్ విషయంలో ఎవరైన కోర్టుకు పోతూ వుంటారు ; వస్తూ వుంటారు. Let the hon. Member assure me that nobody will go to court simply because we are going to take the advice of the Advocate-General. When a point of importance, legal or constitutional, is involved, they will have to go to a court of law.

Sri G. Sivayya:–It is better to refer it to the Advocate-General and we hear him.

Sri A. Madhava Rao :–In law, there is no discrimination between Government and individual. But the Government seek to have

statutory powers and they want to escape the liability to pay. Is that the way of approach, Sir?

Sri K. Vijayabhaskara Reddy: —This is a fundamental thing—whether the legislature has the right to revalidate? That has been answered by so many decisions of Courts. Hon Member is not talking on that aspect. On that you can give a ruling, Sir. I say there is no point of order.

Sri G. Sivayya :—Before you give your ruling, it is better to have the advice of the Advocate-General, Sir.

Sri K. Vijaya Bhaskara Reddy :—I do not want to invite him.

Sri G. Venkata Reddy :—I would like to enlighten on the point raised by Sri Rajeshwara Rao. re-discrimination under Art—14 of the Constitution. My point of view is that the Act which was originally passed in 1957 was struck down in 1968, so far as Sec.11 was concerned First they did not take the plea at that time. హైకోర్టు ఆచట్టాన్ని కొట్టి వేసినందువల్ల 1968 లో అమెండ్‌మెంట్ తీసుకు వచ్చారు. That was not struck down under Article 14. అపుడు డిస్క్రిమినేషన్ ఉంది. Exempting the jaggery people, Rs. 10,000 On that, they said it is discrimination. That normally will go now by this amendment. So far as discrimination under Article 14 is concerned, it will not come into the picture, when we are going to amend, as per the Judgement given in 1968 by the High Court striking down the relevant provision of the Act; and this amenddment itself is sufficient, so far as Article 14 is concerned.

Mr. Deputy Speaker :—The amendment is an improvement.

Sri G. Venkata Reddy :—Definitely. Another thing I would like to point out is this: to overcome the difficulty that arose on account of the Judgement, we are bringing the law. For the reason that the High Court will strike the enactment down in future and so for that reason we should not enact this legislation,—that is not a correct view. Government also is very careful in dealing with tax. Government is not prepared to lose 1½ crores. It is a loss to the state exchequer.

Sri A. Madhava Rao :—When Venkata Reddy answers, he must answer also the points raised by us. Now the point raised by us is this : when an agent or a principal..

Sri K. Vijaya Bhaskara Reddy :—It is not to satisfy Mr. Madhava Rao or Venkata Reddy. It is for the hon'ble Chair to satisfy itself. There cannot be a course of arguments between the two members.

Sri A. Madhava Rao :—Sri Venkata Reddy must be in a position to answer. The point raised by us is this : when an agent has paid the amount, he is entitled to recover from the principal. That is one point. The other thing is, when they have not paid, they have been absolved from the liability. That is discrimination. We

have not referred to the discrimination of Rs. 10,000 etc. referred to by Sri Venkata Reddy. The point of discrimination raised is this, and we want to be answered for that point that we have raised.

డా. టి. వి. ఎస్. చలపతిరావు :—అధ్యక్షా, ఇపుడు రూలింగ్ ఇస్తున్నారా ? లేకపోతే జనరల్ డిస్కషనా ? రూలింగ్ ఇచ్చిన తర్వాత డిబేటా ? అది తమరు సెలవివ్వాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : - రూలింగ్ తర్వాత డిబేట్. పాయింట్ అఫ్ ఆర్డర్ రెయిజ్ చేశారు కనుక పాయింట్ ఆఫ్ ఆర్డర్ పైన రూలింగ్ ఇచ్చిన తర్వాత డిబేట్ ప్రారంభిస్తారు.

Sri T. V. Raghavulu :—The point raised by Mr. Madhava Rao is that the responsibility of the agent on behalf of the principal does not cease and inspite of this amendment he is entitled to recover the amount from the principal. I am not going to dispute that point. But the thing is this : In this connection, we should not forget one basic fact, namely, that he is not the agent of one X or Y principal only. He is agent for several principals. That is the distinction : unfortunately we seem to be labouring under that erroneous conception. The agent who sells jaggery is agent for several principal producers. That is one thing we cannot afford to forget and this amendment is sought only to get out of that difficulty. That has arisen on account of the recent judgment striking down Section 11 of the amending Act of 1968. It is in order and there is no point of order.

Sri A. Madhava Rao :—I think it is my duty to bring it to the notice of Sri Venkata Reddy and Sri Raghavulu and also to the notice of the Chair. Now the point raised by us is not the one which Mr. Raghavulu has stated. What we are saying is a particular agent or a principal when they have not collected the amount and have not paid the same to the Government. What is the remedy provided? Are they being absolved? Is it not discriminatory? Now you are providing a provision to absolve yourself from the responsibility to repay in view of the High Court's judgment.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—శాసన సభలో మనంచేసిన అనేక చట్టాలు కోర్టులు ప్రశ్నించటం జరుగుతున్నది.

Mr. Deputy Speaker :—So far as I understand, the basic principle or idea behind is to collect the amount. One who has collected and has already paid—there is question about that category. One who has collected from the principal, they are collecting it. One who has not paid at all they are regularising it as the judgment. Therefore, it does not violate Article 14 of the Constitution.

Sri A. Madhava Rao :—Regularisation, I can understand. Suppose there is a provision in the Act whereby he is entitled to recover now as I understand it, but it is not that.

Mr. Deputy Speaker :—Anyway, it is not an irregularity.

Sri Ch. Rajeswara Rao :—I am afraid, I have not made my point clear.

Mr Deputy Speaker :- You have made it clear. Several members have enlightened me. I have tried to do what thinking I could on the point. I think it is in order Sri Govinda Rao will continue the discussion On the point of order, I have given my ruling that it does not violate Article 14.

శ్రీ కె. గోవిందరావు :—ఈ కన్‌ఫ్యూజన్ ఇట్లాగే ఉంచేసి, మనం ఏదో ఒకటి హఠాత్తుగా పాస్ చేసిన తర్వాత అది సరిగా లేకపోతే దానివల్ల ఏమి లాభం? మనం ఒకటి రెండు రోజులు తీసుకొందాము. లేదా దీనిని సెలక్టు కమిటీకి వేసి, 15 రోజులు తర్వాత-చేయటానికి మాకు ఏమీ అభ్యంతరం లేదు. అది మంచిది. అందరం జాగ్రత్తగా ఆలోచించి కన్‌సిడర్ చేయటం మంచిది.

Sri K. Vijayabhaskara Reddy :—All the suggestions he wants to give, he can give now.

Sri K. Govinda Rao :—Let us have one or two sittings—on 2nd evening or 3rd evening and let us discuss it fully. I am making my humble suggestion. It is for the Government to accept or not to accept. It is for them. ఈ రకమైన పద్ధతులలో ఏదో ఒక కన్‌ఫ్యూజన్‌లో పాస్ చేయడం, అక్కడికి వెళ్ళడం, వారు స్ట్రిక్చర్స్ పాస్ చేయడం, ఈ లెజిస్లేచర్ ఏమి ఆలోచించకుండానే Whether it offends Article 20 or Art. 14 or something else అనే పద్ధతిలో అక్కడికి వెళ్ళడం, అక్కడ మరొక రెండు సంవత్సరాలు పోగొట్టుకొనే పద్ధతి మంచిది కాదు. I request you to advise him to see that some small committee is appointed. After all you have lost for 2 years; you have lost for 12 years. Therefore, there is nothing you will lose if some time is given. If the Government accepts we are prepared to give all suggestions.

Sri K. Vijayabhaskara Reddy :—It is for the House to discuss ...What is it to be discussed?

Mr. Deputy Speaker :—From the House shall we have a Committee of Members?

Sri K. Vijayabhaskara Reddy :—No, Sir. That is not possible. It is a very simple thing.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—రెండు సంవత్సరాలు కాదు. సేల్స్ టాక్స్ యాక్టు ఉన్నంతవరకు స్ట్రిక్చర్స్ వేస్తారు. వేస్తూ ఉంటారు. దానికి ఏమి ఉన్నది.

Sri K. Govinda Rao :—They are not going to concede. ఏమి కన్‌సిడర్ చేయము. ఆలోచించము, మా పద్ధతిలో మేము వెళ్ళిపోతాము అంటే ఏమి చెప్పమంటారు? సాధక బాధకాలు ఆలోచించడం అందరికి మంచిది. గవర్నమెంటుకే కాదు. ప్రజలకే కాదు, రైతులకే కాదు.......

శ్రీ జి. వెంకటరెడ్డి :—ప్రతిదానికి పాయింట్ ఆఫ్ ఆర్డర్ పెడితే, they say ' we would like to take that recourse due to the attitude of Government". It is a question of simple amendment. The opposition is confusing everyone and they are themselves in confusion, and I feel it is better to........

Sri Ch Rajeswara Rao:— With due respect to my colleague, Mr. G. Venkata Reddy, I venture to take objection to the point he raised. అతనికి ఏమి బాధ్యత లేదు అనుకుంటున్నారు. మేము పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీసి హౌసు యొక్క విలువైన సమయాన్ని డ్రాగ్ ఆన్ చేయడానికి, అని అనడం మరొక విధంగా యాస్పర్షన్ చేయడం తప్ప యింకొకటి కాదు. ఆ దృష్టితో ఆలోచించకుండా నిజంగానే వాదన ఉన్నా అని గ్రహించి దానిని చర్చించి తిరిగి హైకోర్టు ముందు పబ్లిక్ ముందు మన శాసనాలన్నీ లోపభూయిష్టంగా ఉన్నాయని అనిపించుకోకుండా ప్రయత్నాలు చేయడం శాసనసభ్యుని బాధ్యత కాదా ?

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—సలహాలు యివ్వండి.

Sri Ch. Rajeswara Rao :— We are raising fundamental points.

Mr. Deputy Speaker :—He is anxious to finish it earlier. He does not cast any aspersions. His intention is only to finish the discussion early....

Sri Ch. Rajeswara Rao :—I want you to impress upon our friends to see that these constitutional lacunae are corrected.. .

శ్రీ కె. బుచ్చిరాయుడు :—మనం తెచ్చే అమెండ్‌మెంట్ యాక్టులో కన్‌ఫ్యూజన్ ఉన్నది. కాంప్రమైజింగ్‌గా మనం ఎలాగ రిట్రాస్పెక్టివ్ అఫెక్టుగా తెస్తున్నాము కాబట్టి నెలపోయిన తరువాత చేసినా ఫరవాలేదు. రెండు నెలలు పోయి చేసినా ఫరవాలేదు. సెలక్టు కమిటీ వేసిగాని జాగ్రత్తగా డిస్కషనంతా కూర్చొబెట్టి వాళ్ళకో ఆర్డినేషన్‌తో చేసిన తరువాత వచ్చే అసెంబ్లీలో పెట్టుకోవడానికి తప్పు ఏమి ఉన్నది. హర్రీగా చేసేదానికంటె అందరితో ఒప్పించి చేస్తే తప్పు ఏమి ఉన్నది?

Mr Deputy Speaker :—He had heard that point. He said he was not going to concede.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—పాత డేట్ నుంచి తీసుకుంటున్నాము ఈ బిల్లును. ఒక నెలపోయినా అయినా తీసుకురావచ్చునుగదా?

శ్రీ జి. వెంకటరెడ్డి :—మనం బిల్లు పోస్టుపోన్ చేస్తాము అనేండి. As per the High Court judgment the Government must be in a position to repay the amount or they must go in appeal or they must bring in legislation like this. So, there is no question of postponing this amendment.

Mr. Deputy Speaker :—What Mr. Govind Rao wanted was that the House should sit again on the 2nd.....

Sri K. Vijayabhaskara Reddy :—When was the Bill notified, Sir?

Mr. Deputy Speaker :—His request is, for two days let us thrash out some of the points...

శ్రీ టి వి. రాఘవులు :—రాజేశ్వరరావుగారు, అపోజిషన్ సభ్యులు చెప్పినది-సావకాశంగా బాగా ఆలోచిద్దాము. సమగ్రంగా ఆలోచించినట్లయితే హైకోర్టులో దానికి చిక్కులు రాకుండా ఉంటాయేమో అన్నారు. అటువంటి జాగ్రత ఈ ప్రక్కన ఉన్నటువంటి మాకు కూడా ఉన్నది త్రికరణ శుద్ధిగా వారు ఎట్లా అయితే ఆలోచన చేయాలి అనుకుంటున్నారో అలాగే మేము కూడ చేస్తున్నామనేది మరచిపోకూడదు. మానవుడు అయిన తరువాత ఎంత లా మేకరు అయినా సరే యిన్‌ఫాలిబిలిటి మాత్రం క్లెయిమ్ చేయలేరు. మీరు కాదు. మన అసెంబ్లికూడ క్లెయిమ్ చేయకూడదు అసెంబ్లిలో చేయడం తరువాత అది ఆచరణలో, అనుభవంలోగాని పొరపాట్లు వచ్చినట్లయితే అమెండ్ చేసుకోవడం అనేది ప్రపంచం అంతా యున్నది. హ్యూమన్ బ్రెయిన్ అనేది అన్ని కన్‌సెన్‌జెన్‌సిస్‌కు. ప్రొవైడ్ చేసే తెలివి ఉండదు, లా మేకింగ్ ప్రాసెస్‌తోనే యున్నది. ఆ కారణం చేత చేయాలిఅంటే ఎప్పుడూఆలోచించూ కుంటూ ఆ దృష్టితో ఉంటాము తప్ప చేయడం అనేది ఉండదు. ప్రొసీడ్ అవడం అనేద ఉండదు. ఇది సింపుల్ అమెండ్‌మెంటు. రెండు సార్లు మనకు వచ్చిన యిబ్బందుల దృష్ట్యా చేయవలసి వచ్చినది. దీనిని తప్పకుండా చేయాలి.

డా. టి.వి. ఎస్. చలపతిరావు :—నాకు ఒక సందేహం యున్నది.1963 లో నేరం చేయనటువంటి వానికి రెట్రాస్‌పెక్టివ్ చేసినందువల్ల అతను నేరం చేయబడినట్లుగా he is deemed to have committed the offence, while acco-ording to the old Act which is annulled by the High Court he has not committed any offence. Therefore, it goes against the principles of natural justice. మూడు పేజిలు ఉన్నది. చదువుతుంటే నాకు తలనొప్పివస్తున్నది. ఇందాకనుంచి జాగ్రత్తగా వింటే తలనొప్పి పోతుందేమో అనుకొన్నాను. తలనొప్పి తగ్గకపోగా యింకా యింక్రీజ్ అవుతున్నది. దీని ఏజెంట్స్ ఒక మెమొరాండం యిచ్చారు. దాని ప్రకారం యింకా కాంప్లికేషన్ యున్నది. ఆ కాంప్లికేషన్ వారు ఆబ్జెక్ట్సులో చెప్పారు. ఒక కోటి రూపాయలు చెల్లని చట్టం క్రింద వసూలు చేశారు. ఆ కోటి రూపాయలు తిరిగి యివ్వకుండా ఉండడానికి ఈ చట్టం యిప్పుడు సవరణ తీసుకువస్తున్నారు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—చెల్లని చట్టం కాదు. ఆ నాడు ఉన్న చట్ట ప్రకారం చేశారు.

డా. టి. వి. ఎస్. చలపతిరావు :— ఈ కోటి రూపాయలు తిరిగి యిచ్చినట్లయితే ప్రభుత్వ బొక్కసానికి యిప్పుడు ఉన్న ఆర్థిక చిక్కులలో

యింకా నష్టం వస్తుంది. కనుక ఈ సవరణ తీసుకువస్తున్నాము అని వారు ఆబ్జెక్ట్సులో చెప్పారు. ఎప్పుడైతే హైకోర్టు తీర్పు వచ్చినదో, 63 అక్టోబరులో నాకు యివ్వవలసిన లయబిలిటి ఉన్నది కనుక మమ్ములనందరిని రిఫండ్ చేయమని మా ప్రిన్సిపాల్స్ అంతా మేము యిచ్చిన అడ్వాన్సులో నుంచి మినహాయించుకొన్నారు. మేము రెండు విధాల నష్టం అయిపోయినాము. క్రాప్ ఆఫ్ లిటిగేషన్ పెరుగుతోంది. కలర్‌ఫుల్ లెజిస్లేషన్ అని వారు వాదిస్తున్నారు. ఇది ఫైనాన్స్ బిల్లు, డబ్బు రాబట్టుకోడానికి వారికి యాన్‌క్షయిటి యున్నది. మేము తక్కువ సంఖ్యలో ఉన్నా, ఎక్కువ సంఖ్యలో ఉన్నా వారితో సహకరించాలి. డబ్బు లేకుండా చేస్తే పరిపాలన సాగదు. రాఘవులుగారు చెప్పారు. అటు ప్రక్క కూర్చొన్నవారు కూడ మళ్ళీ హైకోర్టులో రిట్ పడకుండా ఉండాలని మేము జాగ్రత్తగా చేస్తున్నాము అన్నారు. ఇది సెలక్టు కమిటీకి రిఫర్ చేసి, ఆ సెలక్టు కమిటీకి అడ్వకేట్ జనరల్‌గారిని ఆహ్వానించాలి. సేల్స్‌టాక్స్ ఒకసారి ట్రిబ్యునల్ కొట్టివేసినది. హైకోర్టు కొట్టివేసినది. దాని మీద మళ్ళీ సవరణ వస్తే మళ్ళీ హైకోర్టు కొట్టి వేసినది. మళ్ళీ యిప్పాళ తొందరపాటుతో చేస్తే హైకోర్టు కొట్టి వేసినట్లయితే దీనివల్ల ప్రభుత్వానికి వచ్చే లాభం లేదు

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—ఇన్ని సార్లు మనం చేసిన తరువాత హైకోర్టు కొట్టివేస్తే ఏమి ఉంటుంది They are normal things that go on.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—65 లో అట్లాగే అనుకున్నాము. 68 లో అట్లాగే అనుకొన్నాము ప్రతిసారి Unless Government are satisfied that it is within the four corners of law they should not bring in such a Bill. They were satisfied, the Law Department was satisfied. Still what is the result ? Will the Government guarantee that it will not be struck down ? ఇప్పుడు వారే చెపుతున్నారు.... ...

Sri K. Vijaya Bhaskara Reddy :— Are you going to give a guarantee that after what all you said it is going to be allowed. If a person by an enactment has certain rights, and if he feels that they are not properly looked after by us, we have provided for appeals and revisions and all that. We want every person to take advantage of that.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—మూడు దెబ్బలు తిని ఉన్నాము. కనుక యిప్పుడు ఎవరు గ్యారంటి యిస్తారు ? హైకోర్టు ఏమి చేస్తుందో ఎవరూ గ్యారంటి యివ్వలేరు పోనీ మీరు గ్యారంటి యిస్తారా హైకోర్టు కొట్టివేయదని ? మంత్రిగారు 'మీరు గ్యారంటీ యిస్తారా ?' అంటున్నారు వారు గ్యారంటీ యిస్తారా 'యీసారి కొట్టివేయదు' అని. చెప్పమనండి. ఈ ఏడేళ్ళలో ప్రిన్సిపాల్స్ ఎంతమంది చచ్చిపోయారో. ఏజెంట్స్ ఎంతమంది చచ్చిపోయారో....వారి ఎకౌంట్ వున్నదో లేదో, ఎందుకు యీ విధంగా చేయడం ? లిటిగేషన్ లెజిస్లేషన్ చేయడమెందుకు? Apart from litigation దీనివలన ఏడేళ్ల

వెనక్కుపోతున్నాం. అందువలన నేను మనవిచేసేదేమంటే ఎడిషనల్ లాండ్ రెవిన్యూ పెట్టినప్పుడు ఎట్లా చేశామో, ఆవిధంగానే యిప్పుడు కూడా.... ...

Sri K. Vijaya Bhaskara Reddy:—Is it general discussion? Let individual hon. Members give suggestions on this. The point of order has been ruled out.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :— దీనినొక ప్రిస్టేజ్ కొశ్చన్‌గా తీసుకోకండి. ప్రతిపక్షంవారు దీనినొక అబ్‌స్ట్రక్షన్ టాక్టిక్స్‌గా వాడుతున్నారనుకోకండి. కోటి కాకపోతే, నాలుగు కోట్లు కావాలనుకున్నా, కాన్‌స్టిట్యూషన్‌కు బద్ధమైన చట్టాన్ని తీసుకురండి. మేము పట్టినకుందేటికి మూడేకాళ్ళు అనకుండా దీనిని గూర్చి ఆలోచించండి అందుచేత, నేను మనవి చేసినట్టుగా, ప్రభుత్వంవారు యిప్పటికైనా ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. లేకపోతే, అప్పుడే వారు ఒక మెమొరాండంలో వ్రాశారు— It will be questioned as a colourfulable legislation.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—దయచేసి, మీ అభిప్రాయాలు ఏమైనావుంటే చెప్పండి.

Dr. T. V. S. Chalapathi Rao :—We do not want to be a party to this kind of hasty legislation, ill-thought of legislation, which is going to involve Government as well as the State in endless litigation. What useful purpose will be served?

Mr. Deputy Speaker :— Earlier, Mr. Buchirayudu and Mr. Govindarao made a reference and requested to extend the time.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు : —నేను లాయర్‌ను అయితే, లాయర్ లాగానే చెప్పేవాడిని. ఇది ఎంత హేస్టీ లెజిస్లేషనో గమనించవలసినదిగా చెబుతున్నాను.

Sri K. Vijayabhaskara Reddy :—An hon. Member cannot think of it. Just because somebody has given a memorandum he cannot say we have not taken care of all this. We have examined in detail, we have examined thoroughly and we have taken all steps.

Dr. T. V. S. Chalapathi Rao :—Have you not made a similar statement in 1965? Have you not made a similar statement in 1963. I was a member of the Select Committee, Sir, in 1963. We were satisfied then. The Advocate-General was also summoned on one occasion and we were assured that everything was in order even if the matter went to the Supreme Court. I was a member of the Select Committee then. I am making a statement of fact. What happened. Even your Tribunal has struck it down. So, why should we take up hasty legislation involving not only the Government but the unfortunate members who are producers and also the agents and that too for a period of 7 years.

Sri K. Vijayabhaskara Reddy :—On the basis of the information he has got from outside the House....

Dr. T. V. S. Chalapathi Rao :— My respectful submission to the Government is this. Let them not go ahead again on the assurance that they have rectified all the defects pointed out by the High Court. If they have done it well and good. We are not in a position to question it because I am myself not a lawyer. but I am satisfied, Sir that it is opposed to the principles of natural justice. జనన మరణాలలిస్టు తీయండి, ఎంతమంది ఏజెంట్సు, ప్రిన్సిపాల్స్ బ్రతికి వున్నారో, చనిపోయారో చూడండి. కోటి రూపాయిలు, ప్రభుత్వం వసూలు చేసిన దానిని — గ్రీడీగా మైజర్లీగా మేము పట్టుకోవడానికి యీ శాసనం చేస్తున్నాం అని చెప్పడం ఎంత అసహ్యంగా వుంటుందో ఆలోచించండి.

Sri P. Subbaiah :— Point of order. My point of order is totally different. It is this, Sir, pure, and simple. 1963 వ సంవత్సరంలో, ప్రిన్సిపల్ అంటే — రైతు, పది వేల రూపాయిలు....

Sri K. Vijayabhaskara Reddy :— It is a matter of detail. How is it a point of order.

Sri P. Subbaiah :— It is a constitutional point. It is clearly a violation of the constitution. I am arguing my case. Let him hear and rebut it. 63 వ సంవత్సరంలో పదివేలరూపాయిలు పైబడితేనే రైతు పన్ను చెల్లించాలి ఇప్పుడు ఈఅమెండు మెంటువలన, పదివేల రూపాయిలలోపల కూడా, ఆ రైతు ఎప్పటినుండి చెల్లించాలి? 63 నుంచి చెల్లించడు. చెల్లించకపోతే అది అఫెన్స్. అప్పటినుంచి, యీ ఆక్టు పాస్ అయినప్పటినుంచి అది అఫెన్స్. కాబట్టి.........

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— నేచురల్ జస్టిస్‌పైన ప్లీడ్ చేశారు చలపతి రావుగారు. మీరూ అదే పాయింట్ చెబుతున్నారు.

Sri P. Subbaiah :— I am reading it. 63 నుండి అతను చెల్లించలేదని చెప్పి, అది అఫెన్స్‌గా ట్రీట్ చేసి. అతనిపై కోర్టులో దాఖలు చేసి, చెల్లించకపోతే అతన్ని లోపల వేసే అధికారం వస్తున్నది గదా. అటువంటి అధికారం....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— ఆర్టికల్ 20 చదవండి.

Sri P. Subbaiah :— Please hear me. "Protection in respect of conviction for offences". I am now seeking protection.

"20 (1). No person shall be convicted of any offence except for violation of a law in force when at the time of the commission of the act charged as an offence nor is subject to a penalty greater then that which might have been inflicted under the law in force at the time o the commencement of the offence." So, Sir, the offence commences only after the commencement of the Act. In this particular case when has the Act come into force? When it has received the assent of the Governor only it has come into force. How can this Act empower the Government to collect it from 63 onwards? Is it not clearly violative of the Constitution. If you kindly see the Article, it is an offence earlier from 63 onwards.

Mr. Deputy Speaker :—The offence begins only when he violates the present amendment.

Sri P. Subbaiah :—That is correct.

Mr. Deputy Speaker :—The present amendment empowers the Government by legislation to take it as an offence from the earlier period . ...

Sri P. Subbaiah :—When is he violating ?

శ్రీ ఎ మాధవరావు :—వారికి ప్రాసిక్యూట్ చేసే అధికారం వుందా, లేదా ?

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—మాకు ఇంటులో ఇంటరెస్టు ఏమీ లేదండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఒక విషయం. లాండ్ రెవిన్యూ ఎన్‌ఫోర్స్ మెంట్ చట్టంలో కూడా—ఇంతవరకు కట్టినదాని లెక్కలు గాని, బాధ్యత గాని తెలితే మాఫీ చేస్తున్నాం అని గవర్నమెంట్ అప్పుడు ప్రకటించింది. దానిక్రింద, ఏడేళ్ళుగా బాకీ తేల్చలేదని చెప్పడం, అది నేరం కాక ఏమి అవుతుంది ?

శ్రీ పి. సుబ్బయ్య :—నా పాయింట్ పూర్తి కాలేదు. ఇప్పుడు తమరు చెప్పినట్లుగా వీరు 63 నుండి 70 దాకా కట్టాలా ? లేకపోతే అది చట్టాన్ని ఉల్లంఘించటం అవుతుందా ? చట్టం పాసైనప్పటి నుంచీ అయితే ఫరవాలేదు. పది వేల పైవారు గట్టవలసినదే. లోపలవారు కట్టడానికి వీలు లేదు. ఈ అమెండుమెంటు తెస్తే పది వేల లోపలవారు కూడా కట్టాలి.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—చట్టములో ఆనాడు వుండే పరిస్థితిని కాదని యిప్పుడు ఏమీ క్రొత్తగా చేయడం లేదు. చట్ట ప్రకారం ఏమి జరిగిందో దానినే రీవాలిడేటు చేస్తున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య :—ఆనాడు పది వేల లోపల మినహాయింపు ఉన్నది కదా.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—We are reverting to the position of 1963. 1963 లో ఏ పరిస్థితులలో వసూలు చేశారో ఆ పరిస్థితులకంటే కొత్త కండిషన్సు ఏమీ యిప్పుడు మనం పెట్టడం లేదు.

శ్రీ ఎ. మాధవరావు :—హౌస్ ఆఫ్ కామన్సులో యీ క్వశ్చను వచ్చినప్పుడు రిట్రాస్పెక్టివ్ ఆపరేషను విషయం వచ్చినప్పుడు డీప్‌గా కన్సిడర్ చేయాలన్నారు.

Sri K. Vijayabhaskara Reddy :—Just because he has not gone through the whole process and he is going through that today, why should he press the government.

Mr. Deputy Speaker :—I gave my ruling on this very thing. You may not have been here.

శ్రీ పి. సుబ్బయ్య :— గోవిందరావుగారు యీ పాయింటును లేవనెత్తితే వేరే పాయింటాఫ్ ఆర్డరు వచ్చింది. ఈ పాయింటు పైన తమరు రూలింగు యిచ్చారు. కాని యీ పాయింటు నేను లేవనెత్తాను.

Mr. Deputy Speaker :—There is nothing irregular because they are regularising the old things which were struck down by the Court.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—20 (1) కి 14 కి యెందులో ఏమి వస్తుందో నాకు తెలియడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు యివ్వడానికి హక్కు ఉన్నది He is chargeable only on the day when he is asked to give.

Sri A. Madhava Rao :—The view expressed by the hon. Chair is liable to be reconsidered.

Mr. Deputy Speaker : -They are collecting from 1968 and they are demanding it to day. If they don't pay to day the offence begins.

Sri A. Madhava Rao :—The point is that restrospective effect cannot be given with regard to an offence

శ్రీ కె. గోవిందరావు :—ఆనాటినుండి యీనాటివరకూ చెల్లించలేదనుకోండి. అప్పుడు యాక్టు లేదు, ఇప్పుడు చెల్లించమని అడుగుతారు. లేకపోతే పెనాల్టి వేస్తారు, అతను చెల్లించకపోతే జైలు శిక్ష, పెనాల్టి రెండూకూడా వేస్తారు. ఇది తప్పు కాదా?

(Mr. Speaker in the Chair)

శ్రీ పి. సుబ్బయ్య :—ఆర్టికల్ 20 (1) ను వయొలేట్ చేస్తున్నది కాబట్టి యిది చెల్లదని నా వాదన. "No person shall be convicted of any offence except for violation of a law in force at the time of the commission of the act charged as an offence nor be subjected to a penalty greater than that which might have been inflicted under the law in force at the time of the commission of the offence." ఇక్కడ రెండు పాయింట్సు ఉన్నాయి. 1968లో పదివేల రూపాయలకు పైనటర్నోవరు వుంటేనే పన్ను కట్టాలి.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—అమెండుమెంటు చూచి చెప్పమనండి. We are not going to impose any new condition except as it existed in 1968.

శ్రీ పి. సుబ్బయ్య :—1968లో పదివేల రూపాయల పైనటర్నోవరు వున్నవారయితేనే పన్ను కట్టాలని వున్నది. ఆ లోపువారికి ఎగ్జంప్షను ఉన్నది. ఈ అమెండుమెంటు ఒప్పుకుంటే పదివేల రూపాయల లోపువారుకూడా కట్టాలి. అది 68 నుంచి కట్టాలి. కట్టకపోతే అతను నేరస్థుడుగా భావించబడతాడు. కాబట్టి, ఆర్టికల్ 20 (1) క్రింద వున్న ప్రొటెక్షను తీసేయకూడదు. It is clearly violative of Article 20 (1).

Mr. Speaker:—Government has come forward with this Bill on account of the decision of the High Court. Am I right?

Sri K. Vijayabhaskara Reddy :—Yes, Sir.

Mr. Speaker:—It is only to regu'arise the position. There is no point in trying to raise this issue now. When a similar Bill was passed last time in 1958, this particular question was raised. The same question was raised and I gave my ruling. If you want, I will get that ruling now itself. The question is whether they are going to give retrospective effect in respect of penal consequences.

The point is to see that an Act cannot have restiospec'ive effect so involve any penal consequences on any person. A number of authorities were quoted. This point was raised and discussed at length by this House and on the same issue ultimately I gave my rulling. Not one member but several members raised this issue. I will get that ruling. Is it on the same point that the High Court struck down? If the High Court has struck down on the same point there is no point in introducing the same again. It is not the amount that is concened. It is principle that is involved that we are concerned with. Irrespective of the amount, the principle involved iswhether we can give restrospective effect by imposing penal consequences That is the point. This point was raised and if I remember right. Supreme Court decisions were also quoted.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :—అందుకే హైకోర్టు కొట్టివేసినది.

మిస్టర్ స్పీకర్ :—ఆ సందర్భంలో హైకోర్టు డెసిషన్ను, సుప్రీం కోర్టు డెసిషన్ను చూడడం జరిగింది. దీనిని గురించే కాదు.

శ్రీ కె. గోవిందరావు :—ఇందాక తమరు లేరు, డిప్యూటీ స్పీకరు గారు ఉండగా ఒకటి మనవిచేసాను.

Mr. Speaker: -If the hon. Deputy Speaker has already given a ruling, do not put me to the necessity of again revising it. It won't be proper.

శ్రీ టి. పురుషోత్తమరావు :—డిప్యూటీ స్పీకరు ఇచ్చిన రూలింగ్ వీలు లేకపోతే ఇదివరకు రూలింగ్ ఇప్పుడు తెప్పించడం, ఇదంతా ఎందుకు ?

Mr Speaker :—On the point raised by Mr. P. Subbiah and Mr. K. Govinda Rao, is it ?

Sri K. Vijayabhaskara Reddy.—The hon. Deputy Speaker gave the ruling on the point of order raised by Mr. Rajeshwara Rao.

శ్రీ కె. గోవిందరావు :—1968 మార్చిలో బిల్లు మొదట తెచ్చారు. సీరియస్ అబ్జక్షన్ను ఉన్నాయని రాజ్యాంగాన్ని అఫెండ్ చేస్తుందని చెప్పిన తరువాత they changed the whole thing. రైతు డైరెక్టుగా ట్రాన్స్ అక్ట్ చేసిన దానికి ఏజెంటు ద్వారా ట్రాన్స్అక్టు చేసిన దానికి డిఫరెన్షియేట్ చేస్తూ

క్లాజు మార్చారు. That has gone to the Court. That has been struck down. Theymade certain observations. I have got a copy of the judgment.

Mr. Speaker :—I may tell you another thing. So far as hon· members are concerned, they heve got a right to say that particular is against the Constitution or against the decision of the High Court or Supreme Court. You can give a notice of amendment· The second thing is, if you ask me to decide on the legal posision, it is rather a complicated thing for the Speaker. We are only concerned with the point whether a Bill is admissible at all, according to the Rules. If the members of the legislature feel that a particular clause is against the spirit of the Constitution, you can give notice of an amendment. I suppose if it is passed like that again, the courts will have an opportunity to interfere.

Sri K. Govinda Rao :—We want to avoid that contingency. As and when they go to court of law and they strike down again, they want to give retrospective effect.

Mr. Speaker :—That is why the hon. members can certainly give notice of amendments. If the amendment is not accepted, here, and if that amendment is accepted in High Court, you succeed. Not here, But in some other place. On every clause to say whether it is in order or not, I think it is not the province of the Speaker. If you feel that a particular clause is illegal, give notice of an amendment. There is no question of your raising a point of order and the Speaker giving a ruling.

Sri K. Govinda Rao :—As an experienced lawyer, you can...

Mr. Speaker :—As an experienced lawyer, I never go through the clauses. It is not my province. I only see wether it is according to the rules for introduction of the Bill. That is all.

డా. టి. వి. ఎస్ చలపతిరావు:- 1968లో తమరు రూలింగ్ ఇచ్చినమాటనిజమే with a view to rectify the defects pointed out by the High Court in 1956· The Government proposes to offend the principles of natural justice. According to this, by making it retrospective a person is deemed to have committed an offence. Government in their objects say that there is a liability of Rs. 1 crore. To avoid this refund they are bringing this amendment.

Mr. Speaker:—I am not here to decide points of law. I am only concerned with the question of admissibility of introduction, whether they have violated the rules. Beyond that it is not for me to decide. Even the other day you raided a point as to whether the Presidential Order is in order or not. You said that it was unconstitutional. I am not here to decide constitutional points. You say it is not in order. I am not concerned with the Constitutional point. I am only concerned whether the Bill is introduced as per rules.

Dr. T.V.S. Chalapathi Rao : - When it goes a fourth time to the court, does it not reflect on the House which is presided by a great Speaker like you who is an eminent lawyer? That is why we are anxious.

Mr. Speaker:—Whatever the decision of the High Court might be, any number of times, it is not a reflection on the Speaker.

Dr. T.V.S.Chalapathi Rao:—Not on the Speaker alone. On the House also.

Sri K. Vijayabhaskara Reddy:—Not on any body.

Mr Speaker:—After all, there is nothing personal about it. The High Court may say you are right or they are right. It is all a question of interpretation of the law-

Sri K. Vijayabhaskara Reddy :—We see that in the Bills injustice is not done at any leve.

శ్రీ వై. వెంకటరావు :—హేస్టి లెజిస్లేషను, డిఫెక్టివ్ లేజిస్లేషను అని మళ్లీ స్ట్రయిక్ డౌన్ కాకుండా ఉండడానికి వీలుగా అడ్వకేటు జనరల్ అడ్వయిసు తీసుకుంటే బాగుంటుంది.

Mr. Speaker:— Generally either myself or anybody occupying the Chair do not take the rouble of going through the contents of the Bill. We are only concerned with the introduction· So far as the other things are concerned. if there is really a complicated thing. and if you raise a point and if you want me to honestly give a legal opinion, I must study the whole thing. The position of the government, is that because the High Court struck down the particlar section, amounts running to some crores of rupees are stuck up with some middle men.

Sri K. Govinda Rao :—It is stuck up with the government.

Mr Speaker :—With whom is the amount collected lying now?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—కొందరు పే చేశారు. కొందరు పే చేయలేదు.

Mr. Speaker :—Yesterday, you said that the amount is stuck up with the business people.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—కొంత వారి దగ్గరఉంది.

Mr. Speaker:—How much with the business people, approximately?

Sri K. Vijayabhaskara Reddy:—Approximately it may be Rs. 1 crore with the government and a similar amount with the businessmen.

Mr. Speaker: As per the High Court decision, this amount has been illegally collected. The position is that Rs. 1 crore is with the business people and another crore of rupees with the Government. Now the position is about the question of refunding it. It is a question

of refunding. If this Bill is not passed, Government have no right to keep that amount with them, nor have the business people.

Sri K. Vijayabhaskara Reddy :–It is collected from the business people.

శ్రీ ఎ మాధవరావు :—గవర్నమెంటు మామూలు వ్యక్తి కంటె ఎక్కువ కాదు. The position is that the top man from whom this amount has been exacted is deprived ; he cannot get back that amount ; it is impossible for him to get the amount refunded.

Sri Pragada Kotaiah :—This is an illegal act committed by this Government and they want to legalise the illegal act by passing this legislation. Is it good Government ?

Mr. Speaker :—In your opinion the Government is not good not only on this but on any other issue.

Sri Pragada Kotaiah :—Here it is a case where the Government have secured illegally the amount and the High Court has given a judgement. Now they want to legalise the illegal act by passing this legislation. Is there any justification for it ?

Sri K. Vijayabhaskara Reddy :—We are only acting with the power of the Legislature.

శ్రీ ప్రగడ కోటయ్య :—ఇల్లీగలుగా కలెక్టు చేశారనేది ఎస్టాబ్లిష్ అయినది. హైకోర్టు యిచ్చిన జడ్జిమెంటును యింప్లిమెంటు చేయడానికి ప్రయత్నం చేయాలి. We will have to pay immediately.

Mr. Speaker :—This is not the only legislation in which such things are being done. I just ask "What about Nationalisation of Banks Act ?

(Interruptions)

శ్రీ ప్రగడ కోటయ్య .—అనేకం జరిగాయి. ఎప్పటికప్పుడు వదలి పెడుతున్నాం. ఆ పొరపాట్లు సరిదిద్దలేకపోయినాము. సవరణలు యివ్వగలము. ఎవరు చూస్తారు ? We can give number of amendments, but who is to look after them ? ఇల్లీగలుగా వసూలు చేసిన దానిని లీగలైజు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరియైన మార్గంలో ఆలోచిద్దాము. ప్రాపరు ఫారంలో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు హేస్టీగా తీసుకు రావడం అన్యాయం. అందుకొరకు సమయం సలహా యివ్వడం న్యాయం. మేము సవరణలు తెచ్చినప్పటికి వారు కవరు చేస్తారు మేము ఎంత మంచి సవరణలు యిచ్చినప్పటికి ఏమి ప్రయోజనం ? వుయ్ కెన్ గివ్ నంబర్ ఆఫ్ అమెండ్‌మెంట్స్. బట్ హూ యీజ్ టు లుక్ ఆఫ్టర్ దెమ్

మిస్టర్ స్పీకర్ :—నా మట్టుకు నేను అనుకుంటాను నా అంత మంచి వాడు లేడని అనుకుంటాను. ఏమి ప్రయోజనం ? అందరూ అనుకోవాలి కదా ?

శ్రీ ప్రగడ కోటయ్య :—తమరు చెప్పినది వినడానికి సిద్ధముగా ఉన్నాను. తమరు దీని న్యాయం ఆలోచించండి. ఒకసారి 1963 లో ఒక చట్టం పాసు చేయడం జరిగింది. 1968 లో చెప్పాను. ప్రొసీడు అయినారు. దాని ఫలితం తెలిసినది. ఇప్పుడు మళ్లా హేస్టీగా ప్రొసీడు అవుతున్నారు.

శ్రీ టి. పురుషోత్తమరావు :— బ్యాంక్ నేషనలైజేషన్‌తో పోల్చి ఆలోచించవలసిన అవసరం ఏముంది ? న్యాయంగా ఉన్న సమస్య. ఒక వ్యక్తికి గాని రైతుకు గాని రిలేషన్ లేదు రైతుకు నష్టం అయ్యే పరిస్థితి లేదు. 1963 లో ఏదయితే అన్యాయం జరిగిందో దానిని చట్టబద్ధం చేయడానికి తెచ్చిన బిల్లు. దానిని నేషనలైజేషనుతో పోల్చడం ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ :—పోల్చడం పొరపాటు. ఈ విషయం గురించి మూడు నాలుగు రోజులు నా చాంబర్సులో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. 1968 లో...

శ్రీ ప్రగడ కోటయ్య :—అప్పుడు కూడా చాలా హేస్టీగా లాస్ట్ మినిట్‌లో తీసుకువచ్చారు.

మిస్టర్ స్పీకర్ :—ఆ విధముగా ఒక రోజు కాదు. చాలా డిస్కషను జరిగింది.

శ్రీ టి. పురుషోత్తమరావు :—డిస్కషను తరువాత సాధించినది ఏమిటి?

Mr. Speaker :--Last time for 3 or 4 days it was discussed they sat there and came to a decision. It is not for me to direct what the Government should do; it is for them.

Sri Y. Venkata Rao :—Why cannot they seek the advice of the Advocate General.

Sri K. Vijayabhaskara Reddy :—It is not a question of taking advice of Advocate General; we have oonsulted the legal experts; we have taken all precautions and come before the House.

Sri C. V. K. Rao :--The Advocate General may be asked to come to this House and explain the position. In 1963 they brought ; it out and it was being passed in 1968 ; it is amended and it may have been according to law and as such in order to be on the right side, with caution and judicial mind we may proceed with this Let the Government call the Advocate General and explain the position as to the implication of this. The Government has said " The High Court of Andhra Pradesh has recently struck down the provision in the amended section 11 in so far as it seeks to make the agent primarily liable as if the liability is independent of his representative character on the ground that it comes within the vires of Article 14

of the constitution and is discriminatory." That is the position which the Government has understood from the High Court's judgment and then the Government makes this observation· The High Court has however held that in so far as the agent's liability which is co-extensive with that of the principal is concerned section 11 is vaild. Now how far is that true? For the simple reason that the Government makes an observation we cannot take it that it has been read properly the judgment. Let the copy of the judgement be given and let the advocate General come here, and explain the position.

Sri K. Vijayabhaskara Reddy:—All these things have been discussed.

Sri C.V.K. Rao:—It has become a controversial piece of Legislation for the last 7 years After all the Government wants to avoid payment of one crore of rupees.

(At this stage the Speaker went into the proceedings o. the House when the provisions of the Bill were discussed at length during last session.)

Mr. Speaker :- Both Mr. Govinda Rao and Sri Ratnasabhapathi raised the same point "Failure to pay taxes involves penal consequences ; there is no doubt that The question is by giving retrospective effect to an Act failure to pay tax which was not an offence at that time, but an offence now would impose penal consequences . Failure to pay tax if it becomes due under the law and if any body fails to pay . is also criminal, etc." Whether retrospective effect can be given to a particular statute and then make a person liable for an offence which was not an offence at that point of time-all that was considered. It went on for 3 or 4 days; it was not decided on that day.

శ్రీ ఎ. మాధవరావు :—మేము పుస్తకాలు తీసుకువచ్చాము. ఫైనాన్షియల్ బిల్ రిట్రోయాక్ట్ ఆపరేషను చేయవచ్చునని సుప్రీమ్‌కోర్టు తీర్పువుంది. కాని రిట్రోయాక్ట్ పనిష్‌మెంట్సుకు డెసిషన్స్ వేరుగా వున్నవి.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—ఆ రోజున మేము ఇంటర్‌డ్యూస్ చేసినది పాస్ అయితే ఎట్లా వుండేదో. సభ్యుల సలహాలు తీసుకొని రీడ్రాఫ్ట్ చేసినందు వల్లనే యిది వచ్చినది,

శ్రీ ఎ. మాధవరావు :—పనిష్‌మెంటు రిట్రోయాక్ట్ వుండకూడదు అనే అభిప్రాయము వల్లనే ఆ రోజున వాయిదా పడినది అధ్యక్షా.

Mr. Speaker :—The same point was raised by the members. The next day for want of quorum the House could not decided this issue. Again there was discussion about other matters which were not connected with the Bill. But again the same point was raised, but nothing was decided ultimately. The Chief Minister also participated in the discussion.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—ఆ రోజున అంత చర్చ చేసి పాస్ చేసిన తరువాతనే ఇది కొట్టివేయబడింది. అందువల్ల దానిని దృష్టిలో పెట్టుకొని కొంచెము జాగ్రత్తగా స్టడీ చేస్తే మంచిది.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—మేము ఇంటర్‌డ్యూస్ చేసినది పాస్ అయితే ఎట్లా వుండేదో చర్చలో వచ్చిన పాయింట్సు మంచివి అని రీ-డ్రాఫ్ట్ చేయడం జరిగింది.

Mr Speaker :—With regard to retrospective effect of certain clauses which involve penal consequences-last time when this Bill was taken up that point was raised by the member. ( To the Chief Minister ) Can you enlighten us ?

Sri K. Brahmananda Reddy:—Even now there is no penalty ; for not having paid then, now there is no criminal penalty proposed.

Mr. Speaker:—The Chief Minister also agreed on the same day on the point raised by Mr. Govinda Rao so far as retrospective effect is concerned, he conceded that it will not made applicable to the people who had failed to pay previously, but only in future.

Sri A. Madhava Rao : -That is not found here in this present Bill, Sir.

Mr. Speaker :--On the point raised by Mr. Govinda Rao the Chief Minister conceded ; it is there in writing. Whatever it may be, on principle it is conceded. As far as I am able to see from the proceedings, on principle it is conceded, that it should not be applicable to acts of omission in the past. ( To Sri Madhava Rao ) You want that to be made clear ?

Sri A. Madhava Rao :—Yes.

శ్రీ కె. గోవిందరావు :—నేను ఒక పాయింట్ సబ్‌మిట్ చేస్తున్నాను. 68 లో ఈ బిల్లు మొదలు రావటం, మేము అబ్జెక్షన్స్ రెయిస్ చేసిన తరువాత ఒక అమెండ్‌మెంట్ తీసుకువచ్చారు. ఒకటి రెండు మార్పులు చేసి ఫైనల్‌గా అని పాస్ చేయటం జరిగింది. అప్పుడే దానిలో చిక్కులు వున్నాయని చెప్పాము. కోర్టుకు వెడితే అక్కడ వారు స్ట్రైక్ డౌన్ చేసారు. అప్పుడు కోర్టు వారు కొన్ని అబ్జర్వేషన్స్ చేశారు. దానిని బట్టి ఇప్పుడు ఈ బిల్లులో పెట్టారు. they made certain observations. " ..The amendment as can be ascertained from what took place in the Assembly before amendment of section 11 actually became law. . . . . originally it was intended to amend only the charging section 5 by adding proviso making dealers retrospectively liable to tax at the rate of 8 paise irrespective of the turnover ; no exception could therefore have been taken for that amendment if it had been enacted because it is always open to the Legislature to withdraw an exemption in respect of all or any of the dealers . . . . . " అని చెప్పారు. This is an observation which had been made by the Court ; this is not the issue at stake ; it is not fully discussed అంతకుముందు పాస్ చేసిన చట్టం సుప్రీం కోర్టుకు వెడితే అక్కడ కొట్టివేయటం వల్ల — it is not pursued because the main Act was struck down and therefore it was not pursued.

ఇప్పుడు దానిలో ఇచ్చిన అబ్జర్వేషన్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ బిల్లు తీసుకు వచ్చారు. ఇంతకు ముందు కన్సీడ్ చేసింది కూడా దానిలో ఇన్ కార్పొరేట్ చేయలేదు. The Government has lost two years of sales tax unnecessarily because of these mistakes. Why should the Government lose tax for some more years. తెలియక చేస్తే అదివేరు. కాని ఇది స్ట్రైక్ డౌన్ అవుతుంది. Please don't do it అని ఆ రోజు చెప్పము. కనుక ఇప్పుడు నేను చెప్పేది ఏమిటంటే Let us take a little time; let us sit down.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—దానికి చేయగలిగింది ఏమివున్నది? As far as that point is concerned, the Chief Minister has made it clear. This Legislature has power to re-validate the whole thing. All those points have been examined and we have taken care. ఇది కొట్టేస్తుం దేమో అంటే మనం ఎలా ప్రొవైడ్ చేయగలము? We have provided for appeals and revisions; they can go and avail of them అందువల్ల ఇప్పుడుండే పరిస్థితులను దృష్టిలో వుంచుకొని చేయవలసిన అవసరం వుందనే ఉద్దేశంతో ప్రవేశపెట్టాము. We have taken care to see all the aspects. మీరు అనుకొన్న ఇబ్బందులు లేవు. ఇంతకు ముందు కమిట్ అయిన వాటిని మీట్ అవుతాము.

Sri K. Govinda Rao :—In all humility, what is the harm for the Government if it is delayed by two days; They have lost tax for two years for making a wrong legislation.

Mr. Speaker :—I am only requesting to postpone and then consider. Postpone till June.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—జూన్‌వరకు ఎందుకు పోస్టుపోన్ చేయాలి?

Mr. Speaker :—To scrutinise the whole thing carefully.

Sri K. Vijayabhaskara Reddy:—The Bill was introduced in the House two or three months back; it was notified and every opportunity was given to everybody; there is no necessity for postponement again now. The implications are notified in the Bill itself.

శ్రీ కె. గోవిందరావు :—మా request ను ముఖ్యమంత్రిగారు consider చేయాలి. తెలిసి తెలిసి తప్పు చేస్తే ఎలా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—తప్పు ఏమీ లేదు.

శ్రీ కె. గోవిందరావు :—ముఖ్యమంత్రిగారు కొంత కన్‌సెషను ఇచ్చి సరయిన పద్ధతిలో చేయాలి. తెలిసి తప్పు చేస్తే ఎలాగ.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—తప్పులేదు. We pass legislation to the best of our judgment. సర్దుకోవాలి అంతేకాని భయపడి ఆపుచేద్దామంటే బాగుండదు. I request the members not to put any more obstacles but allow the passage of the bill.

శ్రీ కె. గోవిందరావు :—మేము అబ్జెక్షన్ పెట్టడంలేదు. మేము సజషన్సు ఇచ్చాము. మా రిక్వెస్టు ఏమంటే....

Dr. T. V. S. Chalapathi Rao :—We are only trying to see that ultimately it may not be again struck down by the High Court. If the Chief Minister mistakes that we are obstructing, he is misunderstanding us.

Mr. Speaker :—There is no necessity for anybody to misunderstand. They want postponement till tomorrow evening. They want to study the entire thing.

Sri K. Vijayabhaskara Reddy :—Sir, the Bill was notified.

Sri K. Brahmananda Reddy :—Tomorrow, we thought that there should not be any evening meeting the Bill has been before the public, before the Assembly members for quite a long time.

శ్రీ పి. సుబ్బయ్య :—ఒక విషయం ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నది రిట్రాస్పెక్టివ్‌గా ఉన్నవాటికి స్పిరిట్ ఇన్‌కార్పొరేట్ చేయలేదు. It has not been incorporated; if that is incorporated there is some meaning.

(The Hon. Speaker referred to the pendings on the previous occasion when discussion took place on this Bill.)

Mr. Speaker ;—Here we see—"on this issue members of the Communist Party led by Mr. Govinda Rao left the Assembly".

శ్రీ ఎ. మాధవరావు :—కోర్టులో చూచేది అక్క ......

Mr. Speaker :—I do not like every member asking questions and the Minister answering every member. This is the first reading; if you want to have discussion, I am not objecting. You can give suggestions.

శ్రీ కె. ప్రభాకరరావు :—ఏజంట్సు వచ్చి మెంబర్సుకు చెప్పేది మాకు సరయిన ఆపర్ట్యునిటీ ఫైనాన్స్ మినిస్టరు గాని ముఖ్యమంత్రి గాని ఇవ్వలేదు అంటున్నారు. అందుచేత ఒకసారి వారికి కూడా ఆపర్ట్యునిటి యిచ్చి ఏవిధంగా అడ్జస్టు చేస్తే బాగుంటుందో వారి సలహా కూడ తీసుకొని వారికి కొంతలో కొంత యినా హెల్ప్ చేయడానికి అవకాశం ఉంటుందేమో చూడమని కోరుతున్నాను. ఎందుకంటే విత్ రిట్రాస్పెక్ట్ ఎఫెక్టు కలెక్టు చేస్తామంటె ఎంతోమంది కొత్తవారు ఉన్నారు. హ్యూమన్ గ్రౌండ్సుతో ఆలోచించి రేపటికయినా పోస్టుపోను చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :—రెడ్డి వచ్చె మొదలుపెట్టు అనే సామెతగా ఉంది. రేపు సాయంత్రం వరకు పోస్టుపోను చేస్తే కొత్త ఆర్గ్యుమెంట్సు కొత్త మెరిట్స్ డిమెరిట్స్ రావచ్చు. లాస్ట్ టైము కూడ సేల్సుటాక్సు బిల్లు వస్తుంటే అప్పుడు కూడ ఇదే జరిగింది మళ్ళి బిల్లు అసెంబ్లికి రాగానే రేపు సర్ ఎల్లుండి సర్ 2-15 అయిపోయింది సర్ అంటే ఎలాగ ?

శ్రీ కె ప్రభాకరరావు : —వెంకటరెడ్డి గారు డిఫెండు చేయవచ్చు గాని విత్తనమును నాశనం చేయడం మంచిది కాదు. మొక్క అంటూ బ్రతికి ఉంటే కొమ్మ పోయినా కాయ అయినా కాస్తుంది.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు.— ఇదివరకు రైతు పయిన భారం పడకుండా చూస్తాం అని వెనకకు కూడ ముఖ్యమంత్రిగారు హామీపయిన చర తీసుకోము అని ఇప్పుడు ఇందులో సవరణ ప్రతిపాదిస్తే బాగుంటుంది.

శ్రీ ఎం. వీరరాఘవరావు:— తూర్పు గోదావరి జిల్లా నుంచి పశ్చిమ గోదావరి జిల్లానుంచి యం.యల్.ఎ. క్వార్టర్సుకు రిప్రజెంటేషన్సు వస్తున్నాయని వెంకటరెడ్డిగారు అంటున్నారు తక్కువ పండించేవారికి పన్నులు భారం మోసే వారికి యీ బాధ తెలుస్తుంది కాని మిగిలినవారికి తెలియదు. దయచేసి కొంచెం టయిము ఇప్పించండి ఏమి పోయింది.

Sri K. Brahmananda Reddy :- They have come and met me many times during the last six months. I have given a patient hearing; we have considered all aspects and come before the House.

శ్రీ కె. గోవిందరావు — ప్రభుత్వం యీ రకమయిన వైఖరి తీసుకోనడం విచారకరం. మేము అందరము క్రిందటిసారి దానిని ఓపెన్‌గా కాన్‌స్టిట్యూషనును అమెండు చేసే క్లాజు నుంచి విడిగా ఉంచడం వలన వచ్చే సమస్యలు తమ దృష్టికి తెచ్చి అది యీ రకంగా పంపిస్తే తప్పకుండా కోర్టుకు పోతుందని చెప్పాము, మార్పులు చేశాము. ఆ మార్పులు సరిగా లేవని కోర్టు కొట్టేసింది. అందువలన ఆ అబ్జర్ వేషన్సులో యీ బిల్లు పెట్టారు. ఇంతకుముందు స్టే ఆర్డరు ఇచ్చినదానిని ఆర్టికల్ 20 షడ్ చేస్తుందని చెప్పాము. ఆ ఇస్యూ మీద సుప్రీం కోర్టు స్టే ఆర్డరు యిచ్చారు. అటువంటి పరిస్థితిలో సుప్రీం కోర్టు స్టే ఆర్డరు ఇచ్చినదానిపయిన మళ్ళీ మనం తీసుకువచ్చి మేము చేసిన సూచనలు ప్రభుత్వం వినకుండా చేయడం మంచిది కాదు. ఇది సేల్సుటాక్సుకు సంబంధించింది అసలు యీ సేల్సుటాక్సు ఎందుకుండాలనేది నా పాయింట్. రెండు సంవత్సరాలు ఇప్పటికేపోయినాయనిమనవిచేస్తున్నాను. ఇక Sales taxకు సంబంధించినంతవరకు అసలు Sales tax ఎందుకు ఉండాలి అని ఒక point. ఎందుచేతనంటే మద్రాసులో రాజగోపాలాచారి Sales Tax Act పెట్టినప్పుడు, అప్పుడు prohibition introduce చేయడంవలన, ఆదాయము తగ్గింది కాబట్టి ఆ deficit ను తిరిగి recoup చేసుకోడానికిగాను ప్రత్యేకంగా ఈ Sales tax indirect taxation measure తీసుకువచ్చారు. అది తెచ్చినప్పుడు, మొట్టమొదట కొద్దిగానే పెట్టారు, instances కూడా తక్కువగానే వుండినవి. కాని, ఇప్పటికి వచ్చేసరికి 25, 30 ఏళ్ళలో క్రమంగా మన నిత్య జీవితంలో వాడుకొనేటటువంటి ప్రతి వస్తువు, బియ్యం మొదలుకొని blade వరకు, pencil వరకు, కాగితంవరకు ఒకటి వదలకుండా ప్రతిదానిమీద sales tax తీసుకువచ్చి పెట్టడం జరిగింది. అయితేమొట్టమొదట ఏకారణంవల్లనైతేఅనగాprohibition సమస్యవల్ల indirect taxation పెట్టామో ఆ prohibition అనేద ఇప్పుడు రద్దు చేశాము. ఇప్పుడు 20, 30 కోట్ల రూపాయలు అదనంగా రాబడి వస్తుంది. అటువంటప్పుడు ఈ sales tax ఇంత విపరీతంగా ప్రతిదానిమీద వేయవలసిన అవసరం లేదు. మనం వేస్తున్నటువంటి sales tax ఏ dealer మీదనో వేస్తున్నామని అనుకోవడం పొరపాటు. ఇది consumer మీదే పడుతున్నది. నిత్యజీవితావసరాలకోసం బజారుకు వెళ్ళేటటువంటి consumer మీద పడుతున్నది. దీన్నిగురించి sales tax

Advisory Committee లో మేము కొన్ని suggestions చేశాము. అదేమిటంటే, అయ్యా prohibition పోతున్నది, మనకు ఆదాయము వస్తున్నది, కనుక మీరు కొంచెము న్యాయమైన పద్ధతులలో ఆలోచించండి, దీనివలన ఎక్కువ ఇబ్బందులు కలుగుతున్నాయి ప్రజలకు కాబట్టి కనీసం మానవుడు తినేటటువంటి బియ్యంపైన, ఆహారంపైన మీరు తీసివేయడం మంచిదని చెప్పాము. Sales Tax Act తీసివేయడం మంచిదనే నా ఉద్దేశము. ఒకవేళ అది సాధ్యం కాకపోతే మానవుడు ప్రతిరోజు తినేటటువంటి బియ్యం కట్టెలు ఇట్లాంటి అత్యవసరమైన, పేదవాడు వాడుకొనేవి ఏవైతే ఉన్నాయో వాటిపైన ఇది తొలగించడమో, తగ్గించడమో చేయండని request చేశాము. ప్రభుత్వము దీనిని ఆలోచిస్తామని అన్నారు. ఈ బిల్లులో మాత్రం అది కన్పించడంలేదు బెల్లంమీద పూర్వం ఉన్న 3 పైసలను 5 పైసలు చేయడం మాత్రం కనిపించింది గాని ఉన్నదానిపైన తగ్గించడం మాత్రం కనిపించడంలేదు. అంతేకాదు, పదివేలు turn over limit ఇప్పుడు అది ఇందులో తీసివేశాము అంటున్నారు. ఈ turn over limit పెంచండి. దీనిని 25 వేలు, 30 వేలు చేయడం న్యాయం. ఎందుచేతనంటే ఒక చిన్న వర్తకుడు రోజుకు ఒక బియ్యం బస్తా అమ్మితే, అతని turn over మొత్తం సంవత్సరానికి ఎంత వస్తుందో చెప్పండి. రోజుకు ఒక వంద రూపాయల చొప్పున లెక్కవేస్తే, turn over limit అనేక రెట్లు ఎక్కువ అయిపోతుంది. కాబట్టి ధరలు 5, 6 రెట్లు పెరిగిపోయిన ఈ సందర్భంలో turn over limit మీద పెంచండి అంటే, కొండనాలుకకు మందు వేస్తే అసలు నాలుక ఊడిపోయింది అన్నట్లుగా. ఇప్పుడు జరిగిందేమిటంటే, అప్పటికి ఇప్పటికి ధరలు5 రెట్లు పెరిగినాయి. కనుక ఈ పదివేలు turn over limit ను పెంచండి, పాతికవేలో, 30 వేలో చేయండి అంటే, ఆదేమీ చేయకుండా ఇదివరకు ఉన్నది కూడా లేకుండా, ఒక చిన్న కిల్లీ కొట్టు పెట్టుకొని బ్రతికేవాడిమీద కూడా వేసి Sales Tax Officer వాడిని కూడా గట్టిగా పీడించేటటువంటి పరిస్థితులు ఏర్పడినాయి. కాబట్టి దీనిని సవరించండి అని Sales Tax Advisory Board లో చెప్పాము. ఆ Sales Tax Advisory Board functions కూడా చెప్పాలి. నేను ఇప్పటికి 2 సంవత్సరాల నుంచి అందులో ఉంటున్నాను. నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు ఇప్పటివరకు అది రెండేనార్లు meet అయింది. కనీసం 2, 3 నెలలకొకసారైనా meeting పెట్టుకొని ఈ కష్టసుఖాలు ఏమిటి అనే పద్ధతిలో ఉంటే ఉపయోగంగాని లేకపోతే అది తీసివేయం చాలా మంచిది. అంతేకాదు, ఇప్పుడు ఈ బిల్లు విషయంలో ఇది Sales Tax Advisory Board లో పెట్టి అక్కడ కూడ ఉన్నటువంటి traders, representatives గాని ఇతరులుగాని, ఇంకా కొందరు శాసనసభ్యులుగా ఉన్నవారిని, వీరందరి యొక్క సలహాలు తీసుకొని, అయ్యా! ఇది రెండుసార్లు ఈ విధంగా పోయింది, దీనిమీద ఏమిచేస్తాము అని కనీసం వారి సలహాలు తీసుకొనేటటువంటి కనీస మర్యాదలు కూడా పాటించకుండా ఏదో తీసుకువచ్చారు, పెట్టారు. దేనిని చూచిపెట్టారు, Judgement లో ఉన్న reservations బట్టి ఇది పెట్టారా?

ఆ Judgement లో article 20 ని offend చేస్తున్నటువంటి provisions ఉన్నాయి అనేటటువంటి విషయం అసలు ఇందులో touch చేయలేదు. అసలు ఇది Supreme Court లో stay క్రింద ఉన్నది అటువంటిది తెచ్చిపెట్టారు. దీనిని తెచ్చిపెట్టి మమ్ములను ఏలాగో pass చేయండని అంటున్నారు. ఈ పావు గంటలో పోనీ మేము ఒకమాట అడుగుతున్నాము, చెప్పమనండి. రైతుకు ఏ రకమైన పరిస్థితులలోను principal పైన ఏ సందర్భంలోను పడదని ఒకమాట హామీ ఇవ్వమనండి, ఇందులో principal ఉన్నచోట ఆ మాట తీసివేయమనండి, నేను ఒప్పుకొంటాను. 12 ఏళ్ళ క్రితం ఒకతను వసూలు చేశాడు. చేశాడో, చేయలేదో, ఎట్లాగో జరిగిపోయింది; ఆ 12 ఏళ్ళ క్రితం చేసినవాడు ఇప్పుడు దివాళా అయిపోయినాడు అనుకోండి ఇప్పుడు ఏమిచేయదలచుకొన్నారు. మీరు. ఇప్పుడు ఈ బిల్లు pass అయిపోతూనే 1st April నుంచి, ఆ 12 ఏళ్ళ క్రితం ఆ మనిషి అడ్రసును పట్టుకొని నీవు ఇస్తావా లేదా అంటారా? నాకు ఏమి తెలదంటాడు. వెంటనే రైతు మీద పడతారు. ఇది ఈ Act అంటె. అందువల్ల ఇప్పుడుదీనివల్లజరిగేది ఏమిటంటె,ఎవరైనాటకరు చెల్లించక పోవచ్చు, వెంటనే వెళ్ళి principal మీద పడతాడు, అందువల్ల ఆ హామీ ఇవ్వండి. ఇందులో principal అనేమాట ఎక్కడవస్తే అక్కడ అది తీసివేస్తామని చెప్పండి penalty గాని, శిక్షలుగాని ఎక్కడ ఈ dealer అనేటటువంటి దానికి రానివ్వము అనేటటువంటి హామీ ఒకటి ఇవ్వండి. ఇప్పుడు చూడండి, page 12 లో dealer ఎవరు అంటె రైతుఅట. విజయభాస్కరరెడ్డిగారేమో చాలా సదుద్దేశంతో చేస్తున్నారు. నాకు తెలుసు కాని ఇది వారి మనస్సులో ఉంటుంది. ఈ Act ఏమో print అయి అక్కడికి వెళ్ళిన తరువాత Department వారు అమలు జరుపుతారు. Page 12 of the main Act, Explanation 2 చూడండి ఏమున్నదో.

" Where a grower of agricultural or horticultural produce sells such produce grown by himself or grown or any land in which he has interest whether as a owner, residuary, mortgagee, tenant or otherwise in a farm different from one in which it was produced after subjectiong it to any physical, chemical or any process other than mere cleaning, grading or storage, he shall be deemed to be a dealerfor the purpose of the Act." అంటె దీని అర్థం ఏమిటి. చెరుకు process అంతా కూడా manufacturing process క్రింద అంటె చెరుకు రసం అది ఆ రసం రూపములో ఉండదు. It becomes solid, దానివల్ల ఏమి జరుగుతుంది, becomes a dealer. What do you say about this explanation ? కాబట్టి మీరు ప్రతి రైతు dealer ఈ dealer మీద నేను punish చేస్తాను. 12 ఏళ్ల క్రితం చెయ్యని దానికి, చేసిన దానికి నీవు చేసినావు అనుకొని నిన్ను మేము జైలులో పెడతాము అని, this is the summary of the whole Act in one word. ఇంత draconic గా పోతే చాలా కష్టమండి. మీరు ప్రజలమీద ఆధారపడి వున్నారు, మేము ప్రజలమీద ఆధారపడి వున్నాము. వారి సానుభూతి మనకు కావాలి. ప్రజలందరము

ఒక న్యాయమైన పద్ధతిలో పొయ్యేటట్లు వుండాలి ప్రతి రైతు dealer అనే definition దీంట్లో యిచ్చారు. అసలు Act లో అది మాకు ఎక్కడా కన్పడదు విజయభాస్కరరెడ్డిగారు చేసిన magic చూడండి. ఈ explanation లో ఇది ఇక్కడ ఉన్నది ఈ బిల్లులో ఎక్కడకూడా మనకు కన్పడదు. కాబట్టి దీనిని ఏమనుకోవాలి। సాధారణంగా ఎవరికీ తెలియదు. explanation లో ఇక్కడ ఉన్నది కాబట్టి దీనిని బట్టి ఏమనుకోవాలి, అధ్యక్షా, ప్రతి ఒక రైతు dealer అవుతున్నాడు అనేటటువంటిది కనిపిస్తుంది. ప్రతి డీలర్ పైన మీరు పన్ను వేయటానికి అవకాశం వున్నది. వాడికి లైసెన్సువున్నా, లేకపోయినా అతడు డీలర్ అవుతున్నాడు అతడు ప్రిన్సిపల్. ఒక డీలర్ గాని, ఏజంట్ గాని చెల్లించకపోతే యీ యాక్టు పాస్ అయితే తప్పనిసరిగా అతనిమీద టాక్స్ పడటానికి అవకాశం వుంది. పీనల్ ప్రొవిజన్ అమలు జరిపి అతనిపై పెనాల్టీ వెయటమే కాకుండా శిక్షకూడ వేయటానికి అవకాశం వున్నది ఇది న్యాయమేనా అని అడుగుతున్నాను డీలర్ ఏమైనా మాకు అభ్యంతరం లేదుకాని ఇపుడు మీరు పాస్ చేసే యాక్ట్ ప్రకారం రైతులకు తప్పనిసరిగా హాని జరుగుతుంది కాబట్టి వీనిని మేము ప్రతిఘటించక తప్పదు రైతుమీద మేము ఏమీ చేయము అంటున్నారుగాని వారు చెప్పే మాటలు వేరు, యీ బిల్లులో వ్రాసేది వేరు. క్లాజు 2 చూడండి It offends Art. 19 (f) and (g). ఈ మినిమమ్ టరనోవర్ లిమిటెడ్ తీసివేస్తున్నాము అని చెబితే. It offends Art 19 (f) and (g). Does it not amount to hostile discrimination, Sir? మన రాష్ట్రంలో టొబాకో, మిర్చి, యింకా అనేకమైన ఎగ్రికల్చరల్ ప్రొడ్యూస్ వీటికి టర్నోవర్ లిమిటెడ్ తో సంబంధం లేకుండా యీ ఒక్కదానికే నేను యీ టర్నోవర్ లిమిట్ ఎంతఅవుతుంది అన్నది తీసివేస్తున్నాము అన్నంతమాత్రమున does it not amount to hostile discrimination, Sir ? I think, it does. But anyway, that is my opinion. I am not a lawyer. But, all the same that is a matter which will again go to Supreme Court. అది ఒక సమస్య. ఆర్టికల్ 19 ఎఫ్ అండ్ జి చూడండి ఇది మినిమమ్ టర్నోవర్ కు సంబంధించింది. ఆర్టికల్ 19 లో యీ విధంగా ఉంది. All citizens shall have the right to acquire, hold and dispose of property and in (g) to practise any profession or to carry on any occupation, trade or business. నీవు 12 పండ్ల క్రితం నుండి టాక్స్ చెల్లించవలసిన అవసరం వుంది అని చెప్పి, అతన్ని పీనలైజ్ చేయటం, అతనిపైన శిక్ష వేయటం చేసి అతనికి ట్రేడ్ చేసుకొనేటటువంటి అవకాశం లేకుండాచేసే పరిస్థితి యీ డ్రెకానిక్ ప్రొవిజన్ వల్ల జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరం కట్టు అనటం వేరు. 12 సం॥ల నుండి నీవు కడితేకట్టు లేకపోతే నీ పైన శిక్ష వేస్తాము; పెనాల్టీ వేస్తాము అని చెబితే చిన్న చిన్న వ్యాపారం చేసుకొంటున్న రైతులు ఇతరులయొక్క పరిస్థితి ఏమిటి ? ఈ యాక్టు అమలుజరిపి వారిని 12 ఏండ్ల బకాయిలు చెల్లించమంటే వారు తమ ఆస్తులు అమ్మేయాలి. వాడికి కొంప ఉంటే, అది జప్తుచేసి అమ్మేసి మీరు వసూలు చేయవలసివుంటుంది. ఆ విధంగా 12 ఏండ్ల క్రితం నుండి వసూలుచేసే సమస్య

కాబట్టి ఆర్టికల్ 19 ప్రకారం అతనికి ఉన్న రైట్ పోతుందని మనవిచేస్తున్నాను. ప్రిన్సిపాల్ ది మెయిన్ రెస్పాన్స్‌బులిటీ యిందులోవుంది. అతనిపైన ఈ పీనల్ ప్రొవిజన్ అమలుజరిపి, ఎక్కడైన ఏజంట్ యివ్వకపోతే తప్పకుండా రైతుమీద పడటానికి సంపూర్ణమైన స్కోప్ ఇందులో ఉంది రైతులపై పడకుండా చేస్తామంటే మేము కొంతవరకు ఆలోచించటానికి, అర్థంచేసుకోనటానికి అభ్యంతరం లేదు. అది లేకుండా మేము ఎలాగో అలా పాస్ చేసుకొంటామనే పద్ధతితో ప్రభుత్వం వ్యవహరించటం సమంజసంకాదు; న్యాయంకాదు సక్రమమైన పద్ధతులలో లేని ఈ చట్టం రైతులమీద పడితే చాలా అల్లకల్లోలం వస్తుంది రైతులకు యీ గొడవ తెలియదు; ఈ చట్టంలో ఏమి పెడుతున్నారో తెలియదు అసలు ఈ మెయిన్ యాక్టులో ఏమి వున్నదో తెలియదు. నేను డీలర్‌ను అన్న సంగతి రైతులకు తెలియదు. వారందరికి తెలియపర్చండి. సుగర్ కేన్ ప్రొడ్యూస్ చేసె సెంటర్స్‌కు మీరు వచ్చి మీ అందరిని డీలర్స్‌గా వేస్తున్నాము; మీరు అంగీకరిస్తే పెడతాము అని అక్కడి రైతులకు చెప్పి, అందుకు ఆ రైతులందరు ఒప్పుకొంటే మాకు అభ్యంతరంలేదు ఎపుడూ విజయ భాస్కరరెడ్డిగారు చాలా రీజనబుల్‌గా కనిపిస్తారు. వారు యింత అన్‌రీజనేబుల్‌గా ఎలా అయినారో అర్థం కావటంలేదు. ప్రభుత్వం నెమ్మదిగా జాగ్రత్తగా ఆలోచించి మేము చెప్పిన సూచనలను గమనించి తదనుగుణంగా ఈ బిల్లును మార్చకపోతే, మళ్లీ తప్పుడు తడక చట్టం చేశామనే ఖ్యాతి మాత్రం మన గవర్నమెంటుకు మిగులుతుంది కాని ఈ చట్టం మాత్రం నిలుస్తుంది అని అనుకోవటం కల్ల అని చెబుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య.—అధ్యక్షా, ఇంప్లిమెంటేషన్ విషయంలో వచ్చే సాధకబాధకాలన్నీ అనుభవపూర్వకంగా గోవిందరావుగారు చెప్పారు. ఈ చర్చ సందర్భంలో దీనిని పైలట్ చేసేటటువంటి మంత్రిగారు యిచ్చేటటువంటి అస్యూరెన్సునుబట్టి యింప్లిమెంటేషన్ ఉండదు. ఇక్కడ హామీలన్నీ శాసనసభ నాలుగుగోడలమధ్యనే మిగిలిపోతాయి. అల్టిమేట్‌గా యిది ఏ రూపంలో అధికారుల చేతులలోకి వెడుతుందో దానినిబట్టి యింప్లిమెంటేషన్ ఉంటుంది. ఆ యింప్లిమెంటేషన్‌లో రాగల చిక్కులన్నీ వారు చెప్పారు. ఉదాహరణకు జరిగిన సందర్భాలు నేను మనవిచేస్తున్నాను. మన సేల్స్‌టాక్సు యాక్టులో హాండ్‌లూమ్‌మీద పన్ను లేదు. అని స్పష్టంగా చెప్పబడింది. అలా చెప్పబడి ఉన్నప్పటికీ ఇటీవల కొవ్వూరులో స్పెషల్ కమర్షియల్ టాక్సు ఆఫీసరు హాండ్‌లూమ్ క్లాత్ డీలర్స్‌కు అసెస్‌మెంట్ ఆర్డర్స్ పంపించారు. (Interruption) ఉన్నది. ఇంప్లిమెంటేషన్‌కు యిక్కడ చేసేటటువంటి మన అస్యూరెన్సుకు ఎలా తేడాలు ఉంటాయనే విషయం తమకు మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—డిస్క్రిమినేషన్ ఏమైనా ఉంటుందని మేము అమెండ్‌మెంట్‌లో అది పెట్టాము. If there is any doubt, the Government can clear it of.

శ్రీ ప్రగడ కోటయ్య:—ఆ డౌట్ క్లియర్ చేయడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు. చాల సంతోషం. నేను కాదని చెప్పడంలేదు. జాగరికి సంబంధించి నంతవరకు మీరు ప్రిన్సిపుల్ అంటే డీలర్. రైతు రాడు. అనేటటువంటి నిర్వచనం ఎక్కడా లేదు. అది రావడానికి వీలులేదు. అదే నేను స్పష్టంగా చెప్పగోరింది. ఇటీవలనే కొవ్వూరులో జరిగితే నేను దానికి తిరిగి రెవెన్యూబోర్డు మెంబరుగారికి వ్రాసుకోవలసి వచ్చినది. వ్రాసిన తరువాత వారు ఏదో కొంత పరిశీలనచేసి ఎసెస్ చేయడం సరికాదు. అది ఎగ్జంప్టెడ్ ఆర్టికల్. అని రావడానికి రెండు మూడు మాసములు పట్టింది. అది అయిపోయిన తరువాత, యిటీవల చీరాలలోనే డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసరుగారు హాండ్ లూమ్ సిల్క్ క్లాత్‌ను అసెస్ చేశారు. ఈ చట్టాన్ని తీసుకు వెళ్ళి చెపితే మాకు అది స్పష్టంగా లేదు ఇది ఎగ్జంప్టు అయిందో కాలేదో మాకు ఉన్న అధికారాల ప్రకారం మేము అసెస్ చేస్తాము, ఆ తరువాత మీ తంటాలు మీరు పడండి అని చెపితే దానిమీద గవర్నమెంటుకు వ్రాయవలసి వచ్చినది. వ్రాసిన తరువాత మూడు మాసాలు పట్టింది. సెక్రటేరియట్ లెవెల్‌నుంచి రెవెన్యూబోర్డుకు వెళ్ళడం, రెవెన్యూబోర్డునుంచి. ఆ మధ్యలో వరదలు వాగులు రావడం కారణం కావచ్చు, ఏ కారణం అయినాసరే తిరిగి రావడానికి మూడు మాసములు పట్టింది. అక్కడ ఉన్నటువంటి హాండ్ లూమ్ సిల్క్ క్లాత్ డీలర్ అందరికి నోటీసులు యిచ్చి వరుసగా అందరిని అసెస్ చేయడానికి ప్రయత్నంచేసి హైరెన్ చేసి ఎన్నో వ్యవహారాలు జరుపుతూ ఉన్నారు. జాగరి యిండస్ట్రీ అంటే —చిన్న రైతులు ఎకరం, అర ఎకరంలో వేసేవారు ఉంటారు. దానిని బెల్లంగా మార్పుచేయాలంటే కావలసిన అనేక వస్తువులు కొని బెల్లంగా మార్పు చేయవలసి వస్తుంది. అందువల్ల యితను యాక్చుయల్‌గా రైతా, లేకపోతే జాగరి మాన్యుఫాక్చర్ చేసేటప్పటికి ఆయిన డీలర్ అవుతున్నాడా కాదా అనేటటువంటిది ఆలోచించడానికి ప్రారంభంచేస్తే డెఫినిట్‌గా ప్రొడ్యూసర్ అంటే కేన్‌వరకు ప్రొడ్యూసర్‌కు పరిమితం అవుతుందిగాని ఎప్పుడైతే జాగరి ప్రొడ్యూస్ చేస్తాడో అప్పుడు అటోమాటిక్‌గా ఆయన ప్రొడ్యూసర్ కాడు. డీలర్ అవడం అనేటటువంటిది సర్వసాధారణం. ఈ విషయాలన్నీ యింప్లిమెంటేషన్‌లో ఏ విధంగా అమలు జరుగుతున్నాయి? చట్టాలు, మన ఆశయాలు చాల ఉదారంగా ఉండవచ్చు. మన లక్ష్యాలు చాల ఉదారంగా ఉండవచ్చు. కాని ఆ విధంగా అమలు జరుగుతూ యున్నదా? అమలు జరిగినప్పుడు ఎంత చిన్న వాళ్ళను ఏ విధంగా పీనలైజ్ చేస్తూ ఉన్నారు. ఈ పీనలైజ్ చేసినప్పుడు వెంటనే సంరక్షణ చేయడానికి ప్రభుత్వాలు ముందుకు వస్తున్నాయా అంటే లేదు అని మనవిచేస్తున్నాను. ఒక చిన్న కార్యక్రమాన్ని ఒక డిప్యూటీ కమర్షియల్ టాక్సు ఆఫీసరు తప్పిదంచేస్తే అది అటోమాటిక్‌గా యిక్కడికివచ్చి రెవెన్యూ బోర్డు ఫస్టు మెంబరుగారు చూచి క్లారిఫికేషన్ యిస్తే ఆ క్లారిఫికేషన్‌కూడ మాకు అందదు. మేము ఏదో యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చాము అంటారు. తీరా అక్కడికి వెడితే మాకేమి ఆర్డర్ రాలేదు. మీరు వెళ్ళి తెచ్చి చూపించండి అంటారు. నేను జాయింట్ సెక్రెటరీగారిని బ్రతిమాలి వారికి ఏమి యిచ్చారో

కాపి యివ్వండి. మేము తీసుకువెళ్ళి చూపిస్తాము అని చెబితే వారు దయతో యిస్తే దానిని తీసుకువెళ్ళి చూపించిన తరువాతగాని అవన్నీ విత్ డ్రా చేయలేదు. కాబట్టి మనం అనుకొన్నదానికి యింప్లిమెంటేషన్‌కు మామూలుగా మనం అనుకొనేదానికి చాల తేడా యున్నది. అందువల్ల మియర్ అస్యూరెన్స్ యిస్తే లాభంలేదు. పెనాల్టీస్ గురించి, మా ఉద్దేశ్యంకాదు అని ముఖ్యమంత్రిగారు చెప్పారు

మిస్టర్ స్పీకర్ :—గోవిందరావుగారు చెప్పిన విషయాన్ని గురించి డీలర్ డెఫినిషన్ చూడండి. అర ఎకరా, ఎకరం వేసుకొనే వారుకూడ బెల్లం చేసుకుంటే వారికి అప్లయి అవుతుంది అన్నారు. "Dealer means any person who carry on business of buying, selling, supplying or distributing goods directly or otherwise whether for cash or for deferred payment." వ్యాపారం చేసేవాడు అన్నమాట.

Sri A. Madhava Rao ;—The explanation, now the amendment is "For the purpose of this Sect on, the expression 'agent' shall have the meaning assigned to the expression 'dealer' in sub clause (4) of Clause (e).

Sri Pragada Kotaiah :—The explanation is there. Who is the dealer? ఏజంటుకుకూడ డీలర్ అనేటటువంటిది అన్వయిస్తుందని చెప్పారు. డీలరు అనేటటువంటివారు ఎవరు అన్నప్పుడు రైతుకూడ యిన్‌వాల్వు అవుతున్నాడు అని మనవి చేస్తున్నాను. "For the purpose of the section, the expression 'agent' shall have the meeting assigned to the expression 'dealer' in sub clause (4) of clause (e)."

Mr. Speaker —That means they are not making a distinction. There is no difference between agent and a dealer so far as the explanation is concerned. So, if you treat the agent also as a dealer then what is the difinition of the dealer. Dealer means any person who carry on business of buying, selling, supplying or distributing the goods. Not the ryot.

Please also read the explanation two.

శ్రీ ప్రగడ కోటయ్య :—స్మాల్ అగ్రికల్చరిస్ట్ కేన్ గ్రో చేస్తారు. కేన్ కేన్‌గా విడుదల చేయడంలేదు. ఆయన పెనం పెడుతున్నాడు. దానికి కొన్ని కెమికల్స్ తీసుకువస్తున్నాడు. ట్రాన్స్‌ఫారమ్ చేస్తున్నాడు. కేన్‌నంతా బెల్లంగా ట్రాన్స్‌ఫారమ్ చేసి he will be selling that or he will be distributing that or he will be supplying to the another agent. He is also termed as a dealer. Therefore, every agriculturist growing cane and converting it into jaggary is being termed as a dealer. Therefore he comes under the provisions of this Act. రైతును మేము యిక్కడ ఎగ్జంప్ట్ చేశాము. డీలర్‌కుమాత్రం వర్తిస్తుంది అని బాహాటంగా చెప్పేటటువంటిది ఊరికే ప్రచారం కోసం చెప్పేటటువంటి మాటగాని యాక్చువల్‌గా ఇంప్లిమెంటేషన్‌లో ప్రతి రైతుకూడ యిందులో ఇన్‌వాల్వ్ అవుతున్నాడు. రైతుమీదనే సరాసరిగా

అమలు జరుపబడుతుందనేమాట చెపుతున్నాను. He cannot be avoided. ఏ కమర్షియల్ టాక్స్ అఫీసర్ దగ్గరకు వెళ్ళినా జరగబోయేటటువంటి పని అది. అందువల్ల చివరికి యీ విధంగా మనం ప్రొడ్యూసర్ ను ఇన్ వాల్వ్ చేయడం న్యాయమా ? సరాసరి డీలర్ ను చేయండి లేకపోతే డీలర్ అనేవానికి డెఫినిషన్ మార్చండి. Atleast to the manufacture of jaggery and selling it. అంత వరకు మినహాయించండి. జాగరిని విడుదల చేసేటటువంటివారు డీలర్స్ కావచ్చు. Who is a producer of cane and converts into jaggary need not be termed as a dealer. Atleast to that if the Government agrees, there may not be any difficulty for the agriculturist. అది ముఖ్యమైనది. దానికి సంబంధించి వారిక్కడ ఏమీ చెప్పడంలేదు. ఇక్కడకు తీసుకువచ్చి — 'agent అంటే dealer తో సమానం' అన్నారు. Dealer అంటే ఒకచోట ఒకటేమో చెప్పారు. ప్రిన్సిపల్ ఆక్టును మా ఎదుట పెట్టి, సెక్షన్స్ ను పెట్టి దానికి సంబంధించిన వన్నీ మాకు ఇస్తే ఏ ఏ సవరణలు చేస్తున్నారో మాకు అర్థమవుతుంది. Kindly don't involve the producer who converts his cane into jaggary.

Sri A. Madhava Rao:— I would like to submit few points' There are two points to be considered. "No court shall enforce any decree or order directing the refund of any such ta·". "from claiming refund of any tax paid by him in excess of the amount due from him by way of tax under the principal Act as amended by this Act." This clause prevents him even from claiming the amount for which he is legitimately entitled to· It is for these things we are exercising our powers? Then, "no suit or other proceedings shall be maintained or continued in any court or before any authority for refund of any such tax". What is this? Is it the way that the democracy is to function? No belief in the Courts? Then, according to proviso 11, instead from the agent, what right is there to collect from the principal and because it is statutory body we are entitled to do we are doing it. Other thing is that section (2) shall be deemed to have come into force on first August, 1963· What happened to the Limitation Act? Now all these vested rights have been created and you want to circumwent the enture legal world for the sake of the liability being cast upon you to pay one crore rupees. The Hon· Minister said that Rs. 1 crore has to be collected from the merchants and Rs. 1 crore has to be paid by the Gove rnment, In the statement of objects and reasons, it has been stated that only Rs. 1 crore has to be paid by the Government. To escape that liability, the Government is coming like this· Now, when the obligation is cast upon them to pay the amount by a reason of court of law, are we not boundfor law. Depriving them to go to court of law is some thing reprehensible. As a matter of fact, the hon. Speaker knows that recently in Colombo, all the Jurists have combined and held a conference where it has been stated that this sort of things should never be allowed which is anti-national and anti democratic. Therefore we should not allow this kind of things in this matter.

Thank you Sir,

శ్రీ కె. బుచ్చిరాయుడు :— అధ్యక్షా, ప్రభుత్వంవారు వసూలు చేసే కోటి రూపాయలు — రిఫండ్ చేయడానికి కష్టమని తెచ్చే బిల్లుగా వున్నది యిది. దీని

ద్వారా రైతులను బాధపెట్టవద్దని కోరుతున్నాను. First selling stage లో దీనిని వసూలు చేయకూడదని డెఫనిట్ గా పెట్టాలి. అది లేకపోతే అక్కడ రైతునుండి రేపు డీలర్సు, గవర్నమెంటు ఆఫీసర్సు అందరూ కలిసి వసూలుచేస్తారు. Sugar cane Act implementation విషయంలో ప్రత్యక్షంగా దీనిని మేము చూశాము అందుచేత, ఇక్కడకూడా చాలా vague గా వున్నది ఇక్కడమాత్రం స్పష్టంగా చెప్పకపోతే రైతును చాలా కష్టపెట్టినవారవుతారని మనవి చేస్తున్నాను.

శ్రీ కె విజయభాస్కరరెడ్డి :—అధ్యక్షా, దీనినిగురించి ఎక్కువగా చెప్ప వలసిన అవసరం లేదు. గతసారి మూడురోజులు చర్చించినప్పుడు గౌరవ సభ్యులు యిచ్చిన సలహాలను దృష్టిలోపెట్టుకునే మనం సవరించాము. కొట్టివేసినందువల్ల మనం ఎందుకు బాధపడవలసివున్నదో నాకు అర్థం కావడంలేదు. ఇందులో అన్ని విధాలుగానూ అవకాశం యిచ్చాము. అన్యాయం జరిగితే అప్పీలు చేసుకోడానికి అవకాశం యిచ్చాము; రివిజన్ కు అవకాశం యిచ్చాము; కోర్టుకు పోవడానికి అవకాశం ఇచ్చాము. దీనినిగురించి పెద్దగా ఆలోచించనక్కర లేదు. కొట్టివేయాలనే వుద్దేశంతో మనం చట్టాలు చేయం. దీనిని దృష్టిలోపెట్టుకునే, అన్ని జాగ్రత్తలూ తీసుకుని చేస్తున్నాం. కోర్టుకు పోయినప్పుడు యితర్రా జరిగితే దానినిగురించి బాధపడవలసినదేమీ లేదు. ఆనాడు వసూలుకాని రైతులనుండి వసూలు చేయాలనేది మా ఉద్దేశంకాదు 1963 నాటి పరిస్థితులను దృష్టిలో వుంచుకుని, రెండు—కోర్టు జడ్జిమెంట్సును దృష్టిలో వుంచుకుని, ఆ వసూలు చేసిన డబ్బును నేడు తిరిగి యివ్వకుండా వుండడానికిగాను చేస్తున్నది. దీనిద్వారా harrassment ఏమీ చేయదలచుకోలేదు. Turn over limit తీసివేసినా, ఆనాడు వసూలు చేయకపోతే తిరిగి యీనాడు వసూలుచేసేది లేదు.

మిస్టర్ స్పీకర్ :—ఆ విషయం clear గా యిందులో explain చేస్తే సరిపోతుందనుకుంటాను. ఇదివరకు ఏ రైతునుండి వసూలు చేయలేదో వారినుండి తిరిగి వసూలు చేసేది లేదనేది ప్రభుత్వం ఉద్దేశ్యమున్నట్లుగా నాకు అర్థమైనది.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— అప్పుడువుండే పరిస్థితులలో ఏమీ వసూలు చేశారో అంతవరకే పరిమితం చేస్తున్నాము కాని అంతకుమించి పోవడం లేదు. ఆనాడుండే పరిస్థితులలో ఎవరెవరు దీనిక్రిందకురారో వారినుండి వసూలు చేయడం లేదని ఖచ్చితంగా చెబుతున్నాను Under the Act if somebody has to pay something, he has to pay. క్రిందటి సారి ముఖ్యమంత్రిగారు ఎంతవరకు హామీ యిచ్చారో అంతవరకే వుంటుంది. అంతేగాని, అంతకంటే పైకి మనం పోవడం లేదు.

శ్రీ ప్రగడ కోటయ్య :—క్రిందటిసారి ప్రొడ్యూసరును ఇందులోకి తీసుకు రాకుండా చట్టాన్ని సవరించాలని......

మిస్టర్ స్పీకర్ :— గతములో వసూలు చేసినవారికి మాత్రం రిఫండు యివ్వరు. చేసినవారిని హరాస్ చేయము అంటున్నారు.

శ్రీ ప్రగడ కోటయ్య :— అట్లా స్పెసిఫిక్ ప్రొవిజను పెట్టమనండి.

Sri K. Vijayabhaskara Reddy :—Sir, Section 9. Exemption from liability to pay taxes on certain cases—It is there. వాళ్ళకి రిలీఫ్ యివ్వడానికి చెప్పాము. సెక్షను 9 క్రింద వీలుంటే సహాయం చేయవచ్చు.

Mr. Speaker :—Sec 9 (1) Where any sale of jaggery has been effected during the period between the 1st August, 1968 and the commencement of section 5 of this Act in so far as it relates to item 77, and the dealer effecting such sale has not collected any tax under the principal Act on the ground that no such tax could have been levied or collected in respect of such sale or any portion of the turnover relating to such sale, and where no such tax could also have been levied or collected if the amendments made in the principal Act by this Act had not been made, then. not withstanding anything contained in section 8 or the said amendments, the dealer shall not be liable to pay any tax under the principal Act, as amended by this Act, in respect of such sale or such part of the turnover relating to such sale.

It is very clear.

శ్రీ ఎన్. శ్రీరాములు :— డీలర్ దగ్గర అండ్ ప్రిన్సిపాల్ అని పెట్టమనండి.

Mr. Speaker :— What is the definition of 'principal' ?

శ్రీ ప్రగడ కోటయ్య :— డీలర్ అనే డిఫినిషనులో—ప్రొడ్యూసరే డీలరు అవుతున్నాడు. కేసును కేసుగా అమ్మకోడానికి సావకాశం లేనప్పుడు ... ... There is no other go for the producer than to convert the cane into jaggery. Then he is termed as 'dealer'. Therefore every agriculturist who is producing cane is being termed as 'dealer'. దానికి ఎక్కడైనా డిఫినిషను పెట్టమనండి, to avoid him.

Mr. Speaker :— So far as that is concerned, the question has gone to the Supreme Court. They decided that if the agriculturist were to convert it into some other form and sell it, it is assessable. There is a clear decision of the Madras High Court. They went to the Supreme Court. Ultimately everywhere it is held. So far as principal is concerned, there is not definition for 'principal, in the Act itself. Under the definition of dealer, it means any person who carries on the business etc. Dealer includes everything. So it is very clear.

Now the question is:

"That the Andhra Pradesh General Sales Tax (Amedment) Bill, 1969 be read a first time."

The motion was adopted.

Mr. Speaker: —Now the Finance Minister to move the Bill for second reading.

Sri K. Vijaya Bhaskara Reddy:— Sir, with your permission, I move" That the Andhra pradesh General Sales Tax (Amedment) Bill, 1969 be read a second time."

Mr Speaker:—Motion moved.

Now there are two amendments one by Sri Govinda Rao to refer this Bill to the Select Committee. The second one is by Sri Govinda Rao stating that this Bill be circulated to elicit public opinion.
(The amendments were not pressed)

Mr. Speaker:—The question is:

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1969 be read a second time."

The motion was adopted.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, మళ్లా అదే విషయాన్ని తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తేవలసిన అవసరమున్నది. సెక్షను 8 లో ఎంత క్లారిఫికేషను వున్నప్పటికీ యిదివరకు ముఖ్యమంత్రిగారు చెప్పిన పద్ధతిలో బెల్లం తయారుచేసే రైతులపైన యీ చట్టములో నిర్ణయించబడిన పన్ను వసూలు చేయడం జరగదు అని సబ్ క్లాజు 121 క్రిందనో, 181 క్రిందనో పెట్టినట్లయితే అనుమానాలు తొలిగిపోయి, యీ చట్టం ప్రయోజనానికి నష్టం కాకుండా వుంటుంది కాబట్టి దానిని యిప్పుడైనా స్పష్టీకరించాలనీ. యిందులో పొందు పరచాలనీ కోరుతున్నాను. లేకపోతే రైతులపైన మళ్లా తిరిగి పన్ను వేసి వసూలు చేయడానికి అవకాశమున్నది. కొంతమంది రైతులపైన ఆనాడు పన్ను కట్టలేదని యీ నోటీసులివ్వడం, యీ ప్రిన్సిపుల్సు, కమిషను ఏజెంట్సను అడగడం—యిబ్బందులకు దారితీస్తుంది. కాబట్టి బెల్లం తయారు చేసే రైతులు మినహాయింపబడతారనే విధంగా స్పష్టం చేస్తేనే ఉపయోగపడుతుంది.

మిస్టర్ స్పీకర్ :— ఫ్యూచరు గురించా ?

శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు :— ఫ్యూచరు గురించి కాదు, పాస్ట్ గురించి కూడా.

మిస్టర్ స్పీకర్ :—పాస్ట్‌గురించి క్లియర్‌గా వున్నది. that they are not going to collect. It is very clear.

In clause 9. "Not with standing anything contained in section 8 or th said amendments, the dealer shall not be liable to pay any tax under the principal Act, as amended by this Act, in respect of such sale or such part of the turnover relating to such sale.

( ) For the purposes of sub-section (1), the burden of proving that no tax was collected under the principal Act in respect of any sale referred to in sub-section (1) or in respect of any portion of the turnover relating to such sale, shall be on the dealer effecting such sale.

Naturally he has got to prove it.

శ్రీ ఎస్. రాములు :— వేరుచేసినవారి సంగతి ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ :— వేరుచేసినవారికి రిఫండు లేదు. There is no question of collecting and refunding also,

Mr. Speaker : - Such of those people who have not paid, they are lucky because they could escape. People who have paid promptly have been penalised.

Sri K. Govinda Rao :—People who are very business like, are suffering. Defaulters are getting benefit. It is unfortunate.

Sri K. Brahmananda Reddy :—The question is about collection from those who did not pay· తమరు చెప్పిన అబ్జర్వేషన్సు దీనికి అప్లయికాదు. ఇవి ఫిస్కల్ అక్ట్సు. ఏమైనా మాట్లాడుకొంటె కోర్టుకు తీసుకుపోతారు.

Mr. Speaker :-"Notwithstanding anything contained in section 8 or the said amendments, the dealer shall not be liable to pay any tax under the principal Act, as amended by this Act, in respect of such sale ...". I don't know what it means. What I mean as per this Act is that tax would not be collected or levied from people who have not paid in the past.

శ్రీ కె. గోవిందరావు : ..అంటె ఏమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—దీని అర్థం అదే. On the ground that no such tax could have been levied or collected

Mr. Speaker :—Notwithstanding anything contained in section 8 or the said amendments, the dealer shall not be liable to pay any tax....

(Many interruptions)

Mr· Speaker :—Don't be confused about this· I am asking a straight question· From the people who have not paid, I mean, people who are liable to pay and not paid, does the Government propose to collect from them also?

Sri K. Brahmananda Reddy :—People who have collected and not paid to the Government, have to pay.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :—7 సంవత్సరాలలో బాంక్రప్టు అయిపోతే ఏమి వసూలు చేస్తారు?

Mr. Speaker :—So far as the dealers are concerned, agriculturists are concerned, are you going to collect from them or not ? If an agent has collected 10 lakhs or 15 lakhs, he has got to pay· Now the middle man, who has collected from the dealer, should he not pay ?

(Many interruptions)

శ్రీ ప్రగడ కోటయ్య :— తమరు చెప్పే అభిప్రాయం క్లియర్ గా లేదు. ఎమెండ్ మెంట్ ప్రపోజ్ చేయాలని చెప్పండి.

Mr. Speaker :—I will ask the Government to make it clear. This exemption applies only in the case of dealers and not in the case of agents who have collected.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— రైతులనుంచి కలెక్ట్ చేసి ప్రభుత్వానికి పే చేయకపోతే ఎట్లా ? We are going to collect from them.

Mr. Speaker :—You are justified also. If they don't pay, you can proceed against them also. So far as dealers are concerned there is no question of collecting from them So far as collection from agents you are at liberty to collect, because they have already collected. They have got to pay it to the Government. What I am asking is are you going to collect from dealers ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి చిన్న క్లారిఫికేషను. కమిషన్ ఏజెంటు రైతు వద్ద వసూలు చేశాడు. వసూలు చేసిన వారి దగ్గరనే చేస్తామని అన్నారు. అతను చెల్లించకపోతే చెల్లించలేదనే కారణం చేత రైతునుంచి వసూలు చేయడానికి పూనుకుంటారా లేదా ?

Mr. Speaker :—So far as the definitions are concerned, there is no definition of agent or there is no definition of principal. There is only definition of dealer and you are saying that you are not going to collect from the dealers. So far as the agents are concerned, there is no definition in the Act itself.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— డిఫినిషన్సు ఉన్నాయి. సుప్రీంకోర్టు జడ్జిమెంట్సు ఉన్నాయి. Why all this for me. I will straightaway put the clause to vote.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— ఉద్దేశపూర్వకంగా కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేయాలి అనుకుంటే చాలా అన్యాయం. అనేకసందర్భాలలో వివరించకపోవడంవల్ల అనుమానం వస్తోంది. ప్రిన్సిపల్ కాని గ్రోయర్ కాని ఏ మాత్రం ఇన్‌వాల్వ్ కాడు అతనినుంచి తిరిగి వసూలు చేయడం జరుగదని పెట్టవచ్చునుకదా సింప్లిఫై చేయవచ్చును కదా. ముఖ్యమంత్రిగారు ఏమీ చెప్పరేమీ ? సరిగా చెప్పకుండా కూర్చుంటే ఎట్లా ? సామాన్య రైతులను ఈ చట్టం క్రింద అడుగబోతున్నారనే భయం ఉంది. డీలర్సునుంచి కమిషను ఏజెంట్లనుంచి తీసుకుంటే మాకు అభ్యంతరం లేదు. వారు తీసుకున్న డబ్బు వసూలు చేస్తే అభ్యంతరం లేదు. చట్టం పేరుతో పెద్ద లెక్కలు చూపించి రైతులు స్వయంగా నా వద్ద రుజువు చేసుకోవాలి, బర్డెన్ ఆఫ్ ప్రూఫ్ రైతుపై ఉంటుంది అంటే పది సంవత్సరాల తరువాత వారివద్ద లెక్కలు ఉండడం కష్టం. ఇంతటి అఘాయిత్యం జరిగిపోతుంటే చూస్తూ కూర్చుంటే ఎట్లా ?

Sri K. Vijayabhaskara Reddy :— Nothing more than what all I have said.

Some hon. Members :—It is unfortunete. It is unfortunate.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— దీని అర్థం రైతులపై పడతాం అన్నట్లే కదా. వసూలు చేసిన వారివద్ద మాత్రమే వసూలుచేస్తున్నారు. రైతులనుంచి వసూలు చేయము అని ఒక ప్రక్క చెప్పారు. కమిషను ఏజెంట్సునుంచి వసూలు చేస్తా

మన్నారు. వారి నుంచి వసూలు కాకపోతే రైతులనుంచి వసూలు చేస్తారా అంటే నథింగ్ టుసే అంటే ఎట్లా ? రైతులనుంచి వసూలు చేయకుండా ఊరుకుంటారా లేదా ?

Sri Pragada Kotaiah :—There must be a specific explanation.

Sri K. Vijayabhaskara Reddy :—All those things are there.

Smt. B. Jayaprada :—So far as Section 9 is concerned, there is a class of agents or dealers who have collected from the principals but have adjusted to the principals. (laughter). Mr. Speaker, Sir- I am sorry. Those who have collected from the principals and adjusted the same amount to the principals consequent on the judgement of the High Court. Those of that class of dealers, do not find a place. I requst the Honourable Minister to say a word about them on compassionate grounds atleast.

Mr. Speaker :—I am unable to understand.

శ్రీ కె గోవిందరావు :—దీనిలో ఎలా ఉందంటే వసూలు చేయనివారికి వదిలివేస్తున్నాం అన్నారు, కలెక్టు చేసినవారినుంచి పుచ్చుకుంటున్నాం అన్నారు. బాగుంది యిదొక పద్ధతి. అన్యాయంలో న్యాయం ఉంది. అది అలా ఉంచండి. మళ్ళీ యిందులో ఏమి అంటున్నారంటే కాని ఎవరెవరు కలెక్టు చేయలేదో మేము మళ్ళీ పరిశీలన చేస్తామంటున్నారు అది ఒక ప్రొవిజను అయిపోయింది. మేము అనేది మీరు ఎట్లో చేసుకుంటే చేసుకోండి కనీసం ఎవరైతే మొదట వసూలు చేసి రైతుకి అప్పు పెడతాడో అందులో మేము రిఫండు చేసే కేసులు ఎక్కడైతే ఉన్నాయో అటువంటి కేసులు కమర్షియల్ టాక్సెస్ డిపార్టుమెంటు ఈచ్ యిండివిడ్యువల్ కేసు చూసి చేస్తే చేసుకునే వారినైనా విడిచిపెట్టండి. లేకపోతే డబుల్ టాక్సేషన్ అవుతుంది. అంతకంటె పాపం మరొకటి ఉండదు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—దీనిలో ఏముంది ? The proposition does not arise.

AMENDMENT TO SECTION 2 OF THE PRINCIPAL ACT

Sri K. Govinda Rao :—Sir, I move;

In section 2 of the principal Act after clause (1) (e) (iv) add the following ;—

But does not include an agriculturist who produces jaggery out of sugarcae raised by him'

Mr. Speaker :—Amendment moved.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—గవర్నమెంటు ఒప్పుకున్న విషయమే కాగితం మీద పెట్టబడినది. దానికి అభ్యంతరం ఉండకూడదు

శ్రీ కె. గోవిందరావు :—ప్రిన్సిపల్ ఆక్టులో ఉన్నటువంటి డెఫినిషన్సు వర్తిస్తాయి. They are quite binding This is only an amending bill, Sir. ఇందులో ఏ సిద్ధాంతం అయితే వారు మాకు అభ్యంతరం లేదు రైతుపైన వేయమువని చెబుతున్నారో దానినే మాటలలో పెట్టాము. It reads like this;

"Provided that an agriculturist producing Jaggery out of sugarcane raised by him shall not be . ."

Mr. Speaker :—You have raised an interesting proposition. You are now seeking to amend the definition of the 'dealer' in the Principal Act, an amendment to the effect that it should not include an agriculturist. The question is whether a member can give notice of an amendment which is not the subject matter of this amending bill.

శ్రీ కె. గోవిందరావు :—స్పిరిట్ అదేనండి. It can certainly be done.

Mr. Speaker :—Whenever you want to give notice of an amendment to a section which is not under amendment and is an amendment to the principal Act, it has got to be published in the Gazette and the procedure followed

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—ఇదివరకు మన హౌసులో రూలింగు కూడా ఉంది. ఏదయినా అమెండింగ్ బిల్ సబ్‌స్టాన్షియల్ పోర్షను అమెండు చేస్తే it can be given notice of ..

Mr. Speaker :—If that section in some form or other is the subject matter of the amendment, then you can give notice of an amendment, but not altogether a different section.

శ్రీ కె. గోవిందరావు ·—మెయిన్ ఆక్టులోని డెఫినిషన్సు, ఎక్స్‌ప్లనేషన్సు యివన్నీ లేనట్లేనా ?

Mr. Speaker :—The point is whether a member can give notice of an amendment to a particular section which is not the subject matter of the amending bill· Any amendments should follow a certain procedure. If you want to give an amendment you should give notice in the form of a non-official bill. The rule is clear : "An amendment will be within the scope of the Bill and shall be relevant to the subject matter of the clause to which it relates."

శ్రీ కె. రామనాథం :—సెక్షన్ 11 క ఎక్స్‌ప్లనేషన్‌లో : "For the purpose of this Section, the expression 'agent' shall have the meaning of the expression 'dealer' " (page 6). Supposing we have an amendment to bring in to the word 'dealer' that it does not include an agriculturist......

Mr. Speaker :—I can straightaway put the amendment to vote. I am not giving any ruling.

Sri K. Govinda dao :—There are a number of precedents about this.

Mr. Speaker :—Alright, proceed. I shall also look into it.

శ్రీ కె. గోవిందరావు :—దీని విషయంలో గవర్నమెంటు ఒక ప్రిన్సిపుల్‌ను అంగీకరిస్తున్నారు· మిగతా ఆక్టులో ఎక్కడ ఏ విధముగా ఉన్నప్పటికి......

Mr. Speaker : - At least exempt the agricultural producer.....

శ్రీ కె గోవిందరావు :—అది లేకపోతే ఏమిటి ? మిగిలినవి ఎట్లా ఉన్నా కనీసం దీనినయినా ఒప్పుకోమనండి.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—ఎట్లా ఒప్పుకుంటాము ?

శ్రీ కె. గోవిందరావు :—ఎట్లా ఒప్పుకుంటాము అంటే అర్థం ఏమిటి ! రైతుల మీద వేస్తున్నామని చెప్పమనండి.

శ్రీ కె విజయభాస్కర రెడ్డి :—నేను ఒప్పుకోవడం లేదు.

Mr. Speaker :—The question is :

"In Section 2 of the principal Act after clause (1) (e) (iv) add the following :-

'but does not include an agriculturist who produces jaggery out of sugarcane raised by him.' "

The amendment was declared negatived.

A division was demanded. (Ayes ....39 ; Noes ....112 ; Neutrals......1).

The amendment was negatived.

## CLAUSE 2.

Mr. Speaker :—There are two amendmenst–One by Sri B. Ratnasabhapathy and Sri N. Ramulu, and the other by Shri K. Govinda Rao. I take them as moved.

The question is :

"Delete clause 2."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"In Section 5 of the principal Act for the fiigure '10,000' occuring in clause (2) substitute the figure '25,000'. "

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"Clause 2 do form part of the bill."

The motion was adopted. Clause 2 was added to the Bill.

## CLAUSE 3.

Mr. Speaker :—I am teking all the amendments as moved.

Mr. Speaker :—The question is :

"Clause 3 do form part of the Bill."

The motion was adopted. Clause 3 was added to the Bill.

CLAUSE 4.

Mr. Speaker :—I shall put Mr. Govindarao's amendment to vote. The question is :

"For the proviso to the proposed new section 11, substitute the following proviso :

'Provided that an agriculturist producing jaggery out of sugarcane raised by him shall be proceeded against for recovery of any amount either by way of tax or otherwise has been due under the Act.' "

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

"That Clause 4 do stand part of the Bill."

The motion was adopted. Clause 4 was added to the Bill.

CLAUSE 5.

M. Speaker :—Mr. P. Venkatesan's amendment. The question is :

"In the first Schedule to the Principal Act, in the newly added item 77 for the figure and word '5 paise' substitute the figure and word '3 paise'. "

The amendment was negatived.

Mr Speaker :—The question is :

"That Clause 5 do stand part of the Bill."

The motion was adopted. Clause 5 was added to the Bill.

CLAUSE 6

Mr. Speaker :—The question is :

"That Clause 6 do stand part of the Bill"

The motion was adopted. Clause 6 was added to the Bill.

CLAUSE 7

Mr. Speaker :—Sri K. Govinda Rao's amendment. The question is :

"Omit sub-clause (b) of clause 7."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That Clause 7 do stand part of the Bill."

The motion was adopted. Clause 7 was added to the Bill.

CLAUSE 8

Mr. Speaker :—Mr. Govindarao's amendment. The question is :

"Omit Clause 8. "

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That Clause 8 do stand part of the Bill. "

The motion was adopted. Clause 8 was added to the Bill.

CLAUSE 9

Mr. Speaker :—There are four amendments, two of which are of Sri K. Govinda Rao.

శ్రీ కె గోవిందరావు :—మేము చెప్పినది ఏమీ ఆలోచించము అని ప్రభుత్వము అనడము న్యాయము కాదు జడ్జిమెంటు వచ్చిన తరువాత ఆ వసూలు చేసిన మొత్తము రైతులకు యిచ్చివేసిన కేసులు వున్నవో అటువంటిచోట్ల ప్రిన్సిపాల్ ని కాని డీలర్ ని కాని అడగవద్దని నా సవరణ అర్థము. ఈ విషయములో ప్రత్యేకముగా వారిని యిబ్బంది పెట్టాలనే ధోరణి వుంటే తప్ప దీనిని అంగీకరించకపోవడానికి ఏమీ లేదు. ఒకసారి యిచ్చివేసిన తరవాత ప్రభుత్వము తనకు కావాలని వసూలు చేసుకొంటాము అంటే చాల చిక్కులు వస్తాయి. వసూలు చేసిన కేసులలో మరల వసూలు చేసుకొంటాము అంటే అంతకన్న అన్యాయము ఇంకొకటి వుండబోదు. మేము చెప్పిన వేటికీ అంగీకరించకపోయినా ఈ ఒక్కదానికి అయినా ఒప్పుకొని మంచి పేరు సంపాదించమని, కోర్టుకు పోయే అవకాశము లేకుండా ప్రయత్నము చేయాలని ఆఖరుసారి వారికి అప్పీలు చేస్తున్నాను.

శ్రీ కె విజయభాస్కరరెడ్డి :—ఒప్పుకొనడానికి వీలులేదు. ఇప్పుడు మనము చేసేదానివల్ల యిబ్బంది వుండదు.

శ్రీ యన్. రాములు :—10 వేల టరన్ ఓవర్ కి మించిన ప్రిన్సిపాల్ తరఫున వ్యాపారము చేసిన ఏజెంటు నుంచి వసూలు చేయాలి కాని 10 వేల లోపు వ్యాపారము చేసిన ప్రిన్సిపాల్ దగ్గర టాక్సు వసూలు చేయవలసిన అవసరము లేదని హైకోర్టు తీర్పు యిచ్చిన తరువాత 10 వేల రూపాయల టరన్ ఓవర్ చేసిన కమీషన్ ఏజెంట్సు అందరూ రైతుల నుంచి వసూలు చేసిన సొమ్మే పన్నుగా కట్టారు, 10 వేల లోపు టరన్ ఓవర్ చేసినవారు రైతులనుంచి వసూలు చేసిన డబ్బును రైతులకు వాపసు యిచ్చారు. హైకోర్టు జడ్జిమెంటు వచ్చిన వెంటనే రైతులు వారి ఖాతాకు జమకట్టాలని అడగడము, దానిపైన జమకట్టడము జరిగింది. అటువంటి వారినుంచి వసూలు చేయడమునకు ప్రయత్నిస్తే కమీషను ఏజెంట్సు రైతులనుంచి వసూలు చేయడానికి పూనుకొంటారు. అందువల్ల తిరిగి యిచ్చిన సొమ్మును వసూలు చేయకుండా చేయాలని మనవి చేస్తున్నాను

శ్రీ యన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, ఏదో విధంగా త్రోసుకొనిపోవాలనే మూడ్ లో వున్న ప్రభుత్వానికి అభ్యర్థన చేసినా ఏమి ఉపయోగము వుంది ?

Mr. Speaker :—I shall put Sri Ratnasabhapathy's and Sri Ramulu's amendment to vote. The question is :

"In sub-clause (1) of Clause 9 insert the words 'And if any tax had been collected by the Agent and credited to the accounts, principal should be adjusted' after the words 'The Dealer shall not be liable to pay any tax under the principal Act. "

The amendment was negatived.

Mr. Speaker :—The question is:

"To sub-clause (1) of clause 9 add the following provison:

'Provided that in all cases where the agents have collected tax, but paid the same to the principals, no amount shall be collected from such agent or principal "

The amendment was declared negatived.

A divison was demanded and the House divided thus:

Ayes 41; Noes .112, Neutrals..Nil.

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"Delete sub-clause (2) of clause 9. "

The amendment was negatived.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—తేడా ఏమీ లేదు. కొందరు టాక్స్ అన్నారు, కొందరు రుసుము అన్నారు, కొందరు యితర రకముగా వసూలు చేశారు. టాక్స్ అని వసూలు చేసినవారికి పెనాల్టీ, యితరులకు లేదా అంటున్నారు, టాక్స్ ఏ విధంగా వసూలు చేసినా దీనిని కలెక్ట్ చేయాలనే ఉద్దేశ్యముతోనే చేస్తున్నాము.

Mr. Speaker :—I shall put the Government amendments to vote. The question is :

(1) "In sub-clause (1) of clause 9 for the words 'any tax' occurring for the first time, substitute the words 'any amount by way of tax'.

(2) "In sub-clause (2) of clause 9 for the words 'no tax' substitute the words 'any amount by way of tax'. "

The amendments were adopted.

Mr. Speaker :—The question is:

"That Clause 9, as amended. do stand part of the Bill."

The motion was adopted. Clause 9, as amended, was added to the Bill.

CLAUSE 1

Mr. Speaker : - I shall put Mr. Ratnasabhapathy's amendment to vote. The question is :

"Delete sub-clause (2) of clause 1"

The amendment was negatived.

Mr. Speaker:—Now, Government's amendments. The question is:

"In sub-clause (1) of clause 1 for the words and figures 'The Andhra Pradesh General Sales-tax (Amendment) Act, 19,9' substitute

the words and figures 'The Andhra Pradesh General Sales-tax (Amendment) Act, 1970'. "

The amendment was adopted.

Mr. Speaker : -The question is :

"That Clause 1, as amended, do stand part of the Bill."

The motion was adopted. Clause 1, as amended, was added to the Bill.

Sri K. Vijayabhaskara Reddy :—Sir, I move :

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1969 be read a third time"

Mr. Speaker :—Motion moved.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—యీ బిల్లు ప్రభుత్వంవారు రయితులకు అదనంగా భారం పడదు రయితులకు లాభం చేస్తున్నామని చెప్పారు. కేవలం డీలర్సు సామాన్య రయితులనుంచి డబ్బు సేకరించిన తరువాత ప్రభుత్వానికి చెల్లించని డీలర్సు నుంచి తీసుకొనడానికి ఏడీలర్సు అయితే కమీషను ఏజంట్సు దగ్గర డబ్బు తీసుకున్నారో తిరిగి వారికిచ్చే అవసరం లేకుండా చేయడానికి వీలవుతుంది యీ బిల్లు, విధించే డబ్బు తిరిగి కొత్తగా విధించడంలేదు అనే ఉద్దేశం పెడుతూనే చట్టంలో స్పష్టంగా లేనందున చట్టంలో ఆక్లారిటి చూపించమని అనేక సందర్భాలలో సూచించి ప్రభుత్వం స్పష్టంచేయడానికి నిరాకరిస్తోంది. వసూలు చేయడం లేదంటున్నారు. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఫైనాన్సు మంత్రిగారు యీ బిల్లు ద్వారా ఇదివరకు సంపాదించినడబ్బు రిఫండు చేయనవసరం లేదని రయితుల పయిన భారంవేయం అన్నప్పుడు యీ స్టేజిలోన ముఖ్యమంత్రిగారిని కోరేది వారు దానికి సంబంధించిన రూల్సు చేసేటప్పుడు ఇందులో స్పష్టంగా సవరణ మేము కోరినప్పుడు అంగీకరిస్తే బాగుండేది. యీ చట్టం ఇదివరకు రెండు మూడు సార్లు కోర్టుకు వెళ్ళిరావడం పర్యవసానంగా తొందరపాటుగా పెట్టడంవలన అందులో ఉన్న అవకతవకలు చెప్పాము. మా అభిప్రాయాలు ఆర్టికల్ 2-14 క్రింద యీ చట్టం లోపంగా ఉంది కోర్టులో కొట్టివేయవచ్చు తరువాత ప్రభుత్వం పశ్చాత్తాపపడవచ్చు తిరిగి చేసే అగత్యం వస్తుందని మనవి చేస్తున్నాను. దీనివలన రయితులకు వచ్చే సాధకబాధకాలు చూసే బాధ్యత మీ పయిన ఉంది. కాబట్టి నేను ముఖ్యమంత్రిగారికి మనవిచేసేది దానికి సంబంధించిన రూల్సు చూసేటప్పుడు స్పష్టంగా రయితులపయిన భారంవేయము, రయితులనుంచి వసూలు చేయము అని పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, మంత్రిగారు ప్రభుత్వంవారు తాము పట్టినకుందేటికి మూడేకాళ్ళు అన్నట్లుగా ఇన్ని సూచనలు చేసినా రయితులపయిన పన్నులువేసి వారినికష్టపెట్టే ఉద్దేశంతో ఉన్నారు, కాబట్టి యీ లోపభూయిష్ట మయిన చట్టాన్ని కోర్టు కొట్టేస్తుంది,

శ్రీ ప్రగడ కోటయ్య :— ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటలు ఒకసారి చూడాలి రయితులపయిన పన్నుపడదు అన్నారు. స్పష్టంగా అమెండుమెంటు ద్వారా తెమ్మంటె నిరాకరించారు. వారు చెప్పినమాటలు వారే దిగమింగడం శోచనీయమయిన విషయం.

శ్రీ యన్. రాఘవరెడ్డి .—ఇదివరకు అన్నది వెనక్కు తీసుకుంటున్నారు. కొత్తగా ఏమితెస్తారంటే ఉన్నదికాస్తా పోయింది.

శ్రీ బి. నరశింహారెడ్డి :—అన్నవస్త్రానికిపోతే ఉన్న వస్త్రం పోయిన పరిస్థితి యీ ప్రభుత్వం రుజువుచేయడం బాగాలేదు.

శ్రీ ఎన్. రాములు ·—1957 సేల్సు టాక్సు ప్రకారం రైతుపయిన పన్ను వేసే తలంపులేదు కాని ఇప్పుడు రైతుపయిన పన్నువేసే తలంపు రావడానికి కారణం డిపార్టుమెంటు చేసిన అవకతవకలు సరిదిద్దుకొనడానికి యీ నాడు రైతుపయినభారంవేస్తున్నారు.

Mr. Speaker:—The question is"That the Andhra pradesh General Sales Tax(Amendment)Bill, 1969 be read a third time"

The motion was adopted

THE ANDHRA PRADESH (ANDHRA AREA) TENANCY (AMENDMENT) BILL, 1970.

Sri K. Brahmananda Reddy:—Sir, I move "That the Andhra pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill.1970 be read a first time.

Mr. Speaker :—Motion moved.

(The House then adjourned till Half past Eight of the clock on wednesday the 1st April, 1970.)